[illegible]

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

*Thirty-ninth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 21st July, 1957.*

The House met at Half-past-Eight of the Clock.

[ *Mr. Speaker in the Chair* ]

### ORAL ANSWERS TO QUESTIONS.

CHINNA YADLAGADI AND PEDDA YADLAGADI BRIDGES

501—

* 418 Q —Sarvasri Ch Panduranga Rao, (Kaikalur) M Venkatanarayana (Eluru) —Will the hon. Minister for Communications be pleased to state

(a) whether the Government have approved the estimates of Chinna Yedlagadi and Pedda Yedlagadi bridges in Krishna and West Godavari districts, and

(b) if so, when the construction is going to be completed?

The Minister for Communications (Sri J V. Narasing Rao) —(a) The estimates for Chinnayedlagadi and Peddayedlagadi could not be sanctioned due to paucity of funds

(b) Does not arise in view of answer to Clause (a) above.

శ్రీ ఎం వెంకటనారాయణ —అధ్యక్షా, ఇప్పుడుఈ చిన్న ఎడ్లగాడి, పెద్ద ఎడ్లగాడి నిర్మాణంవల్ల అది క్రిష్ణా, గోదావరిజిల్లాలకు మార్గంకావడమే కాకుండా, కొన్ని లక్షల రూపాయల ప్రభుత్వానికికూడా ఆదాయము వస్తుంది. అంతేకాకుండా కొల్లేరు area లో పండేటటువంటి లక్షలాది ఆహారధాన్యాలు, అదివేసవికాలంలో second crop కావడంవల్ల, వర్షాలు వచ్చేటటువంటిరోజుల్లో దానికికూడా మార్గం ఏర్పడి ఆహారధాన్యాలు రక్షించబడి, ప్రభుత్వానికి సహాయం చేకూరుతుంది. ఇది 11 సంవత్సరములుగా ఉన్నటువంటి సమస్య కనుక వచ్చే సంవత్సరమైనా దానిని commence చేస్తారా ?

శ్రీ జె వి. నరసింగరావు —తప్పకుండా ప్రయత్నంచేస్తాను. ఇప్పుడు revised estimates ప్రకారం, పెద్ద ఎడ్లగాడికి 21 లక్షలు, 63 వేలు అవుతుంది, చిన్నఎడ్లగాడికి 10 లక్షలు, 80 వేలు అవుతుంది. కాబట్టి, ఇంత డబ్బు ఈ సంవత్సరము కేటాయించడానికి వీలులేక ఊరకున్నాము. వచ్చే సంవత్సరం ప్రయత్నంచేస్తాము.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం).—ఈ రెండిటిలో దేనికైనా శంఖుస్థాపన జరిగిందా ?

శ్రీ జె వి. నరసింగరావు —శంఖుస్థాపన ప్రస్తావనే లేదండి.

GRATUITY TO EMPLOYEES OF R & B DIVISION, KHAMMAM

502—

* 356 Q—Sri Md Rajabali (Khammam) —Will the hon- Minister for Communications be pleased to state ·

(a) the number of gratuity cases of the employees (both dead and retired) of R. & B Division, Khammam pending now· and

(b) since when they are pending ?

Sri J V Narasinga Rao —(a) & (b) There are four cases pending from 1959 Though the four persons died between 1952 and 1956, the Government clarification that the legal heirs of deceased gang mazdoors may also be paid the gratuity at the rate of 10 days average pay for every year of completed service of the deceased was received in 1959. The details of pendency are – one case of 1961 one case of retired persons of 1962. 3 cases of 1963, 2 cases of 1964, one case of 1965 and 2 cases of 1966

శ్రీ పి. నరసింహారెడ్డి (సంగారెడ్డి) - 1962, 64 ఆనాటినుంచి ఉన్నటువంటి cases మంత్రిగారు చెప్పుతున్నారు. ఇంత దీర్ఘకాలంగా అవి pending లో ఉండడానికి కారణం ఏమిటి ? అవి సత్వరంగా పరిష్కరించడానికి సరియైన ఏర్పాట్లుచేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు —వారి అడ్రెసులు తెలియక, వారు ఎక్కడ ఉన్నది తెలియక, అనేక కారణాలు చెప్పారు. నేనుమాత్రం 15th Augustలో అన్నిటిని పరిష్కారంచేయాలని ఇదివరకే orders జారీచేయడం జరిగింది. ఇక ముందు ఇటువంటి జాప్యము జరగకుండా చూస్తాము.

శ్రీ పి నరసింహారెడ్డి —ఇప్పుడు pend'ng లో ఉన్నటువంటివి ఎంతలోపల పరిష్కారంచేస్తారు ?

శ్రీ జె. వి. నరసింగరావు —15 August లో అని మనవిచేశానుగదా !

శ్రీ సి వి. కె రావు (కాకినాడ)·—అందులో service చేసినటువంటి వారిది, retire అయినటువంటివారి addresses దొరకలేదంటే సబబుగాలేదు. ఇప్పటికైనా addresses దొరికినాయా ?

శ్రీ జె వి నరసింగరావు:— సాధారణముగా retire అయినటు వంటివారు, ఇంకా gang mazdoors వారి addresses అన్నీ సేకరించి సాధ్యమైనంతవరకు 15th August లో పరిష్కారంచేయాలని అనుకొన్నాము.

శ్రీ సి. వి. కె. రావు.— చనిపోయినవాళ్ళ addresses సంపాదించారా ?

(No answer)

KAVALI KALVA SCHEME

503—

* 427 Q —Sarvasri G Subba Naidu (Kavali), Dhanenkula Narasimham (Udayagiri) :—Will the hon Minister for Irrigation be pleased to state :

(a) whether estimates have been prepared for the 'Kavali Kalva' scheme through which it is proposed to supply water to some tanks in Kavali taluk from Sangam anicut of Pennar river, through a canal :

(b) if so, the estimated expenditure therefor ;

(c) the names of the village tanks which will be benefitted by this ,

(d) whether this scheme will be taken up in the Fourth Plan,

(e) whether any amount has been spent on this by the Government so far , and

(f) is so, how much?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) —(a) Yes, Sir

(b) Rs 1,51,84,000/- including Direct and Indirect charges.

(c) A statement giving the names of the tanks is placed on the Table of the House

(d) Since the clearance of the Planning Commission has not yet been received, it cannot be said when the scheme could be taken up.

(e) Yes, Sir.

(f) Rs 13,610 on investigation only

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE RELATING TO KAVALI CANAL SCHEME.

[Vide answer to Clause (C) of L. A. Q No. 503 (* 427)]

1. Narayanavanam tank.
2. Ananthavaram tank.
3. Nagulavaram Pedda and Chinna Cheruvu.
4. Damvaram tank.
5. (a) Bhogavolur cheruvu.
   (b) Chinalagirkotha cheruvu of Bagavolu.
   (c) Akkarajuvari narracheruvu of Bhogavolu.

6. Kovurupallı tank
7 (a) Talluru Kothacheruvu.
(b) Talluru Chınna Cheruvu.
(c) Perısetty cheruvu of Talluru
(d) Talluru Pedda Cheruvu
8 (a) Bıtragunta Pedamatıcheruvu.
(b) Bıtragunta Venkannacheruvu.
(c) Bıtragunta Turupu Cheruvu.
9 (a) Gowaravarm Pedda Cheruvu
(b) Gowaravaram Kothacheruvu
10 (a) Kadanuthala Cheruvu.
(b). Vetetıcheruvu of Kadanuthala.
11 (a) Zakkepallıgudur Varvacjcrıvı.
(b) Perınaıdu cheruvu of Zakkepallıgudur
(c) Pedda cheruvu of Zakkepallıgudur.
(d) Anantabhotlavarı Kothacheruvu
(e) Guvvalacheruvu.
12 (a) Kothacheruvu of Chamadala
(b) Tummalacheruvu of Chammadala.
(c) Chamadala Pedda and Chınna cheıuvu.
13. Somavarapadu tank
14 Mungamur Peddacheruvu
15 Juvvaladınnekandrıga cheruvu.
16 Kolladınne Penta cheruvu.
17 Tummalapentacheruvu.
18. (a) Brahmanakraka Hanukondapalıam tank
(b) Perappanaıdu tank of Brahmanakraka
(c) Brahamana Krakamma cheruvu
(d) Naıdu cheruvu of Brahmanakraka.
19. Marrımanu cheruvu of Annavaram
20. (a) Mondikattalacheruvu of Zaladanki.
(b) Zaladankı Erra Cheruvu
(c) Zaladankı tank
21 Lıngaraju Agraharam tank.
22. Zammalapalem tank.
23 (a) Bhudamgunta pedda cheruvu.
(b) Bhudamgunta chınna cheruvu.
24. (a) Musunur Mandentı cheruvu.
(b) Akkapalam cheruvu of Musunur.
(c) Musunur large tank.
25. Tallapalem Zutur Chervu.
26. Sırıpuram cheruvu.

27 (a) Kavali cheruvu
(b) Papireddi cheruvu of Kavali.
28 Maddurupadu
29. Anedadugu cheruvu.
30 Chenneyapaliam cheruvu
31. Manamgidinne cheruvu
32 Rudrakota large and Rajula cheruvu
33 Chinnakraka tank.

శ్రీ ధనేకుల నరసింహం.— అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో ఈ ప్రభుత్వ యంత్రాంగములో భాగస్థులుగా ఉన్నటువంటి ఇరువర్గాలమధ్యఉన్నటువంటి తగాదానుబట్టి ఈ scheme ను గురించి ఒకరు పునాదిరాయి అంటే, ఒకరు సమాధి రాయి అంటున్నారు. అందువల్ల, దీనికి సంబంధించినంతవరకు, ఈ scheme కొనసాగుతుందా లేదా, అసలు ఇది పునాదిరాయా, సమాధిరాయా అనేవిషయం అందరికి తెలియజెప్పడానికైనా వారు వివరంగా దీనిపైన ఒక statement ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్ సిద్దారెడ్డి.— పునాదిరాయండి Planning Commission మంజూరు ఇంకా కాలేదు కోటి, 50 లక్షలు పైచిలుకు ఉన్నటువంటి స్కీము ఇది. అందువల్ల, sanction వచ్చిన తరువాత takeup చేయడానికి ప్రయత్నం జరుగుతుందా ?

శ్రీ జి వి చంద్రశేఖరరెడ్డి (సీలేరు, —ఈ కాలవలు ఏయేప్రాంతాలలో నుంచి అయితే పోతున్నాయో, అక్కడ దగ్గర గ్రామాలలో అంటే చెరువులకు వర్షంలేని కాలంలో కాలవలద్వారా supply చేయడానికి అవకాశం ఉంటుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి·—59 tanks ఉన్నాయి, 33 గ్రామాలలో వాటికి కాలవలద్వారా నీరు supply చేయాలని, అంతేకాకుండా new anicut కూడా develop చేయాలని, ఈ రెండిటికి సంబంధించినటువంటి scheme ఇది.

శ్రీ పి నరసింహారెడ్డి -అధ్యక్షా, ఈ నదులకు కాలవలు తీయడం అనేటటువంటిది, ఎక్కడైనా ప్రత్యేకంగా representations గాని, petitions గాని వచ్చినప్పుడే ప్రభుత్వదృష్టికి వచ్చినవాటికే ఈ పథకాలు వేస్తున్నారా ? లేక ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమప్రాంతాలలో, ఈలాటి చిన్నచిన్న నదులు అక్కడక్కడ ఉన్నటువంటి వాటినుంచి ఇలాంటి కాలవలద్వారా ఆయా చెరువులకు నీళ్లు అందించేటటువంటి పథకము ప్రభుత్వానికేమైన ఉన్నదా ?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి —కాదండి, ఇది ఒక పెద్ద స్కీము. ఈ పెన్న river మీద ప్రత్యేకంగా ఒక ఆనకట్ట ఉన్నది. అక్కడనుంచి కన్నూరు canal, కావలి canal. రెండు cannals వేయాలని ఒక పెద్ద స్కీము ఇది. మీరు చెప్పే దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి)· _Planning Commission వారి ఉత్తరువులు లేకుండా ఏమైనా స్కీములు అమలుజరిపారా ఇటీవల ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —ఏదో మామూలు clarifications, చిన్నచిన్న వ్యవహారాలు జరుగుతూవుండి correspondence లో దాదాపు almost sanction కు సుముఖత కన్పడితే మనం ప్రారంభంచేయవచ్చు ఇదివరకు ఆ విధంగా ప్రారంభముచేసినవాటన్నింటికి మంజూరు వచ్చింది వివరాలు కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ ఆర్ మహానంద —గుంటూరు కాలవకు Planning Commission యొక్క sanction లేకుండానే ప్రారంభించినట్లు తెలుస్తుంది. దీనికి అదే పద్ధతి ప్రకారంగా ఎందుకు చేయకూడదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —దానికి మంజూరు వచ్చిందండి గుంటూరు కాలవకు.

శ్రీ ఆర్ మహానంద —అంటే ప్రారంభించిన తరువాత వచ్చిందాఅండి ?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి —గౌరవ సభ్యులకు తెలుసునండి.

GANDHARI DAM

504—

* 1075 Q —Smt. J Eshwari Bai (Yellareddi) —Will the hon Minister for Irrigation be pleased to state

(a) when the construction of Gandhari dam in Yellareddy taluk of Nizamabad district will be taken up, and

(b) the reasons for delay in constructing the same?

Sri S. Sidda Reddy —(a) This scheme, which is proposed across Gandharivagu, upstream of the Nizamsagar Project and Manjeera Barrage Project in the Manjeera Sub-basin, will not be taken up as it will affect inflows into Nizamsagar Project

(b) Does not arise.

GUNDALAKAMMA SUPPLY CHANNEL

505—

* 960 Q.—Sri R Mahananda —Will the hon. Minister for Irrigation be pleased to state

(a) the estimated cost of the Gundalakamma Supply Channel to Nagual tank of Kocherlakota in Darsi taluk.

(b) how far the work has been done,

(c) whether there are any instructions to stop the work or to go slow with the work,

(d) whether the improvement for adjoining tanks of Ramapuram. West Lakshmipuram, Mangirepudi and Bheemunipalli villages, are included in the original estimates and

(e) will they be executed this year?

Sri S. Sidda Reddy :—(a) Rs 11,08,000/- including direct and indirect charges

(b) Work on the anicut except fixing up of shutters and laying wearing coast on top of body wall and excavation of supply channel from M 3-3-0 to M 9-2-0 was completed Cross-masonry works are yet to be taken up for execution

(c) No Sir

(d) Ramapur and Lakshmipuram tanks are included, and the other two tanks are not included in the scope of the Project.

(e) No, Sir

శ్రీ ఆర్. మహానంద —ఈ పని సందర్భంలో అక్కడ మార్కాపురం చెరువుకు సంబంధించినటువంటి ఆయకట్టులోనుంచి రావాలి కాబట్టి, వారుదానికి ఆక్షేపణచేస్తు court కు పోయినారని తెలుస్తున్నది. దానిమీద గవర్నమెంటు ఆ పని slow గా పోవలసిందని ఉత్తరువులు ఇచ్చినట్లు, అందువల్ల ఇప్పుడు పని జరగడంలేదు దానివిషయంలో సెలవిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —Court నుంచి order వస్తే పూర్తిగా ఆపుతారు. slowగా పోయే సమస్యలేదు Court నుంచి stay order ఏమీ ఇంతవరకూ రాలేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —ఇప్పుడు మార్కాపురం వాళ్లు గుళ్ళకమ్మ water తీసుకోవద్దని వ్యాజ్యం వేశారా?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి —వారు court కు పోయినమాట యదార్థమేనండి. Court నుంచి, అది ఆపమని stay order ఏమీ రాలేదు

శ్రీ సి హెచ్ వెంగయ్య (మార్కాపురం) —మార్కాపురం చెరువు క్రింద ఆయకట్టుదారు షుమారు 500 ఎకరాలు యీ కాల్వ వల్ల నష్టపడుతుందని వేరే విధంగా కాల్వను తీసుకుపొమ్మని రిప్రెజెంటేషన్ చేశాను. దాని విషయం ప్రభుత్వం ఆలోచిస్తారా?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి:—అవన్నీ ఆలోచించి, నష్టంకాదని అభిప్రాయపడి తీసుకున్నారు.

### CODIFICATION OF ACTS & RULES

506—

* 1434 Q —Sri G Sivaiah (Puttur) —Will the hon Minister for Planning and Law be pleased to state

(a) whether the Government has taken up the work of codifying the Acts and Rules which are now in force in Andhra Pradesh ,

(b) whether the Government has printed all the said Acts and Rules, and

(c) whether the copies of the said Acts and Rules will be supplied to the Legislators?

The Minister for Planning and Law (Sri K. V. Narayan Reddy):—

a) The work of codifying the Acts has been taken up. As regards

codification of rules, it has been decided that this work may appropriaely be attended to by the respective administrative Departments which have made them under the various Acts which they administer

(b) All the Acts passed and Regulations made, up to the 31st December, 1962 which are in force in the State of Andhra Pradesh have been printed in the Andhra Pradesh Code consisting of five volumes The work relating to the compilation and printing of statutory rules will be attended to, by the respective administrative Department which have made them under the various Acts administered by them

(c) No. As only limited number of copies of each volume have been printed in view of the financial stringency, it has not been possible to supply copies to the Legislators However twenty-two copies of the Andhra Pradesh Code have already been made available to the Legislature Secretariat and they have been requested to keep sufficient number of the copies in the Library of the Legislature for the reference of the Honourable Members. As regards rules, sufficient printed copies of the same will be made available to the Legislature Secretariat Library for the reference of the Honourable members as soon as they are printed

శ్రీ జి. శివయ్య — ఈ Codification కు సంబంధించి హైదరాబాదు స్టేటులో ఉన్న ఆక్ట్సు చాల యీ స్టేటుకు కూడా అప్లయి అవుతున్నది. అట్లాగే మద్రాసు ఆక్ట్సు, ఆంధ్ర ప్రదేశ్ స్టేటుకు అప్లయి అవుతున్నవి కనుక యివన్నీ కలిపి క్రోడీకరించి చేస్తున్నారా, లేదా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి —Codification 5 వాల్యుమ్స్ చేస్తున్నారు. No I & II consist of enactments in force in Andhra area of the State, Volumes III & IV consist of enactments in force in Telangana area of the State and Vol. V consists of enactments in force in the whole of the State.

శ్రీ జి. శివయ్య — "Acts applicable from Madras and Hyderabad States" అవి లేవు కదండీ ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి — అవి Law Commission వారు చేస్తున్నారు.

శ్రీ జి. శివయ్య — మద్రాసు ఆక్ట్సు ఉన్నాయి Act IV of 1938 ఉన్నది. That is also applicable to Andhra State now though it has been passed in the Composite Madras State There are many Acts like that where we need to search various books and collect information and see whether it is applicable to Andhra Pradesh or not. Therefore, I just request you to look into this aspect also.

శ్రీ కె వి నారాయణరెడ్డి —Codification Volume I & II ఆంధ్రలో ఉన్నవి చేశారు - Vol III, Vol. IV లో తెలంగాణాలోను ersti while Hyderabad లోవి చేశారు. Vol V లో ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినవి చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇవాళ ఆక్ట్సు అన్నీ ఎడాప్టేషన్ ఆక్టు ప్రకారం చేసినవి, available గా ఉన్నవా? ఏ సంవత్సరానికా సంవత్సరం

చేసిన ఆక్ట్సు యితర స్టేట్సులో పేర్లు అయినా పబ్లిష్ చేస్తున్నారు మనకు అసలు ఉన్నవి ఎన్ని ఆక్ట్సు— తెలియకుండా ఉంది

శ్రీ కె. వి. నారాయణరెడ్డి:—అయిదు వాల్యూమ్స్ చేశారు. 1962 తరువాత ఏ సంవత్సరానికాసంవత్సరం చేయాలని చూస్తున్నారు.

శ్రీ బి హెచ్ నరసింహారెడ్డి (తుంగతుర్తి) —Various Departments Rules ఈ codification లో భాగంగా ఉన్నదా?

శ్రీ కె వి నారాయణరెడ్డి·—Law Department లో special section ఏర్పాటు చేశారు. Departments నుంచి రూల్సు రాలేదు అవి ప్రింటింగ్ వేరే చేయాలనుకొంటున్నాము- ఏ డిపార్టుమెంటువి ఆ డిపార్టుమెంటుకు అప్పగించి.

శ్రీ సి. వి. కె. రావు·—Acts, Rules పాతవిగాని, కొత్తవిగాని బ్రిటిష్ వారు లెజిస్లేచర్సు నడిపిననాటినుంచి లెజిస్లేటర్సుకు యిచ్చే ఆనువాయితీ ఉన్నది. కాని యిప్పుడు కొద్ద కాపీలే ఉన్నవని యివ్వకుండా, సభ్యుల హక్కులను infringe చేయడానికి వీలులేదని చెబుతున్నాను. వాటి కాపీలు అందరికి సప్లయి చేయాలి.

శ్రీ కె వి నారాయణరెడ్డి —ఒక్కొక్క వాల్యూమ్ రు 22 లు ఉన్నది. ఒక సెట్ రు. 100, 110 అవుతూంది 400 sets అమ్మకానికి, 2000 డిపార్టుమెంటువైజ్ యిచ్చారు. Financial stringency పోతే అందరికీ యిచ్చే విషయం ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య·—మద్రాసు స్టేటుతో, ఆంధ్ర స్టేటులో గవర్నమెంటు పబ్లికేషన్సు అన్నీ అసెంబ్లీ మెంబర్సు అడిగితే సప్లయిచేసే పద్ధతి ఉన్నది. ఇప్పుడు ఆ పద్ధతి మార్చాల్సిన అవసరం ఎందుకువచ్చింది?

శ్రీ కె. వి నారాయణరెడ్డి —గవర్నమెంటు అందజేస్తున్నారు, ప్రత్యేకంగా ఏది కావాలో చెబితే ఆలోచిస్తాము.

శ్రీ జె మల్లారెడ్డి ( పెద్దపల్లి ) —Acts గురించి, Rules గురించి Publication Bureau లో అడిగితే లేవంటున్నారు. అవి అందరికీ అందుబాటులో దొరికే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—Law Department చేసినవి చెప్పండి, తప్పకుండా ఆలోచిస్తాము—

శ్రీ జి. శివయ్య ·—ఇవన్నీ ఏ కోర్టులోనూ తేకుండా ఉన్నందున అవస్థ పడుతున్నాము—After all, all rules and regulations are only concerned with Law Department. At least, will the books be made available for sale.

శ్రీ కె. వి నారాయణరెడ్డి :—మెంబర్సుకు సప్లయి చేయడానికి ఆలోచిస్తాము. They are available for sale.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల).—Erstwhile Hyderabad Acts, Madras Acts—integration జరుగుతోంది ఇంకా ఎన్ని integrate చేయవలసి యున్నదో లెక్కఉన్నదా ?

శ్రీ కె వి. నారాయణరెడ్డి :—770 enactments చేశారు Law Department 570 enactments చేశారు. జూలై 31 వరకు మిగతావి కూడ చేస్తారు. లేకపోతే Law Department take up చేస్తారు.

ANDHRA PRADESH HIGHWAYS EMPLOYEES UNION

507—

* 343 Q —Sarvasri A Bhagavantha Rao, (Kuchinapudi) S Jagannadham (Narasannapeta) —Will the hon Minister for Communications be pleased to state

(a) whether the Government is aware of the demands of A. P. Highways' Employees Union relating to payment of arrears to Gangmen, watchmen, etc., and security of service, and

(b) if so, what action the Government propose to take ?

Sri J. V. Narasing Rao :—(a) Yes, Sir

(b) Orders have been issued in G O. Ms No 2010, P.W.D. dated 18-8-1966 read with Memo No 5739-M1/66-67, dated 22-5-1967 for payment of arrears to gangmen in terms of G O Ms No. 74, Finance, dated 23-1-1958 and the question of sanction of similar arrears to watchmen is separately under consideration of the Government Regarding security of service, orders have been issued in G O. Ms No 1152, P W.D , dated 4-5-1966

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ సర్వీసు రూల్సు చాల అన్యాయంగా ఉన్నవి. మూడు రోజులు పనిలో ఉంటే నాలుగు రోజులు పనిలో నుంచి తీసేస్తున్నారు. Service continuity లేకుండా ఉన్నది ; Count చేయడంలేదు Security of Service లేకుండా ఉన్నది. Service regularise చేస్తారా ?

శ్రీ జె వి నరసింగరావు —రూల్సు సరిగా లేకపోతే సాదిద్ది regularise చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇది తెలంగాణాకు సంబంధించినది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు .—Gangmen చిన్నవారు. జీతాలు తక్కువ. వారికి arrears ఎందుకు ఉన్నవి.

శ్రీ జె. వి. నరసింగరావు :—అవి పాతకాలమునకు సంబంధించినవి—O S. నుంచి I. G. కి మార్చినప్పటికి త్వరలో యిచ్చి వేయాలని 1966లోనే ఆర్డర్స్ యివ్వబడినవి Bills కూడా తయారు చేశారని తెలిసింది సాధ్యమైనంత త్వరలో యిచ్చి వేస్తారు.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):—ఈ Highways Labourers కు monthly యిస్తున్నారు—Daily wages కట్టి యిస్తున్నారు. వీరు ఎన్ని సంవత్సరాల నుండియో సర్వీసులో ఉన్నారు. Service regularise చేయ

కుండా యిప్పటికి Daily wages క్రిందనే చూస్తున్నారు. మామూలుగా బంట్రోతులకు యిచ్చేట్లయినా వారికి జీతాలివ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె వి నరసింగరావు —Gang-way వారిని కొందరిని పర్మనెంటుగా చేయడానికి చూస్తాము వారు చెప్పేది వేరెకేటగిరీకి చెందినవారయితే ప్రత్యేకంగా ప్రభుత్వ దృష్టికి తెస్తే ఆలోచిస్తాము

శ్రీ సి వి. కె రావు —Gangmenకు arrears ఎప్పుడు యివ్వడం జరిగింది? Watchmen గురించి ఎంత కాలంనుంచి consideration లో ఉంది? త్వరగా ఆర్డర్సు ఇస్యూ చేస్తారా?

శ్రీ జె వి నరసింగరావు —Gangmen ఉన్నారు. 18-8-66 నాడు issue అయినది. అవన్నీ సక్రమంగా తీర్మానించి తక్షణమే పేమెంట్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నాము. అందరి Executive Engineers నుంచి reports వచ్చినవి — Concerned Treasury Offices కు వ్రాసి పంపారు. సత్వరమే పేమెంట్ చేయబడుతుంది Watchmen గురించి సత్వరంగా ప్రభుత్వంతీర్మానిస్తుంది

శ్రీ పి గున్నయ్య (పాతపట్టణం) —గ్యాంగ్ కూలీలు, రోడ్ మేస్త్రీలకు ఎరియర్స్ ఇస్తామన్నారు ఒక్కొక్క గాంగ్ కూలీకి, ఒక్కొక్క మేస్త్రీకి ఎంత ఇస్తారు? వీళ్లంతా మాపార్టీమీద కోపంగా ఉన్నారు. దయచేసి వీరి విషయంలో తప్పనిసరిగా పూజ్యులైన మంత్రిగారు చెప్పినట్లు ఆ రూల్సుచేసి వారిని పర్మనెంట్ చేసే ఏర్పాటు చేయాలి. ఈ గ్యాంగ్ కూలీలు, మేస్త్రీలు అందరుకలిసి లక్షల మంది ఉన్నారు వీరందరు మన కాంగ్రెసు పార్టీకి వచ్చే ఏర్పాటుచేయండి.

శ్రీ జె వి. నరసింగరావు :— ఈ గ్యాంగ్ కూలీలు 80 పర్సెంట్ పర్మనెంట్ రిటెన్షన్ కొరకు—5,476 మంది గ్యాంగుమజదూర్స్ గురించి—ఒక ప్రపోజల్ ఉంది. సాధ్యమైనంత తొందరగా దానిని పరిష్కారం చేస్తాము.

Sri C V. K Rao .– I object to the remarks of the hon. Member which has no relevance to this issue–that gang coolies may be brought to the Congress side.

Mr Speaker – Your objection is there on the record, Mr Rao

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు .—అధ్యక్షా, మంత్రిగారు ఈ గాంగ్ మెన్ గురించి కొన్ని సాధకబాధకాలు ఉన్నవని చెప్పారు. ఆ సాధకబాధకాలు ఎలాంటివి?

శ్రీ జె వి నరసింగరావు —పేమెంట్ లో సాధకబాధకాలు అంటే—వీరు మొదలు ఏమి ఆర్డర్ ఇచ్చారంటే-లోకల్ డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్స్ అప్పర్ డివిజన్ ఆడిటర్స్ ఆఫ్ ఎగ్జామినర్ ఆఫ్ లోకల్ ఫండ్స్ ఎకౌంట్స్ తొందరగా వెరిఫై చేసి పేమెంట్ చేయాలన్నారు. అది సాధ్యం కాదని వారుకొన్ని ఇబ్బందులు చూపెట్టారు. తర్వాత ట్రెజరీ ఆఫీసర్స్ చే చేయమన్నారు. వారు ఒక క్లారిఫికేషన్ అడిగారు. ఇవన్నీ మా దృష్టికి రాగానే ట్రెజరీ తొందరగా పేమెంట్ చేయాలని ఆర్డర్స్ అయిపోయాయి. ఇదంతా.

అయినది. బిల్స్ సబ్‌మిట్ అయినవి. అబ్‌జక్షన్స్ రెయిజ్ చేయలేదు. పేమెంట్స్ తప్పకుండా సత్వరంగా అయిపోతాయి.

శ్రీ ఆర్. మహానంద — ఈ గాంగ్ కూలీలను ఒక చోట పని అయిపోగానే ఇంకోచోటకు పంపిస్తున్నారు. ఇపుడు అనంతపురం జిల్లాలో పనిచేసిన వారిని నెల్లూరు జిల్లాకు పంపించారు అట్లా లేకుండా వీలున్నంత వరకు ఎక్కడి గాంగ్ కూలీలను అక్కడే ఎబ్‌సార్బ్ చేయటానికి ప్రయత్నం చేస్తూ ప్రభుత్వం ఉత్తరువు చేస్తుందా ?

శ్రీ జె. వి నరసింగరావు :—సాధ్యమైనంతవరకు ఎక్కడివారు అక్కడే ఉంటారు. ఇంకా ఎక్కడైనా అటువంటి ప్రత్యేక పరిస్థితి ఉంటే, గౌ. సభ్యులు ప్రత్యేకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే దానిని గురించి పరిశీలన చేస్తాము.

### Repairs to Vijayawada and Hyderabad Road

508—

* 339 Q.—Sri N. Raghavareddy (Nakrekal) :—Will the hon. Minister for Communications be pleased to state ·

(a) the number of times the road between 73rd mile to 80th mile on the Hyderabad–Vijayawada National Highway has been repaired so far from 1965, and

(b) the amount of expenditure incurred on the said repairs ?

Sri J V. Narsing Rao ·—(a) It is the practice of the department to maintain every bit of Government road and do repairs as and when they are due. In the case of Hyderabad–Vijayawada Road between miles 73/0 to 80/0 the same practice has been followed The nature of repairs carried out is .–

i. Repairs to the road by Gang Mazdoors;

ii. Patch work in B. T Surface, and

iii. Repairs to erroded berms in Kaithapalli Village.

(b) An amount of Rs 62,981 has been spent on the above repairs so far in this road from Mile 60/0 to 100/0, which covers this bit also.

In addition to this, special repairs have been carried on this road for widening carriage way to 22' width; from M. 74–80 of Sholapur-Hyderabad – Vijayawada Road, sanction was given for Rs. 10,49,000; the actual expenditure on this work so far however is Rs. 12,59,831.

Sri G. Sivapya ·—I submit that is not a straight answer to the question. It has been asked how many times the road between so and so to so and so places has been repaired. This is a specific question. From 1965, how many times it has been repaired in between those places. From there we can develop supplementaries.

Sri J. V. Narasing Rao :—I submit it is a continuous process. How the repairs are carried out also, I have given details.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు — ఈ ఏడుమైళ్ల మధ్య 1965 వ సంవత్సరంలో ఎన్నిసార్లు రిపేర్ చేశారు ?

శ్రీ జె వి. నరసింగరావు — నేను చెప్పాను. రిపేర్స్ చేసే పద్ధతులు మూడు—ఒకటి—రిపేర్స్ బై గాంగ్ మజ్‌దూర్స్. వారు కంటిన్యుయస్‌గా పని చేస్తూ ఉంటారు ఎన్నిసార్లు అన్న ప్రశ్న ఉండదు. వారు ప్రతిదినము ప్రతి సారి చేస్తూ ఉంటారు ఆ రీచ్‌లో కూడ గ్యాంగ్ మజ్‌దూర్స్ పనిచేస్తూపోయారు. పేచ్ వర్క్ ఇన్ బి టి. సర్ ఫేస్—అది కూడ కన్‌టిన్యుయస్ ప్రాసెస్. ఎక్కడెక్కడ పేచ్‌వర్క్ మేరకు వారు పనిచేస్తూనే పోతూఉంటారు. మూడు—Repairs to eroded bunds in Khittapalli village అది మాత్రం ఒక సారి చేశారు. ఆ ఎమౌంట్ ఎంతఖర్చు అయిందో అది కూడ మనవిచేశాను. ఇంకా ఏదైనా బ్రీచ్ అయితే—ఇన్నిసార్లు ఫలానిది బ్రీచ్ అయింది, మీరు ఎన్ని సార్లు రిపేర్ చేశారు. అని ఏదన్నా సూటిగా ప్రశ్న ఉంటే అది చెప్పవచ్చును.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఇక్కడ రిపేర్స్ అంటే—గాంగ్ మెన్ చేసేటటువంటి రొటీన్‌వర్క్ కాదు. రిపేర్స్ అంటే, టెండర్స్ పిలిచి, కంట్రాక్టర్‌ను పెట్టి కొంతడబ్బు ఖర్చు పెడుతూఉంటారు ఆ విధంగా ఒక్కొక్క రోడ్ పైన సంవత్సరానికి రెండు మూడు సార్లు జరుగుతుంది. దానివల్ల కొంత డబ్బు వేస్ట్ అవుతున్నది. దానిని గురించి యీ ప్రశ్న వచ్చింది

శ్రీ జె. వి నరసింగరావు .— ప్రత్యేకంగా ఏదైనా విషయం చెబితే తప్ప నేను మనవిచేయవలసింది ఇంతే. స్పెషల్ రిపేర్స్ ఆ రోడ్ పైన చేయ బడినవి, 12 లక్షలు ఖర్చు అయినదని చెప్పాను. స్పెషల్ రిపేర్స్ ఒకసారి అవుతవి. ప్రతిసారి అయ్యేవి కావు

Mr Speaker — The question refers to major repairs. Is it not so? They are being done by the gang men

శ్రీ బి. హెచ్ నరసింహారెడ్డి .—ఇపుడు అడిగిన ప్రశ్న మెయిన్‌టెయిన్ సమస్యకాదు రిపేర్స్ సమస్య, ఈ రోడ్ పైన మేము నిత్యం నడుస్తూఉంటాము. ఆ రోడ్ పైన చౌటుప్పలవద్ద, అవుడిపాములవద్ద యీ 73-80 మైళ్ల మధ్య కొన్ని బ్రీచెస్ పడినవి ఆ బ్రీచెస్ ఒకసారి కడితే మళ్ళీ పోవటం, మళ్ళీ కట్టటం మళ్ళీ పోవటం ఇట్లా వరుసగా నడిచి కొన్ని కోట్ల రు.లు నష్టమవుతున్నది; అన్నది జనరల్ పబ్లిక్ యొక్క అభిప్రాయము. ఎపుడూ అక్కడ మాకు వినబడు వస్తున్న సమస్య అక్కడ రిపేర్స్‌చేసే పద్ధతి, అక్కడ కంట్రాక్టర్స్ యొక్క పద్ధతి, దీనిని గురించి గవర్నమెంట్ యొక్క విధానము చాలా లోపభూ యిష్టంగా ఉన్నది. పబ్లిక్ ధనం వ్యర్థం అవుతున్నది. అందుచేత అక్కడ ఫలానా రిపేర్స్ ఎన్నిసార్లు జరిగింది. ఎంత ఖర్చుఅయినది అని ఇక్కడ ప్రశ్న. దానికి మంత్రిగారు మెయిన్‌టెనెన్స్ వర్క్, గ్యాంగ్ మజ్‌దూర్స్ యొక్క కార్యక్రమం చెబుతున్నారు. సమస్య అది కాదు. అందువల్ల దానికి ఎంత ఖర్చయినది ?

శ్రీ జె వి నరసింగరావు — స్పెషల్ రిపేర్స్ గురించి కూడ నేను మనవిచేశాను రు 12,59,831 ఖర్చు అయినది స్పెషల్ రిపేర్స్ ఒకసారే అయినవి. తర్వాత ఆ రిపేర్స్ పైనకూడ 62 వేలు ఏదైతే ఖర్చు అయినదో దానికి ఐటమ్స్ కూడ ఉన్నవి Maintenance of Gang Mazdoors, giving high berms, patch work like earthen bund for Rs 571/-; Rs 591/- repairs to eroded berms, maintenance between 75th mile to 100 mile యీ ఐటమ్స్ తప్ప వేరే ఏదీ ఏమీ లేదు ప్రత్యేకంగా ఫలానాచోట బ్రీచ్ అయినదంటే–ప్రశ్న వేయండి. దానికి తగిన సమాధానం చెబుతాను.

Sri R. Rajgopal Reddy (Lakkireddipalli) —This question refers to seven miles road. But the Minister says he has spent more than Rs 12 lakhs It looks as though it could not be spent on minor repairs There is something fishy about it. I request the Minister to throw some light on it.

Sri J V Narasing Rao —On maintenance we spent Rs. 62,981 about which also I gave details Special repairs on the specially maintained berm for widening the carriage way to 22 ft wide from 74 to 80 mile, it was sanctioned for Rs 10,49,000 Actually we spent Rs. 12,55,831. There is nothing fishy about anything

Sri R. Rajagopal Reddy .—The Minister's reply is not convincing.

Sri J V Narsing Rao —Only once it was spent and if there was any discrepancy, I will look into it But the hon. Member must put a specific question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ క్వచ్చన్ స్పెసిఫిక్ క్వచ్చన్ యే, ఆరునెలలకు ఒకసారి బ్రీచ్ అయినట్లు దానికి చేసినట్లు చెబుతున్నారు. ఆరునెలలకు చేసిన బ్రీచ్ మళ్ళీ మూడు నెలలకే పోయేటట్లు కడుతూ డబ్బు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అందువల్ల చేసేది పర్మినెంట్ గా ఉండేటట్లు చేయాలి. లేకపోతే ప్రయాణీకులు ఆరునెలలకు ఒకసారి ఇబ్బంది పడవలసి వస్తుంది అది చాలా మేజర్ రోడ్. ఆంధ్రఏరియా నుండి వచ్చే ట్రాఫిక్ అంతా ఆ రోడ్ మీదనుండే వస్తుంది. చౌటుప్పలవద్ద ఎపుడూ బ్రీచెస్ యే ఎందుకు జరుగుతుంది ? ఈ రిపేర్స్ వాటికి పెట్టే డబ్బు 12 లక్షల రు. అగుపడుతున్నది. ఫలితం ఏమీ కనబడటంలేదు. దీని విషయంలో ఏదన్నా లోపలికిపోయి ఎంక్వయిరీ చేయిస్తారా ? అక్కడ వ్యవహారం అంతా సస్పిషస్ గా ఉంది.

శ్రీ జె.వి. నరసింగరావు:—ప్రశ్న-73-80—మైళ్ళ మధ్యకు సంబంధించింది. ఆ మధ్య బ్రీచ్ అన్న ప్రశ్నయే లేదు. ఇంతవరకు జరిగిన పనులన్నీ తమ ఎదుట పెట్టాను.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల్):— లక్షా 50 వేలు, 12 లక్షలు ఏ సంవత్సరం పెట్టారు?

శ్రీ జె. వి. నరసింగరావు:— వివరాలు లేవు.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపూరు) — 1965 నుంచి ఎన్నిసార్లు repair చేశారు. దానికి ఎంత వ్యయం అయింది అనేది ప్రశ్న. ఆ సంవత్సరానిదే మీ దగ్గర లేనప్పుడు ఈ జవాబుకు ప్రశ్నకు ఏమి సంబంధం?

శ్రీ జె. వి నరసింగరావు:— అదికాదు Special repairs కొరకు అడిగారు కాని ఈ repairs వరకు ఉన్నది Rs 18,283, 1964-65 maintenance of gang mazdoors, high berms mile 75 to 92—4, 445 rupees That is in 64-65 Patch work in miles 65 to 100 during 1964-65, Rs 5413. Laying earthen bund across some crossings in mile 75/6 Rs 591 Repairs in Mile 73/6, Rs 9,865, maintenance of gangs in mile 75 during 65-66, Rs. 5,422/-, maintenance of gang men during 1965-66, Rs 7,675, maintenance of gang men during 1966-67, Rs 11,333

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — వారు చెప్పిన maintenance సమస్య పెద్ద యిబ్బంది లేదు సాధారణంగా జరగవు ఇప్పుడు వారు తెలవిచ్చిన దానివల్ల 6 మైళ్ళపైన road widen చేయడానికి 12 లక్షలు రూపాయలు ఖర్చు అయినట్లు తెలుస్తున్నది ఇది జరగవలసిందేనా? మన estimates ప్రకారం Engineering technique ప్రకారం వాస్తవమైన ఖర్చేనా?

శ్రీ జె వి. నరసింగరావు — వాస్తవమైన ఖర్చే. దానికి ఏవైనా వివరాలు కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయండి ఆ వివరాలన్నీ ముందు పెడతాను.

### REPAIRS TO HIGHWAYS

509—

* 12 Q —Sri P Gunnayya :—Will the hon. Minister for Communications be pleased to state

(a) the amount sanctioned towards the repairs of highways roads during the years 1966 and 1967 in Srikakulam District; and

(b) the names of the roads repaired and their length in miles ?

Sri J. V. Narsing Rao — (a) Amounts towards the repairs of the roads are sanctioned for a financial year and not for a calender year. The amount sanctioned for the financial year 1966-67 under repairs grants is Rs. 20,03,000.

(b) A list of the names of the roads repaired, their length in miles, is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[ Vide answer to clause (b) of L. A Q. No. 509 (* 12) ]

ROADS REPAIRED AND MAINTAINED IN SRIKAKULAM DISTRICT DURING 1966-67.

NATIONAL HIGHWAYS

| | | | |
|---|---|---|---|
| (1) Madras-Calcutta Road | 528/0 to 633/6+143 | | 105-6-143 |
| (2) Vijayanagaram Central Province road | 17/0 to 29/5 | | 12-5-0 |
| (3) Rambhadrapuram-Itika-valasa road. | 0/0 to 10/5+330 | | 10-5-330 |
| (4) Itikavalasa - Jayapur road. | 0/0 to 4/6+360 | | 4-6-360 |
| | | | 133-7-173 |

STATE HIGHWAYS

| | | |
|---|---|---|
| (1) Vijayanagaram Central Province road | 29/5 to 67/4+580 | 37-7-580 |
| (2) Rambhadrapuram-Rajam road | 0/0 to 25/1+400 | 25-1-400 |
| (3) Rajam - Chilakapalem road. | 0/0 to 17/2 | 17-2-0 |
| (4) Srikakulam - Kalinga-patnam road | 0/0 to 17/0 | 17-0-0 |
| (5) Palakonda - Parvatipur road | 0/0 to 28/5+100 | 28-5-100 |
| (6) Srikakulam - Palakonda | 0/0 to 25/0+490 | 25-0-490 |
| | | 150-1-250 |

MAJOR DISTRICT ROADS :

| | | |
|---|---|---|
| (1) Vijayanagaram - Pala-konda road. | 15/0 to 43/4 | 28-4-0 |
| (2) Nellimarla - Ramastha-lam road | 12/0 to 17/7 | 5-7-0 |
| (3) Cheepurupalli to Laveru road | 0/0 to 13/0 | 13-0-0 |
| (4) Saluru - Makkuva road | 0/0 to 11/4 | 11-4-0 |
| (5) Jarjangiri - Jagannatha-puram road. | 15/0 to 22/7 | 7-7-0 |
| (6) Bobbili-Balzipeta road. | 0/0 to 14/2 | 14-2-0 |
| (7) Parvathipuram - Kora-putti road. | 0/0 to 7/7+498 | 7-7-498 |

| | | | |
|---|---|---|---|
| (8) | Gara-Chintada road | 0/0 to 11/0+420 | 11-0-420 |
| (9) | Alikam-Bathili road | 0/0 to 52/5 | 52-5-0 |
| (10) | Haddubhangi-Palakonda road. | 0/3+390 to 13/2 | 12-6-270 |
| (11) | Kimidi – Calingapatnam road | 1/6 to 35/0 | 32-2-0 |
| | (This road M. C Road in M i e 0-4 furlongs) | 17/6 to 18/2 | |
| (12) | Mahendrathanaya-Meliaputti road. | 0/0 to 15/6+310 | 15-6-310 |
| (13) | -do- | 25/0+165 to 26/5+65 | 1-4-510 |
| (14) | Kasibugga to Vajrapukathuru | 0/0 to 4/1+462 | 4-1-462 |
| (15) | Khojimia – Rajpuram Kavitti road. | 0/0 to 5/4 | 5-4-0 |
| (16) | Kaviti to meet 631/2 of Madras – Calcutta road via, Edupuram | 0/0 to 7/4 | 7-4-0 |
| (17) | Mel puthi – Nawpada road | 6/0+542 to 24/1+530 | 18-0-648 |
| (18) | Navpada-Kaviti road | 0/0 to 13/6 | 13-6-0 |
| (19) | Tekkeli-Temburu road | 0/0 to 8/2 | 8-2-0 |
| (20) | Cheekoti Village road. | 0/0 to 2/5 | 2-5-0 |
| (21) | Donkinivalasa Railway feeder road | 0/0 to 1/2 | 1-2-0 |
| (22) | Parvathipur – Gunpur road | 6/2+465 to 31/0+98 | 24-5-293 |
| (23) | Kimidi-Poondi road | 4/2+167 to 26/0 | 21-4-493 |
| (24) | Kanchili – Baruwa road. | 0/0 to 5/5+310 | 5-5-310 |
| (25) | Kirlam-Baruwa road. | 0/0 to 2/4 | 2-4-0 |
| (26) | Ichapur-Jarda road | 0/0 to 3/4+532 | 3-4-532 |
| (27) | Sompeta – Manikyapuram-Kaviti road. | 0/0 to 9/5+220 | 9-5-220 |
| (28) | Elwinpeta – Ramannaguda road. | 0/0 to 11/7+200 | 11-7-200 |
| (29) | Kurupam – Mulugada road. | 0/0 to 10/0 | 10-0-0 |
| (30) | Palakonda-Seethampeta road. | 3/0 to 9/0 | 6-0-0 |
| | | | 369-7-550 |

శ్రీ పి. గున్నయ్య — శ్రీకాకుళంజిల్లాలో రోడ్లు కొంతవరకు మరమ్మతు అయిందని చెపుతున్నారు సంతోషమే. ఆ రోడ్లు సన్నంగా ఉన్నందు వల్ల రానుపోను లారీలు బస్సులు వచ్చినందువల్ల చాల ప్రమాదాలు కలుగుతున్నాయి. అందుచేత కనీసం main roads నైనా వెడల్పుచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు.— సాధ్యమైనంతవరకు చేస్తూనే ఉన్నాము.

శ్రీ డి. వెంకయ్య (మధిర).— Highways roads repair చేయడం, metalling యిదంతా, బహుశః తమరు కూడ చూస్తూనేఉంటారు. Fainancial Year ending లోపల పూర్తి చేయాలి అంటారు. సంవత్సరం పొడుగునా తారు డబ్బాలు, metal అంతా రోడ్డుప్రక్కన ఉంటుంది. మార్చి 15 వ తారీఖు తరువాత ప్రారంభించి పెట్రోమాక్స్ lights పెట్టుకొని 31 లోపల పూర్తి చేయడం, ఏప్రిల్ నెలలో మరల repairs కు రావడం, అన్నిచోట్ల యిట్లా జరుగుతూ ఉన్నది. దీనిని మంత్రిగారు దృష్టికి తీసుకొని యికమీదటనైనా అట్లా జరగకుండా చూస్తారా?

శ్రీ జె వి నరసింగరావు·— అట్లా ఏవైన ప్రదేశాలలో జరుగుతూఉంటే జరగకుండా చూస్తాము. సభ్యులు ఏవైన ప్రత్యేక ప్రదేశాలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చు

శ్రీ టి పాపారావు (నగరికటకం)·— శ్రీకాకుళం జిల్లాలో Highways roads ఒరిస్సాకు శ్రీకాకుళమునకు మధ్య ఉండే centre లో బాగా ఉన్న రోడ్లు యావత్తు ఒరిస్సా రోడ్లు, చెడ్డగా ఉన్నరోడ్లు Andhra border అని అనుకుంటు న్నారు State prestige కైనా ఆంధ్ర, ఒరిస్సా మధ్య ఉన్న రోడ్లు బాగు చేయడానికి ప్రభుత్వం వెంటనే action తీసుకుంటారా?

శ్రీ జె వి నరసింగరావు·— తగాదాలో ఉన్నది అది అయ్యేంతవరకు మనం ఏదైన చేస్తే అ ప్రాంతం వారిది అని నిర్ణయం అయితే అనవసరంగా డబ్బు ఖర్చు అవుతుంది కనుక యిప్పుడు చేయడానికి వీలులేదు.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు — Specific instance అన్నారు. Election కు ముందు ప్రైమ్ మినిస్టరుగారు సిరిసిల్లకు వచ్చేసందర్భంలో మూడు రోజులముందే కరీంనగర్ సిరిసిల్ల రోడ్డు repair చేయమని 20, 25 వేల రూపాయలు ఖర్చుపెట్టారు మూడవ రోజు ప్రైమ్‌మినిస్టర్‌గారు రాకముందే కొట్టుకుపోయింది ఆ విధంగా repairs జరుగుతున్నాయి. ఇది పరిశీలన చేస్తారా?

Sri J V NarasingaRao — I will enquire into that if there is any such thing

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆ border roads విషయంలో conflict ఉన్నది అంటున్నారు Borders లో యింకా conflict ఏమిటి? అదంతా యిదివరకే decide అయి, demarcation అయిపోయింది. 1936 వ సంవత్సరంలోనే అయిపోయింది. ఇప్పుడు మళ్ళీ ఏమి తగాదా వచ్చినది. ఎందువల్ల మీరు ఆ మాట చెప్పవలసివచ్చినదో మాకు బోధపడడంలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు — ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు మీముందు పెడతాను. కొన్ని గ్రామాలు వారి నియోజక వర్గంలో ఉన్నదని వారు ఓటింగ్ చేయించుకున్నారు. మన నియోజకవర్గంలో కూడ include అయిన గ్రామాలు ఉన్నాయి. ఆ సమస్య పరిష్కారం అయ్యేదాకా ఆ రోడ్లపైన ఎంత డబ్బు ఖర్చుపెట్టినా వృథా అవుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ విషయాలు పరిష్కారం కావాలని యిప్పుడు ఏమి పనిచేయడంలేదు.

శ్రీ సి. వి. కె రావు —ఇందులో మంత్రిగారు యిచ్చిన statement లో Madras-Calcutta road ఆయన చూచారో లేదో నాకు అనుమానం. 5 28 % to 633-3/6 అని సర్వే నంబర్లో ఏటిటో నాకు అర్థం కావడంలేదు. తరువాత 105, 6143 అని ఉన్నది. ఇది ఏమిటి? మైళ్ళా, ఫర్లాంగులా, గజాలా? Total 367 సంఖ్య. అది ఏమిటో లెక్క తెలియాలి. దీనికి 20 లక్షలు ఖర్చు పెట్టాము అంటున్నారు. లెక్కవేసి మైలుకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పగలరా? ఆ statement ను ఆయన చూసి ఉండరు ఆ statement లో 3 column ఉన్నాయి. ఒకటి రోడ్డు, రెండవది లెక్కలు, మూడవది యింకొక లెక్కలు. దీనికి మొత్తం రు 20 లక్షల మూడువేలు ఖర్చు పెట్టారని ఆయన సమాధానం చెప్పారు. Unit కు ఎంత ఖర్చు అయినది అంటే మైలుకు ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ జె. వి నరసింగరావు —మైలుకు అని కాదు వివరాలన్నీ యిచ్చాము. ఏ మైలుకింద ఎంత అనేది వివరాలన్నీ ఉన్నాయి.

శ్రీ సి. వి. కె. రావు .—ఎన్ని మైళ్ళు?

Sri J. V. Narasinga Rao - I will supply the information, Sir. ఫలానా మైలునుంచి ఫలానా మైలువరకు అని ఆ వివరాలన్నీ ఉన్నాయి.

Mr Speaker —The hon Minister may please add up all those things and tell him.

Sri J V. Narasinga Rao .— I will supply the information, Sir.

శ్రీ సి వి కె. రావు .—వారు యిచ్చిన statement ను చూడమనండి. Table మీద పెట్టిన statement లోనిదే నేను అడిగేది. అది మైళ్ళా, మరి ఏమిటి అని అడుగుతున్నాను.

శ్రీ టి. పాపారావు — ఒరిస్సాకు ఆంధ్రకు తగాదాలు ఉన్నాయని గౌరవనీయులైన మంత్రిగారు శెలవిచ్చారు. అలాంటి తగాదాలు యిదివరకు ఎప్పుడో settle అయిపోయినాయి. అక్కడ ఏమి తగాదాలు లేవు. పోతే పార్వతీపురం తాలూకా దగ్గర కొన్ని villages మనవి ఏవో వాళ్ళు occupy చేసుకొని అక్కడ ఏవో కొన్ని collections జరుగుతున్నాయి అని చెప్పారు. దానిని గురించి ప్రత్యేకంగా నేను యిదివరకే question వేసి ఉన్నాను. అంతేగాని అక్కడ మనకు వారికి రోడ్డుగురించి ఏమి తగాదాలు లేవుకాబట్టి వెంటనే action తీసుకుంటారా?

శ్రీ జె. వి. నరసింగరావు — తగాదాలేని ప్రదేశాలలో ప్రభుత్వం Roads బాగుచేసే ప్రయత్నం చేస్తుంది.

PALAR BASIN SCHEME

510—

* 1038 Q —Sri T C Rajan (Palamaner) :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether there is any proposal with the Government to abolish "Palar Basin" Rules in Chittor district, and

(b) if so, when it will come into effect ?

Sri S. Sidda Reddy .—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ టి సి రాజన్ — మనకు స్వతంత్రం రాకముందు పాలారు బేసిన్ స్కీము అని ఉన్నది. చిత్తూరు జిల్లాలో 5 తాలూకాలలో పడే వర్షపు నీటిని రైతులు ఉపయోగించుకోడానికి ఆ చట్టంవల్ల వీలులేదు. చెంగల్పట్ జిల్లాలో ఉండేవారు ఆ నీటితో వ్యవసాయం చేసుకోవాలిగాని చిత్తూరు జిల్లావారికి దానిపైన అధికారంలేదు. స్వతంత్రం వచ్చిన తరువాత ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాతకూడ వీలులేదని అంటే అర్థం ఏమిటో శెలవిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఇది చాలా కాలంగా ఉన్న సమస్య ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాత చాల concession యివ్వడం జరిగింది ఇప్పుడు ఉన్న పరిస్థితులలో sinking of wells or tube wells, for irrigating dry lands in the basin, దానికి ఏమి అభ్యంతరం లేదు Extending or irrigating the dry lands after favourable north east monsoon అభ్యంతరం లేదు. Individual గా pump sets పెట్టుకున్నా ఏమి అభ్యంతరంలేదు. అంతే కాకుండా 5,500 ఎకరాలకు చిన్న చిన్న irrigation sources కూడ ఏర్పాటు చేయాలని, అది investigation కూడ జరుగుతున్నది.

శ్రీ టి. సి. రాజన్ :— ఈ స్కీమువల్ల యిక్కడ కొత్తగా చెరువులు కట్టడానికి వీలులేదు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — 5500 ఎకరాలకు సరిపోను చిన్నచిన్న schemes take up చెయ్యాలని ప్రభుత్వం అనుకుంది. ఆ సర్వే various stageలో వుంది.

Sri G Siviah .— Sir, to the most disadvantage of the people living there, what are the special reasons for the Government to accept the rules under the Palar basin? One more submission Sir, it is a most unfortunate and disadvantageous to accept the principle of accepting 5 thousand acres in the entire area This covers about six taluks in the area covering about 7 lakhs of people.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — ఈనది మైసూరు, మద్రాసు, ఆంధ్ర యీమూడు రాష్ట్రాలలోను ప్రవహిస్తున్నది. 1931 కు ముందు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అనేక వ్యవహారాలు జరిగినవి. నీరు వుపయోగించడం జరిగింది. 1931 లో

ఒక కమిటీని నియమించడం, ఆ కమిటీ రిపోర్టు యివ్వడం, తరువాత మద్రాసు గవర్నమెంటు నిర్ణయం తీసుకోవడం జరిగింది ఆనాటి రెస్ట్రిక్షన్సు చాలా కఠినంగా వున్నాయి "No new works— should be constructed in the Palar basin and no extension of the existing works should be undertaken with the object of increasing the water accounted or drawn up by them. No dry lands in palar basin should be transferred to and registered as wet, no single crop land should be registered as double-crop wet. ఇటువంటి షరతులువున్నవి. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత అనేకసార్లు అనేక విధాలుగా వాటిని examine చేసి చాలా వరకు relax చేయడం జరిగింది. 38 లో first time మద్రాసు గవర్నమెంటువారే existing first crop కు, existing second crop third crop కు అధనంతరం లేకుండా relax చేశారు. తరువాత మళ్లీ 1948 లో striking of tube wells to irrigate dry lands after favourable monsoon అనే వాటికి exemption యిచ్చారు. 53 లో మళ్ళీ ఒక సారి ఆలోచించి individuals lift irrigation ను గాను అవకాశం యిచ్చారు తరువాత కలెక్టరు. ఛీఫ్ ఇంజనీరు. యిర్రిగేషన్‌తో ఆలోచించి నేను యిప్పుడు చెప్పినట్లుగా 5,500 ఎకరాలకు సరిపోను చిన్న చిన్న సోర్సెస్ ఏర్పాటు చేసుకోవచ్చునని యిదివరకు టెంపరరీగా యిచ్చినది పర్మనెంట్ చేస్తూ ఆర్డర్సు 14-3-63 న యివ్వడం జరిగింది.

TADUVAYI PUMPING SCHEME

511—

* 1118 Q —Sri Vavilala Gopalakrishnayya —Will the hon. Minister for Irrigation be pleased to state .

the stage at which the Taduvayi Pumping Scheme in Sattenapalli Taluk stands ?

Sri S. Sidda Reddy —The proposals are being re-examined.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏ stage లో వున్నదో చెప్పగలరా ?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి :—ఇదింకా examination stage లో వున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆ stage దాటింది. కృష్ణా జిల్లా నుండి electicity యిక్కడికి తీసుకురావాలనే proposal K. L. Rao గారు యిచ్చారు అది ఏ stage లో వుంది ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—దీనిని గురించే చెప్పాను. ఇదివరకు ఇన్వెస్టిగేట్ చేసి ఎస్టిమెట్సు తయారు చేయడం జరిగింది 4 లక్షల 95 వేల రూపాయలు దీనికి ఖర్చవుతుంది 500 ఎకరాలు మాత్రమే సేద్యమవుతుంది. ఖర్చులు ఎకరానికి 62 రూపాయిల దాకా అవుతుంది ఎకరానికి tapping ఖర్చు 786 రూపాయిల వరకూ అవుతుంది. Lift irrigation schemes లో యింత ఖర్చు పెట్టడం remunerative కాదని అనుకోవడం జరిగింది. అయినప్పటికి కె. యల్. రావుగారు దీనిని చూపి సలహా యిచ్చారట. దీనిని దృష్టిలో పెట్టుకుని తిరిగి examine చేయడం జరుగుతున్నది.

DEVELOPMENT OF KOLLERU AREA

512—

* 420 Q —Sri Ch Panduranga Rao —Will the hon Minister for Irrigation be pleased to state

(a) whether the Government have appointed any High Power Committee to submit a report to the Government for the development of Kolleru area,

(b) if so, who are the members of the Committee, and

(c) is there any time-limit prescribed for the submission of the report?

Sri S Sidda Reddy —(a) No, Sir.

(b) & (c) Do not arise

శ్రీ ఎం వెంకటనారాయణ —కొల్లేరు ప్రాంతం అభివృద్ధి అంటే రెండు మూడు రకాలుగా వున్నది వ్యవసాయాభివృద్ధితో బాటుగా చూడ చక్కని ప్రదేశంగనుక టూరిస్టు ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన లేవైనా వున్నయా!

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —అది టూరిజంకు సంబంధించిన విషయం.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —మిత్రా కమిటీ flood తగ్గించడానికి కొన్ని సూచనలు చేసినది ఆపని గనుక immediateగా చేయక పోవడంవల్లనే food production లో దెబ్బ తింటున్నాం వెంటనే ఆపనులు చేయించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —మిత్రా కమిటీ first stage అనీ, second stageఅని proposals యిచ్చింది. first second stages కలిపి నిన్న నేను చెప్పినట్లుగా 27 కోట్ల రూపాయల వరకూ వుంటుంది ఒక్క first stage చూపినా 18 కోట్ల చిల్లరవుంది. రివైజ్ చేసి పంపించమనడం జరిగింది. అది 10 కోట్ల వరకూ వుంటుంది. దీనిని మొత్తం మన Stage భరించడం కష్టం. World Bank తో correspond చేస్తున్నాం. ఈ plan లో దాదాపు 3 కోట్ల వరకు flood relief కొరకు పెట్టాము ఈ సంవత్సరం 5 లక్షల వరకు వుంది. దీనిని వీలయినంత త్వరగా తీసుకోవడానికే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది

APPEALS PENDING IN HIGH COURT

513—

* 490 Q —Sri A. Eswara Reddy (Tirupathi).—Will the hon. Minister for Planning and Law be pleased to state

the number of appeals pending in the High Court for over one year, in which parties have appealed against the sentence of life imprisonment?

Sri K V Narayan Reddy —202, Sir.

శ్రీ ఎ. ఈశ్వర్ రెడ్డి :— ఇన్ని కేసులు వున్నవిగదా! early disposal కుగాను యింకా ఎంతమంది జడ్జిలను appoint చేసి పూర్తి చేయిస్తారు?

Sri K V. Narayana Reddy —I would like to draw the attention of the Hon'ble Member to Arts 211 and 246 of the Constitution which says that no discussion should be permitted on the floor of the Legislature with regard to the conduct of the Judges and the conduct of the work in the High Court So, I cannot . .

Mr Speaker —I suppose the conduct of Judges here is not under discussion now.

Sri K V Narayana Reddy —No, Sir. Even the work in the High Courts also cannot be discussed

Mr Speaker —Who says ? I have gone through the entire correspondence The department people still seem to be of the same view It is not as if the conduct of any judge is under discussion here. What the Members are interested in is how many appeals are pending and it is necessary for the appointment of more judges for speedy disposal of the cases

Sri K V Narayana Reddy :—Yes, Sir That will be looked into

The Chief Minister (Sri K Brahmananda Reddy) —The proposals are pending with the Government of India, Sir

Mr Speaker —That is all right If he cannot say how many appeals are pending in the High Court .I do not know ?

శ్రీ సి. వెంకటరెడ్డి (పాణ్యం) — ఎంతమంది జడ్జిస్‌ను అప్పాయింట్ చెయ్యాలి, ఇంతవరకూ ఎందుకు అప్పాయింట్ చెయ్యలేదు ?

Sri K Brahmananda Reddy — All vacancies in the High Court are supposed to be filled up and recommendations have been madeto the Government of India and they are pending with them.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— Top priority యిచ్చి ఇది ముందు dispose చెయ్యమని చెప్పడానికి అవకాశం ఉంటుందా ?

Sri K Brahmananda Reddy — That is a matterfor adjustment in the High Court, Sir

శ్రీ జి. సి వెంకన్న (ఉరవకొండ) — ఫలానా కేసు ఇంత time లోగా dispose చెయ్యాలని time limit వుందా, లేకపోతే time limit పెట్టడానికి ప్రభుత్వానికి అవకాశం ఉందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అదేమీలేదు

Mr. Speaker — I do not like this sort of thing. Once a question is admitted and sent to the department, it is not for the Department to point out and say this question should not have been admitted. When a question is admitted, I examine the entire question and then admit it.

Sri K V. Narayana Reddy.— High Court also intimated us like that and drew attention to this.

Mr Speaker —I have gone through the Constitution mysel and the relevant Article in the Constitution. Certainly, discusion on the conduct of any Judge is prohibited in any Legislature

శ్రీ సి. వి. కె. రావు ·— 202 కేసులు సంవత్సరంకు పైగావున్నవి వున్నాయన్నారు ఇందులో ఎన్ని సంవత్సరంకు పైగావున్నవి, ఎన్ని రెండు సంవత్సరాలకు పైగావున్నవి

శ్రీ కె వి. నారాయణరెడ్డి ·— ఆ Details లేవు. ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

REPAIRS TO NAKIREKALLU AND THIPPARTHI ROAD

514—

* 340 Q —Sri N Raghava Reddy —Will the hon Minister for Communications be pleased to state

(a) the number of times the P W D. Road between Nakirekallu and Thipparthi has been repaired so far since 1965,

(b) the amount of expenditure incurred on the said repairs, and

(c) whether any proposal is under consideration of the Government at present to take up the repair to the said road ?

Sri J V Narsing Rao.—(a) Once

(b) Rs 8,543.

(c) No, Sir

శ్రీ బి హెచ్ నరసింహారెడ్డి ·— మా జిల్లా హెడ్ క్వార్టర్సుకు వెళ్లేదారి యీ రోడ్డు నేను మా జిల్లా హెడ్ క్వార్టర్సులో మొదటిసారిగా అడుగు పెట్టినప్పటి నుంచి యీనాటివరకు ఆ రోడ్డు రిపేరు అవుతూనేవుంది దానిమీద సెకండ్ హాండ్ మోటార్ కారు పోయినా సర్కస్ కారులాగ ఊడిపోయే పరిస్థితి వుంది. ఆ ప్రయాణీకులకు రోడ్లు రిపేరయి ఎన్నడైనా విముక్తి దొరుకుతుందా? ప్రభుత్వం దీనిని గురించి లోతుగా ఆలోచిస్తుందా ?

శ్రీ జె వి నరసింగరావు — ఆ రోడ్డు మోటారబుల్ అని రిపోర్టు వచ్చింది. వారు చెప్పినంత చెడుగావుంటే మళ్లా పరిశీలించి స్పెషల్ రిపేర్సుకు ఇంతవరకు 35,200 రు.లు శాంక్షను చేశారుగాని దురదృష్టవశాత్తు ఫండ్సు లేనందువల్ల 8,543 రు.లు మాత్రమే ఖర్చుఅయింది. మిగతా డబ్బును కూడ యీ సంవత్సరం యిబ్బంది వుందని వ్రాశారు. అయినా, ఏ విధంగా అంత యిబ్బంది కలుగకుండా చూడాలో నేను ఆలోచిస్తాను.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి — ఇందులో 1965 వ సంవత్సరం నాటి నుంచి అని స్పష్టంగా వుంది.

శ్రీ జె వి. నరసింగరావు :— దాని తరువాత శాంక్షను చేశారు 1966-67 లో ఖర్చుచేసినది మాత్రం 8,543 రు.లు మాత్రమే. మిగతాది ఎందుకు ఖర్చుచేయలేదంటే మొత్తం జిల్లాకు 7 లక్షలు శాంక్షను యిస్తే ఇక్కడ ఎక్కువ

కేటాయించడానికి అవకాశం కలుగలేదని ఎక్జిక్యూటివ్ ఇంజనీరుగారు జవాబు చెప్పారు. వారు అంత చెడ్డగా వుందంటున్నారు కాబట్టి ఆలోచించి చేస్తాము.

## MADRAS – CALCUTTA ROAD

515—

* 228 Q.—Sri P. Venkata Subbaiah (Sullurpet) :—Will the hon. Minister for Communication be pleased to state :

(a) when will the diversion road to Madras-Calcutta Road near Gudur be completed (Nellore district) ; and

(b) what are the reasons for the delay ?

Sri J. V. Narsing Rao :—(a) The Diversion road was thrown open for traffic in May, 1967 and it will be completed in all respects by the end of October, 1967.

(b) The delay is due to (i) digging of foundations for the bridge beyond the designed depth of 502 feet ; (ii) acquisition of land for guide bunds ; (iii) allowing sufficient time for earthen formation of the road to settle properly before soiling and metalling is done ; and (iv) taking up additional protective works as advised by the Government of India.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :— ఈ రోడ్డు మీద వర్క్ ఎప్పుడు ప్రారంభం చేశారు ? ఎన్నిసార్లు కొట్టుకుపోయింది ? దానిమీద ఎంత ఖర్చు అయింది ?

శ్రీ జె. వి. నరసింగరావు :— వర్క్ చాలా ముందు స్టార్ట్ చేశారు. దురదృష్టవశాత్తు, నవంబరు 1965 లో అన్‌ప్రిసిడెంటెడ్ ఫ్లడ్స్ వల్ల కొట్టుకు పోయింది. కారణమేమిటనేది ఇండియా గవర్నమెంటువారు వచ్చి పరిశీలన చేశారు. ఇనాడిక్వేట్ ప్రొవిజన్ ఆఫ్ వాటర్ వేస్—ఆ తరువాత మళ్లా 1955 లో శాంక్షను అయినదానికి—14 లక్షల 52 వేలకు 18 లక్షల 21 వేలు శాంక్షను చేసి యీ వర్క్ పూర్తి చేశారు.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి :— ఆ రోడ్డు డిస్టెన్స్ ఎంత? ఎస్టిమేటు ఎంత ? మొదటిదికాకుండా 18 లక్షల 21 వేలు శాంక్షను చేశారా ? అదికూడ కలిపా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— నెల్లూరు జిల్లాలో గూడూరు దగ్గర 58-85 మైళ్ల మధ్య 1955 లో శాంక్షను అయినది 14 లక్షల 52 వేలు. ఇప్పుడు మళ్లా రివైజ్డ్ ఎస్టిమేటు శాంక్షను అయింది. ఇది 18 లక్షల 21 వేలు.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి :— ఒరిజినల్ ఎస్టిమేటు 14 లక్షలు కాదా ఇది ?

శ్రీ జె. వి. నరసింగరావు :— నా సమాచారం ప్రకారం ఒరిజినల్ ఎస్టిమేటు 14 లక్షల 52 వేలు.

శ్రీ ఎ. మాధవరావు :— 12 సంవత్సరాలలో పూర్తి కాకపోతే ఇక ఎప్పటికి పూర్తి అవుతుంది ?

శ్రీ జె. వి. నరసింగరావు :— ఇది పూర్తి అయిపోయినట్లే. ట్రాఫిక్ లలో చేశారు. కాని మైనరు వర్క్స్ వున్నాయి, అవి తప్పకుండా యీ ఆక్టోబరుకు పూర్తి అవుతాయి. అన్నీ ఆక్టోబరులోపల పూర్తి చేయిస్తాము.

శ్రీ ధనేంకుల నరసింహం :—కలకత్తా మదరాసు రోడ్డు అతి ప్రధానమైన రోడ్డు అని ప్రభుత్వానికి తెలుసా ? సాధారణ ప్రజల రాకపోకలు స్థంభించడమే కాక మంత్రులు ప్రయాణించేటప్పుడు కూడ అక్కడక్కడ నిలిచిపోయిన విషయం ప్రభుత్వ దృష్టిలో వుందా ?

శ్రీ జె వి నరసింగరావు :—ఆ ఇబ్బందులన్నీ తొలగించాలని ప్రయత్నం చేస్తున్నాము

MADRAS – BANGALORE NATIONAL HIGHWAY

516—

* 218 Q —Sri T C Rajan :—Will the hon Minister for Communications be pleased to state

(a) whether there are any proposals to widen the Madras-Bangalore National Highway road in Palmaner town limits and to remove curves and widen the Peddachervu tank bund near Palamaner in Chittoor district,

(b) if so, the estimated cost thereof,

(c) when it will be executed,

(d) whether the Government have taken any action to evacuate the petty shops encroaching the highway road in Palamaner taluk, Chittoor district, and

(e) if so, the results thereof ?

Sri J. V Narsing Rao :—(a) No, Sir The existing carriageway is 22 feet wide, which conforms to National Highway standards except at the " Peddacheruvu Tank Bund Portion where it is 20 feet wide"

(b) and (c) —Do not arise in view of answer to clause (a) above

(d) Yes, Sir

(e) The Revenue Department in Chittoor district is taking steps for evicting encroachments The result of the action taken is awaited

శ్రీ టి. సి రాజన్ :— పలమనేరు టౌనులో రోడ్డు వెడల్పు తక్కువగా వుండడంవల్లనూ, బంక్స్‌వారు ఆక్రమించుకోవడంవల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మేము ఎన్నోసార్లు రిపోర్టు చేశాము. రిప్రజెంటేషనులు కూడ చేశాము. అయినా, వారికి ఎక్స్‌టెన్షను యిస్తూ నేవున్నారు రెవెన్యూ డిపార్టుమెంటువారు వారిని అక్కడ నుంచి తొలగించడానికి, రోడ్ వైడెన్ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— సత్వర చర్యలు తీసుకొని ఎంక్రోచ్‌మెంట్స్ లేకుండా చేస్తాము.

OVER-BRIDGE TO GUNJANA RIVER

517—

* 513 Q —Sri N Penchaliah —Will the hon Minister for Communications be pleased to state

(a) the reason for not implementing the construction of over-bridge to Gunjana river at Chitvelu on Rajampet-Chitwel road in spite of the fact that it was sanctioned several years ago , and

(b) whether there is any proposal with the Government to construct a cause way over the Gunjana in the Centre of Koduru Reddiwaripalli ?

Sri J V Narsing Rao —(a) The work was sanctioned in G O MS No 2038, P W , dated 17-8-59, but could not be taken up in the year 59-60, because the detailed investigation of the work was not completed by that time and detailed estimate and plans were not ready The subsequent detailed investigation revealed that the cost of the work would go upto about Rs 12 lakhs A revised estimate for Rs 12 lakhs was received by Government in April 1965 It has not been sanctioned for paucity of funds.

(b) Kodur - Reddivaripalli Road is a village road which is being maintained by the Panchayat Samithi The Cheif Engineer, Panchayat Raj Department who is incharge of Zilla Parishad Roads has reported that there is no proposal to construct a causeway over the Gunjana river in the centre of Koduru

శ్రీ బి రత్నసభాపతి (రాజంపేట) — జి ఒ 63 లో పాస్ చేసినట్లు చెప్పారు 65 లో రివైజ్డు ఎస్టిమేటువల్ల ఎక్కువ ఖర్చు అవుతోందన్నారు, యీ సంవత్సరమైనా తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె వి నరసింగరావు ·— డబ్బుకొరత ఉన్నది కనుక ఈ సంవత్సరం సాధ్యం కాదు.

Sri B Ratna Sabhapati ·— What is the attitude ? Why was the G. O passed any why was it not implemented ? What is the sanctity in passing such a G O ?

Sri J V. Narasinga Rao — The order was sanctioned and subsequently it was not included in the programme on account of paucity of funds

Sri B. Ratnashabapathi — I would like to know what is the meaning of the order and when the estimates are sanctioned, does it not mean that the work is ready for taking up ?

Sri J V Narasinga Rao — The estimates were proper when they were sanctioned and subsequently they were included in the programme Now, what we are doing is unless there are funds we are not even sanctioning them.

Sri B Ratnasabhapathi — That is right, Sir, but .

శ్రీ జి అచ్చన్న (సోంపేట) .— 1959 లో ఇది కట్టాలని నిర్ణయించుకున్నారు, 8 ఏండ్ల క్రిందట ఇది చాల ఓల్డ్ ప్రోగ్రాం. ప్రభుత్వం దీనిని కట్టాలని ఒక నిర్ణయానికి వచ్చింది. అప్పుడు అమలు చేయకపోవడం—అ

దరిమిలా వచ్చిన యిబ్బందులవల్ల వెనుకకు నెట్టడం కంటె ఇప్పుడు తీసుకున్న స్కీములలో ఫస్ట్ ప్రయారిటీ యిచ్చి ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వి నరసింగరావు — ఈ సంవత్సరం మాత్రం సాధ్యం కాదు ఇన్వెస్టిగేషను సరిగా లేక డిటెయిల్డు ఇన్వెస్టిగేషను కోసం ఆలస్యం అయింది. దురదృష్టవశాత్తు ఫండ్సు లేక ఆలస్యమయింది కాని, వచ్చే సంవత్సరం ఆలోచిస్తాము

శ్రీ జి. లచ్చన్న — ఎప్పుడు తీసుకున్నా కూడ, ఓల్డ్ స్కీము కాబట్టి దీనికి ఫస్ట్ ప్రయారిటీ యిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు — ఆ విధంగా ఎన్నో స్కీములు వున్నాయి. అన్నీ దృష్టిలో పెట్టుకొని, డబ్బు ఎంతవుందో చూచుకొని. దేనికి ఫస్ట్ ప్రయారిటీ యివ్వాలనేది వచ్చే సంవత్సరం ఆలోచించుకొని చేస్తాము.

శ్రీ బి రత్నసభాపతి . — జీ. ఓ పాస్ అయిన తరువాత, కడప జిల్లాలో ఎస్టిమేట్సు శాంక్షను అయిన తరువాత ఎన్ని వర్క్సు తీసుకున్నారు ? జీ. ఓ. పాస్ అయిన తరువాత, ఎస్టిమేటు శాంక్షను చేసినదానికి ప్రయారిటీ యివ్వకుండా మిగతా పనులు తీసుకోడానికి రాజకీయ కారణాలు ఏమైనా ఉన్నాయా?

శ్రీ జె వి నరసింగరావు :— ఆ వివరాలు లేవు, ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు చెబుతాను

## KADULUR TANK

518—

* 237 Q —Sri P Venkatasubbiah —Will the hon Minister for Irrigation be pleased to state

What steps have been taken by the Government to close the breaches and to expand the surplus weir to Kadulur tank in Sullurpet taluk ?

Sri S. Sidda Reddy·—The breaches to Kadaluru tank bund occured during 1964-65 were closed by forming a ring bund There were no breaches subsequently However proposals for a masonry weir in place of paved bye-wash is under consideration.

## PALAVAGU PROJECT

519—

* 439 Q.—Sri D Venkaiah ,—Will the hon Minister for Irrigation be pleased to state .—

(a) the reasons for not constructing irrigational channels in spite of the work of Palavagu Project in Madhira taluq, Khammam District has been completed,

(b) whether it is a fact that it has been directed that the work of digging of irrigational channels should be taken up by the ryots themselves, and

(c) the reasons for not paying the compensation so far for the land submerged under the tank bed ?

Sri S Sidda Reddy —(a) The delay is due to the time taken in selecting economic alignment for channels The work on channels is at present on hand and is expected to be completed by the end of June, 1967

(b) No, Sir

(c) The land awards for the total submergence amounting to Rs 2,06,950/- have been passed by the Revenue Department. Against this a sum of Rs 1,37,869 80 has been paid by the sub-Collector Khammam and the balance payment is under disposal with the Revenue Department

MALLIMADUGU PROJECT

520—

* 278 Q —Sri A Easwara Reddy .—Will the hon. Minister for Irrigation be pleased to state

(a) whether investigation was completed regarding Mallimadugu Project in Chandragiri taluk, Chittoor district, and

(b) if so, the estimated cost of the Project ?

Sri S Sidda Reddy —(a) Yes, Sir The work on the project was already completed.

(b) According to the orginal sanction, the Scheme was estimated to cost Rs 14,50,000/—for works or Rs 16,47,000/—including Direct and Indirect charges A revised estimate for the scheme amounting to Rs 35,23,000/- for works and Rs 40,02,329/- including Direct and Indirect Charges is now under scrutiny

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :— మల్లెమడుగు ప్రాజెక్టువల్ల ఎంత భూమి సాగులోనికి వస్తుందో తెలియజేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి —4120 ఎకరాలు wet ఆయకట్టు 2720 ఎకరాలు; irrigated dry 649, new ఆయకట్టు 751— మొత్తం 4120.

Mr Speaker :— Questions and answers are over.

Mr Sivayya wanted to ask some supplementary on Palar basin rules He can ask now.

Sri G. Sivayya — I am going to put Short-notice question, Sir

Mr Speaker — No, no He may ask now.

(FURTHER SUPPLEMENTARY QUESTIONS AFD ANSWERS ON L. A. Q. No. 510)

శ్రీ జి. శివయ్య ·— పాలారుబేసిన్ స్కీము విషయంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, మైసూరు రాష్ట్రం కలిసి నిర్ణయాలు తీసుకున్నాయి తీసుకున్నపుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం చిత్తూరుజిల్లాలోని పడమటి తాలూకా ప్రజల బాగోగులను గుర్తించలేకపోయారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత తమరు గుర్తించి పాలార్ బేసిన్‌రూల్సు, రెగ్యులేషన్సు మనకు వ్యతిరేకంగా

ఉన్నాయి కాబట్టి వాటిని సవరించడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తారా? రెండవది— ఆ విధంగా సవరించకపోతే మాగతి ఏమి అవుతుందో ఆలోచించండి, మా చేతులలో డబ్బు ఉంటే మేము మిమ్మల్ని లెక్క చేయము, వారిని లెక్క చేయము, కట్టివేసి ఉందుము, లేదుకాబట్టే మేము తీసుకువెళ్లి వారికి ఇవ్వాలి. మా కర్మ, మేము ఏదైనా చర్యలు తీసుకుంటే మీరు ఏదైనా సహాయం చేయగలుగుతారా?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి — ఇది ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి సంబంధించిన విషయం 1931లోనే ఒక కమిటీ వేసారు. అవి ఎన్నో జరిగాయి. Inter-state వ్యవహారాలలో కొన్ని హక్కులుంటాయి, కొన్ని బాధ్యతలుకూడా ఉంటాయి Latest గా 14-3-63 న అన్నీ ఆలోచించి చిత్తూరు కలెక్టరుగారు ఛీఫ్ ఇంజనీరుగారు ఇచ్చిన అభిప్రాయాలు దృష్టిలో ఉంచుకుని కొన్ని అర్డర్లు వేయడం జరిగింది. టెంపరరీగా ఇస్తూ ప్రతి సంవత్సరం extend చేస్తూ వచ్చాము. వాటిని పర్మనెంటు చేయడం జరిగింది. వాటితోబాటు మన ఏరియాలో 5500 ఎకరాలకు నీటి వసతులు ఏర్పాట్లు చేయడానికి relax చేసాము ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాము అవి పూర్తి అయితే అదనంగా 5500 ఎకరాలను మాగాణిగా తీసుకురావచ్చు, ఇదివరకు relax చేస్తూ వచ్చిన వాటిని పర్మనెంటుగా ఉపయోగించుకోవచ్చును.

శ్రీ టి. సి రాజన్ — ఈ విషయంలో 1964 లో రంగాగారు పార్లమెంటులో పాటిల్ గారి దృష్టికి తీసుకువచ్చారు. మన రాష్ట్ర గవర్నమెంటుకు రద్దు చేయాలని refer చేసారా? అది మీకు తెలుసునా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — 1963 లో కొన్ని చేశాము. మరల అక్కడ కలెక్టరు, ఇంజనీర్లు ఆలోచించి ఎంతవరకు సాధ్యమవుతుందో ఆలోచించి ఏమైనా చేస్తారు.

శ్రీ టి సి. రాజన్ — కేంద్ర ప్రభుత్వం వీటిని రద్దుచేయాలని ఏమైనా సలహా ఇచ్చిందా?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి — నాకు తెలిసినంతవరకు లేదు. తరువాత examine చేస్తాము

శ్రీ జి శివయ్య — పాలార్ బేసిన్ రూల్సు క్రింద ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం అరణియార్ ప్రాజెక్టు రూల్సును వ్యతిరేకించి కట్టారు వారు రూల్సు వ్యతిరేకించినపుడు ఆ రూల్సుకు మనం ఎందుకు కట్టుబడి ఉండాలి. ఇపుడు పుత్తూరు తాలూకా ప్రాంతంలోని నదులలో ఒక్క అడుగుకంటే ఆనకట్ట కట్టవద్దు అని ఈ ప్రభుత్వం అంగీకరించిందని వార్త అది నిజమా? అది ఉంటే సవరించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — ఒక్క అడుగుకంటె కట్టవద్దు అని ప్రభుత్వం నిర్ణయించలేదు ఆ ప్రభుత్వం తప్పుచేస్తే మనం తప్పుచేయాలనిలేదు. ఉన్న రూల్సు ప్రకారం సాధ్యమైనంతవరకు ఉపయోగించుకుందాము. ఏ రూల్సు అయినా తీసివేయడానికి వీలుంటే తీసివేయడానికి ప్రయత్నం చేస్తాము.

## POINT OF INFORMATION

### *re* .— Pay Commission Report

Mr Speaker — What is it Mr C V.K Rao's wants to ask?

Sri C V K Rao — Mr Speaker, Sir Day before yesterday our hon Chief Minister said that he would inform the House about the Pay Commission report Yesterday he was not good enough to enlighten us I request now that he may be good enough to say that the Pay Commission's report is ready and a copy of it may be placed in this House I hope he will also promise to discuss this without creating an explosive situation with regard to the three lakhs employees in this State, Sir

Sri Brahmananda Reddy — Because he did not ask me yesterday, Sir, I did not say.

Sri T. Nagi Reddy (Anantapur) — He himself should have come forward to give a statement if he was prepared for it because he had promised it

Sri K Brahmananda Reddy —In any case, I found out and it is said that there are six typists at work and I wanted some more to be put on it so that it can be given to this House, if possible on the 24th or atleast not later than 25th The Pay Commission's report will be submitted to the Government either on 24th or on the 25th That is the information

శ్రీ టి నాగిరెడ్డి — 24, 25 తారీఖులన్నది పొడిగించబడుతోంది అనుకోండి. నేను అనుకున్నట్లే జరుగుతోంది 24 మీకు వస్తే 28 వ తారీఖున ఒక కాపీ ఇవ్వడానికి ఆలోచిస్తారా? లేక అంతా సెప్టెంబరులోనే అంటారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — పే కమిషన్ రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం చూచి ఆలోచించి డిపార్టుమెంటులను కనుక్కొని చేయాలి — ఇదంతా లేనిదే ఊరికే రిపోర్టు పెట్టాం అంటే ఏమి ప్రయోజనం.

శ్రీ టి. నాగిరెడ్డి :— మీతోబాటు మేమూ ఆలోచిస్తాము, మీరు ఒక వైపు ఆలోచిస్తూంటారు, మేము మరొకవైపు ఆలోచిస్తూంటాము. మీవద్ద ఒక కాపీ మావద్ద ఒక కాపీ ఉంటుంది What is wrong with that?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అందరూ కలిసి ఒకవైపే ఆలోచిస్తాము. It takes some time Sir, for the Government to look into and consider what it is first, ఒకవేళ చర్చ చేయదలచుకున్నా అసలు మాకు సంగతి ఏమిటో తెలియనిదే reactions తెలియనిదే డిపార్టుమెంట్సు అభిప్రాయాలు తెలియనిదే ఎట్లా, ఏమి చెబుతాము?

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— చర్చ చేయడానికి ప్రభుత్వం ఆలోచన కావాలి. పే కమిషన్ రిపోర్టులోని సిఫార్సులను పూర్తిగా శాసన సభకు చెప్పాలనే ఉద్దేశం ఉందా; లేక కొంతవరకు తప్ప పూర్తిగా తెలియచేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉంటుందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — రిపోర్టు మాకు రావాలి. శాసన సభలో ఎంతోమంది ఉన్నారు. వారు type చేసేవి ఏ రెండు మూడు కాపీలో ఉంటాయి. వచ్చిన తరువాత print చేయాలా లేదా అనేది ఆలోచించాలి. ప్రింటుకు వెడితే కొంత ఆలస్యం అవుతుంది, ఈ సమావేశంలో దీనిని గురించి ఆలోచించడానికి అవకాశం ఉండదు. మనం ఎట్లాగు ఒక నెలలో కలుస్తాము కాబట్టి అపుడు మీ ఆలోచనలు చెప్పవచ్చును

శ్రీ జి లచ్చన్న .— ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానంను బట్టి అవసరమైతే మాకు యేమైనా యిబ్బందిగా ఉంటే కొన్ని సంగతులు శాసనసభ ముందు ఉంచకుండా ఉంటాము అనే ఉద్దేశ్యము యిందులో యిమిడి ఉందా? అటువంటి ఉద్దేశ్యము లేనప్పుడు పే కమీషను సిఫార్సులను యధాతదంగా ఒక కాపీ లైబ్రరీలో ఉంచడానికి ప్రభుత్వం అభ్యంతరం పెట్టవలసిన అవసరం యేముంది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - వారు చెప్పినటువంటి సిఫార్సులను ప్రభుత్వం అన్నీ అగ్రి అయినా కాకపోయినా వారు చేసినటువంటి సిఫార్సులను మీకు తెలియకుండా ఉంచడం అనే క్వశ్చను యెరైజుకాదు

శ్రీ సి. వి కె రావు —సెంట్రలు గవర్నమెంటు గజేంద్రగడ్కరు రిపోర్టును ఒక కాపీ పార్లమెంటుకు అందజేశారు అది మంచి సాంప్రదాయము. కాబట్టి ఒక కాపీ అందజేయాలని అడుగుతున్నాను మీరు ఆలోచించండి. అదే సమయంలో మమ్ములనుకూడా ఆలోచించనీయండి. చర్చించే అధికారం మాకు యెప్పుడూ ఉంది దయతో మంచితనం వృద్ధిచేసుకోవాలని చెబుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :- -మీకు అధికారంలేదని యెవరన్నారు? సర్వాధికారాలున్నాయి. పాయింటు యేమిటంటే గజేంద్రగడ్కరు రిపోర్టును యిచ్చామని చెప్పిన తరువాత 15 రోజులకు ప్రింటుచేసి సభ్యులకు యివ్వడం జరిగింది Sir, as I said 24 నో 25 నో గవర్నమెంటుకు అందజేస్తారన్నమాట. అది చూసిన తరువాత ప్రింటు చేయాలా లేదా అనే విషయం కూడా ప్రభుత్వం ఆలోచించవలసిఉంటుంది It takes a little time, I am submitting. వారం రోజులలో వెళ్లిపోతున్నాము, యీ సమావేశంనుంచి వచ్చే అగస్టులోనో సెప్టెంబరు మొదటిలోనో కలుసుకోదలచుకున్నాము. తమకు తెలుసును. అప్పటికి యిది ఎవైలబులు అవుతుంది

శ్రీ టి నాగిరెడ్డి ,—అధ్యక్షా, నేను ఒక విషయాన్ని యీ సందర్భంలో చాలా క్లియరుగా చెప్పాలి ప్రభుత్వం వారికి కొన్ని రోజులు పడుతుంది ఆలోచించడానికి అని వారి అభిప్రాయం రిపోర్టువచ్చిన తరువాత స్టడీ చేయాలి. వారికి స్టడి చేయడానికి అవకాశం యిచ్చి, మాకు సెప్టెంబరు సమావేశం అయినప్పటికి రిపోర్టు యిచ్చి స్టడీకి వీలు లేకుండా చేసి, వీలులేదు కాబట్టి చర్చించడానికి వీలు లేదనే దోరణికి తీసుకురావాలనే ప్రయత్నంతప్ప యింకొకటి కాదని నిశితంగా చెప్పదలచుకున్నాను. యెన్నడో రావలసిన రిపోర్టు నెలరోజులు పోస్టుపోనుచేసి యీ సమావేశంలోనైనా

ముందుగా యివ్వవలసినది కోర్జింగు స్టేజిలో తీసుకు వచ్చారు. కనీసం ఒక కాపీని లైబ్రరీలో పెడితే ఆగస్టులో యిక్కడ ఉండేవారము నాలుగు రోజులు కూర్చుని చదువుతాము. ఆ అవకాశం యివ్వకుండా సెప్టెంబరు వచ్చిన తరువాత సెషను జరుగుతూ ఉండగా లాండు రివిన్యూ బిల్లు మీద చర్చలలో మునిగి ఉండగా యిస్తే యెప్పుడు చదవాలి, యెప్పుడు డిస్కసు చేయాలి? That means it is a want on dislocation of all the work which the Pay Commission has done and the Government is trying to implement the Pay Commission's opinion through their action పే కమిషను, గవర్నమెంటు యిద్దరూ ఒకచోట కూర్చుని యేమయినా గాని పోస్టుపోను చేయాలనే ఉద్దేశ్యము వారికి ఉందని అపాదించడంతప్ప నేను చేయగలిగింది మరొకటిలేదు చాలా దుర్మార్గం అయిన పని అంటే మంచిమాట కాదంటారేమో మరొకమంచి మాటలో యేమి చెప్పాలో అర్థంకావడం లేదు. ఇదిన్యాయం కాదని చెప్పదలచు కున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు ఆ అభిప్రాయం పడవలసిన పని లేదు. వాంటనుగా ప్రభుత్వానికి చేయవలసిన అవసరం లేదు. ఒకటి రెండు వారాల వలన ప్రభుత్వానికి జరిగేది లేదు. దాని వల్ల వాంటనుగా చేయాలని సంకల్పం లేదు పే కమిషను యెప్పాయింటు చేసిన తరువాత టైము తీసుకున్నారు. 5 రోజులలో రావాలని చెప్పడానికి అవకాశం లేదు. కాబట్టి వెల్ యిన్ టైము బిఫోర్ది అసెంబ్లీ సెషను బాగా చదువుకొని లోతుపాతులు చూడడానికి అవకాశం యిస్తామని మనవిచేస్తున్నాను కదా

శ్రీ టి. నాగిరెడ్డి :—మేము వచ్చిన తరువాత మా చేతికి రిపోర్టు యిస్తే ఎట్లా?

Sri K Brahmananda Reddy :—Supposing we take a decision to print, Sir, it will be printed in 10 days time and each member will be furnished with a copy

Sri T Nagi Reddy :—Even that is a supposition. How am I to know that he is going to do that? అనసూయాదేవి గారు బాగా చెప్పారు ఇప్పతోను బట్సుతోనూ గవర్నమెంటు యెప్పుడూ ప్రారంభిస్తుందని అది మోస్టు డేంజరస్ అని

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అసలు యీ లైఫ్సే యిప్పుతోనూ బట్సు తోనూ ఉన్నాయి, All uncertainities యిదయినా నేను అస్యూరు చేయగలి గింది మీరు యీసారి వచ్చేలోపు వెల్ యిన్ టైము ఐ విల్ సి ప్రింటు చేయ దలచుకుంటే గౌరవసభ్యులందరికి ఒక కాపీ పంపిస్తాము లేకపోతే రెండు మూడు కాపీలు లైబ్రరీలో పెట్టించే సదుపాయం చేస్తాము.

Sri T Nagi Reddy :—No, No, if they are going to take time . మాకు మీ రక్షణ కావాలి, అధ్యక్షా టైముపడితే యిప్పుడే ఒక కాపి పెట్టించండి. If it is only one or two copies to be laid on the Table of the House, let them do it now and we will have enough time. యెందుకంటే

అప్పుడప్పుడు వస్తూంటాము. ఏదో ఒక సమయంలో అది చూసుకొన డానికి వీలుంటుంది లేదంటారా మీరు రావడానికి ముందు ఆ కాపీలు ప్రింటు చేయించి యిప్పించే ఏర్పాటు చేయించండి

Sri K Brahmananda Reddy —One thing I will do, Sir రిపోర్టు వేయి పేజీలుంటుందో, 1500 పేజీలుంటుందో నాకు వాల్యూము తెలియదు. కనీసం ఆ రికమండేషన్సు పోర్షను–అంటే ప్రతిదానికి ఆర్గ్యుమెంటు. కౌంటరు ఆర్గ్యుమెంటు ఉంటాయికదా–రికమండేషన్సు పోర్షను అయినాసరే గౌరవ సభ్యులకు అందజేయాలంటే అందజేస్తాను.

శ్రీ సి వి. కె రావు —మొత్తం కావాలి వైపు కాలుంటాయి కాబట్టి ఒక కాపీని లైబ్రరీలో పెట్టేయమనండి

Mr Speaker —Please see that one copy of the Report is placed on the Table of the House within one week of the receipt of the Report by the Government.

Sri K Brahmananda Reddy —We will try, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అనౌన్సుమెంటు చేస్తామని చెప్పిన తరువాత మళ్లీ అడిగితే చెబుతామంటే మంచిది కాదు ఒక తారీఖున ప్రకటిస్తున్నామని చెప్పిన తరువాత ఆ తరువాత ప్రకటన రావలసినదేగాని మళ్ళీ జ్ఞాపకం చెయవలసిన అవసరం ఉండకూడదు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, అదేమీ లేదు. నేను నిన్న రెడీ అయినాను. In fact, I had that matter with me ఇనా పట్ల్యానుగా సి. వి. కె రావుగారు క్వశ్చనుఅవరులో ప్రశ్న వేయడంలో దానితో పోయింది

శ్రీ సి వి కె రావు .— అధ్యక్షులవారు చెప్పాలని అడిగారు. తమరు లేవలేదు. తప్పించుకోకండి.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఆర్. మహానంద .—కొంత నాగార్జునసాగరు కుడికాలువ కొలతలు లో తెవెలు తీయుడంవలన వినుకొండ, మార్కాపురం, దర్శి తాలూకాలలో ఉండే టటువంటి 50-60 గ్రామాలకు నష్టం జరుగుతున్నదని మనవిచేస్తే ముఖ్యమంత్రి గారు ఇన్ఫర్మేషను తెప్పించియిస్తామన్నారు తమరు రూలు 74 క్రింద యిచ్చిన ధ్యాఖీనో ఓ పెలా చేసినారు. సమాచారం యెప్పుడు యిస్తారో శలవిస్తారా?

Mr Speaker —There will be a two-hour discussion on that

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నేను 26 వ తారీఖున చెబుతాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) — 504 వ ప్రశ్నకు అన్సరు చెప్పించాలని కోరుతున్నాను నేను రావడం ఆలస్యం అయింది.

Mr Speaker —No, I am sorry. The hon Member should have been in time

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re* DIFFICULTIES BEING EXPERIENCED BY CANDIDATES WHO COMPLETED CINEMA OPERATORS COURSE

శ్రీ టి సి రాజన్ —అధ్యక్షా, విజయవాడలో ప్రభుత్వంవారికి బోర్డ్ ఆఫ్ యెగ్జామినర్సు ఫర్ సినిమా ఆపరేటర్సు ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య · — ఈ సబ్జక్టుమీద నేను షార్టునోటీసు క్వశ్చను యిచ్చాను. ఇది వచ్చిందని ఆశ్చర్యపడుతున్నాను. నేను యిచ్చినది యెందువల్ల రాలేదో తెలియదు.

Mr Speaker —The hon Member can also speak

శ్రీ టి సి. రాజన్ —దీనికి యిదివరలో ఉన్న సెక్రటరీని తీసివేశారు. వేరొక ఆయనను వేశారు. తీసివేసిన ఆయన హైకోర్టులో స్టేకోసము పోయినాడు. స్టే యివ్వలేదు. అయినా కొత్త సెక్రటరీకి రెండు సంవత్సరాలనుండి చార్జి యివ్వలేదు. గవర్నమెంటుకు సినిమా ప్రొజెక్టర్సు స్వాధీనం చేయలేదు. అక్కడ యెగ్జామినేషన్సు కండక్టు చేయకుండా, ట్రెయినింగు అయినవారికి సర్టిఫికేట్సు యివ్వకుండా అవి స్థంభించిపోయినాయి. సర్టిఫికేటు లేకుండా సినిమా ఆపరేటర్సు ఉన్నవారిని తీసుకోవడానికి వీలులేదని గవర్నమెంటు ఉత్తరువు ఉన్నది. ప్రతి సినిమాకు యిద్దరు ఆపరేటర్సు అవసరం. ప్రొప్రయిటర్సు ఆపరేటర్సుకోసం తన్నుకులాడుతున్నారు. ట్రెయినింగు పాసయినవారు సర్టిఫికటు లేకుండా అవస్థపడుతున్నారు. రెండు సంవత్సరాలనుంచి యేమి శ్రద్ధ తీసుకున్నారో విచారించకుండా ఉండిపోయింది. దీనిమీద మంత్రిగారు ప్రకటన చేయాలని సత్వరచర్య తీసుకుని సర్టిఫికేట్సు యిస్యూ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— అధ్యక్షా! Examinataions ఆ పద్ధతిలో పెట్టడము మంచిది కాదు. Commissioner of Examinations కి ఈ చిన్న చిక్కులు లేకుండాపోతాయి. వారే announce చేయడానికి వీలవుతుంది. అందువల్ల Commissioner of Examinations కు అప్పగిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — 25-10-1966 న ఒక జి. ఓ ప్రకారము బోర్డు ఆఫ్ ఎగ్జామినర్సును appoint చేశారు. Film Chamber of Commerce, విజయవాడ వారిని మేనేజరు appoint చేయవలసినదని గవర్నమెంటువారు కోరారు.

The Board was also requested by the Government in the above G O to appoint the Manager, the Andhra Film Chamber of Commerce, Vijayawada, as the first Honorary Secretary of the Board.

The Board, in its meeting held on 5-9-1966 at Hyderabad, resolved that the services of Sri M Phani Bhushana Rao, who was till then the Honorary Secretary of the first Board and who since ceased to be the Manager of Andhra Film Chamber of Commerce, should be deemed to have been terminated The Board also resolved to appoint, in his place, Sri D V Chalapathi Rao, Manager of the Andhra Film Chamber of Commerce, Vijayawada, as the first Hon Secretary of the Board

In its resolution, the Board also requested Sri Pani Bhushana Rao, the ex-Hon Secretary of the first Board, to hand over charge of all the records pertaining to the Board, including assets and liabilities, to the new Hon Secretary Thereupon, Sri Phani Bhushan Rao filed a Writ (No. 1497/66) in the High Court on 5-9-66 challenging the orders of Government in G O Ms No 1417, Home dated 7-4-1966 reconstituting the Board in accordance with the rules issued in Government Memo No 1596/E II/64-16 Home dated 6 4-1966 He is also reported to have refused to hand over charge of the records, etc to the new Hon Secretary This refusal on the part of Sri Phani Bhushan Rao to hand over records caused delay in the publication of the results of the Cinema Operators Examination held in January 1966 and in arranging for the next examination The writ filed by Sri Phani Bhushana Rao has not yet been disposed of

The new Hon Secretary, Sri D V Chalapathi Rao, filed a C M P No 4278/67 in the High Court requesting that Sri Phani Bhushana Rao migh be directed to hand over the records pertaining to the Board of Examiners for Cinema Operators The High Court in its order dated 23-5-1967 directed Sri M Phani Bhushana Rao to hand over the records, etc accordingly. Sri Chalapathi Rao also addressed a registered letter on 1-6-67 to Sri Phani Bhushana Rao requesting him to hand over the records in pursuance of the orders of the High Court Sri Phani Bhushana Rao refused to take delivery of the registered letter The Deputy Chief Engineer, Electricity (Projects), ex-Officio President of the Board of Examiners, has sought the advice of the Government Pleader, High Court on 24-6-67 as regards the further course of action to be followed to secure implementation of the High Court's order Government have also addressed the Government Pleader on 30-6-67, in this connection, and necessary further action will be taken on receipt of Government Pleader's reply

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—గవర్నమెంటు ఎగ్జామినేషన్స్ బోర్డుకు మీరిస్తే ఈ చిక్కులు పోతాయికదా. అది ఆలోచిస్తారా ?

Sri K. Brahamananda Reddy :—We will pass on his suggation, and I will get it examined.

*re*, ATTACK ON THE CAR OF MINISTER FOR IRRIGATION ON 3RD JULY, 1967

శ్రీ జి సత్యనారాయణరావు (ఎల్లంది) — అధ్యక్షా! మంత్రి సిద్దారెడ్డి గారు 3-6-1967 న జిలా పరిషత్తు మీటింగు attend అవడానికి సాయంత్రం పూట

ఇక్కడ నుంచి బయలుదేరారు పాలేరు–కూసుమంచి మధ్య ఒక సంఘటన జరిగింది వీరు Car లో వెడుతూవుంటే ఎవరో వ్యక్తులు రోడ్డుకు అడ్డముగా రాళ్లు పెట్టారు. Sudden గా Car ఆగిపోయింది Car ఆగగానే ఎవరో ఒక వ్యక్తి పెద్ద కర్రి పట్టుకవచ్చి డ్రైవరును కొట్టబోయారు. Car పైన ఆ దెబ్బలు పడినవి. వెనుకభాగములో సిద్దారెడ్డిగారు కూర్చుని వున్నారు. వెనుకభాగమున కూడ కర్రితో దెబ్బలు కొట్టబోతే Car పైన కొట్టడము జరిగింది. Plan గా ఒకవైపున పెద్దరాళ్ళు, ఇంకొకవైపున చిన్నరాళ్లు పెట్టడము జరిగింది. డ్రైవరు తెలివిగా Car కొంత వెనుకకు తీసుకునివెళ్లి చిన్నరాళ్లువున్న వైపునుంచి Car ని పోనిచ్చాడు ఇక్కడ కూడ పెద్దరాళ్లు వుంటే ఏమిజరిగేదో ఇది attempt to murder అనుకొంటాను ఈ విషయములో పోలీసువారు ఏమి చర్య తీసుకొన్నారు. ఎవరు పట్టుబడ్డారు అనేది తెలియపరచవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ?-7-67 న సిద్దారెడ్డిగారు కొంతమంది యమ్ పి లు, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు Car లో వెడుతున్నారు. మైలు 105 / 1 ఖమ్మం ఇంకా 14 మైళ్లు వుంది అనగా సూర్యాపేట-ఖమ్మంరోడ్డు పైన నలుగురు మనుష్యులు culvert లో నుంచి పైకి jump చేసి 105/1–105/2 మైలు మధ్య రోడ్డుపైన Car ని కొట్టారు ఆ మైలు దగ్గర రాళ్ళు పెట్టబడి వున్నవి. ఆ దెబ్బ right door of the car near driver తగిలింది. అప్పుడు driver కొంచెము తెలివిగా 15, 16 అడుగులు Car ని reverse చేసుకొని right side న పెట్టిన చిన్నరాళ్లపై నుంచి Car ని accelerate చేసి ముందుకు drive చేసుకొనిపోయారు మళ్ళీ ఆ accused to the front side of mudguard దెబ్బకొట్టారు It was intended against the person. Enquiry జరుగుతున్నది Crime Branch వారు enquiry చేస్తున్నారు. ఇంకా పూర్తి కాలేదు. Motive for this attack గమనించవలసివుంది. బాగా close గా ఇంకా report receive కాలేదు. Report receive అయిన తరువాత చూస్తాను. But it is unfortunate that this is the first time in this State that such a thing should happen It was abont 7 30 or round-about that time పెద్ద time కాలేదు. సాయంత్రం గం 7-30. Motive for this గమనించవలసివుంది Obviously, it cannot be anything else, I do not know, I would like to go into the reasons, I must get the report first but I want to assure the House that I will go through the report, and if necessary make also a further probe into it and deal as effectively as possible with this dastardly behavior of fellows

*re* ALLEGED STABBING INCIDENT AT KUKATPALLI SYNTHETIC DRUGS FACTORY COLONY IN WHICH ONE RAMI REDDY, A TRADE UNION WORKER WAS SERIOUSLY INJURED

శ్రీ జి సంజీవరెడ్డి (సిరిపూరు).— అధ్యక్షా! సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీలో కనీసము 3, 4 సంవత్సరాల నుంచి ఒక సంఘం నడుస్తోంది. తరువాత కొంత

మంది వ్యక్తులు దానికి పోటీ సంఘం పెట్టి చాలరోజుల నుంచి voilent గా కొంత మంది workers ని కొట్టడము జరుగుతోంది గత నెలలో ఆ కాలనీలో వున్న worker రామిరెడ్డి అనే అతనిని అక్కడ వున్న వ్యక్తులే కత్తితో పొడిస్తే తరువాత అతనిని హాస్పిటల్‌లో join చేశారు పోలీసులకు రిపోర్టు చేయబడినది ఇంతవరకు పోలీసులు ఆ వ్యక్తులను అరెస్టు చేయడము లేదు ఈ రోజుకు ఫ్యాక్టరీ ముందు కూర్చునిపోయేవారిని కొట్టడం జరుగుతోంది మొన్న 19 వ తేదీన అదే వ్యక్తులు రామిరెడ్డి అన్న రామిరెడ్డి జీతము తీసుకొని వెళ్లడానికి వస్తే ఫ్యాక్టరీ దగ్గర 25 మంది కూడి ఆయన తలకాయ పగులకొట్టారు. దానివల్ల ఆయనకు 8 tankers పడినవి ఈవిధంగా మళ్ళ పోలీసువారికి రిపోర్టుచేసినా వారిని ఇంతవరకు అరెస్టుచేయలేదు నేను ఈ కాల్ అటెన్షన్ తీసుకు రావటానికి కారణం ఏమిటంటే ఈవిధంగా కొంత మంది వ్యక్తులు కూడి వైలెన్స్ తీసుకువస్తూ, మళ్ళా దానిని కప్పిపుచ్చుకోటానికి మాపై దుమారం లేపటమే ఇదంతా క్రిందటి నెల జరిగినా ఇంతవరకు ఎవరు అరెస్టుకాలేదు వారు రోజూ గేటు ముందు కూర్చుని వుంటున్నా, పోలీసులు చర్య తీసికోవటంలేదు ప్రభుత్వంలో వున్న వారు కొంత మంది ఫాల్స్ కంప్లయింటు చేయటంవల్ల పోలీసువారు మా వాళ్ళని హెరాస్ చేయటం జరుగుతున్నది. మంత్రిగారు ఈ విషయంలో తగిన శ్రద్ధ చూపి ఈ వైలెన్స్‌కు ఎవరు కారకులో వారిని శిక్షించాలి కొందరు పెద్ద మనుష్యులు టెలిఫోన్‌చేసినంత మాత్రాన పోలీసువారు పక్షపాతం చూపి ఈ ఇన్సిడెంట్సులో ఇతరులను ఇరికించకుండా, తప్పుచేసిన వారు తప్పించుకోకుండా చూస్తారని ఆశిస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి·— అధ్యక్షా, వారు ఈ నోటీసు ఇచ్చింది 28–6–67 నాడు. కూకట్‌పల్లిలోని సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీలోని కార్మికులలో రెండు గ్రూపులు వున్నాయి. ఒక గ్రూపును out చేయాలని యింకో గ్రూపు ప్రయత్నం చేస్తూవుండవచ్చు 26-6-67 రాత్రి ఇండియన్ డ్రగ్సు అండు ఫార్మాటికల్స్ లిమిటెడు టౌన్‌షిప్ వద్దవున్న బిల్డింగు వద్ద సడెనుగా ఒక క్లాష్ జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకొన్నారు. ఒక గ్రూపుకు చెందిన ముగ్గురికి stone htting జరిగింది. రామిరెడ్డి అనే ఆయనకు వీపుపైన దెబ్బలు తగిలాయి ఇతర గ్రూపుకు చెందిన ఇద్దరికి దెబ్బలు తగిలాయి ఈ సంగతి తెలియగానే కొన్సరన్డు పోలీసులు అక్కడికి వెళ్ళారు తక్షణమే చర్య తీసికొన్నారు. రెండు గ్రూపులపైన క్రైమ్ నెం 67/67 మరియు 68/67 రెండు కేసులు రిజిష్టరు చేశారు దెబ్బలు తిన్నవారికిని హాస్పిటల్‌కు తీసుకువెళ్ళారు. రామిరెడ్డిగారి తప్ప మిగిలిన వారిని ఔట్ పేషెంట్సుగా ట్రీటు చేశారు. రామిరెడ్డిగారిని ఇన్‌పేషెంటుగా ట్రీట్ చేసి తరువాత వారిని కూడా డిస్చార్జి చేశారు. దాని సందర్భంలో సర్వ శ్రీ అనంతరెడ్డి ఎలియాస్ అంజయ్య అండ్ మారుతి రామిరెడ్డిని కొట్టారు అనే నేరంలో ఇన్‌వాల్వ్ అయిన వారు అని అరెస్టు

చేశారు. బెయిల్ పైన రిలీజ్ చేశారు మెడికల్ సర్టిఫికెట్సురాగానే చార్జి షీట్సు కోర్టులో దాఖలు చేస్తారు పోలీసు వారు అయినప్పటికీ బాలానగర్ లో laws order కోసం రెండు గ్రూపులను సెక్షన్ 107 క్రింద చార్జి చేస్తున్నారు. Two platoons of special armed police and one section of district armed reserve have been stationed in Balanagar area for effective patrolling the area ప్రికాషన్సు తీసికొంటున్నాము ఎవరికీదినిలో ప్రత్యేకమైన జోక్యం తీసికోవాలిలేదు అటువంటిది వుండదని నేను మనవి చేస్తున్నాను ఎప్పుడైతే ఇటువంటివి జరుగుతాయో దానికి తగిన చర్య నిష్పక్షపాతంగా పోలీసు వారు తీసికొంటారని మనవి చేస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న — కొట్టుకొన్న రెండు గ్రూపులు I N T U. C. కి సంబంధించినవా లేక రాజకీయ మురాలకు సంబంధించిన గ్రూపులా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — కార్మికులకు సంబంధించిన గ్రూపులు,

## *re* DELAY IN DECLARING 42 VILLAGES OF PRATHIPADU TALUQ AS AGENCY VILLAGES IN EAST GODAVARI DISTRICT

శ్రీ ఎం వీరరాఘవరావు (పత్తిపాడు) — అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలోని పత్తిపాడు తాలూకాలో 42 మన్యగ్రామాలు ఇదివరకు ప్రభుత్వ ఏజన్సి యాక్టు క్రింద పరిగణించి ఏజన్సి విలేజెస్ గా డిక్లేర్ చేయక పోవటంవల్ల కొండల మీద నివశించే జనానిక ప్రభుత్వం ద్వారా ఏ విధమైన రక్షణ కలుగ చేయటంలేదని మనవి చేయటానికి విచారిస్తున్నాను ఆ చుట్టు ప్రక్కల వుండే దొంగవడ్డీ వ్యాపారస్థులు కొండ మీద ప్రజలకు నూటికి 4, 5, 6 బస్తాల వడ్డీకి అప్పులు ఇచ్చి కొన్ని చోట్ల డబ్బు ఇవ్వకుండానే భూమి ఎకరం 100, 200 రూపాయలకు వ్రాయించుకొని దొంగ రిజిష్ట్రిరుచేసుకొని మన్యప్రాంత వాసులను బాధపెడుతున్నారు. ఇదేసందర్భంలో 1962 వ సంవత్సరంలో ప్రభుత్వ దృష్టికి వివిధ గ్రామాలనుండి మహాజర్లు పంపించారు. సంజీవరెడ్డిగారి హయాంలో ఎంక్వయిరి జరిపించి డిపార్టుమెంటు ద్వారా రికమెండ్ చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపారు అయినా కేంద్ర ప్రభుత్వం action తీసికోనందువల్ల, ఎసంబ్లిలో ఎన్నోమార్లు అడిగినా తగిన సంజాయిషి నాకురాలేదు. ఈ విషయాన్ని గురించి నేను స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రిగారికి కూడ వ్రాశాను. వారు తగు చర్య తీసికొంటామని సమాధానం ఇచ్చారు కాని ఇంతవరకు పత్తిపాడు తాలూకాలోని కొండమీద నివశించే ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఏజన్సి యాక్టు క్రింద డిక్లరేషన్ రానందువల్ల తగురక్షణ రాలేదని మనవి చేస్తున్నాను. ఏజన్సి యాక్టు క్రింద డిక్లేర్ చేయబడిన గ్రామాలలోని ప్రజానీకానికి ఏ సౌకర్యాలు, ఏవనరులు, ఏ రక్షణకు ప్రభుత్వం ద్వారా కల్పింపబడుతున్నాయో అవన్నీ మా ప్రాంతంలోని 42 గ్రామాలకు వర్తింప చేయాలని కోరుతున్నాను ఆ గ్రామాలలో మంచి నీటి బావులు లేవు, కొండవాగులలో పారే నీరే త్రాగుతున్నారు పంచాయితి సమితి ద్వారా నూతులు శాంక్షన్ చేయించి త్రవ్వించటానికి ప్రయత్నం చేస్తే

కంట్రాక్టర్లు కొండల మీదకు వెళ్ళి నూతులు త్రవ్వటానికి సాహసించటంలేదు ఇప్పటికీ మన్యగ్రామాలను నిర్లక్ష్యం చేయటం జరిగింది కనుక ఇప్పటికైనా ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన గ్రాంటు ఇచ్చి వారికి కావలసిన కనీస అవసరాలు మంచి నీటి వసతులు, వైద్య సౌకర్యాలు అక్కడ పండిన గింజలు అమ్ముకోటానికి వారికి కావలసిన వస్తువులు తెచ్చుకోటానికి రోడ్డు సౌకర్యాలు కల్పియాలని ఆ ప్రాంతాలను తొందరగా షెడ్యూల్డు యాక్టు క్రింద డిక్లేర్ చేయాలని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy —Sir, it is a fact that the Government received a representation from the public of the tribal villages in Prathipadu taluk and from Sri M Veeraraghava Rao, M L A for the inclusion of certain villages in the List of Scheduled Agency Areas in June 1962 The matter was already considered by the State Government and was recommended to the Government of India in December 1956 and September 1964 But the Government of India in their reply given in February 1965 stated that they accepted recommendation No 9 of Chapter VIII of the Scheduled Areas and Scheduled Tribes Commission Report to the effect that no new areas need be scheduled and that instead their development might be done through an alternative approach, i e. by opening Tribal Development Blocks, etc. Therefore, Sir, the Government of India did not agree to the proposal of the Government for fresh scheduling of the areas.

శ్రీ జి లచ్చన్న — షెడ్యూల్సు క్రింద declare చేయటం అనేది Government of India వారి బాధ్యత వారు మన సిఫార్సును అంగీకరించకుండా పోయే పరిస్థితిలో మన ప్రభుత్వం దానిగురించి pursue చేస్తారా ? మిలిగిన గ్రామాల లేవెల్‌కు వాటిని తీసుకోవటానికి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — షెడ్యూల్డు ఏరియాగా డిక్లేర్ చేయమని మళ్ళా అడగటానికా ?

శ్రీ జి. లచ్చన్న — అవును

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఏమి ప్రయోజనం on the other hand వారు ఏమి సిఫార్సు చేశారో ట్రైబల్ డెవలప్‌మెంటు బ్లాకుగా ఈ ఏరియాను చేస్తే ఉపయోగం అని చెప్పారే అది మనం కన్సిడర్ చేయవచ్చు

## re: COLLECTION OF TAKKAVI ARREARS IN MADAKASIRA TALUK, ANANTAPUR DISTRICT.

Sri V. B. Raju :—There are two call attention motions One is actually referring to Madakasira which Mr Nagi Reddy has given notice the other one is what other friends have given which relates to Panchayat Raj Department That will be answered by the Panchayat Raj Minister But this I will answer.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇందులో ఐదు అంశాలు ఉన్నాయి, ఐదింటిని club చేస్తున్నారా ?

Mr. Speaker —They have been clubbed together

Sri V B Raju —What relates to Panchayat Raj Department has been transmitted to that Department I am only answering as far as Revenue Department is concerned

Mr Speaker .—The Panchayati Raj Minister is not here.

Sri V B Raju '—He has to make the statement after getting report from the BDO

Mr Speaker —Both have been clubbed together and called. That is a separate one

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం) —మేమంతా కలిసి హిందూపురం తాలూకా విషయం యిచ్చాము ప్రత్యేకంగా B D O. కు సంబంధించినది మడకసిర తాలూకాకు—అది యిచ్చాము ఒక్కొక్క తాలూకాకు సంబంధించిన call attentions యిస్తూ యిలా పోతూండవలసినదేనా ? ఇది కంటేజియస్ డిసీజ్‌లాగ స్ప్రెడ్ అయిపోతున్నది ఒక తాలూకా నుంచి, మరొక తాలూకాకు నాకు వచ్చిన కొన్ని పదుల instances లో రెండు మూడు మాత్రమే మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

అరవిలి గ్రామంలో జరిగిన instance ఆమె ఒక instance యిచ్చింది. తహశీల్దార్ మిగిలిన instalments యిస్తేగాని వీలులేదని చెప్పారు ఆమె యివ్వకపోతే ఆమె land దగ్గరకు వెళ్లకూడదని ఒక ఫర్మానా issue చేసి, కాపలా పెట్టించాడు. She was not allowed to go to her land రెండవ instalment యిస్తామని చెప్పినప్పటికిని ఒప్పుకోలేదు. ఆమె దగ్గర ఉన్న

(Sri V. Palavelli in the Chair)

మొత్తం paddy ని అంతా అమ్మి కట్టవలసిన అవసరం వచ్చింది.

రెండవది మరొక గ్రామము. మిసెస్ లక్ష్మీనారాయణ అను ఆమెను గురించి. అక్కడ రెవిన్యూ అఫీషియల్స్ హార్వెస్టు చేశారు మొత్తం వచ్చిన Quantity అంతా తీసుకొని పోయారు. అది ఎంత వచ్చిందో తెలియదు. ఎకరాకు $8\frac{1}{2}$ పల్లాలు వచ్చిందని లోకులు అనుకొంటున్నారు ఎకరాకు $8\frac{1}{2}$ bags వచ్చింది అని అంటున్నారు దానిని అమ్మితే ఎంత డబ్బు వచ్చిందో, ఎంత adjust చేశారో తెలియదు. వారు చెప్పలేదు. ఇది ఎక్కడి legal procedure మంత్రిగారు చెప్పాలి ఇలా చేయడానికి రెవిన్యూ అధికారులకు అధికారం ఎవరు యిచ్చారు ? ఈ illegal activities మీద మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు ? మా నాయనగారు ఇంట్లో లేరు రెండు రోజుల్లో వస్తారు టైము యివ్వండి అని అన్నప్పటికి, వినకుండా ఇండ్లలో రెవిన్యూ అధికారులు దూరడానికి ఏ చట్టం అధికారం యిచ్చింది. ఏ రూలు ప్రకారం ఆ క్రాప్స్‌ను ఎత్తుకొని పోతున్నారు. ఇంట్లోకి రావద్దని చెప్పినప్పటికిని వినకుండా లోనికి ప్రవేశిస్తే, అక్కడ ఉన్న ప్రజానీకం ఎట్లా ఊరుకొంటారు ? It is a day light robbery, nothing else They could not have done this against anybody

else Because it was done against them who cannot go to the court on their own, it was very easy for the Government to go scot-free మూడవది వీళ్లంతా దిక్కులేనివాళ్లు. Widows మీద పడ్డారు. ఏదో పెద్ద రెడ్డో, కమ్మవారిమీదో పడినట్లయితే అదివేరు అక్కడకు వెళ్లడానికి కూడ ఈ ఆఫీసర్లు జంకుతారు బ్రాహ్మణులమీద పడ్డారు వారు ఏమి చేయగలరు పాపం వారికి ఎవరు ఉన్నారు ప్రొటక్షన్ యివ్వడానికి. ఒకప్పుడు ఇంట లెక్చువల్‌గా పైకి ఉంటే ఉండవచ్చు. నిన్న అరిగెరామస్వామిగారు చెప్పారు కులాలు అన్నీపోవాలని పోతే మంచిదే. కాని మనం పోనివ్వడంలేదుకదా? వారు ఏమి చేయగలరు? వారి భూమి ఎవరికో యిచ్చి maintenance కోసం కొంత యివ్వమని చెప్పినట్లు ఉన్నారు ఒకటి, రెండో instalments కట్టారు. అయినా ఆ భూమిని attach చేశారు. అట్లా attach చేసినట్లు ఆ రైతుకు తెలియదు. తరువాత ఆ రైతు ఆ పంటను కోసుకొన్నాడు. నువ్వు దొంగతనం చేశావని ఆ రైతుమీద case పెట్టారు ఆ రైతును తీసుకొని వెళ్లడం మడకసిర పోలీసు స్టేషన్‌లో పెట్టడం. అతను మూడు రోజుల అనంతరం జామీనుమీద రావడం జరిగింది. దీనికి మంత్రిగారు ఏమంటారో తెలుసు. వారి officials ఆ గ్రామానికి వెళ్లారు విచారణ చేశారు. ఆశ్చర్యకరమైన విషయాలు రిపోర్టులో వచ్చినారావచ్చు ఇక్కడ అసెంబ్లీలో చెప్పినా ప్రమాదంగానే ఉంది మినిష్టరుగారు శక్రెటరీ చెబుతారు. శక్రెటరీ కలెక్టరుకు, కలెక్టరు R D.O కు. R D O తహశీల్దార్‌కు ఆయన కరణం దగ్గరకు పంపుతారు వీరంతా అక్కడకు తయారు అయ్యారు. ఇది ప్రభుత్వంవారి పద్ధతి With the help of the Karnam of the village and some other bigs, they managed to extract a statement from the widow favourable to them The Karnam took her to his house, was closetted with and made her to depose according to their opinions .. preparation of the grounds before the Sub-Collector goes and conducts what is known as an enqniry నీ మీద case తీసేస్తాము అని చెప్పి favourable గా వ్రాయించుకొన్నారు. అసలు మీరు demand notice ఎందుకు యివ్వరు? ఇస్తే ఇచ్చిన తరువాత ఎన్ని రోజులు time యిచ్చారు? Legal Procedure అమలుజరపడానికి మీరు ఎందుకు సిద్ధంగా లేరు ప్రభుత్వం యిటువంటి ఆర్డర్లు పంపకుండా, వాస్తవిక విషయాలు తెలుసుకోవడానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలి మడకసిర తాలూకాలో నాకు తెలిసినవాళ్లు ఎవరూలేరు స్పీకర్‌గారు ఒకప్పుడు అన్నారు. నువ్వు యిక్కడ, యింత కోపంగా మాట్లాడుతున్నావు. నీతోవస్తే మంత్రిగారిని ఏమి చేస్తావో అని. వావిలాల గోపాలకృష్ణయ్యగారికి, నాకు యింకా కొంతమందికి పంపించారు ఏదో M. L A. లు కదా అని పంపించి ఉంటారు. వాళ్లు దిక్కులేనివాళ్లు. మాకు పంపుతే ఏదో జరుగుతుందని పంపించారు. అయినప్పుడు మీరు సానుభూతితో విచారించి, దుర్మార్గాన్ని అరికట్టడానికి ముఖ్యమైనచర్యలు తీసుకొనడానికి బదులువారిని వెనుకవేసుకొని దొంగలను విచారణ జరుపకుండా రక్షణ యిస్తే దొంగతనం బయటపడుతుందా! బయట పెడతాడా? అది ఒక పద్ధతేనా? అని మంత్రి అడుగుతూ ఆ పద్ధతి బాగాలేదు

కఠిన చర్యలు తీసుకోవాలని చెపుతున్నాను దానికి బాధ్యులైన తహసీల్‌దారుని, యితరులను అక్కడినుంచి తీసివేయండి ఆ తరవాత విచారణ జరిపించండి అప్పుడు truth విచారణలో నేను చెప్పిన statement కు వ్యతిరేకంగావస్తే నేను బాధ్యుణ్ణి. మీరు యిచ్చిన శిక్షకు నేను సర్వేసర్వత్రా సిద్ధంగా వుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా! చిన్నవాళ్ళను harrass చెయ్యమంటున్నారు వారు చేస్తున్నారు. వారు చేస్తున్నారో, ప్రభుత్వం చేస్తుందో చెప్పలేను వాళ్ళు చేసిన పక్షంలో వాళ్ళను శిక్షించకపోతే ప్రభుత్వం మీదకూడా collective responsibility వుంటుంది లక్ష్మమ్మగారికి పొలంవుంది. పొలానికి డబ్బు కట్టుకున్నారు 2 instalments కట్టుకున్నారు నోటీసు యివ్వలేదు. పొలం స్వాధీనపర్చుకున్నారు, attach చేస్తామని చెప్పారు. అప్రతిష్ట వస్తుందేమోనని అప్పుతీసుకునివచ్చి కట్టింది డబ్బు తీసుకున్న తరువాత కూడా attachment వదలలేదు. నా దగ్గర list వుంది. దానిలో 10, 15 మంది వున్నారు. మీరు 2,3 మాత్రమే చెప్పారు వారందరూ విడోస్ కాబట్టి దిక్కు లేదు. మడకసిరకు సంబంధించి ఇది ఏకలేకాదు. వాళ్ళకు చివరిభాగం మనకు మొదటి భాగం. అది అంతా advanced area కాదు ఎందుకు చేస్తున్నారా అని ప్రభుత్వ దృష్టికి తీసికొనిరాక తప్పటంలేదు. వుత్తరాలు చూస్తూవుంటే హృదయవిదారకంగా వుంటున్నాయి. 14 మంది వుత్తరాలు వ్రాసారు ఇది నిరంకుశ రాజ్యమా అని అధికారులను గ్రామస్థులు అడుగుతున్నారు. లెక్కలు చెప్పకుండా ధాన్యాన్ని తీసుకొని వెళ్ళుతారు. దాని ఖరీదు ఎంతో చెప్పరు. మునసబు, కరణం, తాసీలుదారు వీరు ముగ్గురు attach చేస్తారు. మీకు లెక్కలు వున్నాయా అని అడుగుతున్నాను మాబేడు, పురవహళ్లి.... .... మూడూళ్లు చెప్పుతాను. యింకా యిస్తాను కావాలిఅంటే. పైవు దొరకక రాసి పంపించారు వాళ్ళ కర్మ వాళ్ళదే, మన కర్మ మనదే అంటే సరేసరి. ఉత్తరాలు చూస్తూవుంటే మీకు ఆశ్చర్యము వేస్తుంది. సంజీవరెడ్డిగారు అన్నారు మీకు చాలా వుత్తరాలు వస్తూవుంటాయే అని సుఖముగా వున్నవాళ్లు యింకా సుఖం కావాలని మీకు వ్రాస్తారు, అవస్థలు పడుతున్నవారు మాకు వ్రాస్తూ వుంటారు. అంటే అనాథ ప్రేత సంస్కారముగా వుంది మా పని. మా భాగం కూడా మీరు తీసికొంటే మాకు వుత్తరాలు తగ్గుతాయి పోలీసులు వుత్తరాలు చూస్తూవుంటారు. Note చేసికొని మా పని వారే చేస్తూవుంటారు. అట్లాంటిది వాళ్లనే తన్నటానికి వుపయోగపడింది ఒకతను సత్యాగ్రహం చేస్తున్నాను అని వుత్తరం వ్రాసాడు. అది నాకందలేదు. వాడిని తీసికొని వెళ్ళి జైలులో పెట్టి తన్నారు. నేను మీకు వుత్తరం వ్రాసానుకదా అని అతను అడిగితే నాకందలేదు అని చెప్పాను. కాబట్టి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసికొనవలసిన అవసరం వుంది. Administration ప్రజలకు హాయిగా వుందా లేదా అని చూడాలి. కలెక్టరును డైరక్టుగా విడోస్ దగ్గరకు వెళ్ళమని చెప్పండి. కలెక్టరు అంతటివాడు వెడతాడా? క్రింది ఆఫీసర్లకు వదులుతాడు. అట్లా కాకుండా రెండుమూడు చోట్ల

చర్య తీసికొంటే బాగుంటుంది. లేకపోతే free hand నడిచిపోతుంది. దానిని రక్షించాలని మీ దృష్టికి తీసికొనివస్తున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదిగేపల్లి) — అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు పదేపదే లోన్సు వసూలు చేయటంలో ప్రభుత్వము కఠినముగా వ్యవహరించటము లేదని వీలైనంతవరకు, సాధ్యమైనంతవరకు వసూలుచెయ్యండి అని instructions యిస్తున్నాము అని చెప్పారు. మడకసిరి గ్రామంలోను, కైకలూరు తాలూకా మండవల్లి గ్రామంలోను కఠినముగా అప్పులు వసూలు చేయటం దానికి గాను coercive steps తీసికోవటం జరిగింది. తలుపులు, బీరువాలు జప్తు చేయటం రైతులను బాధించటం జరుగుతోంది. కైకలూరు తాలూకా మండవల్లిలో చింతా ఆంజనేయులు బాకీపడినపుడు తలుపులు దర్వాజాలు జప్తుచేయటం జరిగింది మడకసిరలోను బలవంతంగా వసూలు చేయటం జరిగింది. ఈ విషయం రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసికొని వస్తున్నాను. Instructions యిచ్చిన రెవిన్యూ అధికార్లు జప్తులు చేస్తూవున్నారు. కనుక ప్రభుత్వం ఈ విషయంలో విచారణ జరిపించి ఆఫీసర్సుకు కావలసిన instructions యిప్పించి మళ్లీ మళ్లీ జరుగకుండా చూస్తారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):— అధ్యక్షా! మా బాధ ఏమిటో రెవిన్యూ మంత్రిగారికి బాగా తెలుసు. రాయలసీమ ప్రాంతములో అనంతపురము, చిత్తూరు జిల్లాలు క్షామానికి గురిఅవుతూవుంటాయి మిగిలిపోయిన కంతులను నిర్బంధముగా వసూలు చేయటం లేదని యివ్వగలిగినటువంటివారి దగ్గరనుంచే వసూలు చేస్తున్నాము అని ఆ విధంగా ఆర్డర్సు యిచ్చాము అని చెప్పారు చూచిరమ్మంటే కాల్చివచ్చినట్లు వీలువున్నంతవరకు వసూలు చేయండి అని అంటే వాళ్లు ఏదో విధంగా వసూలుచేయటానికి వత్తిడి తీసికొని రావటానికి ప్రయత్నం చేస్తున్నారు నిన్న తిమ్మారెడ్డిగారు ఒక మాట అన్నారు. స్వాతంత్ర్యమువచ్చినతరువాత ప్రజలుఏర్పరచుకొన్నటువంటి పరిపాలనా యంత్రాంగము వల్లె వున్నదని ప్రజారాజ్యంలో ప్రజల మనస్తత్వాన్ని అర్థము చేసుకొని ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆ విధంగా చేయాలి అన్నారు ప్రమోషన్సు కోసం, పేరు సంపాదించుకోవటము కోసం దయాదాక్షిణ్యాలు లేకుండా నిర్బంధంగా వసూలు చేయటానికి ప్రయత్నిస్తున్నారు. అధికారులు మనము చెప్పితే ఖాతరు చేసే స్థితిలో లేరు. మనము యిచ్చే instructions కాగితాలమీదే నిలిచిపోతున్నాయి. అమలు జరగటంలేదు. కాబట్టి ఆ విషయంలో కఠిన చర్యలు తీసికోవాలి అని కోరుతున్నాను. అదే జిల్లాలో తిరుమదేవరపల్లె గ్రామములో పాపన్న అనే మనిషి డబ్బు చెల్లించాడు. ప్రభుత్వం ఏదో చట్టం చేసింది. పాస్ బుక్ యివ్వాలి. అందులో వసూలుచేసింది enter చేయాలి. ఆ విధంగా జరుగలేదు. రసీదు యివ్వటం జరుగలేదు. అంతేకాకుండా రెడ్డికి చెల్లించానండి మొత్తం లెక్కలలో చూడండి అన్నాడు. లెక్కలో లేదు. మరల రెండోసారి కట్టాలి అన్నాడు ఆయన తలబాదుకొని account లో చూచూ

కొనండిఅని చెప్పాడు. Account లో లేదు కాబట్టి యివ్వాలి అని తహసీల్‌దారు చెప్పటం జరిగింది. ఈ రకమైన అన్యాయాలు జరుగుతున్నప్పుడు వారిపై కఠిన చర్యతీసికొని అట్టడుగున పడివున్న ప్రజానీకానిని రక్షించాలి అని కోరుతున్నాను

శ్రీ వి. బి. రాజు — అధ్యక్షా! రెండు call attention motions వుండె. ఆ రెండూ కలిపి Legislature Secretariat వారు పంపారు. యింతకు ముందు, మనవి చేసినట్టు – రెండవది – అది ఒక B. D. O నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించినాడని, వచ్చిన విషయం అది. అది పంచాయతీ రాజ్ department కు పంపబడింది. బహుశః పంచాయతీ రాజ్ మంత్రి గారు దాని విషయంలో ఒక statement చేయవచ్చు ఇపుడు శ్రీయుతులు, గౌరవ సభ్యులు, శ్రీ నాగిరెడ్డి గారు తెలవిచ్చినట్లు మూడు గ్రామాల్లో, తహశీల్దారు, నిర్దాక్షిణ్యంగా, శాసనానికి విరుద్ధంగా, Law కు విరుద్ధంగా, అక్కడ crop attachment కానీయండి, లేక ఆ వసూలు చేసే టపుడు అనుసరించిన విధానం కానీయండి చాలా గర్హనీయం, దానిని ఖండించి నారు వారు. ఎప్పుడైతే దానిని వారు ఒక adjournment స్వరూపంలో పంపారో, వెంటనే Collector ను కోరడం అయింది Sub-Collector ను పంపి, ఎందుకంటే అక్కడ తహసీలుదారు మీద యీ allegation వున్నది. కనుక sub-Collector వెళ్ళి స్వయంగా విచారించి, ఆ report పంపవలసిందిగా కోరడం అయింది. ఆ విధంగా sub-Collector బాధ్యతగల officer వెళ్ళాడు; వెళ్ళి చాలా విపులంగా విచారణ జరిపి రిపోర్టు పంపారు. అధ్యక్షా! ఎక్కువ సమయం తీసుకోకుండా యీ మూడు cases విషయం నేను క్లుప్తంగా మనవి చేస్తాను. ఒకటి నాగిరెడ్డి గారు చెప్పింది అడవి గ్రామం. శ్రీమతి వెంకమ్మ అనే ఆమె 134 రూపాయలు 1972-73 ఫసలీలకు సంబంధించి బాకీ వున్నది. అది ఏమీ బాకీ వసూలు చేయలేదు. 1972 లో యింకో loan వుంది 159 రూపాయలు, 30 పైసలు. ఈ loan కు సంబంధించి Demand notice September 1966 లో యివ్వబడింది బహుశః యిది అబద్ధం వారు వ్రాశారు నేను అనుకోను ఎందుకంటె యిటువంటి factual information కూడా వారు-ఏమైనా opinion లో భేదాభిప్రాయం వుండవచ్చు. కాని, ఈ facts విషయంలో తప్పు వుండక పోవచ్చును. నేను నమ్మడానికి అవకాశం వున్నది. Demand Notice యివ్వలేదని గౌరవ సభ్యులు తెలవిచ్చారు. కాని September 1966 యీ demand notice యివ్వబడింది. 30–4–1967 వరకు time యివ్వబడింది. ఇది arrears ది ఆమెయొక్క పొలంమీద వున్న standing crop ను attach చేయడం జరిగింది. కాని అధ్యక్షా! తహశీలుదారు పోలేదు. నేను గౌరవ సభ్యులకు ...... ....

శ్రీ టి. నాగిరెడ్డి — Attach చేసినపుడు, అక్కడ రెడ్డి గారికి చెప్పి దానిని attach చేయమని తహసీలుదారును పెట్టిన సంగతి నిజమే కదా!

శ్రీ వి. బి రాజు — నేను మనవి చేసేదేమంటే, స్థలం మీద తహసీల్దారు లేడు. తహసీల్దారు స్వయంగా చేసినది కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Notice serve చేసారనే దాని కన్నా serve చేసినట్లు మా record లో వున్నదని అంటే చాలా correct అవుతుంది.

శ్రీ వి బి. రాజు:— అధ్యక్షా! నేను మొట్ట మొదటనే మనవి చేసాను. మంత్రి ప్రతి చోటకు పోయి యిది విచారణ జరపాలంటే యే ప్రభుత్వం నడువ లేదు. ప్రభుత్వం యింత యంత్రాంగాన్ని వుంచి, బాధ్యతగల అధికారులను వుంచి, అందులో ముఖ్యంగా గౌరవసభ్యులు యిటువంటి విషయాన్ని తీసుకొని వచ్చినపుడు మేము బాధ్యతారహితంగా వుండజాలం—తప్పకుండా అధికారులు కూడా గుర్తిస్తారు. గౌరవసభ్యులనుంచి వచ్చినవిషయాన్ని శ్రద్ధగా పరిశీలించాలని చెప్పి, Sub Collector status గల, Collector status గల వారిని మనం —వారు చిన్నవిషయంలో కరణానికో, మునసబుకో, అనుకూలంగా పోవడానికి పొరపాటు చేస్తే suppress చేయడానికి వారు ప్రయత్నం చేస్తారని నేను విశ్వసించను. ఒకవేళ బహిరంగంగా చెప్పకూడని విషయంవుంటే వారు confidential గా వ్రాస్తారు. ఇది బహిరంగంగా చెప్పవలసిన విషయం కాదండి అటువంటి confidential గా కూడా నాదగ్గర లేదు. ఎందుకంటే నేను శాసన సభ ముందు యిది దాచిపెట్టలేను. Confidential గా కూడా లేదు. అందుచేత Sub-Collector చేసిన తరువాత-యింకో Sub-Collector అటువంటివే—వారు తెలవిచ్చారు. మంత్రిగారు స్వయంగా శ్రద్ధతీసుకోవాలని, దీనిని పరిశీలించాలని చెప్పారు. అధికార యంత్రంగంలో అటువంటి పొరపాటు వుంటే తప్పకుండా నేను ఈ సభలో promise చేస్తున్నాను కాస్త యిబ్బంది అయినప్పటికి, ఫరవాలేదు అటువంటి ఘోరాలు జరిగినప్పుడు స్వయంగా వెళ్ళి తప్పకుండా పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాను. కాని అధికార యంత్రం వారు, వారి యొక్క విధులను నిర్వర్తిస్తూ, ఒక report పంపినపుడు దానిని నేను నమ్మను అని చెప్పి, నేను వాదన కోసం చెప్పడం లేదు. నేను స్వయంగా నమ్మి చెబుతున్నాను. నేను యింకోటి మనవి చేస్తాను. అక్కడ చేసినదంతా head men of the village, ఈ వెంకమ్మ గారు ఆ కరణం గారి బంధువు. ఇది ఎట్లా నేను నమ్మకుండా ఉండేది కర్ణం గారు ఈ party యొక్క బంధువై యుండి, తహసీల్దారు చెప్పినందువల్ల అక్కడ అత్యాచారం చేసాడు యింత బాధ పెట్టాడు' అని చెప్పినప్పుడు—మరి నేను, గౌరవసభ్యులు చెప్పింది అబద్ధం అని అనడం లేదు. అది అనజాలను కూడా—వారికి వచ్చిన రిపోర్టు

శ్రీ టి. నాగిరెడ్డి.—కరణంగారు బంధువే కావచ్చు. నాకు తెలియదు. ంధువైనంత మాత్రాన జరగకూడదని రూలా ? నాగిరెడ్డి చాలా మందికి బంధువే. నాగిరెడ్డి జైలుకు పోతూనే ఉన్నాడు కదా ?

శ్రీ వి బి. రాజు:— ఆ విషయం చెప్పడంలేదు. తహసీల్దారు స్థలంమీద లేడు. చేసిన దంతా గ్రామాధికారులు. కరణము, మునసబు చేసారు. తహసీల్దారు దూరంగా ఉన్నాడు దాని మీద గౌరవసభ్యులు చెప్పినపుడు నేను వెంటనే దీనిమీద telegram పంపిస్తే enquiry చేసిన Sub-Collector report లో వున్న విషయం ఏమంటే—అసలు యీ కరణం గారే యీ సలహా యిచ్చాడు. అమ్మా! నీవు ఆ డబ్బు కట్టు. మంచిది కాదు, గౌరవ ప్రదమైన విషయం కాదు. ఎందుకంటే యే ప్రభుత్వానికైనా, యే వ్యక్తికైనా అప్పులు వసూలుచేయడం చాలా బాధాకరమైన విషయం ఈ అప్పులు వసూలు చేయడం కన్నా పాప మైన పని మరొకటి లేదు కాని తప్పదు ధర్మం నిర్వర్తించాలి. బాధ్యత మోయాలి, తిట్లు తినాలి కనుక డబ్బు వసూలు చేయడంలో జరిగేటటువంటి చర్య గర్హనీయం కావచ్చు కాని తప్పదు. అందువల్లనే ప్రభుత్వం ఏమి చేస్తున్నదంటే యీ ప్రభుత్వం అప్పులు యివ్వడం మానివేయాలి. యిస్తే యే co-operative institutions ద్వారా, Banks ద్వారా యిస్తే మంచిది. అది commercial గా నడుస్తుంది ఈ రకంగా తక్కావీలు యిచ్చి ...

శ్రీ టి నాగిరెడ్డి — ప్రభుత్వం అప్పులు యిచ్చినా, యిన్నాళ్లు యింత నిర్బంధం చేయలేదుకదా! ఇవుడు మనకు ఒక crisis వచ్చి నెత్తినకూర్చుందని, యిప్పుడు గోళ్ళూడ గొట్టి, చట్ట వ్యతిరేకంగా చేస్తున్నారని అనడం తప్ప యింకోటి లేదు.

శ్రీ వి. బి రాజు:— ఇందాకనే అన్నారు, roads కోసం, చెరువుల కోసం, కొంత డబ్బు కావాలి అని. యిచ్చిన అప్పులు వసూలుచేస్తే ఈ పనులు అవుతాయని వసూలు చేస్తున్నాము గాని వేరే ఉద్దేశం గాదు. అధ్యక్షా! ఆమె ఈ డబ్బుకట్టింది. అక్కడ గర్హనీయమైనచర్య జరగలేదు Report ప్రకారం నేను మనవి చేస్తున్నాను. It is not my opinion

శ్రీ టి. నాగిరెడ్డి — కట్టేసిందని మేము చెప్పాం. She was forced to pay the entire overd he instalments by selling the entire crop at the compulsion of the Revenue officials అని మేమూ చెప్పాం

శ్రీ వి బి రాజు:— అధ్యక్షా! కరణం గారి సలహా మీదనే ఆమె డబ్బు చెల్లించింది. ఆమెకు ఆయన సలహా యివ్వగల శక్తిగలవాడు, బంధువుకూడా ఇంకా 84 రూపాయలు బాకీ వున్నది మొత్తం కట్టలేదు మొట్టమొదట loan కట్టలేదు. కాని శాసనవిరుద్ధంగా యేదైనా జరిగితే తప్పకుండా అధికారులమీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఇక రెండవ case. యీ case చాలా పెద్ద case. ఆమె 1989 రూపాయలు యివ్వాలి 1953 arrears యివ్వాలి ఇప్పటికి 14 సంవత్సరాలు అయిపోయింది. ఇవి ఎట్లా వసూలు చేయాలి? Attachment of crop was made after serving demand notices for the arrears, ఎప్పుడో యిచ్చారు ఇది? ఆమె 28-4-67

లోను, 2-6-67 లోను, రెండు instalments లో రు 107 81 పైసలు కట్టింది అంతే. ఆమె బాకీ వున్నది 1989 పాయలు

శ్రీ టి నాగిరెడ్డి.— అంటే యీ సంవత్సరం మొత్తం మీద రెండు instalments కట్టింది.

Sri V. B. Raju — Even though some more arrears are outstanding, the Sub-Collector has reported that during the enquiry she has deposed that she was aware of the dues and that the Headman was her relative ఈమెకుకూడా బంధువే అధ్యక్షా! ఎవరో కోపం మీద యేదో vindictiveగా చేసారనే అనడానికి యిందులో అవకాశం దొరకడంలేదు.

శ్రీ టి నాగిరెడ్డి — ఒక order పై నుంచి వచ్చి, తప్పనిసరిగా వసూలు చేసి తీరాలి, attach చేసిఅయినా వసూలు చేసితీరాలి రెండు instalments ఇచ్చినా చాలదు మొత్తం చేయి అని మీరు order ఇచ్చిన తరువాత, బంధువైతే మాత్రం, తన ఉద్యోగ ధర్మం కోసమనో, విధిలేని పరిస్థితుల్లోనో, block mark వస్తుందనో, భయంతోనో, attach చేయకుండా పోతాడు? పై నుండి పంపించిన orders ఫలితంగా ..

శ్రీ వి. బి. రాజు --- ప్రత్యేకంగా వీరిదగ్గర నుండి ఆ విధంగా వసూలు చేయమని కలెక్టరు గారికి ..

Sri T. Nagi Reddy — This is only for 3 instances I can prove that there are hundreds of cases in each taluk.

శ్రీ వి. బి రాజు — ఇలాంటి orders పై నుండి వెళ్ళడం జరగదు ఆ గ్రామంలో యింత డబ్బు బకాయి వుంది. యింత వసూలు చేయాలనే targets పెడతారు కాని

శ్రీ టి. నాగిరెడ్డి — ఒకటి. రెండు instalments అంగీకరించ లేనంత attitude వారికి యెక్కడ నుండి వచ్చింది. పంటలు లేవనే కారణం మీద మీరంతటమీరే postpone చేశారు. అప్పుడు postpone చేశారు. యీరోజు అన్నీ వసూలుచేయాలని అంటారా? ఆమె రెండు instalments యిచ్చిందని మీరు అంగీకరిస్తున్నారు. అయినప్పటికీ మీరు attachment చేయవలసిన అవసర మెందుకువచ్చింది.

[Mr. Speaker in the Chair]

శ్రీ వి. బి. రాజు.— 1689 రూపాయల arrears వున్నాయి. Two instalments లో 107.81 రూపాయలివ్వడం జరిగింది. అది కూడా బాధాకరంగా వసూలు చేయలేదు. యీ బకాయి 1953 నుంచి వుంది. వసూలయ్యే మార్గమేదైన గౌరవసభ్యులు చూపిస్తే, ఆ విధంగా ప్రభుత్వం వసూలు చేస్తుంది. Drought affected areas లో, పంటలు పండని ప్రాంతాలలో ప్రజల నుండి బాధాకరంగా వసూలు చేయవద్దని written order పంపిస్తున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి — మొత్తం అంతా ఒక్కసారి వసూలు చేయాలని అడిగారా ? ఎన్ని instalments లో వసూలు చేయాలని order యిచ్చారు ? ఒక్కరివద్ద ఒకేరోజున వసూలు చేయమని order యిచ్చారా ? Will you please give me that order

శ్రీ వి. బి. రాజు — శాసనసభలో అనేకమంది సభ్యులు వ్రాతపూర్వకంగా యిచ్చారు. దానిని బట్టి నేను రెవిన్యూ బోర్డుకు కూడా చెప్పాను. అలాంటి విషయాలలో ముఖ్యమంత్రి గారిని consult చేసి instructions యివ్వాలని చెప్పాను. అదేమీ పొరపాటు లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి — దొంగలు బడ్డ ఆరునెలలకా మీ ఉత్తర్వులు. Attachment అయిపోయి, కోతలు కోసుకు పోయారు. ఈరోజు ఉత్తర్వు లిస్తారా ?

శ్రీ వి. బి. రాజు — అధికారులు పోయి చేసినది కాదు. పై అధికారు లెవరూ వెళ్ళలేదు. అక్కడున్నటువంటి కరణం, మునసబు చేశారు. కరణం కూడా అధర్మంగా ప్రవర్తించుటకు వీలులేదు. ఎందువల్లనంటే ఆమె వారి బంధువు ప్రభుత్వం దుర్మార్గంగా వసూలు చేయమని చెప్పిందంటే, నమ్మడానికి అవకాశం లేదు

శ్రీ టి. నాగిరెడ్డి — ఆ భూమినుండి యెంత అమ్మినది, యెంత వసూలు అయినది యెవరికి తెలియకుండా వుంచడానికి కారణ మేమిటి? ఆ విషయం యే రోజు తెలియజేశారు.
మేము call attention notice, యిచ్చిన తరువాత గానీ [illegible] statement లో తెలిపారే కాని, నాకు [illegible] వరకు ఆమెకు, యెంతవంట కోసుకుపోయినదీ, యెంత అమ్మినదీ తెలియదు. అది వాస్తవమా కాదా?

శ్రీ వి. బి. రాజు — సభ్యులనుండి [illegible] మా అధికారులే telephone; telegram చేసి విచారణ చేయాలని చెప్పాను. [illegible] విచారణ చేయడమనేది తప్పు [illegible]?

శ్రీ టి. నాగిరెడ్డి — అంతా అని వారికి చెప్పలేదు [illegible] చెప్పమనండి.

Mr. Speaker :—Mr. Nagreddy has got more parliamentary experience than most of the members here.

శ్రీ టి. నాగిరెడ్డి — వారిచ్చే సమాధానాలు నాకు provoke చేసేవి యని [illegible] కాని, యింకొకటి కాదు.

Mr. Speaker :—Please hear me. Do not try to interrupt the Minister at every stage, getting up often and putting questions. That will not be proper. Let the hon. Member hear him till the end.

Sri T Nagi Reddy —They are so thick-skinned that even with all these injections they do not give any proper reply

Mr Speaker —The person occupying the Chair, whether it is myself or anybodyelse -- we are following the procedure of the House If I am not satisfied with the reply that the Minister has given, I am prepared to direct him Why is he unnecessarily worried and get excited?

Mr T Nagi Reddy —That is allright, Sir

Sri V B Raju —It would be seen that she has been defaulting payments against these loans dating back from the year 1963 Attachment of crop was made after service of demand notices for the arrears due against loans Nos, for a sum of Rs 107 81 She paid the sum in two instalments on 28-4-1967 and 2-6-1967 and the crop attached was released to her, as the attachment was made for the above instalments only And even though some more arrears are still outstanding, the Sub Collector has reported that dur ng his enquiry she deposed that she was aware of the attachment and that the Headman is related to her. The allegations made are therefore not correct in this case too

Sri T Nagi Reddi.—When was the statement given by her?

Sri V B Raju —Then the third case, Sir In this case the loanee has to pay Rs 380 towards agricultural loan which has to be paid in a lumpsum. She is residing in Bangalore leaving her lands under the management ofone,by name Devanna ofDevarahalli village and another person by name Sri Govindappa of Bydagara village Of these Devanna is cultivating the land and Govindappa is only supervising the cultivation of the land As the loane is absent, demand notice was served on the land by affixing the notice and publising in the village by beat of tom tom as the tenant refused to receive the demand notice. According to the demand notice, the crop was to be brought to sale on 30-5-1967 As the Sale Officer could not visit the village on 30-5-1967, it was postponed to the next day,i. e 31-5-1967. As no bidders turned up on the sale date, the crop was kept in the custody of the village Headman, Sri Devanna who cultivated the destrained land was present on the sale day Having known the stage SriGovindappa the othertenant who is supervising theland forcibly cut the crop on 5-6-1967 Thereupon the village Headman sent up a report to the Station House Officer, Rolda and to the Tahsildar about the unauthorised cutting by the tenant of the crop which was officially kept in the custody of the Government servant, *i. e*, the village Headman On the strength of the report given by the village Headman, the Station House Officer Rolda registered the case for theft against both the tenants, Sri Govindappa and Devanna who are looking after the lands of the loane After registering this case, the tenant Govindappa had been to Madakasira and remitted the entire amount in the Sub Treasury at Madakasira From this it is cleare that there is no interference of the Tahsildar in prosecution against the persons, as the Station House Officer had already registered a case on the strength of the report of the village head-man,

ఈ caseలో కూడా డబ్బు ఇచ్చారు. ఆ crop కోసుకొన్నారు even though it was under the of the headman custody ఆ case register చేసినది పోలీసు అధికారులు. తహసీల్దార్ అక్కడకుపోలేదు. ఈ మూడు కేసులలో రెవిన్యూ అధికారులు అక్కడకు వెళ్లి అత్యాచారాలు చేశారనే దానికి నిదర్శనంలేదు. దాని నిమిత్తం Superintendent of Policeను, Sub-Colleotor ను వెళ్లి విచారణచేయమని చెప్పాము. వారి రిపోర్టువచ్చింది ఈ మూడు కేసులలో కొంతవొత్తిడి జరిగింది చివరకు వారంతట వారు యిచ్చారు ఇందులో యేమాత్రంపొరుపాటులేదు. అంజనరెడ్డిగారు రామనాథంగారు, వావిలాలగోపాలకృష్ణయ్య గారు అన్ని విధాలైన దుర్మార్గములను అవినీతిని ప్రభుత్వం అవలంభించిందన్నారు అదేమీలేదు. ప్రభుత్వం అలాంటి ఉత్తరవులు యివ్వలేదు. 14, 15 సంవత్సరముల నుండి బకాయిలు ఉన్నాయి ఎప్పటికప్పుడు postpone చేయడం జరిగితే చివరకు వసూలు చేయడంలో యిబ్బందులొస్తాయి. శక్తిగలచోట్లమాత్రమే వసూలు చేయాలని లేనిచోట్ల ఓపికపట్టాలని బోర్డుకు చెప్పాము. ఒకాలశా ఉత్తర్వులు పోయి ఉంటాయి నిర్ణయం తీసుకున్నతరువాత ఆర్డర్సు పోకుండా వుండవు. Blanket order మాత్రం ప్రభుత్వం యివ్వలేదు. ఎవరివద్దవసూలు చేయవద్దని యివ్వలేదు. అదిప్రభుత్వముయొక్క శక్తత ఎందువల్లనంటే, మళ్లీ ఎక్యూమిలేషన్సు అవుతాయి బావులపై అప్పులు యింతవరకు వసూలు కావడంలేదు. అలాంటిపరిస్థితిలో యివ్వగల శక్తి వున్నచోట్ల వసూలుచేయవద్దని చెబితే అది మంచిదికాదు, Demand notice యివ్వకుండా అలాంటి పనులు చేయరాదని orders పంపించాలంటే intructions పంపించగలను ఇంతకంటే యిందులో దుర్మార్గంకాని, అవినీతిగాని నేను గుర్తించలేదు నాగిరెడ్డిగారు శెలవిచ్చినట్లుగా శాసనసభ అయినతరువాత వారితోపాటు అక్కడకువెళ్లి నేనుకూడా తెలుసుకుంటాను అధికారులు తప్పుడు రిపోర్టులు పంపిస్తారేమో తెలుసుకోవాలికదా? ప్రభుత్వపక్షాన యీ హామీ యిస్తున్నాను. అలాంటి వత్తిడిచేయాలని మాత్రం ప్రభుత్వం orders యివ్వదు.

శ్రీ జి లచ్చన్న :— వొత్తిడి చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు. orders త్వరగా వెళతాయంటున్నారు. అంటే—యింకా వెళ్లలేదన్నమాట. కలెక్టర్ల సమావేశంలో జిల్లాలో బాకాయిలు వసూలుకావడంలేదు. మీపనిబాగాలేదని, బాగావసూలు చేసినవారే సరైన కలెక్టర్లు అవుతారనే ధోరణిమీద యేదైనా చర్చలు జరిగిన సంగతి మంత్రిగారు శెలవివ్వగలరా?

Sri V B Raju —Collecting loans is not a very happy job. ఏ అధికారి అయినప్పటికి తగాదాలెందుకు తెచ్చుకొంటారు అందువలన ప్రభుత్వం targets యిస్తుంది. ఇవి పన్నుకాదు, loans ప్రభుత్వం వద్ద డబ్బులేక overdrafts చేస్తున్నది. Loans కూడా వసూలు చేయమని చెప్పకపోతే, మరేమి చెప్పాలి. అందువలన targets పెట్టినమాట నిజమే.

ఇంత బకాయిలున్నాయి, వసూలు చేయాలని చెప్పాముకాని శాసనానికి విరుద్ధంగా డిమాండు నోటీసు యివ్వకుండా అత్యాచారం చేయమని ప్రభుత్వం చెప్పలేదు ఎప్పుడుకూడా ఆ విధంగా చెప్పనుకూడా చెప్పదు.

శ్రీ టి. నాగిరెడ్డి — మంత్రిగారు యేదో ఒకటి చెప్పివుంటే—నిజమే అనుకోవచ్చు అన్ని తాలూకాలనుండి యీ రిపోర్టులు వరుసగా వస్తున్నాయి అవన్నీ చూస్తుంటే యేమి చేయాలో మాలాంటివారికే తోచలేదు. అందువలననే మిమ్ములను కోరుతున్నాను. మంత్రిగారేమో demand notices ఇచ్చారని అంటున్నారు నేనేమో అంటున్నాను, demand notices ఇవ్వడంలేదని, మరి వారు తేదీ చదివారు ప్రతి దానికి తేదీలు చదవవచ్చు నేను వున్నచోట్లలో నేను వుండగా మా జిల్లాలో demand notices ఇవ్వలేదు. నేను వచ్చినతరువాత ఏమైందో నాకు తెలియదు ఈ విధంగా అన్ని తాలూకాల లోను, అన్ని జిల్లాలలోను జరుగుచున్నది. కాబట్టి దీనిమీద కనీసం ఒక రెండు గంటలసేపు చర్చకు అవకాశం ఇవ్వాలని మిమ్ములను నేను కోరుతున్నాను

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, చర్చ అనవసరం. ఇప్పుడు వారు చెప్పిన 2, 3 points, demand notices ఇవ్వకుండా, collections అయినాయని సభ్యులు కోరిన కోరిక ప్రకారంగా తప్పకుండా ప్రభుత్వమునుంచి కలెక్టర్సుకు orders పోతే, demand notice ఇవ్వకుండా ఎక్కడా వసూలు చేయకూడదనే విషయం స్పష్టంచేస్తాను. రెండవది వారు చెప్పినట్లు ఎక్కడైతే famine conditions గాని, drought conditions గాని ఉంటాయో, ఎక్కడైతే పంటలు పండలేదో ఆ ప్రాంతాలలో వసూలు చేయవద్దు అని, వసూలు అయ్యేచోటే తప్పకుండా వసూలు చేయవలసిందని కూడా చెప్పాము. కనుక దీనిమీద మరి చర్చ చేసినా ఏమవుతుంది చెప్పండి.

Mr Speaker — I am not going to allow any questions or discussions on that

### *re* PERMANENT RELIEF MEASURES FOR DROUGHT AFFECTED AREAS IN RAYALASEEMA

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి — అధ్యక్షా, ముఖ్యంగా మన ఆంధ్ర దేశంలో సుమారు 60 వేల చదరపుమైళ్ళు ప్రాంతము కరవు ప్రాంతము అనే విషయం ప్రభుత్వానికి తెలుసు. అందులో ముఖ్యంగా రాయలసీమ చాలా కరువు ప్రాంత మనే విషయంకూడా తెలుసు. దాన్ని గురించి వంద సంవత్సరములనాటి చరిత్ర ఉన్నది అది క్షామానికి గురికావడం అనేది వంద సంవత్సరములనుంచి అందరికి తెలుసు. ప్రభుత్వము ఏదో కొంత ఆలోచన చేస్తూనే ఉన్నది దానికి ఏదో చేయాలని. ముఖ్యంగా స్వతంత్రం వచ్చిన తరువాత ఈ ప్రాంతాలు శాశ్వతంగా కరువుకు గురి అవుతున్నాయి చాలా దెబ్బతిని పోతున్నాయి అనే విషయము గుర్తించి రాయలసీమ ప్రాంతములో కొన్ని పథకాలు వేశారు. మరి తుంగభద్ర High level canal గాని, K. C. Canal improvements గాని,

medium irrigation projects ఇవన్నీ అక్కడకూడ జరిగినాయి. పూర్తిగా ఏమి జరగలేదని చెప్పడంలేదు. దీనివల్ల 3, 4 లక్షల ఎకరాలు అదనంగా నీటి పారుదల క్రిందికి వచ్చాయి. మరి రాయలసీమ ప్రాంతములో 70 లక్షల ఎకరాలు సాగు అయ్యే ప్రాంతము అంటే, ఇప్పుడు 11 లక్షల ఎకరాలు మాత్రము నీటి పారుదలక్రింద ఉన్నాయి కనుక ఇంకా నీటి పారుదలకు కావలసిన ప్రాంతము ఎంత ఉన్నదో దీనివల్ల స్పష్టంగా తెలుస్తున్నది అయితే, ఇప్పుడు మనము చేసినటువంటి కృషి చాలా తక్కువ. We are not able to touch the fringe of the problem So, అది బాగుచేయాలంటే, పూర్వము ఆలోచించిన విధంగానే మరల ఒక పథకాన్ని చేయాలనే విషయముకూడా ఆలోచనలో ఉన్నది. దానివలన ఒక పది లక్షల ఎకరాలు అదనంగా పారుదల చేయగలమనే విషయము అందరికి తెలుసును. అయితే ఈనాటి ఆర్థిక ఇబ్బందులవలన అది సత్వరంగా అమలు జరిగేదానికి వీలులేదు అది ఎప్పుడో 20, 30 సంవత్సరాలలో ఎప్పుడు మనకు వీలుంటుందో చెప్పడానికి వీలులేదు అయితే ఇది కాదు ముఖ్యము. నేను చెప్పదలచింది ఇప్పుడు ఈ క్రిష్ణా వళ్ళింపు పథకంవల్లగాని, మరి ఏ ఇతర basins నుంచిగాని తుంగభద్ర basins నుంచి నీళ్ళు వచ్చేదానికి వీలులేనటువంటి ప్రాంతములు కొన్ని రాయలసీమలో ఉన్నాయి అనే విషయం స్పష్టం చేసేదానికి మాత్రం మాట్లాడుతున్నాను ఇక్కడ అనంతపురంలో వుండే తూర్పు భాగము, చిత్తూరులో వుండే పశ్చిమ భాగము, కడపలో వుండే దక్షిణ భాగము యీ ప్రాంతాలలో ఏ నది నీటిని వుపయోగించడానికి సౌకర్యము లేనటువంటి ప్రాంతాలు అవి అక్కడ ప్రతి సంవత్సరము కూడా ఏదో విధంగా పంటలు దెబ్బతిన్నాయనే విషయం తెలిసిందే. అక్కడ వుండేవి ఎర్ర భూములు. ఎక్కువ porus soil ఇది వచ్చే కొద్ది వర్షాపాతాన్ని కూడా ఉపయోగించుకొనడానికి వీలులేకుండా పోతున్నది అందువల్ల ముఖ్యంగా నేను చెప్పుతున్నది ఏమిటంటే, ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని ప్రధాన మంత్రి గుర్తించారు, ఆంధ్ర ప్రభుత్వము గుర్తించింది. అందువల్ల ముఖ్యంగా ఈ ప్రాంతములో ఏ యేనది నీటిని ఉపయోగించుకోడానికి వీలులేని ప్రాంతములో ముఖ్యంగా అక్కడ వుండేటటువంటి తెగిపోయిన చెరువులుగాని, బావులుగాని underground water గాని, అక్కడ ఉండే చిన్నచిన్న వంకలు, చిన్నచిన్న నదులు, పాపాగ్ని నది బాహుదానది ఇటువంటివి కొన్ని ఉన్నాయి 20, 30 T. M. C. water ఉంది అక్కడ. ఆ water ను వుపయోగించి అక్కడేమైనా కొన్ని పథకాలు వేసి సమగ్రంగా ఈ plan లో కాకపోయినా, central assistance తీసుకొని ఈ plan కు సంబంధ లేకుండా separate గా plan ఒకటి వేసి సమగ్రంగా అక్కడ ఒక investigation చేయించి, దానికి క్రొత్తగా ఒక division పెట్టించి ఆ ప్రాంతములో క్రొత్త చెరువులు కట్టించేదానికిని, ఆ నదులలో ఉండే నీటిని సద్వినియోగం చేసేదానికి వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆ ప్రాంతము శాశ్వతంగా బాధపడవలసిన అవసరం ఉన్నది. కాబట్టి దయచేసి మన మంత్రి

పర్యులకు నేను మనవిచేసేది, ఈ విషయంలో సత్వరమే ఒక investigation division ను ఏర్పాటుచేసి సమగ్రమైన పరిశీలన చేయించాలని

శ్రీ కె వి నాగార్జునరెడ్డి — అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు వాస్తవికమైన విషయాలె, చాలా ముఖ్యమైనటువంటివి ఇవి chronically drought affected areas అంటె సంతత అనావృష్టి ప్రాంతాలు అంటారు దానికి సంబంధించి ఈ శాశ్వత కరువు నివారణకు పథకాలు చాలా వేయబడినాయి. పథకాలకు ఏమీ కొరతలేదు దీన్ని గురించి ప్రభుత్వము తీసుకొన్న చర్యలేమిటో కాస్త విపులంగా చెపుతాను 1966 ఆగస్టులో ప్రచురించబడిన నాల్గవ పంచవర్ష ప్రణాళిక యొక్క ముసాయిదా ఏమనగా ఈ అనావృష్టికి గురిఅయిన ప్రాంతాలకోసం 40 కోట్ల రూపాయలు వ్యయము సూచింపబడింది ఇది మొత్తము సర్వేలకు, pilot కార్యక్రమాలకు ఉద్దేశించ బడింది అది ఈ ప్రాంతాలలోని సహజ వనరులను సక్రమంగా వినియోగించు కొనే కోసం తీసుకోవలసిన చర్యలను సూచిస్తుంది అయితే ఆ తరువాత ప్రణాళికా సంఘము నాల్గవ ప్రణాళికలో కేంద్ర ప్రాతిపదిక పథకాల, కేంద్ర సహాయక స్వరూపాన్ని సూచించేటువంటి వివరణను circulate చేసింది. అందులో సంతత అనావృష్టి ప్రాంతాలలో అనగా chronically drought affected areas లో పథకాల నిమిత్తం రాష్ట్రాలకు వాటి తాలూకు సహాయం అనే పథకములో 50 శాతం సహాయం లభించే కేంద్ర ప్రాతిపదిక పథకము సూచించారు కేంద్ర వాటాగా సూచించిన మొత్తము 10 కోట్ల రూపాయలు జాతీయాభివృద్ధి మండలికి చెందిన సంఘము 1966 డిసెంబరు 9 వ తేదీన ఈ విషయాన్ని చర్చించింది. అందులో మన ముఖ్యమంత్రిగారుకూడా సభ్యులుగా ఉన్నారు. అప్పుడు చర్చలలో మన ముఖ్యమంత్రిగారు ఈ పథకాన్ని గురించి ప్రస్తావిస్తూ కేంద్ర వ్యయం ముసాయిదా వివరణలో తెలిసిన 40 కోట్ల రూపాయల మొత్తం తగ్గిందని సూచించారు ఈ అంశాన్ని పునరుద్ఘాటిస్తూ 1967 ఫిబ్రవరిలో మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా మంత్రి గారికి ఒక letter వ్రాశారు. ఈ పథకము కేంద్ర రంగానికి చెందినదిగా ఉండి, నూరు శాతం కేంద్ర సహాయానికి అర్హతగలిగి ఉండాలని మొదట సూచించబడగా ప్రణాళికా సంఘం 50 శాతం కేంద్ర సహాయం మాత్రమే సూచించినది. అందువల్ల ఈ విషయాన్ని వెంటనే పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రిగారు ఆ లేఖలో కోరారు అయితే, అధ్యక్షా, ఈ లోగా అక్కడ ప్రణాళికా సంఘ సభ్యులు ఈ సంతత అనావృష్టి ప్రాంతాలను వివరించడానికి కార్యక్రమాలను నిర్ణయించడానికి కొన్ని సూచనలు చేశారు. ఈ సూచనలు ప్రకారం చర్యతీసుకో వలసిందని, అవసరమైతే ప్రణాళికా సంఘానికి, ఆహార, వ్యవసాయ శాఖకు చెందిన అధికారులను సంప్రదించవచ్చునని ఆయన సూచించారు. అంతకుముందు ఈ chronically drought affected areas వాటి ప్రాంతాలకు సూచించడానికి చర్యలు ప్రారంభించారు ఇందుకు 21 సంవత్సరాలు, 1942 నుంచి 1962 వరకు ఈ కాలానికిపైగా వర్షపాతం వివరాలను ప్రాతిపదికగా తీసుకొన్నారు.

ఈ ప్రాంతాలను అంతిమంగా నిర్ణయించడానికిగాను, ఈ సమాచారాన్ని పరిశీలించి తమ అభిప్రాయాన్ని తెలియపరచవలసిందిగా దానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ అధికారులను మనము కోరినాము. ఈ ప్రాంతాలలో ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి, చర్యలు తీసుకోబడుచున్నాయి అలా నిర్ణయించడం వల్ల ఆ ప్రాధాన్యతక్రమాన్ని అనుసరించి భూగర్భ వివరాల పరిశీలన చేయడానికి వీలవుతుందని చెప్పారు. ఈ లోగా అనావృష్టి ప్రాంతాలకోసం తమ మామూలు ప్రణాళికలో డబ్బు లభ్యమయ్యే కేటాయింపు వివరాలను తెలియజేయవలసిందిగా వివిధ శాఖలను కోరడం జరిగింది దీనివల్ల చిన్నతరహా నీటిపారుదల, భూసార రక్షణలాంటి కొన్ని రంగాలలో ఈ ప్రాంతాలకు సాధ్యమైనంతవరకు ప్రాధాన్యత ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. నాల్గవ ప్రణాళికలో కేటాయించవలసిన మొత్తం విషయంలో కేంద్ర ప్రభుత్వం యింకా నిర్ణయం తీసుకోని కారణంగా 4వ ప్రణాళిక ప్రతిపాదనలలో 522 కోట్లు కేటాయించబడింది అందులో యీ అనావృష్టి ప్రాంతాలకు 50 లక్షల మొత్తం ఏర్పాటు చేయబడింది కాని ఈ సమస్య పరిష్కారమునకు రూ. 50 లక్షలు సరిపోతుందని కాదు—ప్రభుత్వ ఉద్దేశం. ప్రత్యేక కేటాయింపుతోనే ఈ మొత్తాన్ని ఏర్పాటుచేసుకొన్నాము. ఈ ప్రాంతాలలో వనరుల గురించి ముఖ్యంగా భూగర్భ జల వనరుల గురించి కనీసం ప్రాథమిక పరిశీలనలు చేయడానికైనా ఉపకరిస్తుందని ఆశ. 62 లో 8 కోట్ల 8 లక్షలతో ముసాయిదా ప్రణాళిక ఆధారంగా ప్రణాళిక రూపొందించబడింది. 10 జిల్లాలలో 12 అనావృష్టి తాలూకాలలో మొదటి మూడు సంవత్సరముల కొరకు ఉద్దేశించబడింది. దరిమిలా 3 కోట్ల 25 లక్షలతో రెండు బ్లాక్సుకోసం ఒక పైలట్ ప్రణాళిక రూపొందించబడి సెంట్రల్ గవర్నమెంటుకు పంపబడింది ఈ ప్రణాళికల నిధులు మంజూరు కాలేదు 1965 లో అనంతపురం అంతటికి ప్రత్యేక ప్రణాళికా ముసాయిదా తయారుచేయబడింది. దాని వ్యయం 2 కోట్ల 28 లక్షలు అనంతపురంలో కళ్యాణదుర్గం, నల్లగొండలో దేవరకొండ బ్లాక్సుకు పైలట్ ప్రణాళిక రూపొందించబడుతోంది. కాని సంతత అనావృష్టి ప్రాంతాల సమస్య అంతటిని ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల సమస్యకు బ్లాక్ వారీగాని, జిల్లావారీగాని ప్రత్యేకించడం సాధ్యంకాదు అనేక కారణాలవల్ల ప్రక్క రాష్ట్రాలలో ప్రాంతాలలోకూడ యిటువంటి సమస్యలు ఉన్నవి వీటన్నింటి దృష్ట్యా గణనీయమైన కృషి చేయవలసిన అవసరం ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత యిచ్చినప్పుడు మామూలు కేటాయింపులక్రింద లభించే మొత్తాలు ఏ మాత్రం సరిపోవు ఇది జాతీయసమస్యగా పరిగణించి చేయాలని మనం సదాకోరుతూ వచ్చాము కేంద్రాన్ని కనీసం మొదట కేటాయించిన 40 కోట్ల రూపాయల మొత్తానైనా 4వ ప్రణాళికలో యథావిధంగా ఉంచాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రక్క రాష్ట్రంలో ఉన్న అనావృష్టి ప్రాంతానికంతటికీ విస్తరించి యుండేట్లు మొత్తంగా ఏకీకృత ప్రణాళిక రూపొందించాలని మేము కోరుతున్నాము.

శ్రీ వి రత్నసభాపతి — మంత్రిగారు చెప్పింది స్పష్టంగా వినబడలేదు అర్థము కాలేదు అది సర్క్యులేట్ చేయించండి. తరువాత నెమ్మదిగా చూసుకుంటాము It concerns all of us including hon Mr. Speaker

Mr Speaker —Please keep one copy on the Table of the House

## RULING FROM THE CHAIR ON THE PRIVILEGE MOTION

### *re* – INFORMATION PERTAINING TO PERSONS WHO RECEIVED FINANCIAL AID FROM GOVERNMENT

Mr Speaker — Sri Badri Vishal Pitti has on 17–7–'67 given notice of breach of privilege under Rule 173, against Sri T V Raghavulu, Minister for Education on the ground that while answering Question No 357 on 12–7–67 the information he had furnished by placing on the Table of the House a list of persons who received financial aid during the year 1966–'67, which showed that amongst 106 others Sarvasri Raghavendra Rao, S Subba Rao, Smt D Hemalatha and Hafiz Abu Yusuf were paid Rs 150 Rs 150 Rs 125 and Rs 126 p m respectively, which is usually given to persons who had contributed significant service in art and letters in indigent circumstances, is contrary to the information contained in his statement, copies of which were circulated to the Members in advance while moving his demand No 17-Education for 1967–68 on 14-7-67, which shows that men of letters and art in indigent circumstances are being given financial aid ranging from Rs 50 to 100 p m and thereby furnished incorrect information to the House which according to him amounts to breach of privilege.

This matter was taken up on the 18th July 1967 and several Members who spoke in this regard viz , Sri Badri Vishal Pitti etc , contended that the information furnished by Sri Raghavulu viz , that the financial aid of Rs 150 etc , to Sri Raghavendra Rao etc , was paid to them as they were in indigent circumstances; is not correct in view of the fact that some of them were in affluent circumstances particularly Sri Abu Yousuf a Member of the Andhra Pradesh Legislative Council drawing salary of Rs 250 p m which is against the guiding principles laid down for granting financial aid to men of letters etc and that as this amounts to breach of privilege, it should be referred to the Committee of Privileges for enquiry and report

Sri T. V Raghavulu, Minister for Education replying to the allegation against him, stoutly denied having furnished any incorrect information to the House and much less with the intention of misleading the House

The point which arises for consideration is whether the information furnished by Sri T V Raghavulu is incorrect, made with the intention of misleading the House and if so whether it is a fit case for being dealt with by the House or for reference to the committee of Privileges. Since the whole issue has arisen out of the proceedings during the question hour relating to question No 357, dated 12-7-'67

and the statement of the Minister, copies of which were circulated to the Members while moving Demand No. 17–Education on 14-7-67, I have perused the relevant proceedings of the House to find out whether any incorrect statement as alleged by Sri Badri Vishal Pitti and other members, was made by Sri T. V Raghavulu. While answering the question except the statement that the four persons were paid financial aid respectively besides 102 others for the year 1966-67, as found from the list placed on Table of the House, the proceedings do not disclose anything stated by him regarding the financial position of the above mentioned four persons. Then regarding the statement laid on the Table of the House while moving Demand No. 17-Education for the year 1967-68 it is seen that the principle followed in the matter of givingfinancial aid ranging from Rs. 50 to 100 to men of letters and art is their indigent condition,whilethe contention that the Minister's statement viz, in the previous year amounts exceeding the maximum limit of Rs 100 were paid, is contrary to the principle as shown in the statement is true, still it cannot be said that the Minister made any incorrect statement, for in the former case he made a statement with regard to a *fait accompli* during 1966-67, whereas in the other case it is a statement regarding the amount to be paid viz.; ranging from Rs 50 to 100 p. m during 1967-68. The proceedings do not show that the Minister made two statements with regard to the same point intentionally contradicting one another, one of which can be deemed to be an incorrect one In the absence of any such material to draw an inference that the Minister made an incorrect statement and in view of the statement made by him in the House that it was far from his mind to mislead the House I do not consider this as a fit case either for being dealt with by the House or for referring to the Committee of privileges

*re* INFORMATION PERTAINING TO MISAPPROPRIATION OF FUNDS IN THE ENGINEERING COLLEGE, HOSTEL, KAKINADA

Mr Speaker —Sarvasri Rathnasabhapathy and T. C Rajan both members of Democratic Front have on 17-7-67 given notice of breach of privilege against Sri T V Raghavulu, Minister for Education alleging that he made an incorrect statement in the House by saying that writ petitions filed by the principal, were pending in the High Court in the matter of misappropriation of funds in the Engineering College Hostel, Kakinada, whereas in fact the writ petitions filed by Sri Damodaram were dismissed on 28th April, 1967 and that this constitutes breach of privilege.

When this matter came up for hearing in the House on the 18th Sri Rathasabhapathy and other members viz , Sri G. Latchanna, Sri C V. K Rao, Sri. A Madhava Rao, Sri Vavilala Gopalakrishnayya, Sri G. Sivayya and Sri T. Nagi Reddy who supported him, practically reiterated what is stated in the notice and averred that the statement made by the Minister with regard to the writ petitions filed by Sri Damodaram, is incorrect and as such amounts to breach of privilege,

Sri Raghavulu while answering the charge against him denied having made any such statement and stated that what he said with regardto pendancy was about the cases pending trial before the court against the person responsible for misappropriation of Engineering College funds

I have perused the proceedings of the House dated 14-7-67, relating to this matter to find out whether any incorrect statement was made by Sri Raghavulu as alleged by Sri Rathnasabhapathy and other members

It is seen that the Minister made a statement when asked what action was taken against the principal, that the Principal had filed writ petitions in the High Court but never stated whether they were pending or disposed off. In another context altogether when asked about the refund or deposit amounts to students, he stated that cases were filed in court for misappropriation and they were pending trial Beyond those two statements, one made in different context from the other in answer to specific questions put to him there is nothing to show that Sri Raghavulu made any incorrect statement with regard to writ petitions filed in the High Court. The question whether he made any incorrect statement with the deliberate intention of misleading the House and if so whether it amounts to breach of privileges does not arise at all since on facts the allegation itself is not substantiated. For the same reason it is also not necessary to take the trouble of referring to various rulings of either the House of Commons or the Legislatures in our own Country, For the above reasons, I consider there are no grounds for referring this to the Committee of Privileges

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించినటువంటి ప్రివిలేజ్ మోషన్ ఎప్పుడు వస్తుంది

Mr. Speaker —I have to still go through a number of books I will announce on Monday

## POINT OF INFORMATION

### re DATE OF THE FORMATION OF ANDHRA PRADESH STATE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇంకొక విషయం ఉన్నది. అది నేను క్రిందటి తడవ కూడ చెప్పాను ఆంధ్ర స్టేటు అక్టోబరు 1953 న ఏర్పడితే రిపోర్టులో వారు 1956 నుండి వచ్చినట్లు వ్రాశారు ఆంధ్ర స్టేటు అక్టోబరు 1953న వచ్చింది. తర్వాత స్టేట్స్ రిఆర్గనైజేషన్ యాక్టులో—Transfor of territory from Hyderabad to Andhra and alteration of names i e. Section 3 of the States Reorganization Act అని అన్నారు. ఇపుడు ఆంధ్రస్టేట్ యే ఉంటున్నది. అది పుట్టింది అక్టోబరు 1953 లో కాని పేరు మాత్రమే మారింది. కాని ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సు అదివరకు మూడునాలుగు రిపోర్ట్సు ఇచ్చారు. ఇపుడు ఇచ్చే రిపోర్టులో 1953 నవంబరు 1వ తారీఖు నుండి వచ్చినట్లుగా 1956వ సంవత్సరంలో ఇస్తున్నారు అది తప్పు. అది అధ్యక్షులవారి దృష్టికి తీసుకు వచ్చాను. దాని నెంబరు—ఆ రిపోర్టు—ఆవిధంగా వ్రాయటం తప్పు. 1953నుండి ఆంధ్ర

స్టేటు వచ్చినట్లే వ్రాయాలి. అందువల్ల అవి కరెక్టు చేయించాలని చెప్పాను. చీఫ్ మినిష్టర్ గారు ఏమి చెబుతారు? అది పొరపాటు జరిగింది కనుక, మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వి. బి రాజు :—అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారు ఇదివరకు కూడ యీ విషయం ఒకటి రెండుసార్లు చెప్పారు అప్పుడు కూడ నేను మనవి చేశాను. అది ఎక్స్‌పర్ట్స్, హిస్టోరియన్స్ నిర్ణయం చేయవలసిఉన్నది. ఆంధ్ర స్టేటు పుట్టింది అక్టోబరు 1953లో ఆంధ్ర ప్రదేశ్ పుట్టింది 1 నవంబరు 1966 ఇపుడు మూడు పేర్లు ఉన్నవి ఆంధ్ర, తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, మూడు మాటలు ఉన్నవి అసలు తెలంగాణా పుట్టలేదు తెలంగాణా చారిత్రకంగా ఉంటూవచ్చింది. తెలంగాణా హైదరాబాదు స్టేటులో ఒక భాగంగా ఉంటూ వచ్చింది. ఆంధ్రస్టేటు పుట్టింది. అది మద్రాసుస్టేటు లో ఒక భాగంగా ఉండి విడి పోయింది. ఆంధ్రస్టేటు 1 అక్టోబరు 53న పుట్టింది. ఈ రెండింటి యొక్క సమ్మేళనం జరిగినపుడు ఏమిపేరు పెట్టాలనేది ఢిల్లీలో పెద్ద చర్చ అయినది. కాశేశ్వరరావు గారు గోపాలరెడ్డిగారు సంజీవరెడ్డిగారు, అల్లూరి సత్యనారాయణరాజుగారు. కొండా వెంకట రంగారెడ్డిగారు, రామ కృష్ణారావు గారు—కొత్తగా ఉద్భవించే స్టేటుకు ఏమి పేరు పెట్టాలని తర్జనభర్జనలు అయినతర్వాత— యీ ఆంధ్ర ప్రదేశ్ అని పేరు వచ్చింది ఏ చరిత్రకారుడైనా, ఎవరైనా యీ ఆంధ్రపదేశ్ 1 నవంబరు 1966 న పుట్టలేదు, 1 అక్టోబరు 53 న పుట్టింది అని చెప్పగలరా? గోపాలకృష్ణయ్యగారు చెప్పింది ఒకటి నిజమే. ఎడ్మినిస్ట్రేటివ్ పర్పస్ కోసమనిచెప్పి, కన్‌టిన్యూయిటీ ఉండటం కోసము అని ఆంధ్ర స్టేటు యొక్క ప్రొసీజరు—లేక—అక్కడ ఉన్నటువంటి పద్ధతి అదంతా అమలులోకి వచ్చించి. కర్నూలు నుండి హైదరాబాదుకు కేపిటల్ మారింది. పేరు మారింది. ఇవన్నీ అయిన తర్వాత ఇప్పుడు ఏది ఎప్పుడు పుట్టింది అని ప్రశ్న అడిగితే ఏమి చెప్పాలి? అందుకనే ఆ రోజున నేను నీళ్లలో పాలు కలిశాయా, పాలల్లో నీళ్లు కలిశాయా అన్నాను. ఎందుకు యీ తర్జనభర్జన ఇపుడు?

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ ఎ. మాధవరావు —గవర్నమెంట్ ఏవిధంగా నిర్ణయిస్తారు అని అడుగుతున్నారు.

శ్రీ వి బి. రాజు :—1956 నుండి ఇప్పటికి— 11 సంవత్సరాల నుండి యీ సంసారం నడిచింది ఇపుడు యీ అనుమానం ఎందుకు వస్తున్నది?

శ్రీ ఎ మాధవరావు —ఎప్పటికైనా నిర్ధారణ చేయాలికదా? ఆ నిర్ధారణ ఎపుడు చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు —ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఆంధ్రప్రదేశ్ పుట్టింది 1 నవంబరు 1956. అది ప్రభుత్వము యొక్క దృక్పథము. కాకపోతే మరి ఏమిటి? ఇంకా ఏదైనా మార్గం చెప్పండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— దానికి యాక్టులో ఉన్నది అది మీరు వ్రాస్తే తప్పు అంటున్నాము, అన్‌కాన్‌స్టిట్యూషనల్, ఇల్లీగల్ అని చెబుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దానిమీద ఇప్పుడు డిస్కషన్ పెట్టుకొందామా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తప్పకుండా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —మీరు ఏదైనా ఒక నోటీసు ఇవ్వండి ఈ దినం ఎట్లా చర్చ జరుగుతుంది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎందుకు చెబుతున్నామంటే— ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు—అని ఇక్కడ పెట్టారు ....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —మీరు అదేదో ఇవ్వండి. మాకు అది రావాలి మేము చూడాలి, చెప్పాలి. అదిలేకుండా ఎట్లా ? మీరు ఇవ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— ఈ శాసన సభలో ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు పెట్టారు. ఆ ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టుమీద .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఏమైనా ఇన్‌కరెక్టు ఉంటే—అది కూడ వ్రాసి ఇవ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నేను ఇదివరకే రెయిజ్ చేశాను. అది స్పీకర్‌గారు తరువాత చెబుతామన్నారు అందువల్ల నేను మూడురోజుల బట్టి రెయిజ్ చేస్తున్నాను

Mr. Deputy Speaker :—He might have asked him to give in writing

Sri Vavilala Gopalakrishnayya .—No, Sir.

Mr Deputy Speaker :—It is all right Let him refer to the Act and then tell

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆ రోజు అడిగితే మళ్ళీ యాక్టు చూసి చెబుతాము అన్నారు. యాక్టులో క్లియర్‌గా ఉన్నది. ఆ యాక్టు తమ దగ్గరకు తీసుకువస్తున్నాను.

Mr Deputy Speaker —He said he would give correct date after looking to the Act

Sri Vavilal Gopalakrishnayya —Nobody can give the correct date, Sir It is the Act that says వారు కంటెస్ట్ చేస్తున్నారు. కంటెస్ట్ చేసినపుడు అది తేలవలసిన అవసరం ఉన్నది. ఇది సస్పెన్స్‌లో పోవటానికి వీలులేదు.

Mr. Deputy Speaker :—The Hon. Member is right వారు యాక్టులో చూసిచెబుతాము అన్నారు కదా, తమకు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నేను యాక్టు తీసుకువచ్చి చూపిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —తమరు చూపించటం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —కేపిటల్ మారినంత మాత్రాన ఆంధ్రస్టేటు ఏమవుతుంది ? స్టేట్స్ రిఆర్గనైజేషన్ యాక్టులో క్లియర్‌గా వ్రాశారు. వి బి రాజు గారు కూడ ఒక పాయింట్ ఒప్పుకొన్నారు కంటి న్యూయిటి ఆఫ్ ది స్టేట్ మాత్రం ఆంధ్రస్టేటు అని ఒప్పుకొన్నారు కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అది ఇపుడు డిస్కషన్‌కు పెడదామా ? ఇపుడు డిస్కషన్ లేదు. స్పీకర్ గారు ఏమి అన్నారంటే—నేను చూసి తమకు డేట్ ఇస్తామని అన్నారు I will refer to and then give the date, he said The matter ends there

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—మేము ప్రతితడవ రెయిజ్ చేయ వలసి వస్తున్నది. ఏ తారీఖునో మీరు చెబితే చూస్తాము.

Mr Deputy Speaker —We will draw his attention and see that he gives the date to the hon Member and thenhe can discuss

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. —అసలు రైటింగ్ ఏమిటండి? ఆంధ్రలో మనం ఉన్నామా, కాదా, అన్నది వ్రాసి యివ్వమంటే ఎట్లా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —ఇది యిప్పుడు మీరు చర్చకు పెడుతున్నారా? ఇప్పుడు చర్చకు లేదు ఇన్‌ఫర్మేషన్ కావాలి తమకు ఇన్‌ఫర్మేషన్ తమకు అవసరము ఇన్‌ఫర్మేషన్ స్పీకర్ గారు ఇస్తామన్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇన్‌ఫర్మేషన్ కాదు నేను అడుగుతున్నది కరెక్షన్ నేను అడిగేది.

Mr Deputy Speaker—The hon. Speaker said that he would look into the records and give him the date స్పీకర్ గారు ఇచ్చేవరకు మీరు ఆగండి కోంచెం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—ఆగుతాము.

## BUSINESE OF THE HOUSE

Sri C.V K Rao —Mr Deputy Speaker, Sir Yesterday, I brought to your kind notice regarding the Parishad meeting that was held in Kakinada while we are sitting here The hon. Minister, Sri Thota Ramaswami was laid up with fever Whether it increased or decreased, whether any steps are taken to relieve him . .

Mr Deputy Speaker—When he is here, he can raise it

Sri C V K. Rao:—Tomorrow, Sir ?

Mr Deputy Speaker —When even he is present, how can I say today or tomorrow ?

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1967–68

### VOTING OF DEMANDS FOR GRANTS DEMAND No XXIII

### CO-OPERATION Rs 2,03,37, 000

శ్రీ డి. వెంకటేశం (కుప్పం).—అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రతిపాదించిన డిమాండుతో నేను ఏకీభవించను. ఎందుకనగా ఆ డిమాండు చాలా లోపభూయిష్టంగా ఉన్నది. గ్రామీణ వ్యవస్థ అభివృద్ధి చేయడానికి యీ సహకారరంగమే అత్యున్నతమైనదని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణ్యమైనదని పంచవర్ష ప్రణాళికలలో ఎక్కువ ప్రధాన్యత సహకార సంస్థలకు ఇవ్వబడింది. ఈ దినము సుమారు 30 వేల సంస్థలు యీ సహకారశాఖలో రిజిష్టర్ కాబడినవి. అయితే యీ సహకార సంస్థలలో ఎన్ని పనిచేస్తున్నవి, ఎన్ని పనిచేయకుండా ఉన్నవి అన్నది పరిశీలిస్తే-చాలా సంస్థలు పనిచేయటంలేదు. డబ్బులేకను, మిస్ మేనేజ్‌మెంట్ వల్ల, ఇంకా తదితర కారణాలవల్ల చాలా సంస్థలు వెనుకబడి పోయి పనిచేయకుండా ఉంటున్నవి ఈ సహకార సంస్థలను స్థూలంగా ఐదు కేటగిరీస్ క్రింద విభజించవలసి ఉంటుంది మొదలు-ఫైనాన్సింగ్ సొసైటీలు-అనగా పరపతి సంఘాలు బాంక్స్; రెండవది ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీలు మిల్స్, మూడవది-మార్కెటింగ్ సొసైటీలు, నాలుగవది-కన్జూమర్స్ సొసైటీలు, ఐదవది-సొసైటీస్ ఫర్ వీకర్ క్లాసెస్. గ్రామీణ ప్రజలకు ఈ సహకార సంస్థలు ఎంతవరకు డబ్బు యిచ్చుచున్నవి, అప్పులు యిచ్చుచున్నవి అనే విషయం ఆలోచించి చూస్తే చాల తక్కువ ఉన్నది Reserve Bank వారు, Agriculture Department వారు పర్యటన చేసి 200 కోట్ల రూపాయలు మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజలకు అప్పుగా కావలసి వస్తుందని ఒక సమీక్ష చేశారు. ఈ సహకార సంస్థల ద్వారా ఎంతమాత్రం మనకు వెనకటి సంవత్సరాలలో అప్పు ఇవ్వబడినది అంటే-27.54 లక్షలు మాత్రమే అప్పుగా యివ్వబడినది ఇది చాల కొద్ది అనగా షుమారు 30 % మాత్రమే. Not even 30 percent 27 అంటే 200 కోట్ల రూపాయలకు 30 కోట్ల రూపాయలు మాత్రమే డబ్బు యివ్వబడుతున్నది. అయితే ఈ demand నందు Fourth Five Year Plan అయ్యేటప్పటికి షుమారు 60 % మేము అప్పు ఇవ్వగలము అని తెలుపబడినది. అది సత్యదూరంగా ఉన్నదని నేను చెప్పగలను. ఇప్పుడు 30 కోట్లు యిస్తూ ఉంటే 60 % అనగా 100 కోట్లకు పైగా Fourth Five Year Plan end లోపల యివ్వగలరా అనేది అధ్యక్షులవారే ఆలోచించవలసి యుంటుంది ఇప్పుడు క్రొత్త పద్ధతిలో అప్పులు యివ్వడానికి Reserve Bank ఏర్పాటు చేసినారు. అనగా crop loans. Crop loans ఎట్లా అంటే మొట్టమొదట వ్యవసాయ ఖర్చులకు గాను కొంత డబ్బు, తరువాత ఎరువులకు గాను కొంత డబ్బు తరువాత harvesting కు ముందుగా కొంత డబ్బు, ఈ మాదిరిగా మూడు కంతులలో డబ్బు Reserve Bank ఆదేశంతో అప్పు యిచ్చుటకు ఏర్పాటు చేయబడినది. మూడు దఫాలుగా పరపతి సంఘాలకు

రైతు పోవాలంటే ఎంత కష్టంగా ఉంటుందో మనం గుర్తు ఎరుగవలసి ఉంటుంది. మొదటి కంతులో తనకు వచ్చిన డబ్బును తీసుకొని సంతృప్తి పడి షావుకారుల దగ్గరకో యితరుల దగ్గరకో అప్పుకు పోవుచుండే పరిస్థితి మనం గుర్తెరుగవలసి ఉన్నది Land Mortgage Banks కూడ అప్పులు యిచ్చుచున్నవి Engines, Pump sets, rennovation క్రిందనే వారు అప్పులు యిచ్చుచున్నారు గ్రామీణ ప్రజల యొక్క ఆర్థిక వ్యవస్థను పెంపొందించవలెనంటె వారి యొక్క వెనుకటి బాకీలు కూడ కొంత సహాయ పడవలెను. Land Mortgage Banks యింత వరకు long term loans యిస్తూ ఉండె అదేమాదిరి వారి ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి గాను కొంత మనం పాటుపడవలసి ఉంటుందని ప్రభుత్వం వారికి చెప్పుకొనుచున్నాను ఈ demand నందు గడ్డు పరిస్థితి ఉన్న hand-loom industry విషయంలో మంత్రివర్యులు ఏమాత్రం ఉదహరించనందుకు నేను చాల చింతిల్లు చున్నాను ఈ దినం సహకార రంగంలో చేనేత సహకార సంఘాలు 891, women Societies '20 Silk Societies 24 ఉన్నవని తమ దృష్టికి తీసుకొని వచ్చుచున్నాను వీరిలో అర్థభాగం సక్రమంగా డబ్బులేని పరిస్థితులలో ..

సహకార శాఖా మంత్రి (శ్రీ కె విజయభాస్కరరెడ్డి) — Handloom గురించి Industries Demand లో వస్తుంది అందువల్ల handlooms యిందులో పెట్టలేము

శ్రీ డి. వెంకటేశం.—సహకార సంస్థలుగా ఉన్నాయి Administrative side సహకార సంస్థలకే ఉంటుంది. కాబట్టి నేను తమకు నివేదించుకొనుచున్నాను.

శ్రీ జి. లచ్చన్న —చేనేత సహకార సంఘాలకు సహకారశాఖ ఏమీ సహాయం చేయదా ?

శ్రీ డి వెంకటేశం —Third Five Year Plan లో 540 కోట్ల రూపాయలు allot చేసి ఉండగా Central Government వారు 300 కోట్ల రూపాయలు మాత్రమే ఈ సహకార సంస్థలకు ఖర్చు పెట్టిన విషయం తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఈ సంవత్సరం కూడ rebate పాత బాకీకి ఖర్చు పెట్టుటకు గాను cessfund నుంచి ఉపయోగిస్తున్నారు. వెనకటి బాకీలకు యిప్పుడు Central Government వారు allot చేసే డబ్బును ఖర్చు పెడుతున్నారు వెనకటి డబ్బు ఎందుకుగాను వారు వెనుకనే rebate యివ్వకూడదు ? ఈ సంవత్సరంలో మనకు Central Government నుంచి వచ్చేదానిని వెనకటి బాకీలకు ఖర్చు పెట్టు కొనుట చాల అక్రమమైన విషయమని నేను చెప్పుకొనుచున్నాను Financing of Societies విషయంలో యిప్పుడు cess fund scheme క్రింద యిచ్చుటకు ఏ మాత్రం allot చేసే పరిస్థితిలో లేదు. ఎందుకనగా వెనకటి rebate కే వారు cess fund scheme క్రింద వచ్చే డబ్బును ఖర్చు పెట్టుచున్నారు ఈ అభివృద్ధికి గాను ఏ మాత్రం కూడ డబ్బు ఖర్చు పెట్టుటకు అవకాశం లేని పరిస్థితి ఉన్నదనే విషయం తమకు చెప్పుకొనుచున్నాను.

Apex Societies విషయంలో కూడ ఎక్కువ గుడ్డలు నిలిచిపోయి marketing లేని పరిస్థితిలో వారికి Reserve Bank మూలకంగానేమి ప్రభుత్వం మూలకంగా నేమి సొసైటీలకు డబ్బు యివ్వని పరిస్థితి ఏర్పడి యున్నది Apex Societies Procurement చేసే విధానంలో కూడ కొంత లోపం ఉండుటచేతనే ఎక్కువగా గుడ్డలు నిలిచి పోయిన విషయం మనం గుర్తించవలసియున్నది. సహకార శాఖవారు procurement విధానంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏ ఏ గుడ్డలు తమ emporiums లో ఎక్కువగా ఖర్చు అగుచున్నవో ఆ గుడ్డలు procurement చేసి దానికి ఒక నిర్ణీతమైన పథకమును ఏర్పాటుచేసి, Procurement Policy కూడ కొంత మార్పు చేస్తే తప్ప, లేని ఎడల Director కు కావలసిన సొసైటీల లోనే ఖర్చుకాని గుడ్డ ఎక్కువ procure చేసి ఎక్కువ గుడ్డలు నిలవచేసేదానికి కారణాలు ఏర్పడు చున్నవి అనే విషయం తమ దృష్టికి తీసుకొని వచ్చు చున్నాను Yarn mills విషయంలోకూడ కొంత చెప్పవలసి ఉంటుంది. ప్రకృతం గుంటకల్లు, చీరాల, హైదరాబాద్ mills పనిచేయుచున్నవి. ఈ mills కు paid up share capital రు 98 93 లక్షలు అందులో ప్రభుత్వం shares రు 46.16 లక్షలు. Long term and short term loans రు. 38 28 లక్షలు ప్రభుత్వం Hyderabad mill కు గ్యారంటి యిచ్చినది రు 25 లక్షలు 30-6-66 వతేదినాటికి ఈ మిల్లులో వచ్చిన నష్టం రు. 41.16 లక్షలు ఈ సంవత్సరం రు 12 లక్షలు గుంటకల్లు మిల్లులో నష్టం వచ్చినదని తెలియుచున్నది ఎందుకుగాను యింతనష్టం వచ్చుచున్నది Mismanagement వల్లనా లేక ఏ విషయంగా వచ్చు చున్నది Private mills లో లాభం రావడము Cooperative సంస్థ లలో నష్టం రావడానికి కారణం ఏమిటి ? Financing సంస్థలు సక్రమంగా నడచుచున్నందుకు నేను వారికి కృతజ్ఞత చెప్పుకొను చున్నాను. Production Society లు గాని mills గాని mismangement వల్లనో లేక ఎక్కువ దిగుబడి వచ్చినా తక్కువ చూపడం raw products వెలలు ఎక్కువగా వ్రాసుకోవడము ఈ మాదిరిగా నష్టానికి కారణం అవుతున్న విషయం తమ దృష్టికి తీసుకొని వచ్చు చున్నాను ఈ production సంస్థలను ఎక్కువ బందోబస్తుగా, examine చేసి సక్రమ మార్గములో తీసుకొని వచ్చుటకు ప్రభుత్వం వారు ఏలపెడురని నేను వారికి చెప్పుకొను చున్నాను Sugar Factories విషయంలో కూడ తమ దృష్టికి కొంత తీసుకొని రావలసియున్నది Paid up share copital for eight sugar factories 231 6 Government contribution రు 125 లక్షలు Loans released from National Development Corporation to the end of 1966. Rs 73 39 లక్షలు.. sugar factories loss Rs 99·3 lakhs upto 63-64 ఈ మాదిరి finance ప్రభుత్వము చే చేయబడి ఉన్నది. ఈ sugar factories లాభ ములో పని చేస్తున్నవా, నష్టములో పని చేస్తున్నవా అనే విషయం మనకు ఈ demand లో కనబడచలేదు. అయితే ఇవికూడ నష్టము లోనే పనిచేయు చున్నట్లు తెలిసియున్నది. Audit reports ను బట్టి చూస్తే నష్టములో పనిచేయు చున్నవి నష్టములో పనిచేయడానికి కారణం ఏమిటి ? ఇతర sugar factories ఎక్కువ లాభం గడించుచూ ఉంటే ఈ సహకార సంస్థలలో sugar factories

ఎందుకుగాను నష్టపడుచున్నవి దీనికి కారణం ఏమిటి? దిగుబడి తక్కువగా వుందని చెప్పడం, Purchasing యిలా వుందని అన్నీ తారుమారు చేయడం యిటువంటి నష్టాలకు గురిఅవుతున్నదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి నష్టానికి కారకులైన వారిపై తగు చర్యలు తీసుకుని దానిని సక్రమమైన మార్గంలో పెట్టవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

ఇంక 48 మార్కెటింగ్ సొసైటీస్‌కు ప్రాసెసింగ్ ప్లాంట్స్‌కుగాను ప్రభుత్వం 44.7 లక్షలు అప్పుగా యిచ్చినది అందులో 13 సొసైటీలు మాత్రమే ప్రాసెసింగ్ ప్లాంట్స్ తీసినవి 8 సొసైటీస్ తెస్తున్నవి 3 సొసైటీస్ డబ్బు వాపసు యిచ్చినవి. ఇంక, మిగతా 24 సొసైటీస్ విషయం ఏమిటి? అవి ఏ స్థితిలో వున్నవి? ఈ డిమాండులో వాటి విషయమేమీ కనబడలేదు మాట విషయం అనుమానాస్పదంగావుంది కాబట్టి ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకుంటుందని ఆశిస్తున్నాను

ఇంక, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ విషయంలో-" K. Hanumanthiah holds the view that the co-operative farming is an imitation of a foreign system According to him the new system is not an improvement on the age-old co-operative living practiced in the villages. కనుక కోఆపరేటివ్ ఫార్మింగ్ మనరాష్ట్రంలో సక్సెస్ ఫుల్‌గా కాలేదని తెలియుచున్నది. దీనిపై ఖర్చుపెట్టిన డబ్బు ఎక్కువ. ఫలం తక్కువ అని తమదృష్టికి తీసుకువస్తున్నాను. నెహ్రూగారి ఆత్మశాంతికొరకు యీ కోఆపరేటివ్ ఫార్మింగ్ జరుపబడుతున్నదా? అనేదికూడా మనం గుర్తించవలసియుంటుంది

తరువాత మునిసిపల్ టౌన్స్, మేజర్ పంచాయతీలో అక్కడ కోఆపరేటివ్ స్టోర్స్ ఏర్పాటు చేశారు అయితే వీటి అభివృద్ధికి మాత్రం సహకారశాఖవారు ఏమీ తోడ్పడడంలేదని తమదృష్టికి తీసుకువస్తున్నాను. వారికి ఎక్కువ అప్పులు యివ్వడానికి అనుకూలాలులేవు రిజర్వు బ్యాంకువారుకూడా వారికి అప్పు యిచ్చే అవకాశంలేదు సెంట్రల్ బ్యాంక్‌వారు మాకు వీటికి అప్పులు యివ్వడం సాధ్యంకాదంటున్నారు ప్రజాసౌకర్యం దృష్ట్యా సహకారశాఖవారు వీటికి ఎక్కువ డబ్బును యిచ్చి అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పుడీడిమాండులో ప్రతి తాలూకాకు ఒక సెంట్రల్ బ్యాంకు పెట్టాలనే సూచన చేశారు అది ఎక్కువ సంతోషదాయకమైన సూచనే. అయితే అది ఎప్పుడు అమలు జరుపుతారో తెలియదు. ప్రతి తాలూకాకు ఒక సెంట్రల్ బ్యాంకు వుంటే బాగుంటుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంక, యీ weaeker classes అభివృద్ధికిగాను Fishermen Co-operative Societies, Rikshaw Socities, Labour Socities యివన్నీ రిజిస్టర్ చేసినాము. ఇన్ని సంస్థలు రిజిస్టర్ చేసినామనే జాబితా వున్నదిగాని, వీటివలన ఆ పేద వారికి ఎంతమందికి మేలు జరిగినది. అనేది పరిశీలిస్తే యిది ఏమాత్రం వారికి సహాయపడలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. వీటికి ఎక్కువ డబ్బు యివ్వాలి,

ప్రోత్సాహం యివ్వాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అనంతపురం జిల్లాలో యీ Fishermen Society వుంది కాని నిద్రావస్థలోవుంది ఎవరికీ సహాయకరంగా లేదు, కాబట్టి వాటికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఆర్థికంగా సహాయం చేసి అభివృద్ధిలోకి తీసుకువస్తారని ఆశిస్తున్నాను.

మొత్తం పైన యీ శాఖ యితర శాఖలకంటే బాగానే పనిచేయుచున్నదని నేను చెప్పకతప్పదు. పోలీసు, ప్రొహిబిషన్, రెవిన్యూ డిపార్టు మెంటుల వారికంటే వీరు మాత్రం ప్రజలతో కలిసి, వారికి సంతృప్తి కలిగేట్లు చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెబుతూ యీ శాఖవారిని అభినందిస్తున్నాను ప్రభుత్వ ప్రణాళికలో కొన్ని లోటుపాట్లు వున్నాయిగాని, యీ సిబ్బంది మాత్రం సక్రమంగా పనిచేస్తున్నదని చెబుతూ యింతటితో విరమించుకుంటున్నాను

Sri K V Vema Reddy (Kadiri).— Mr. Speaker, Sir, in supporting the Demand, I wish to make a few observations within the circumscribed time allotted to me, I only touch the compass o it As a matter of fact, the Co-operative Demand occupies a prominent place in the socio-economic development of this country The Co-operative movement is the basis to achieve the objectives of a socialist pattern of society, developing in us the feeling of brother-hood and the sense of unity and self-reliance Andhra Pradesh, as a matter of fact, made a significant progress in the development of Co-operative movement as referred to by my learned hon friend Sri Venkateswarlu The Plans laid a great emphasis on the development of this movement, in increasing production, in increasing marketing, processing, the development of industries and also in ameliorating the conditions of the lower strata of society such a the rickshaw pullers, fishermen and other strata of the lower society In this connection it may not be relevant if I pay a tribute to the Hon'ble Chief Minister and to our young and energetic Minister, Mr. Vijaya Bhaskara Reddy in charge of this Co-opiative movement who have injected new vitality to the development of this movement.

Ours is an agricultural country and our agricultural credit plays a very important factor in the development and increasing of production and you know, Sir, that the entire credit structure is channelled through the credit societies The Reserve Bank plays a vital part in accommodating the credit limits to cater to the needs and requirements of the agriculturists The whole credit system is now revolutionised by the introduction of the crop loan system under short term and long term loans No doubt it is a better system when compared to the previous system of advancing loans which were not properly used by the agriculturists Under the crop loan system, loans are advanced for the agricultural operations, but the collections aspect of the loans involves greater difficulties In the dry areas, in areas where the drought conditions constantly prevail, collection problem is very complicated and it is very difficult for the banks to collect, so much so resulting in the increase of overdues. You know, Sir, that the credit system as already referred to, has made a significant progress and agriculturists are very much benefited So far as the long term loans

are concerned, that is done by the Land Mortgage Banks and the delay in the disposal of the loans has to be remedied, it takes a long time because they have to pass through a process and encumbrance certificates have to be obtained The Government should see that delay is not caused and that the loans are disbursed promptly

Regarding the marketing aspect of the Cooperative movement, Sir, I would like to say that the development of marketing facilities will ensure fair price to the agriculturist The agriculturist must have a fair price for his produce It has to be regulated through the marketing societies and the marketing societies have to be linked up with the credit societies As a matter of fact, this programme has been already implemented, but no appreciable progress has been made in that direction and another factor in the co-operative movement is processing. Processing is an adjunct to the marketing facility. We have a network of sugar factories and rice mills in this country and these factories were not functioning properly in 1966-67 because of the shortage of cane supply You know, Sir, in 1966-67 several sugar factories were closed and there was increase in the price of sugar It is on account of price of jaggery and also shortage of cane supply. In this matter the Government is taking steps to obviate the difficulties and to see that cane supply is provided.

So far as the consumer societies in this country are concerned, the problem of soaring prices has a great impact on the economic condition of the people and it is the cooperative consumer societies in every district which have to solve the problem in holding the price line by distributing foodgrains and other essential commodities and meeting the requirements of people.

So far as the bank deposits are concerned in this country, the deposit position is not very satisfactory The Reserve Bank of India was very critical about the deposit position of the banks. We have not strengthened ourselves, the banks have not strengthened their resources We have to depend always upon the Reserve Bank for financial help and the Government is helping us in a way by contributing share capital and also by contributing finances for the development of the banks So far as bank deposits are concerned the Government should have confidence in the movement and see that the banks stand on their own legs and at least should encourge the surplus funds of the Panchayat Samithis and Zilla Parishads and other institutions to deposit in the banks, otherwise, it is very difficult for the banks to function We cannot always depend upon the Reserve Bank which imposes several restrictions in the disposal of the loans and so far the working of the movement has been criticised often on the floor of the House. There was a volley of criticism levelled against the working of the movement It is true, there is some ring of truth. As the movement develops, as the national character develops, the position of Bank deposits should improve.

You know, Sir, in the co-operative movement, power politics are slowly entering of late Now if elections are held, they will be more sensational than the Assembly elections There is power politics everywhere Even men of character are sometimes drawn into the whirlpool of power politics Sometimes they go astray and mar the progress of the Co-operative movement.

శ్రీ ఎన్. రాములు (చలకుర్తి) :— అధ్యక్షా, సహకార సంఘాలు చాల ఉత్కృష్టమైన ఆశయాలతో కూడుకున్నవి. ఇవి చాల పురాతనమైన సంస్థలు. అధికారులు. అనధికారులుకూడ యీ సంస్థను నైతిక దృష్టితో చూచి నప్పుడే యీ సంస్థ విజయవంతంగా నడవడానికి అవకాశాలు వున్నాయి. అయి నప్పటికీ చెప్పుకోదగ్గంత ప్రగతి యీసహకార సంఘాలు చూపలేకపోతున్నాయి. గ్రామీణ పరపతి సంఘాలు మంచి ఉద్దేశాలతో కూడుకొని వున్నప్పటికీ, రైతుల ఆర్థిక వ్యవస్థను చక్కబరచడానికి వున్నప్పటికీ—సహకార సంఘాల లెవెలులో సహకార సంస్థలు, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీలు పటిష్టం చేయాలనే ఆశయాలతో ప్రారంభించబడనవి. కాని, సక్రమమైన పద్ధతిలో పని చేయడంలేదు. గ్రామాలు సరైన పద్ధతిలో నడవడం లేదు. పరపతి సంఘాలు 5 పర్సంటు మాత్రమే సరిగా పని చేస్తున్నాయి. మిగతావిసరిగా పనిచేయడం లేదు ఎన్నో అనర్థాలు కలుగుతున్నాయి. సంస్థల అధ్యక్షులు. మెంబర్సు, అధికారులు సహక రించి భక్తివిశ్వాసాలతో నడవకపోవడంవల్ల అవి సక్రమమైన పద్ధతిలో నడవడం లేదు. అదేమాదిరిగా లేబర్ కాంట్రాక్ట్ సొసైటీలుకూడ సక్రమంగా నడవడం లేదు. చాల ఆశయాలతో, సిద్ధాంతాలతో వుండి, శ్రామికులకు సహాయం చేయా లనే వుద్దేశంతో అవి ఏర్పడినప్పటికీ ఇంజనీరులు సహకరించడం లేదు. దాని ఫలితంగా చెప్పుకోతగ్గ పురోగతి సాధించడం లేదని మనవి చేస్తున్నాను. గీత సహ కార సంఘాలు కూడా కొన్ని organise చేయబడ్డాయి, అవికూడా సక్రమమైన పద్ధతిలో నడవడం లేదు. గీత కార్మికులు తెలంగాణాలో 40 లక్షల ప్రజానీకం ఉన్నప్పటికిని వారికి ఏమాత్రం సౌకర్యంలేదు, వారికి సహకార సంఘాలద్వారా మామ్లాలు ఇస్తున్నప్పటికి సరియైన సౌకర్యాలు కలిగించడం లేదు. పట్టాదారులు చెట్లు రిజర్వ్ చేసుకోడానికి ఎన్నో ఆటంకాలు కలుగజేస్తున్నారు. వారు చాలా అవస్థపడుతున్నారు. రిజర్వ్ చేసే పద్ధతితొలగించాలని ప్రభుత్వాన్ని పదేపదే కోరు తున్నాము. లోగడ గీత పారిశ్రామికులు ఈ ఇక్కట్లు పడుతున్నారని ముఖ్య మంత్రిగారిదృష్టికి తెచ్చాము ఇంతవరకు అమలు జరగడంలేదు. వెంటనే రిజర్వ్ పద్ధతిని రద్దుచేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. గీతపారిశ్రామికుల అన్ని వృత్తులవారి కంటే హీనంగా బలహీనంగా ఉన్నారు. ఎక్కువ సంఖ్యలో ఉన్న ప్రభుత్వం సౌకర్యాలు ఇవ్వడం లేదు, కొన్ని కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వం సంపాదిస్తున్నప్పటికి వారికి విద్యా, వైద్య సౌకర్యాలు హాస్టల్సు సౌకర్యాలు ఏమీలేవు, ప్రత్యేకమైన సౌకర్యాలు ప్రభుత్వం వెంటనే కలుగ జేయాలని ఆర్థికవ్యవస్థను బాగుచేయాలని మీతో మనవి చేస్తున్నాను గీతపారి శ్రామికులకు ఇచ్చిన సౌకర్యాలను వెంటనే తీసుకోడం జరుగుతోంది. నడిచే పద్ధతి లేకుండా ఉంది. చెట్లలో వారే నిర్ణయంచేసి వారికి ఇస్తే బాగుంటుంది, కాని ప్రతి సంవత్సరం ఇవ్వడం, సక్రమంగా నడవకపోవడం, తిరిగి వాపసు తీసుకోవడం జరుగుతోంది. దీనివల్ల ప్రయోజనం లేదు కాబట్టి rental పద్ధతి మార్చి ఇవ్వవలసిన అన్ని సౌకర్యాలు వారికి కలుగజేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్లు (గురజాల) — అధ్యక్షా, గౌరవ సహకారశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ అభినందనలు తెలుపుతున్నాను. ఒకటి రెండు సూచనలు తెలిపి విరమిస్తాను గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీ ద్వారా మాతాలూకా మార్కెటింగ్ సొసైటీలకు ఎరువులు సరఫరా చేస్తున్నారు. ఎరువులు ఏగ్రామాలకు కూడా చేరడంలేదు మార్కెటింగ్ సొసైటీవారే గ్రామసొసైటీలకు చేర్చేఏర్పాటుచేస్తే ప్రజలకు ఎరువులు ఎక్కువగా అందుతాయి. ఏ గ్రామానికి ఎంతఎరువువచ్చినదో తెలిస్తే అక్కడ నుంచి పోవడానికి వీలులేదని అపుడు గ్రామప్రజలకు ఎక్కువ సౌకర్యం జరిగి అభివృద్ధి ఎక్కువఅవుతుందని వారిని కోరుతున్నాను. గ్రామాలలో సొసైటీలలో ఎక్కువ మెంబర్లను చేర్చుకుంటే స్వప్రయోజనాలకు మోసం వస్తుందని మెంబర్లను చేర్చుకోడంలేదు ప్రజలు విరివిగా చేరాలంటే దానికి తగిన ఆర్డరు ఇచ్చి జిల్లా సొసైటీనుండి డి ఆర్ వో. వచ్చి గ్రామంలో దండోరా వేయించి మెంబర్లను చేరవలసిందిగా కోరితే ఎక్కువ మంది చేరడానికి అవకాశం ఉంటుంది అప్పుడే ఆ గ్రామానికి ఆసొసైటీనుంచి ఎక్కువ అవకాశాలుంటాయని ఆశిస్తున్నాము మా ప్రాంతంలో ఎక్కువ ప్రత్తిపంట పండుతుంది మనం ఈ పంటను ఇతరచోట్లకు పంపవలసి వస్తోంది. కోఆపరేటివ్ బేసిస్ మీద ఒక నూలు మిల్లు స్థాపిస్తారని ఆశిస్తున్నాను మంత్రిగారు శ్రద్ధవహించి వెంటనే నూలు మిల్లును ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. ప్రస్తుతం ఉన్న మార్కెటింగ్ సొసైటీలలో మా తాలూకాలో నూడుసమితి headquarters ఉన్నాయి. అక్కడ మూడు మార్కెటింగ్ సొసైటీలు స్థాపించారు తాలూకాలో ఉండే ఆరు పిర్కాలలోను ఆరు మార్కెటింగ్ సొసైటీలు స్థాపిస్తే ప్రజలకు ఎక్కువ అందు బాటులో ఉంటాయని మేము ఆశిస్తున్నాము. అక్కడకువచ్చే కంట్రోలు సరుకులు మార్కెటింగ్ సొసైటీల ద్వారా పంపిణీచేస్తే ప్రజలకు అనుకూలంగా జరుగుతుంది అందుకువారికి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చి నందుకు కృతజ్ఞత తెల్పుతూ విరమిస్తున్నాను

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, సహకార పద్ధు చాలా ముఖ్యమైనదని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు ఈవేళ మన భారత దేశంలోను రాష్ట్రాలలోను సహకార వ్యవస్థలను నిర్వహించేబాధ్యతగురించి అనేక అనుభవాలు, పరిణామాలు వస్తున్నకొద్దీ చాలావరకు మార్పులు తీసుకువచ్చి సహకారోద్యమాన్ని అభివృద్ధిచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మంత్రిగారిచ్చిని పాలసీ స్టేటుమెంటులో వివరాలు చదివినతరువాత బాగానే కష్టపడి సహకారసంఘాలు అన్ని రంగాలలోను రుణాలు ఇచ్చే పద్ధతులలోను షేరు కాపిటల్ విషయంలోను డబ్బు cerculate చేయడింలోను సొసైటీలకు వచ్చిన పరిస్థితులను పరిష్కరించడంలోను అనేక పద్ధతులపై మార్పులుమాస్తే రెండవ ప్రణాళికను, మూడవ ప్రణాళికకు చూస్తే అన్ని విషయాలలోను గణనీయమైన మార్పు, అభివృద్ధికనబడుతోందని ఒప్పుకోకతప్పదు. వాస్తవమే, అది మంచి విషయమే, ఇది మనఅభివృద్ధికి అవసరం అయితే ఈ సందర్భములో మంత్రి గారు ఇచ్చిన లెక్కలనుంచి కొంతమనవి చేస్తున్నాను. రెండవ ప్రణాళిక

ఆఖరుకు 14 వేలు సొసైటీలు ఉంటే మూడవ ప్రణాళిక ఆఖరుకు 17299 అయినాయి రెండవ ప్రణాళిక ఆఖరుకు మెంబరుషిప్పు '5 89 లక్షలుంటే మూడవ ప్రణాళిక ఆఖరుకు 24 27 లక్షలు అయినది రెండవ ప్రణాళిక ఆఖరుకు 25 % population coverage అయితే ఇప్పుడు మూడవ ప్రణాళిక ఆఖరుకు 43 % coverage అయినది నాలుగవ ప్రణాళిక ఆఖరుకు 100 % cover చేయాలని 60 % Population cover చేయాలని. 40-50 లక్షలు రుణాలు ఇవ్వాలని చెప్పిన విషయాలున్నాయి, ఈ Document లో ఇతర కోఆపరేటివ్స్ గురించి వివరాలు చెప్పలేము నేను ప్రయత్నంచేసిన అంకెలు సరియైనవో కావో తెలియదు—I will stand corected Sir, 1956—57 తీసుకుంటే మొత్తం రాష్ట్రంలో అన్నిరంగాలలోను కలుపుకుని 70 కోట్ల 53 లక్షలు, 1961-1962 లో 150 కోట్ల 22 లక్షలు. 1934—65 లో 187 కోట్ల 22 లక్షలు మొత్తం all pervading co operative sector లోని finances కావచ్చు. ఇది ఒక ముఖ్యమైన సూచనఇస్తుంది అసలుమన పరిపాలనలో కోఆపరేటివ్ సెక్టరుకు ఎంత ప్రాముఖ్యత ఇచ్చినా ఈ ఉద్యమంలో ప్రకృతి సిద్ధంగా 18.20 సంవత్సరాలలో కొన్ని objective circumstance ఏ విధంగా వస్తున్నాయో చూస్తే కోఆపరేటివ్ చైతన్యం వల్ల సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు. Co-operative పద్ధతులలో ఆలోచించడమనేది law of development లాగ కనిపిస్తోంది, ఇది పరిశీలన చేస్తే, అధ్యక్షా, ఇటీవల స్వాతంత్రం పొందిన వెనుకబడిన దేశాలు యిన్నాళ్లు వలస బానిసత్వంలో ఉండి స్వతంత్రం సాధించుకుని అభివృద్ధి అవుతామని జాతీయ పునర్నిర్మాణం కొరకు ముందుకు వస్తామని నేషనలు రీజనరేషన్ కోసము పాటు పడుతున్న జనసామాన్యం అన్ని దేశాలలో యిదే అనుభవం చూస్తున్నాం. తూర్పు యూరపు రాజ్యాలలో గాని మధ్య ఆసియా దేశాలలో, మిడిలీస్టు దేశాలలో, అగ్నేయాసియా దేశాలలో కూడా కోఆపరేటివు సంస్థలను తొందరగా అభివృద్ధిచేసుకని దేశంలో కోఆపరేటివు ఉద్యమం చాలా ప్రాముఖ్యతవస్తున్నది, ప్రజల ఆలోచనా ధోరణి అదే విధముగా సాగుతోంది పరిపాలనలో ఉన్న పార్టీలు తప్పనిసరిగా అనుకూలమైన ప్రజాసామాన్యం యొక్క అభిప్రాయం, సంసిద్ధత తెలుపుతున్నప్పుడు దానిని పురికొల్పుతూ కొద్ది సహాయం Self-Helf పైన ఆధారపడి ముందుకు తీసుకొని పోయి దేశ సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వం యెంతో ప్రాముఖ్యత యిచ్చి యే స్థాయిలో యే విధముగా పరిష్కారం చేస్తున్నది చూసినపుడు ఆర్థిక సమస్య కాదు కోఆపరేటివ్ సమస్య కాదు, పొలిటికల్ సమస్యగా తయారైన అందరి దృష్టి ఆకర్షిస్తున్నప్పుడు ప్రజలందరి దృష్టి ఆలోచనలు కేంద్రీకరించవలసిన అవసరం వస్తున్నది, నిన్న అగ్రికల్చరు మంత్రిగారు చెప్పడం జరిగింది చెప్పడం, చిత్రించడంలో యేపదం వాడినా What is the exact objection ? అన్నిటిలో పరిశ్రమలో కోఆపరేషనులో అన్ని రంగాలలో వ్యవసాయం ఉందని పెద్దగా వారు తమయొక్క భాగవతం చెప్పవచ్చు రియలు కంటెంటులో చూడాలంటే కోఆపరేటివు సెక్టారు మొత్తం జీవితంలో ఉన్న అన్ని రంగాలలో పరిశ్రమలో గాని, వ్యవసాయంలో·

గాని అన్నింటిలో కోఆరేటివు సెక్టారు యేమేరకు అభివృద్ధి అయినది, యేమేరకు సాధించ గలుగుతాము, యెంతవరకు దానిద్వారా మొత్తం డిపార్టుమెంటు కోఆపరేషనుపైన డిపెండు చేయగలుగుతామనేది మెజరింగు రోడ్డుగా కొలత బద్ధగా ఉండాలి అలా అయితేనే మన గవర్నమెంటేకాదు సొసైటీ యొక్క లక్షణాలు అర్థంచేసుకొనడానికి అవకాశాలు వస్తాయి The real thing is co-operative sector మొత్తం పరిపాలన, సాంఘిక జీవితం, ఆర్థిక సమస్య వెనుక కోఆపరేషను ఉన్నది దానిని యెంతవరకు సాధించాము అన్నది ముఖ్యమైన సమస్య, అదే గీటురాయి అని మనవిచేస్తున్నాను అయితే చాలా రంగాలలో ముఖ్యంగా వ్యవసాయరంగంలో కోఆపరేటివు ఉద్యమం వ్యాప్తి చేయడానికి సాధారణ ప్రజలలో చైతన్యం తీసుకొని రావాడానికి ప్రభుత్వం కృషిచేసినది, అధికారుల కృషిచేసినారు, చాలా భాగం మార్పు కనిపిస్తున్నది. వెనకటి కోఆపరేటివ్స లేని చోట వచ్చినాయి గ్రామాలలో లేని చోట వచ్చినాయి యెక్కువ జనసంఖ్య కవరేజి అయినది. ఇది చాలామట్టుకు యేమి అనిపిస్తుందంటే బాగా యింప్రూవుమెంటే అనిపిస్తున్నది కాని అధ్యక్షా, డెవలపింగు సొసైటీలో మనకు తప్పకుండా ప్రాబ్లెమ్సు అఫ్ డెవెలప్మెంటు వస్తున్నవి. ప్రాబ్లెమ్సు కూడా యిది ప్రొగ్రెసివు ప్రాబ్లెము అని రిగ్రెసివు ప్రాబ్లెం అని అంటారు They are called problems of progress, problems that crop up in the course of development అందుకొరకు యీ డెవెలప్మెంటు ప్రాబ్లెమ్సును యెదుర్కొంటున్నప్పుడు వాటిని పరిష్కారం చేసుకోవడంలో కొంత వెనుకపట్టు పడుతున్నాము, బలహీనత చూపుతున్నాము. ఉదాహరణకు క్వాలిటీ చూస్తే మన కోఆపరేటివు సొసైటీలలో మన వద్దు చూస్తే యీ నాడు వచ్చినటువంటి అభివృద్ధిని అవకాశాలను ఉపయోగించుకొని యే విధముగా ముందుకు సాగుదామా అని ఆలోచించుకొని కోఆపరేటివు సొసైటీలు ప్రయివేటు సెక్టారుతో కాంపెటిషనులో ఉండాలి అన్ని రంగాలలో ప్రయివెటు సెక్టారు ఉన్నది గ్రామసీమలలో ప్రయిమరీ సొసైటిలకు ప్రాముఖ్యత యిచ్చి ప్రాధేయపడుతున్నాము ప్రయత్నం చేస్తున్నాము కొన్ని వందల సంవత్సరాలనుండి రైతాంగం గ్రామాలలో ఉండే మనకెండర్సు డబ్బులు యిచ్చి వడ్డీలకు పెచ్చులుకు నాగులకు యిచ్చి సాధారణ ప్రజలు, రైతులు. మధ్యతరగతి ప్రజలు యెదుగు పొదుగు లేకుండా కష్టపడి పండించినప్పటికి డబ్బు సంపాదించినప్పటికి కుటుంబ పోషణ, బిడ్డల విద్యను అభివృద్ధి చేసుకోకుండా అట్ట అడుగున పడిఉండి ప్యూడలు సప్రెషనులో భాగంగా మనకెండర్సు దోపిడి సాగుతోంది. వారి దోపిడి అరికట్టి, వారి ఉక్కుపాదల నుండి ప్రజానీకానికి విముక్తి చేయడానికి యే మేరకు యెంత భాగానికి మనం జయప్రదం అయినామని చూస్తే నేను ఒక కఠోరమైన సత్యాన్ని చెప్పవలసి ఉన్నది కోఆపరేటివు మినిసరుగారు, అధికారులు తగిన స్పిరిటులో అర్థంచేసుకోవాలని మనవిచేస్తున్నాను మనజాతి సంఖ్యావాచకంగా అభివృద్ధి అయినదిగాని గుణవాచకంగా అభివృద్ధికాలేదు. డబ్బు గ్రామసీమలలో కొన్నికోట్ల రూపాయలు సర్క్యులేషనులో ఉన్నప్పటికి ప్రయిమరీ సొసైటీలకు పంపకం చేస్తున్నప్పటికి పెట్టుబడిదారుల దోపిడినుంచి నాగులు వడ్డీలకు యిచ్చేవారి దోపిడినుంచి విముక్తి

చేయడానికి సాధ్యము కాలేదు, అది యెంతో దురదృష్టకరమైన పరిస్థితి, యిబ్బందికరమైన పరిస్థితికి యేమిటంటే కోఆపరేటివు సొసైటీలలో కూడా మన లెండర్సు చేతిలో డబ్బు సర్క్యులేటు చేయడానికి సాధకాలుగా పనిముట్లుగా తయారైనవి. ఒక గ్రామంలో చెప్పాను, ఒక కోఆపరేటివు సొసైటీకి ముఖ్యమైన వారు మొత్తం గ్రామానికి పెట్టుబడిపెట్టి వేల రూపాయలు రెండు రూపాయలకు. మూడు రూపాయలకు వడ్డీ తీసుకుంటూ కోఆపరేటివు సొసైటిలోనుంచి డబ్బు తీసుకుని యెక్కువ వడ్డీకి రైతులకు పంపకం చేస్తున్నాడు. డబ్బు జేబులో వేసుకుంటాడు డబ్బును రొటేటు చేస్తున్నాడు. ఈ విధముగా సొసైటీ చేతిలో ఉంటుందని నేను చెప్పిన సంవత్సరంలో అతనే కార్యదర్శి అయినాడు ఆ కోఆపరేటివు సొసైటీ అతని పోకెట్టు బరో అయినది. రైతులు కాగితాల మీద సంతకాలు పెట్టడమేకాని డబ్బు చూసిన పాపాన పోలేదు వారి పేర సాగుతున్నది భాగవతం డబ్బు సర్క్యులేటు చేస్తున్న పెట్టుబడిదారు నాలుగు అయిదు గ్రామాలలో ఫ్రీగా సర్క్యులేటు చేసుకుంటున్నాడు అతని చేతిలో పెట్టుబడి కొరతగా ఉండి యిదివరకు చేయలేని వ్యాపారం కోఆపరేటివు సొసైటీని ఉపయోగించుకుని పెద్ద యెత్తున దోపిడి చేస్తున్నాడు. అందువల్ల కోఆపరేటివు సొసైటీలు పెరిగాయి, డబ్బు పంపకం చేస్తున్నాము పాపులేషను కవరేజి యెక్కువయినది అనే సంతోషం లేదు దానివల్ల రావలసిన మార్పు రాలేదు.

ఇంకా అనేక సమస్యలున్నాయి అవి యేమిటంటే కోఆపరేటివు సెక్టారు, ప్రయివేటు సెక్టారు ఉన్నవి ప్రయివేటు సెక్టారుతో కంపీటు చేసి వోడించి సామాన్య ప్రజానీకానికి అండగా ఉండకపోతే సోషలిజము వైపు డెమాక్రాటికు పద్ధతులలో సోషలిస్టువైపు ముందుకు పోవడానికి సహకరించడానికి బదులుగా పెట్టుబడిదారుల చేతిలో కీలుబొమ్మలుగా తయారైనవి, దేశానికి ద్రోహం చేస్తున్నవని మనవి చేస్తున్నాను. అంతకంటె యీ ప్రత్యేకమైన అంశం చెప్పడానికి సమయం లేదు. కోఆపరేటివు మార్కెటింగు సొసైటీలకు డబ్బులు యిస్తున్నారు. వారి సంఖ్య యిచ్చారు. చాలా సొసైటీలు పెంచారు అక్కడ కూడా యిదే విషయం సంఖ్య చాలా యింప్రూవుమెంటుగా కనిపిస్తున్నది. డబ్బు పెంచాలనే సమస్య ఒకటి ఉన్నది నేను చూసినంతవరకు రాష్ట్రవ్యాప్తంగా జెనరలైజు చేయడం నాకున్న లిమిటెడు యిన్ఫర్మేషనుతో సాధ్యం కాకపోయినా నా జిల్లా వరకు కొంతభాగం వరకు తెలిసిన పరిచయం వల్ల చెబుతున్నాను. కోఆపరేటివు మార్కెటింగు సొసైటీలను చూస్తుంటే యిందులో కోఆపరేషను లేదు. మార్కెటింగు లేదు రెండూ లేవు మార్కెటింగు ఉందని రైతులకు తెలియదు. మార్కెటింగు సొసైటీ అని రైతులకు తెలిసే ఉంటే మా పంటలను సొసైటీకి యిచ్చుకొని న్యాయమైన ధరను తెచ్చుకుని, ధర నిర్ణయం కాకపోయినా కొంత పర్సెంటేజి ధరతీసుకుని గొడౌనలలో ధాన్యం పెట్టి డబ్బు తీసుకుని, సొసైటీకి యివ్వవలసిన బాకీ కట్టుకోమని చెప్పడానికి సంతోషంగా రైతులు ఉన్నారు. క్రెడిటును మార్కెటును లింకప్పు చేయండి. మంత్రిగారు యీ మధ్య కరీంనగరులో యీ సమస్యల మీద సెమినారు పెట్టి చర్చించారు. క్రెడిటుకు మార్కెటుకు లింకప్పు చేయండి. రైతుకి అందుబాటులో ఉండే

సంతృప్తి కలిగేటట్లు చేయండి అసలు యీ కోఆపరేటివు మార్కెటింగు సొసైటీలో నాయకులు ఏ నాయకులు అయినా సరే, ఇతర నాయకులు కూడా ఉన్నారు. సర్వసాధారణముగా కాంగ్రెసు నాయకులు ఉన్నారు. ఏమి చేస్తారు? దానికి అధిపతులుగా ఉండి ఒక వ్యాపారస్తుడు సామానులు కొని వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రయివేటు కేపిటలిస్టు చేస్తున్నట్లు ప్రయివేటు డీలరు భాషలో అదే ధోరణిలో అదే లాభాపేక్షతో వడ్డీకాసులవాడి లక్షణంతో ఆలోచించి అక్కడ కూర్చుని వ్యాపారం చేస్తూంటారు రైతుకు అవసరమైన వస్తువుల గురించి ఆలోచించరు పని ముట్లు తెప్పి అమ్మరు రైతులు పండించే ధాన్యాన్ని కొనక్కొనిపోతారు. మంచి లాభాలు కలిగిద్దామని ఆలోచించరు. ఏవో వస్తువులు తీసుకొని వస్తూవుంటారు ఇతర దేశాలలో కొంటారు అక్కడే అమ్మివేస్తారు లాభాలు జమ కట్టుకొంటారు. ఎవరి లాభం కొరకు వారు పనిచేస్తున్నారు. రైతుల సేవ కొరకు వున్నామని చెబుతారు. Cooperative spirit తీసుకుని రైతులను economical గా indepedent చేసి మంచి సోషల్ వాతావరణాన్ని, quality ని మారుస్తాము అనే బాధ్యత లేకుండా వారుకూడా private capitalists మాదిరి ఆలోచిస్తే cooperative marketng society fail అవుతుంది నాకు తెలిసినంతవరకు cooperative marketing societies ఏమీ చేయడము లేదు. దీనిలో radical గా మార్పులు తీసుకునిరావాలి Godowns కావాలి ఋణాలు ఇవ్వాలి. రైతులపైన బాధ్యత పెట్టాలి రైతుల దగ్గర నుంచి ధాన్యము తెచ్చి Godowns లో పెట్టాలి వారికి లాభాలు కల్గించాలి. అలా చేయకపోతే అధికారులు వచ్చి వారిపైన చర్యతీసుకొనే విధంగా చేస్తే ఈ పని చేయవలసిన బాధ్యత వుంది కదా అని పని చేస్తారు స్వార్థపరులు, పనికిరానివారు అందులో నుంచి వైదొలగుతారు నిజమైన దేశభక్తులకు పని చేయడానికి అవకాశము వస్తుంది దీనిపైన ప్రభుత్వము బాధ్యతగా ఆలోచించవలసిన అవసరం వుంది. అనేక రంగాలలో సహకారసంస్థలున్నవి. కొన్ని ఇందులో mention చేయలేదు. చేసినంతవరకు చూస్తే ఒకటి చెప్పవలసివుంటుంది కల్పలతగాని, ఇంకొకటిగాని చూసినప్పుడు ఏమీ మార్పులేదని కొంత విమర్శ రావచ్చు అంతమాత్రాన వద్దు అంటామా. నిజముగా కోఆపరేటివ్ స్టోర్సులు చాల అవసరము consumers అంతా తలొక కొంత డబ్బు పెట్టి cooperative societies ద్వారా మా సమస్యలు పరిష్కరించుకొంటాము. అవసరమైన వస్తువులు కొనుక్కొంటాము అనేది రావాలి ఇది ఒక్క ప్రభుత్వ ఉద్యోగుల వరకు మాత్రమే ఈ సౌకర్యమును కలుగచేశాయి అదికూడ 20 % మాత్రమే వుంది వారికి కూడ గోధుమలు రాలేదని ఇంకొకటి రాలేదని సమస్యలు వస్తూ వుంటాయి. ఈ స్టోర్సులు కూడ లేకపోతే వారి బాధలు భగవంతునికే తెలిసివుండేది. తక్కువ జీతాలవారికి ఈ కోఆపరేటివ్ స్టోర్సుల వల్ల చాల ఉపయోగమువుంది తాలూకా కేంద్రాలలోను, పెద్ద టౌన్సులోను ఈ సొసైటీలు లేవు. గ్రామాలలో కూడ multi-purpose societies ఏర్పాటు చేసుకొని private capitalists తో పోటీపడి వారి సమస్యలు పరిష్కారము చేసుకోవచ్చు. కాని

ఇన్ని సొసైటీలు వుండి, వారికి business వుంటే వారిని గుర్తించి, training ఇప్పించి cooperative spirit తో పనిచేసేదానికి బదులు ఇప్పటికి సిద్ధాంతాలు చెప్పుకొనడమే కాని కో ఆపరేటివ్ సొసైటీలకు ప్రాముఖ్యత యిచ్చి ప్రైవేటు పెట్టుబడిదారులకు స్వస్తి చెప్పే ఆలోచన రావడము లేదు. Sugar quota allotment వస్తుంది నెలకు 5, 6 వేలు ఆదాయము వస్తేది. Whole-sale dealers గా private capitalists ని పెడుతున్నారు సొసైటీలకు ఎందుకు ఇవ్వరు సొసైటీలు పొరపాటు చేస్తే ఎందుకు విమర్శించరు. నెలకు 5, 10 వేలు ఆదాయము వస్తున్నది, ఏమీ పని లేకుండా ఒక పెట్టుబడిదారుకి వస్తూనే వుంటుంది. గోధుమలువస్తాయి వారికేఇస్తారు శనగపప్పువస్తుంది వారికేఇస్తారు. కంచె చేను మేసినట్లు పరిపాలకులే సహకార సిద్ధాంతాన్ని మరచిపోతే, దానివల్ల వచ్చే పరిణామాలను మరచిపోతే విమర్శించి లాభము ఏమిటి? ఈ పరిపాలనలో సాధ్యము కాదని మేము గట్టిగా విమర్శిస్తే గుండె మీద చేయి పెట్టుకొని "మేము చేస్తాము" అని విజయభాస్కర రెడ్డిగారు చెప్పగలుగుతారా? సమస్యలున్నవి నేను చూపిస్తాను. Private capitalists ను తొలగించి మన కార్యకర్తలు వున్నారు. వారికి అప్పగించండి. 4 పైసలు లాభము వస్తే ఉత్సాహపడి పని చేస్తారే. కాని ప్రభుత్వము వారు ఎవరిని కాపాడుతున్నారు. Practical గా మార్పు రావాలి. అప్పుడే సహకారం వుంటుంది. ప్రజల సహకారం వుంటుంది అందరి సహకారం వుంటుంది సొసైటీలలోనే సహకారం వస్తుంది ఆ పద్ధతులలో మార్పుచేసి సహకార ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

Smt Ramakumari Devi (Madugula) :—In supporting the Demand on Co operation introduced by the Hon'ble Minister, I would like to place my suggestions on the subject which I hope will be taken sympathetically and implemented The work of the Welfare Society as many Hon'ble Members have said is not good There should be some changes and I think this was most essentially enunciated by others. At present societies in rural areas or in every village are not efficient to help all the farmers as the members are limited Members are being taken on selection basis There should not be restrictions and the villages if they are big should be allowed to form more societies Thus more members will be in the societies and it will be beneficial to the village proper and this will give a chance to the people to become a member and more people would be able to see as to where the need is and what they should get

Second thing is the Co-operative Society Stores. The Stores are there but the people are not getting rice I have seen in my district and in my constituency many poor persons do not get rice for days together Unfortunately, the Visakhapatnam district has suffered from drought for three years At that time the only help was from the stores. There also the people did not get rice or any other grains like the millets. Therefore, there has to be restriction and the Stores people should be given intructions to distribute food properly according to the needs.

The third thing is the rural scale industries on small scale to develop the rural economy As the development of rural population is most important in our State of Andhra Pradesh more parts are known as rural areas, backward areas – more constituencies which are backward should be induced by giving small schemes They may not be given full 5 lakhs to work but it can be distributed in 20 or 30 small scale industries like carpentary shops The Government can give instruments and some financial help to start their works. They could also supply the stone crushing machines which are the need of the villagers and the Government also would need it to develop the villages

Fourthly, the Co-operative sector should allot things like the tractors, boring sets and pumps, and boring implements At present loans are being given for the purchase of tractors but the loans are being availed by the rich people Not a single person who is badly in need of the tractor has purchased it and he has no money to purchase Therefore certain number of tractors and other machineries which are necessary for the agriculturists should be supplied to each and every block and the Block department people should be instructed to hire them to the poor persons who may need them to do their things in time The poor persons may not have bulls and buffaloes because of their poverty and they need them only for four months in a year If these things are introduced it will be helpful for the rural people.

Lastly, about the labour contracts. In the rural areas the labourers have the mentality to do less and squeeze more money. The poor farmers, sometimes cannot afford this. And the middle persons who take contracts and engage the labourers are making money. The labour people should be given the contract to cut the paddy crop and works like that When they get more money they would like to finish the work in time and they would do more work with interest and in a short time. That way the farmer will not suffer. Metalling of the roads can also be executed in a short time by giving such contracts to the labourers Now-a-days there are many roads which remain under construction for years and in every rainy season even the bullock-carts are not able to cross People have a lot of suffering There are so many other things which I want to say

About the sugar factories there are already many which are running in loss I request the Hon'ble Minister to take interest in improving the existing factories than trying to introduce more and more sugar factories in the same district There is one sugar factory in my constituency, Chodavaram Farmers of my constituency have shares there and they are always complaining about the sugar factories I hope the Hon'ble Minister will take serious steps to see as to why the management is incurring so much loss which runs to lakhs, every year. Thank you.

శ్రీ కె. విజయనరసింహారాజు (అత్తిలి) — అధ్యక్షా, సహకారశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను సహకారరంగంలో కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు చాలా ముఖ్య

మైనవి. ఈ సహకార ఫ్యాక్టరీలు చాలా less లో నడవటానికి కారణం ప్రభుత్వమా లేక ప్రభుత్వ యంత్రాంగమా అనే సందేహం వుంది నాకు వున్న అనుభవంలో, నేను కొంత study చేస్తే నాకు తోచింది సహకార ఫ్యాక్టరీలు వృద్ధిలోకి రావటం కోసం ప్రభుత్వం పని చేస్తుంటే ప్రతి దానికి అఫిషియల్సు అడ్డువస్తున్నారని. ఇండివిడ్యువల్ ఫ్యాక్టరీలకు ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చి కోపరేటివ్ ఫ్యాక్టరీలను వెనుకబడి వేయటానికి కారణం అఫిషియాల్సు అని చెప్పక తప్పదు. ఈ ప్రభుత్వంలోని మంత్రులు మాత్రం ఈ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను ఎంత త్వరగా వృద్ధిలోనికి తెస్తే అంత మంచిదని అంటున్నారు కాని అఫిషియల్స్ ఏదోయాక్టు, ఏదో రూల్ అడ్డం వస్తుందని అంటూవుంటారు. ఎక్కడ లోపంవుందో గమనించి సవరించటానికి విజయభాస్కరరెడ్డి సమర్థులు. వారు దీనిని బాగా study చేసి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను ఏ విధంగా వృద్దిలోనికి తేవాలో ఆలోచించి అమలు చేయాలని కోరుతున్నాను.

ఇక, తైచుంగు నేటివ్ కి 2 బస్తాల అమ్మోనియాఇస్తున్నారు Sugar Cane కు ఎకరానికి 3 బస్తాలు సరిపోతుందంటారు. ఎలా సరిపోతుందంటే experts చెప్పారంటారు మా ప్రాంతంలో 5,6 బస్తాలకు తక్కువ కాకుండా వేస్తుంటే 3 బస్తాలు ఎలా సరిపోతుంది? 3 బస్తాలు చాలక మిగిలిన 2 బస్తాలు blackmarket లో కొనుక్కొంటున్నారు మాములు వ్యవసాయానికి, చెఱకు పంటకు చాలా తేడా వుంది చెఱకును ఉత్పత్తి చేయటానికి ఎన్నో ప్రయాసలు ఉండాలి ఎకరానికి 1200 రూపాయలు ఖర్చు అవుతుంది ధరమాత్రం టన్నుకు 56 రూపాయలు నిర్ణయించారు చెఱకు పండించటానికి పెట్టుబడి 1500 రూపాయలు పెట్టవలసివస్తుంది కనీసం టన్ను చెఱకు ధర 80,85 రూపాయలైన నిర్ణయించకపోతే రైతుకు గిట్టుబాటుకాదు. రైతుకు గిట్టుబాటుకాని ధర వున్నప్పుడు రైతు బెల్లం తయారుచేయటానికి ఉపయోగిస్తాడు. బెల్లం పుటి 450 రూపాయల వరకు వుంది టన్నున్నర చెఱకు ఒక పుట్టి బెల్లం అవుతుంది? 77 రూపాయ లెక్కడ, 450 రూపాయ లెక్కడ? ఇది ఇలా వుండగా ఉత్పత్తి అయ్యేదానిలో కేంద్ర ప్రభుత్వం 37 రాష్ట్ర ప్రభుత్వం 5 రూపాయలు పుచ్చుకొంటున్నారు. రాష్ట్ర కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి ఆ ఆదాయం మన రాష్ట్రానికి వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. నేను పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీకి అధ్యక్షునిగా వున్నాను. ఆ ప్రాంతం చెఱకు ఎక్కువ పండించే ప్రాంతంకాదు. 20,30 మైళ్ళ దూర ప్రాంతాల నుండి చెఱకు రావాలి. Transport charges ప్రభుత్వం ఇస్తే కాని అది run కాదు. కనుక ప్రభుత్వం ఆ charges ఇచ్చి తీరాలి. లోగడ రెండు సంవత్సరాలు Transport charges ఇచ్చినప్పుడు సంవత్సరానికి లక్షా 50 వేలు, లక్షా 74 వేలు ఆగింది. ఈసంవత్సరం 98 వేలు మాత్రమే ఆగింది. అదికూడా transport charges ఇస్తామని రైతులకు హామీ ఇచ్చినందువల్ల వచ్చింది కాని అది కూడా ఇవ్వకపోతే పాలకొల్లు ఫ్యాక్టరీలో 10,20 వేల కంటే ఎక్కువ ఆడటానికి అస్కారంలేదు. విజయభాస్కరరెడ్డి గారు అనుభవజ్ఞులు. కోపరేషన్ లో వున్న అవక తవకలను తీర్చి ప్రజలలో చైతన్యం తీసుకురావాలి. మంత్రిగారి ఇదివరకావున్న తప్పులన్నిటిని దిద్దగల

సమర్థులని నాకు నమ్మకం వుంది. ఇండివిడ్యువల్ ఫ్యాక్టరికి సంబంధించి 500 రూపాయలు అప్పు ఇస్తున్నప్పుడు మా ప్రాంతంలోని ఫ్యాక్టరికి కూడ 500 రూపాయలు ఇవ్వవచ్చు. రిజర్వు బ్యాంకు, సెంట్రలు బ్యాంకు అంగీకరించింది, కూడా ఈ సంవత్సరానిది ముందు సంవత్సరం క్రిందటి సంవత్సరంది ఈ సంవత్సరం అందుతున్నది. కాని ఏ సంవత్సరంది ఆ సంవత్సరం అందటం లేదు కనుక దానిగురించి చర్యలు తీసికోకపోతే అవి వెనుకబడిపోక తప్పదు. కనుక అఫిషియల్స్ మీద అధారపడక మంత్రిగారే స్వయంగా శ్రద్ధ తీసికోవాలి. వీటివల్ల గవర్నమెంటుకు చాలా ఆదాయం వస్తుంది ఈ సంవత్సరం పంట తక్కువైనది. ఇదేపరిస్థితి కొనసాగితే చక్కరకు యింకా ఇబ్బందిపడె పరిస్థితులు వస్తాయి. అది మంచిది కాదు ఇటువంటి పరిస్థితులు ఉంటే ముందు చిక్కులు వస్తాయి చక్కెర దొరకక చాలా బాధపడ వలసివస్తుందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో చక్కెర లేకుండా బ్రతకగలరు. పట్టణాలలో ఉండే మీకు కష్టం అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి జి సుబ్బరామరెడ్డి (కాళహస్తి) -కోపరేటివ్ సొసైటీలు సక్రమంగా పనిచేసేటట్లు చూడాలి. మార్కెటింగు సొసైటీలు, మార్టుగేజ్ సొసైటీలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి Short term loans అని long term loans అని ఎరువుల మీద లోన్సు అని మోటారు కొనుక్కోవడానికి లోను అని ఎన్నో రూపాలలో ఉంటున్నాయి. ఇన్ని పేర్లతో, యిన్ని రకాలుగా కాకుండా ఒక పేరుతో ప్రతిచోట బ్యాంకులు పెట్టి, Pass Books లాంటివి పెట్టి ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఎరువులు యిస్తున్నాము అంటున్నారు సీజను అయిపోయిన తరువాత ముక్కాలు బస్తాలో అరబస్తాలో యిస్తున్నారు. సల్ఫేటు కావాలంటే నైట్రేటు కొనుక్కుంటేనే యిస్తాను అని అంటారు 1966-67 లో 36 లక్షలు ఎరువులకోసం కేటాయించామని అన్నారు. కాని అందులో 10 లక్షల కంటె ఎక్కువఖర్చు కాలేదని మంత్రిగారు చెప్పారు. ఎందుకు ఖర్చుకాక లేకపోయింది? ఇన్నిరకాలుగా కాకుండా, ఒకేరకంగా ఏర్పాటు చేయాలని. అదిత్వరగా రైతులకు అందేటట్లు చూడాలని కోరుకున్నాను కోపరేటివ్ బ్యాంకులలో అప్పులు కావాలంటే కరణం దగ్గర, V. M దగ్గర, తహశీల్దార్ దగ్గ సర్టిఫికేట్లులు కావాలని అంటారు. ఇదిలేకుండా Pass Books పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. Money lending business గురించి నిన్న నాగేశ్వరరావుగారు చెప్పారు. రైతులకు యిబ్బంది లేకుండా ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను. అలా చేసినప్పుడే Co-operative Department బాగుంటుంది.

Sri P Narsa Reddy (Nirmal) — Sir, I am supporting the Demand presented by the hon Minister for Co-operation This time we are fortunate enough to have four Cabinet Ministers who have been co-operators in various fields. And I hope during the tenure of Sri Vijayabhaskara Reddy as Minister for Co-operation the co-operative movement in this State would be able to take more strides and the purpose of the movement would be achieved.

Co-operation, as you know, Sir, is a voluntary movement As far as possible, the State or the individual should always try to see that its autonomous character as initiated is not lost by either too much interference by the State or too much of intereference by private individuals, in trying to stifle its growth, its business and its work

To begin with, co-operation was originally confined to agricultural credit in our country But gradually it has been recognized that it is the only principal organization which can form the basis of economic activity in all spheres Therefore, it is seen that apart from agricultural sector, the co-operative movement is well developed in non-agricultural sector also by helping the weaker sections of the soceity In a country like ours with a developing economy, it is most necessary that the fundamental principle of Co-operation is appreciated, and on that basis in order to remove the great poverty, distress and misery that are prevailing in our country after independence and to raise the social and economic life of our people to a reasonable level it is necessary that the weaker sections as well the stronger sections of the society are brought together in a fruitful participation of doing all the activities that are necessary for the well-being of the people of our State and of our country, so that we may pull out of the econocic backwardness In order that we may have this economic democracy in our country, it is most necessary that these principles will have to be promoted Unless we have economic democracy in our country, I do not think we can go ahead with political democracy because, I am afraid, a day may come when we may lose what all our ancestors or our leaders have done to our nation

So far as co-operation is concerned, it is always a fashion to criticize the Co operatives outrightly, to whatever fathoms one can go After all, all co operatives are not bad. I admit that there are some co-operatives which are bad But Co-operatives as such are consisting of human beings and human nature being what it is today, I plead for 'pay the sinner and try the sinner'. We should try to improve Co-operatives in a better and proper manner so that they may serve the nation.

So far as agricultural sector is concerned, the hon Member Sri Vema Reddy has narrated the efforts that have been made by our State under the agricultural credit system, the manner in which the village co-operative have been spread over all throughout the State, the manner in which credit is being supplied to the poor agriculturists as far as possible So far as the rural population is concerned, it is truly a revolutionary idea to take the Co operative movement to the masses I would invite the attention of the hon Members to a Report by Late Sri Balwantrai Mehta in which he had advocated the theory that this system was in vogue in 1955 itself, he had toured Phillippines and other European Countries, he had seen the Phillippines Rural Credit *Percolation* System and had suggested that such a system should be emulated by our people also.

So far as credit facilities are concerned, it is very strange that the hon Minister has shown in his policy statement that the Reserve Bank also has reduced the normal loan facilities to our State. I do not know what the policy of the Reserve Bank is. Is the Reserve Bank

confined to give help to industrial concerns ? Or, is it really confined to give help for the uplift of the rural masses and for food production? In our State, we have got a very good system of credit, right from the grass roots, from the village society upto the rural society, and as per the recommendations of the Survey Team of Rural Credit we had tried during the second and third plan periods how best we can eliminate the money-lender rightaway In the All India Rural Debt and Investment Survey done in 1961-62, it is seen that in the country as a whole 75 per cent of the rural credit is being given by the Co-operatives while in 1955 only 6 per cent rural credit was being given through Co-operatives In the new method that has been inducted by the state Government, we are able to give more credit to the rural people so far as agricultaral credit is concernd

Coming to marketing of agricultural products is concerned, I would submit that the system of marketing is not uniform throughout the State So far as Andhra is concerned, the District Co-operative Marketing Societies had been doing very well in very limited spheres But so far as Telangana is concerned, we have only Primary Marketing Societies at the Taluk level and the District Marketing Societies are only of recent origin and they have come up in 1964 For that I congratulate the Government for taking interest in setting up District Co-operative Marketing Societies in all the nine districts of Telangana In these 3 or 4 years, with the guidance and help given by the State Government, the District Co-operative Marketing Societies in the Telangana area have come upto a very reasonable level My friend Mr Ch Rajeswara Rao very vehemently criticized the co-operative Marketing Societies in general and in particular Karimnagar District Marketing Society I would submit that the marketing system so far as our State is concerned, has been neglected in the first and second plan periods and only during the third plan it has got some emphasis at the hands of the Planning Commission and also of the State Government With the assistance of the State Government, the Primary District and Apex Marketing Societies are coming up.

So far as the marketing societies and the district co operatives are concerned, hon Members have been very vehement about the District co-operatives saying that they have been behaving more or less like private merchants If a stray instance is taken as a general issue I would say we are only indulging in rash type of criticism. In fact, they do not have adequate finances and the marketing that they have been doing is of a limited sphere To quote one example, I would say that so far as purchase of maize in our State is concerned, it was selling at Rs 40 per quintal about 2 or 3 years back and from the time these District Co-operative Marketing Societies are formed in this area, the Co-operative marketing societies have been giving a very reasonable price to the farmer, i e about Rs 70 per quintal. In the policy statement of the hon Minister, it is stated that the State Co-operative Marketing Federation and the Government have accepted that the produce that is given by the farmers is getting a better price and that they are offering about Rs 75 per quintal

So far as linking of credit to marketing is concerned, it has got its own difficulties. Before we try to downgrade the co-operatives

I would submit very respectfully that we may also see the nature of the troubles that the co-operatives are facing Linking credit with marketing is an easy matter that is suggested any where, but putting that into effect is not so easy a matter We have got the price fixation schem under the State policy wherein prices of essential food grains have been fixed If the co-operatives enter the market and fix the price which the private merchant is offering and more than what the Government has fixed, then we have to face the wrath of the department and also face all sorts of charges by Members that the co-operatives are entering private markets Therefore, in order to give vent to this difficulty, the State Government has come up with the assistance of the N C D C for forming 104 co-operative rice mills of one ton each And in this matter of linking credit with marketing, our State stands first in the entire country in getting the greatest number of societies from the Central Government on 100 per cent grant basis, our State has shown great progress in utilizing the 75 per cent of the aid that is given by the Centre Since the co-operative marketing in our State is in a nascent state, I suggest that a charitable view should be taken by the hon Members Taking one co-operative society as an example, if hon Members are very vehement about co-operative marketing, I don't think we can go forward

So far as the relationship between the people and the co-operative movement is concerned, I would say one thing There is a section which says that the individual interest is paramount and another section says that the common good is paramount. I would respectfully submit that there cannot be any conflict between individual interest and common good ; both have to co-exist and in the long run they cannot do anything detrimental to one another For the mutual benefit of one and all, we should all try to help each other Again, so far as the relationship between the State and the co-operative movement is concerned, the State should naturally guide and give the initiative to the co-operatives, but it should not affect the autonomous character of the co operative societies and thrust more officialdom in the co-operatives and curb its initiative in its development As far as possible, it should try to encourage these co operatives into a viable and good units. On the other hand, I would suggest that the Government should give managerial subsidy to all societies which are in a nascent state I would also congratulate the State Government for not only giving an increased allotment but also in trying to appreciate the difficulties of other co-operative societies which are in a formative state As such, the scheme as suggested by the N C D C. to have another cadre in the marketing so as to control the credit should be implemented, and 50 per cent contribution required to be given by the State should also be given in order to see that marketing in our State reaches the levels we have envisaged.

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు):— అధ్యక్షా ! గౌరవనీయులైన సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. మనదేశంలో సహకారోద్యమం చాలా ప్రాధాన్యం వహిస్తోంది. వ్యవసాయ రంగములో అతి ముఖ్యమైనదని మనకందరకూ తెలుసు అయితే ఈ సంఘా-

లకు మాత్రం 'సేవా సకలార్థ సహకార సంఘం' అని అన్నారు. ఇందులో సేవాలేదు, సహకారం లేదు ఈ సంఘాలవల్ల గ్రామాలలోవుండే భూమిలేని రైతుకు, నిరుపేదకు సౌకర్యం కలుగజేయడం లేదన్న సంగతి మనకందరకు తెలుసున్న విషయమని మనవిచేస్తున్నాను. పూర్వము జామీనుమీద రైతుకు అప్పులు యిచ్చేవారు. Package Schemes వచ్చిన తరువాత పేదరైతులకు డబ్బు యివ్వకుండా సొసైటీ ప్రెసిడెంటు బంధువులకు, సన్నిహితులకు, అనుయాయులకు యివ్వడం జరుగుతోంది భూమిలేని రైతులకు వరపతిలేకుండా పోతోంది ఈ Package Schemes వచ్చిన తరువాత పేద ప్రజానీకానికి ఏమాత్రం సౌకర్యం లభించడంలేదన్న విషయాన్ని మీదృష్టికి తెస్తున్నాను. పూర్వం జామీనుమీద 25, 50, 100 రూ లు యిచ్చేవారు. అటువంటిది యిప్పుడు ఆ జామీనుమీద అప్పులుకూడా లేకుండాచేశారు అనేటటువంటి విషయం వుందని మనవిచేస్తున్నాను అదేరకంగా గ్రామాల్లో societies లో ఒకతను president గా election అయిన తరువాత అతనే శాశ్వతంగా పట్టా కట్టినట్లుగా ఆ president గా ఎన్నిక అవుతున్నాడు. దానికి కారణమేమంటే general body వేసినట్లు వ్రాసుకుని, ఆ తరువాత సంవత్సరంకూడా అతనే వస్తున్నాడుతప్ప, న్యాయంగా elections జరగడంలేదు. అందుచేత ప్రభుత్వం దీనికి ఒక secret ballot పెట్టి, Registrar గారినో, E O. గారినో, Chief Executive Officer గారినో, ఆ election కు పంపి జరిపిస్తే అది న్యాయమైన election గా కనిపిస్తుంది. లేకపోతే పెద్ద, పెద్ద భూస్వాములు ఆ ఉపయోగాన్ని పొందుతున్నారుతప్ప society లో జాగ్రత్తగా జరపడం లేదని మనవిచేస్తున్నాను Package scheme పెట్టారు. ఈ scheme లో V L. W. గ్రామాలకు వెళ్ళి డబ్బు వున్న ఆసాములవద్దకు వెళ్ళితే, వారు 10 ఎకరాలు, 20 ఎకరాలు వుంటే, 20 ఎకరాలు, 40 ఎకరాలు వ్రాయించుకుని, ఈ మందులు ఎక్కువగా, లాభదాయకంగా పొందడానికి ఒక scheme వ్రాయించుకుని ఆ scheme దాఖలుచేస్తున్నారు అయితే ఎకరం, అర ఎకరం వున్నటువంటి నిరుపేదల వద్దకుమాత్రం పోవడంలేదు. ఆరకంగా పెద్ద, పెద్ద రైతులు వారి స్వప్రయోజనంకోసం, వారి స్నేహితులకోసం, అమ్ముకోవడం కోసం, ఈ మందులు సేకరిస్తున్నారుతప్ప పేద ప్రజానీకానికి ఈ మందులు లభ్యం కావడంలేదు ఆరకంగా కాకుండా, కరణాలు, మునసబుల వద్దకుపోయి, అడంగల్ లెక్కలు తీసుకుని, రైతుకు యింతవున్నదని లెక్కకట్టి pass book యిచ్చినట్లయితే ఈ మందులు సక్రమంగా అందుతాయని మనవిచేస్తున్నాను. ఈ రసాయనిక ఎరువులు Marketing society నుంచి direct గా societies కు రావడంలేదు. Marketing society లో agent గా వుండి, direct గా రాకుండా, Marketing society వారు అక్కడ manager ను పెట్టినందువల్ల, ఈ గ్రామీణ societies కు ఈ మందులు అందడంలేదు అట్లా కాకుండా direct గా యిస్తే, సకాలంలో, రైతులకు ఊడ్పుల time లో అందుతుంది. Society వారు వెడితే B D O దగ్గర order వేయించుకోమంటారు, S. E O. వద్దకు వెళ్ళి order వెయించుకోమంటారు. ఆ రకంగా కాలయాపన జరుగుతున్నది.

అందువల్ల direct గా ఈ గ్రామీణ societies కు యిస్తే మందులు సకాలంలో ఉపయోగపడతాయని మనవిచేస్తున్నాను అంతేకాకుండా ఈ మందులు చేర వేయడానికి బ్రోకరేజ్‌గా ఒకతనిని యేర్పాటుచేశారు. అతను లారీలు లేవని, బండ్లు లేవని, కాలయాపన చేస్తున్నాడు అందువల్ల మందులు సకాలంలో societies కు చేరడంలేదు ఈ Marketing godowns లో చాలా అవక తవకలు జరుగుతున్నాయి ఆ manures లో కొంత తోడేసి గ్రామీణ society లకు వున్నటువంటిది యిస్తున్నారు. ఆ societies చిల్లరగా అమ్మితే loss వస్తున్నది ఈ loss గవర్నమెంటువారు surcharge చేస్తున్నారు అందు వల్ల ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచించి, సక్రమంగా రైతులకు అందేట్లు యేర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను కరువు కాటకాలు విపరీతంగా పెరుగుతున్నందువల్ల, బియ్యంగాని, పంచదారగాని కిర్సనాయిలుగాని control ధరకు supply చేసి ఈ society ల ద్వారా అమ్మినట్లయితే ప్రజలకు లాభ దాయకంగా వుంటుంది బెల్లం, చింతపండు, ఉప్పు మొదలైనవి విపరీతంగా పెరిగినందువల్ల ప్రజలు సతమతమౌతున్నారు అందువల్ల నిత్యావసరములు, కిర్స నాయిలు control rate కు society ల ద్వారా గ్రామీణ ప్రజలకు అందజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఈ societies లు రాష్ట్రం మొత్తంమీద, మంత్రివర్యులు తెలవిచ్చినట్లు, 15 వేలు పైచిలుకు వున్నాయి. వీటిని రెట్టింపు చేస్తామని తెలవిచ్చారు. అది సంతోషించవలసిన విషయమే అదేరకంగా గతంలో 38 కోట్ల రూపాయల్లో 15 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు అందుచేత దానిని అభివృద్ధిచేసి సహకార రంగాన్ని వ్యవసాయదారుల అభివృద్ధికి తోడ్పడేట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను పూర్వం వడ్డీరేటు 10 అణాలు వుండేది. ఇప్పుడు 0-12-0 చేశారు Penal వడ్డీ 1'2 పైసలు చేశారు ఇది చాలా బాధాకరంగావుంది. రైతులు కట్టుకునే పరిస్థితుల్లో లేరు. అసలే రైతులు రుణభారంతో కృంగి కృశించిపోతుంటే, వడ్డీరేటు యింకా ఎక్కువ పెంచితే, విపరీతంగా బాధపడవలసివస్తుంది అందుచేత penal వడ్డీ లేకుండా, పూర్వం యిచ్చిన వడ్డీరేట్ల ప్రకారం యిప్పించాలని మనవిచేస్తున్నాను. అట్లాగే అమ్మోనియా, యూరియా, Calcium Nitrate ధరలు విపరీతంగా పెంచారు పూర్వం 38 రూపాయలు వుంటే యిప్పుడు 50 రూపాయలకు పెంచారు. రైతులకు చాలా యిబ్బందిగా వుంది. Control rate కు యిస్తే రైతులు పొలంలో వేసుకుని, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుంది. భూమి తనఖా బ్యాంకుల్లో చాలా జాప్యం జరుగుతున్నది ఒక application పెడితే సంవత్సరం, రెండు సంవత్సరాలు వరకు loan దొరకడంలేదు. అక్కడ వుండే సిబ్బంది documents లేవని, అవిలేవని, యివిలేవని, తిప్పి, తిప్పి, రూ. 1000 లకు application పెడితే, రూ. 100 లు ఖర్చు అయ్యే వరకు వారికి loan యివ్వడంలేదు. అందుచేత వెంటనే ఈ రుణాలు రైతులు పొందేలాగున చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ఈ మధ్య మేము పశ్చిమ గోదావరి Central Bank కు వెళ్ళినప్పుడు, ఈడబ్బు మనలకు అందడంలేదు, జమచేయాలని అడిగితే, threft deposit చేయమని వారు చెప్పారు. ఆ deposit

పెట్టినట్లయితే పేద ప్రజానీకానికి యివ్వడానికి అవకాశం వుంటుందని చెప్పారు రూ 100 లు తీసుకునే పేద ప్రజానీకాన్ని రూ 5 లు threft deposit చేయమంటే, అది సాధ్యంకాదు అందుచేత జామీను అప్పులు కనీసం, 100, 50, 25 యిప్పించితే బాగుంటుందని చెప్పి కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ జి పి చంద్రశేఖరరెడ్డి (పీలేరు) —అధ్యక్షా ! సహకారశాఖా మంత్రులు ప్రవేశపెట్టిన demand ను బలపరుస్తూ ఈ క్రింది సూచనలు చేయదలచాను సహకార సంస్థలు, సహకార ఉద్యమం, గ్రామీణ ప్రజలకు, రైతులకు చాలా ఉపయోగపడే సంస్థలనే ఉద్దేశంతో ఈ నాడు ప్రతి గ్రామానికి ఒక సంస్థను స్థాపించుకున్నాం వాటిని పటిష్టం చేసుకోవలసిన అవసరం ఈనాడు వుంది కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు ఈ సంస్థలను ప్రజాస్వామ్య పద్ధతులతో స్థాపించుకున్నాం కాని అక్కడ సరైన వ్యక్తులను అవసరం ఆ గ్రామీణ ప్రజలమీద, అక్కడవున్న leader మీద ఆధారపడివుంటుంది. ఈ కొన్ని సంస్కరణలను ఈ సహకారరంగంలో ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఎక్కడైనా ఒక member ను చేర్చుకోకపోతే, Deputy Registrar కు వ్రాస్తే, అక్కడ వున్నటువంటి member ను చేర్చుకొనేటటువంటి clause ఈనాడు వుంది ఎన్నికలుకూడా nominations పద్ధతిని, యితరత్రా జరిగే ఎన్నికల పద్ధతి ఈనాడు సహకారసంస్థల్లో అమలుచేయడంజరిగింది ఎందువల్ల అన్యాయం జరుగుతున్నదని నేను అడుగుతున్నాను ఏ reform మనం introduce చేసినా, ఆ reform కు defect చేయాలనే వ్యక్తులు ఈనాడు ప్రతిచోట వున్నారు దీనికి పైస్థాయి మనస్తత్వం మారితేనేగాని, సహకార ఉద్యమం సక్రమంగాజరగదనే విషయంమీద, అందరి బాధ్యత దాంట్లో వున్నదని మనవిచేస్తున్నాను సహకార సంస్థలలో short term, medium and long term అనేటటువంటి మూడురకాల loans వున్నాయి ఇవి multipurpose co-operatives ద్వారా యివ్వడం జరుగుతున్నది దీనిని యీ మధ్య co-op loans scheme క్రింద యివ్వాలని చెప్పారు ప్రస్తుతం యివ్వడం జరుగుతున్నది. సరైన పద్ధతిలో, సకాలంలో రైతులకు అందడంలేదని చెబుతున్నాను ఎరువులు, విత్తనాలు, contents సకాలంలో అందచేయవలసిన వారికిచ్చినటువంటి loans ను సక్రమంగా వినియోగించడానికి అవకాశంలేదు దుర్వినియోగమవుతున్నాయని మనవిచేస్తున్నాను కనుక యీ పద్ధతిని మార్చాలని చెబుతున్నాను Block level లో C. S. R cadre లో S E. O అనే ఒక ఉద్యోగి వున్నారు వారిక్రింద ఒక సీనియర్ యిన్‌స్పెక్టరు ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ మొదలగు బాధ్యతగల ఉద్యోగస్తులు వున్నారు వారిద్దరికి తగినటువంటి పని కల్పించవలసిన అవసరముంది వారిని ప్రస్తుతం వున్నట్లు వుంచకుండా, department క్రిందకు తీసుకొనిరావాలనే ఉద్దేశ్యాన్ని వ్యక్తపరిచారు కొంతవరకు abeyance లో పెట్టడం జరిగింది. సమితులలోని వారికి కావలసినంతపనివుంది. దానిని చేయవలసిన బాధ్యతకూడా వారిపై వుందని చెబుతున్నాను సమితిలోని ఉద్యోగులు S E O. ఆధ్వర్యాన పనిచేస్తే సొసైటీలు సక్రమంగా పనిచేయుటకు వీలుంటుంది. రాజేశ్వరరావుగారు అడిగిన

ఒక ప్రశ్నకు సమాధానంగా 'The summary of recommendations of the committee of Agricultural credit proceedings అనిచెప్పి రికార్డు టేబిల్ పై పెట్టారు. ఇందులోని రిఫారమ్స్ అమలుచేసినట్లయిన విప్లవాత్మక మార్పులు, పరిణామాలు సహకార ఉద్యమంలో రాగలదని మనవిచేస్తున్నాను Credit passbooks రైతుల కివ్వాలనే విషయం చాలాకాలం చర్చించి రైతులకిస్తె బాగుంటుందనే ఆలోచన చేసిన విషయాలన్నీ యిందులో యివ్వడం జరిగింది. సహకారశాఖలోని సాధకబాధకాలన్నీ, మంత్రిగారికి తెలుసును. దానిని తప్పక ప్రభుత్వం అమలుపరుస్తుందని నేను ఆశిస్తున్నాను ఇలాంటి credit pass book యివ్వకలిగితే సహకార ఉద్యమంలో రైతులుపడె యిబ్బందులన్నింటినీ అధిగమించడానికి అవకాశముందని మనవిచేస్తున్నాను. Details of land owned and farmed and its market value, details of land revenue payments Short term credit with credit limits and withdrawls, long and medium term details of purpose for which sanctions have been made, dates and conditions on which loans would be available for repayment, etc ఇది రైతుల వరప్రసాదమని మనవి చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరాఫరా చేయలేని పరిస్థితిలో వున్నాము ఈ విషయంలో సొసైటీ అను form చేస్తే గ్రామీణ ప్రాంతాలకు తొందరగా సరఫరా చేసే అవకాశము వుంటుంది. మంత్రిగాదు మొన్న అమెరికా వెళ్లినపుడు యీ విషయాలన్నీ వివరంగా తెలుసుకొని వచ్చారు. విద్యుచ్ఛక్తికికూడా కొన్ని సహకార సంస్థలను స్థాపిస్తే బాగుంటుందేమోననే విషయం వారికి సూచిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి(ఆత్మకూరు).—అధ్యక్షా! సహకార డిమాండు పై నా ప్రసంగాన్ని కొనసాగించేముందు ఒక విషయం మనవి చేయదలచాను. 20 యేళ్ల పాలన తరువాత సహకార రంగం స్థాపన చేసిన తరువాత నాకు ఒక నమ్మకం కలిగింది. అదేమంటే what is ment by co-operation అనేదానికి నాకు లభించిన సమాధానం 'It is nothing but joint co-operation of people's money అని డబ్బు ఖర్చు చేయడంలో సహకారం కనిపిస్తున్నది గాని పనులు సాధించటంలో 'సహా' పోయి కారం మాత్రమే కనిపిస్తున్నది. శిశువుకు దక్కని స్తన్యాలవలె ప్రవహిస్తున్నాయి సహకార శాఖలోని నిధులు, రుణాలు. 1966-67 లో మధ్యకాలిక, స్వల్పకాలిక రుణాలు 37 కోట్లని లక్ష్యంగా పెట్టుకొని 17 32 కోట్లు మాత్రమే యివ్వడం జరిగింది అంటే—15.68 కోట్లు ఖర్చు కాలేదని కనిపిస్తున్నది సహకార సంఘాలు- సేవా సంఘాలు సమర్ధవంతంగా పని చేయగలిగేట్లుగా చూడడమే పునర్జీవన పథకంయొక్క ఉద్దేశ్యమని చెప్పవచ్చు 20 సం. రాల పరిపాలన తరువాత సహకార రంగానికి జీవం పోయలేదన్నది అంగీకరించినట్లు లేదు. జీవం పోయడం జరిగిందని అనుకొన్నదానికి పునర్జీవం పోయవలసివచ్చిందంటే—ఆ రంగ మెంత పురోభివృద్ధి జరిగిందో అర్థమవుతున్నది. 90% గ్రామాలలో కోఆపరేటివ్ సంస్థలు యేర్పడినట్లు తెలియజేశారు. ఇందులో నాకు అర్థంకానటువంటి విషయం [illegible]. గ్రామాలలో నివసించే రైతులకు కోఆపరేటివ్ సంస్థలద్వారా యెంత మేరకు డబ్బు లభిస్తుందో అర్థం కావడంలేదు. ఒక ప్రక్క డబ్బు లేదంటూ

మరొక ప్రక్క కోపరేటివ్ రైస్ మిల్లులను పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. సుమారు 100 మిల్లులకు sanction చేశారు. వీటికి కోటి 50 లక్షల రూ. లు sanction చేశారు. ఈ మొత్తం అంతా ఒక్కరికే contract యిచ్చినట్లుగా తెలుస్తున్నది. దీనికి tenders కూడా పిలువలేదన్నట్లుగా తెలిసినది. ఈ మొత్తం నాగార్జునసాగర్ పై వెచ్చించియుండినచో మనకెంతో లాభం చేకూరేదికదా! రాష్ట్రంలో పండే ధాన్యం, వున్నటువంటి మిల్లులకు మూడు మాసాలకు మాత్రమే సరిపోతుంది. క్రొత్తవాటిని నిర్వహించడం దండగని మనవి చేస్తున్నాను. లేనిచో పూర్వపు మిల్లులు మూతపడవలసిన ప్రమాదం యేర్పడుతుంది. పంటల రుణం పథకం గురించి ఆలశ్యంగా తోచినప్పటికీ నా అభ్యర్యాన్ని తెలియజేస్తున్నాను. అటువంటి పథకం కొరకు ఆంధ్ర రైతాంగం అర్రులు చాస్తున్నదని చెబుతున్నాను. ఈ ఆశయాన్ని అభినందిస్తున్నాను. ఆ ఆశయసాధనకై మీరవలంభించే పథకంపై నాకు విశ్వాసం కలగడంలేదు. సహకార ఉద్యమం అనేది ప్రభుత్వ ప్రచార సాధనగా తయారైంది రైతుకు కావలసిన యెరువులు అందజేయాలంటే సహకార వ్యవసాయ మంటారు. బంజర్లను పంచి, వాటికి పెట్టాలివ్వండని చెబితే, కాదని. బంజర్లను సహకార వ్యవసాయ క్షేత్రాలకు యిస్తామంటారు. ఈ భూమిని వ్యవసాయ కూలికిచ్చి సాగు చేసుకొనమంటే—వారి హృదయంలో కలిగే ఆనందానికి, ఉత్సాహానికి హద్దు లేకుండా సహకార సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పని చేయాలంటే కలిగే ఉత్సాహం వేరుగా ఉంటుంది. ఇది వాస్తవికత. మీరు ఆలోచించే సహకార వ్యవసాయం ఆ వాస్తవికత. సహకార వ్యవసాయమనే శీర్షిక క్రింద కొన్ని వివరాలివ్వబడినాయి. 1967 మే నెల 31 వ తేదీకి రాష్ట్రంలో 418 సహకార క్షేత్రాలున్నాయని తెలిపారు ఈ సంఘాలలో 30 వేల మంది సభ్యులున్నారట. ఇంత మంది కలిసి సాగు చేసే భూమి మాత్రం 32 ఎకరాలట. దానిని బట్టి తలసరి ఒక్కొక్కరికి 1 ఎకరం 6 సెంట్ల భూమి వస్తుంది ఈ 31 వేల ఎకరాలలో పండిన పంటలు ఎంతో, చేసిన ఖర్చు ఎంతో మాత్రం సెలవివ్వలేదు. బహుశా ఎకరాకు 3 బస్తాలు పంట పండవచ్చునని ఊహ. హరిజన హాస్టల్సు ఏ విధంగా పనిచేస్తున్నాయో, ఏ విధంగా డబ్బు దుర్వినియోగం అవుతున్నదో, ఇదంతా ఈ ప్రజా ధనాన్ని నేలపాలు చేయడానికి గాక మరేమిటి! విన్నటి వరకు U.P లో కాంగ్రెస్ ప్రభుత్వములో మంత్రిగా ఉండి, నేడు కాంగ్రేసేతర మంత్రి వర్గానికి పెద్దగా ఉన్న చరణ్ సింగ్ పెద్ద రైతు వారు ఎంతో అనుభవముతో "Co-operative Forming X-Rayed" అనే పుస్తకాన్ని వ్రాసినారు. దయచేసి ఆది చదవవలసిందిగా కోరుతున్నాను. ఇక రసాయనిక ఎరువుల విషయంలో కొన్ని M T C. సొసైటీలు ఉన్నాయి. ఈ సొసైటీలలో జరిగే అన్యాయం ఇంతా అంత కాదు. కారణమేమిటంటే, సొసైటీలలో మెంబరుగా చేర్చుకోవాలంటే, వారి బంధువుల ద్వారా, వారి అనుయాయుల ద్వారా membership జరుగుతున్నది గాని అంతకంటె వేరు కాదు. societies లో క్రొత్తగా member గా చేర్చుకోమ్మంటె చేర్చుకోనటువంటి సంఘటనలు ఎన్నో

ఉన్నాయి. దీనిని సవరించవలసిన అవసరం ఎంతో ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ సొసైటీలను ఎక్కువగా స్వంత ఆస్తుల క్రింద తయారుచేసుకొని అసలు సహకారం అభివృద్ధి కావడానికి, అనుకొన్న లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఎక్కడ ఉన్నది? నాకు ఇచ్చిన స్వల్ప వ్యవధి దృష్ట్యా ఇంకా వివరాలలోకి పోవడంలేదు. సహకార రంగములో ఆశించిన లక్ష్యాలను సాధించలేక పోతున్నది ప్రభుత్వము అనేది తెలిపోయింది అక్కడక్కడికి సహకార రంగములో రాజకీయ జోక్యము పెరిగిపోతున్నది అవినీతి పెరిగిపోతున్నది. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలో 'A' class లో ఉన్నటువంటి ఒక Co-operative Central Bank' ఇప్పుడు 'B' class కు వచ్చి 'C' class వచ్చి ఇప్పుడు supercede చేసే పరిస్థితికి వచ్చింది అంటె ఒక special officer క్రింద ఉన్నది. అంతేకాదు, తప్పకుండా ఆ Bank ను supersede చేయవలసినటువంటి పరిస్థితికి వచ్చింది అంటె అతిశయోక్తి లేదు అదే విధంగా marketing societiesలో కూడా ఎక్కువగా రాజకీయము ప్రవేశించి, వాటిలో రైతులకు సకాలములో ఎరువులు దొరకకుండా వారు ఎంతో అవస్థపడుతున్నటువంటి విషయం అందరికీ తెలిసినదే. కాబట్టి ఆ marketing societies ను కూడా రద్దుచేసి ఒక special officer ను వేసి ఒక Adhoc Committee వేసి సక్రమమైనటువంటి పరిపాలన చేయించవలసిందిగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఇప్పుడు Co-operative Central Bank విషయం కూడా ఒక Special Officer క్రింద ఒక Adhoc Committee కూడా వేయవలసిందిగా మరొక మారు మనవిచేస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ టి. బి ఎల్ తిమ్మయ్య (ఆదోని) —అధ్యక్షా! ఈ Co-operative Demand ను బలపరుస్తున్నాను ముఖ్యంగా, ఈ portfolio ను సాధించిన శ్రీ విజయభాస్కర రెడ్డిగారు యోగ్యులు, బుద్ధిమంతులు, విద్యావంతులు. వారికి co-operation లో అనుభవముకూడా ఉన్నది. అనుక వారికి సరైన port folio ఇచ్చినందుకు, దానిని వారు సమర్థవంతంగా నిర్వహిస్తారని, ముందు ఈ సంవత్సరం ఈ quality ని కూడా పెంచుతారని ఆశిస్తున్నాను ఎందుకంటె రాజేశ్వరరావుగారు చెప్పినట్లు కొన్ని వేల సొసైటీలు, కొన్ని లక్షల సొసైటిలు కూడా కాగితంమీద ఉన్నాయి, figures చూస్తే కొన్ని వేలకు ఎంతో పోతూ ఉన్నది. అయితే quality చాలా తక్కువగా ఉన్నది ఉన్న సొసైటీలు సక్రమంగా నడవడం లేదు అలా కాకుండా, సాధ్యమైనంతవరకు సొసైటీలలో quality సక్రమంగా ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఇక సహకార movement లో Land Mortgage Bank కూడా ఒకటి, ఈ Land Mortgage Banks సక్రమంగా నడుస్తాయని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఎందుకంటె ఎన్నో రకాలు సొసైటీలు ఉంటె ఈ Land Mortgage Bank మాత్రమే సక్రమంగా నడుస్తుందని అన్నిటిపైకి దీనికి మనం credit ఇవ్వవచ్చును. దాని ద్వారా రైతులకు short term loans ఇస్తున్నారు, long term loans చాలా తక్కువగా ఇస్తున్నారు. Short term loans కూడా ఇస్తూ, long term loans కు ఎక్కువ డబ్బు centre నుంచి తెచ్చి long term loans కూడా ఎక్కువ ఇవ్వడా

నికి ఏర్పాటుచేసి మంత్రిగారు ఈ రైతులయొక్క ఆశీర్వచనాన్ని పొందుతారని నేను అనుకొంటూను ఇప్పుడు జరిగే ఆలస్యాన్ని కూడా అరికట్టాలి, ఆలస్యం చాలా అవుతూంది ఒక అర్జీ 3 నెలలు, 6 నెలలు. సంవత్సరం అయితేకూడా తేలకుండా అల్లే ఉంటున్నది అలా కాకుండా ఈ ఆలస్యం అరికట్టడాన్ని వారు సాధిస్తారని నేను ఆశిస్తున్నాను ఇక Land Mortgage Banks ఆయకట్టు development కు గాను చాలా projects areas లో పని చేస్తున్నాయి కాని మా తుంగభద్ర ప్రాజెక్టు area లో low level canal కు Land Mortgage Banks ఆయకట్టు development కు గాను, ఒక కానీ కూడ ఇవ్వలేదు మరి తుంగభద్ర ప్రాజెక్టుకు ఎందుకు ఇవ్వలేదు, ఇతర ప్రాజెక్టులకు ఎందుకు ఇచ్చారు అనేది గోచరం కావడం లేదు, అక్కడ ఇంకా 70, 80 వేల ఎకరాల సాగు కావలసినది వున్నది. అందులో అది black cotton soil, irrigated dry, canal క్రింద నీళ్ళు లేకుండా, నీళ్ళు వస్తేకూడా సరియైన పంట లేకుండా ఇబ్బంది పడుతున్నారు. దాని development కు కొన్ని లక్షలు రూపాయలు అవసరం గనుక ఈ Land Mortgage Banks ద్వారా ఆయకట్టు development కు గాను డబ్బు యిస్తే అది develop అయ్యేదానికి వీలుగా ఉంటుంది. కనుక ఈ development కు డబ్బు విరివిగా ఇచ్చేదానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను తరువాత Co-eperative Farming Societies చూస్తే సంఖ్యలో 302 ఉన్నాయి- 94 societies in pilot areas, 153 societies in Kona Seema (East Godawari), 73 societies in Divi Seema అని చెప్పి ఉంది అయితే రాయలసీమలో ఒక సొసైటీకూడా లేదు, Co operative Farming Society. రాయలసీమకు రాళ్ళసీమ అని అనిపించుకొనికూడా ఒక సొసైటీ కూడా form చేయలేదు. అది ప్రజల తప్పో. ప్రభుత్వము తప్పో. ఆ co-operative సంస్థను నడిపేవారిది తప్పో తెలియదు కనుక ఈ Co-operative Farming Societies ను రాయలసీమలో కూడా ఏర్పాటుచేసి దానిద్వారా రైతులకు ఉపయోగ పడతారని నేను ఆశిస్తున్నాను

తరువాత Co-operative Sugar Factonries మొత్తం 10 ఉన్నాయి. అందులో 8 మాత్రం పనిచేస్తున్నాయి ఇంక రెండు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. అయితే ఈ Co-operative Sugar Factories, మన మిత్రులు చెప్పినట్లు లక్షల నష్టంతో పని చేస్తున్నాయి అటువంటప్పుడు, వాటిని సక్రమంగా అభివృద్ధిచేసి ఆ నష్టాన్ని పూడ్చి లాభం చేసే బదులు, ఇంకా 2 సొసైటీలు ఏర్పాటుచేసేదానికి గాను, ఒక్కొక్కదానిని కోటి రూపాయలు, 2 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టకం బాగుండదు ఎందుకంటే ఉన్న సొసైటీలను సక్రమంగా చేసి, వాటి నష్టాన్ని పూడ్చి, వాటిని అభివృద్ధి పరచిన తరువాత కొత్త సొసైటీలు ఏర్పాటు చేయవచ్చు. ఆ విధంగా చేస్తారని అనుకొంటున్నాను, తరువాత Co-operative నూలు మిల్లు గుంతకల్లులో ఉన్నది వేరే ఇతర నూలు మిల్లులు కూడాఉన్నాయి. ప్రక్కన ఉంటే Limited Co ఆ నూలు మిల్లుల వాళ్లకు 10 లక్షల, 15 లక్షలు, లాభము వస్తువుండగా ఎందుకుగానో వీటికి రావడంలేదు, ఎక్కడ తప్పున్నదో ఎవరు ఈ తప్పుకు కారకులో యోచించి వానిని సక్రమంగా చేసేదానికి ఏర్పాటు-

చేస్తారని నేను అనుకొంటున్నాను తరువాత పన్నులు గురించి P 15లో ఉన్నది దానిలో ప్రభుత్వము కొన్ని కోట్లు సెలవుచేసింది. Besides the above, under normal plan schemes, the Co-operatives have been sanctioned 39 Rice Mills, 23 Groundnut Decorticators, 16 Oil Expellers, 4 Cotton gins, 3 Dal Mills, 1 Cotton Press, 2 Jute Baling Presses and about an amount of Rs 63 44 lakhs has so far been sanctioned for installation of these units అయితే ఈ units లో ఈ 63 లక్షలు investment దండుగ, చాలా మట్టుకు ఇది idle capacity గా ఉంటున్నది పనిచేయడం లేదు ఒకసారినడిస్తే, 2, 3 నెలల వరకు కూడా idle గా ఉంటుంది. ఇలాంటి idle capacity, 63 లక్షలు బండవాళము పెట్టి వానికి వడ్డీ నష్టము కాకుండగా, estbishment కు కూడా దండగ చేస్తున్నారు కనుక కొత్త మిల్లులకు ఇవ్వకుండా ఉండటం మంచిది, ఎందుకంటె you cannot compete with private sector, తరువాత పన్నులు, rice mills oil expellers విషయంలో, ఒక్కొక్క expeller ను వేసుకొని ఒక్కొక్క జిన్ను వేసుకొని ఒక చిన్న వ్యక్తి చేస్తున్నప్పుడు, మీరు ఒక establishment, Govenment Officer మొదలగు వారంతా ఉండి నష్టంచేస్తు ఉండేటప్పుడు ఇవి అవసరమని నాకు తోస్తుంది. కనుక ఆ మిలులు తగ్గించి తీసివేసి, అదే డబ్బును ఇతర వాటికి పెడితే చాలా బాగుంటుందని, డబ్బు సద్వినియోగమవుతుందని అనుకుంటాను తరువాత ఈ Co-operative Marketing Societies చూస్తే, they are called Centres of black market, చాలాచోట్ల, మనమిత్రులుకూడా చెప్పారు అక్కడి పద్ధతిప్రకారం, పేరుకేమో వాళ్లకు permit ఇస్తారు, కాని ఆ permits కు సరుకు దొరకడంలేదు సరుకు దొరికితే, కొలతలు, తూకాలు తక్కువగా ఉంటాయి, వారిని మాటమాటికి తిప్పడం ఇవన్నీ చూస్తే అది బయట కొనడం మంచిదిగాని ఈ Co-operative Marketing Societies ద్వారా కొంటె, ప్రయోజనం లేదు, అవి సక్రమంగా దొరకడంలేదని ప్రజలందరు అనుకొంటున్నారు అందుకుగాను ఈ Co-operative Marketing Socities ను సక్రమంగా ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి —అధ్యక్షా, గౌరవనీయ సహకారశాఖా మాత్యులు యువకులు, ఉత్సాహవంతులు వీరు న్యాయబుద్ధితో ఈ శాఖలలో జరిగేటటువంటి అన్యాయాలను సర్ది ప్రజోపయోగకరంగా చేస్తారని ఆశిస్తూ కొన్నిటిని మాత్రం వారిదృష్టికి తెస్తున్నాను ఈ రోజు కొత్త చట్టము వచ్చిన తరువాత, ఇదివరకు ఒక గౌరవ సభ్యుడు చెప్పినట్లు పైయి రాళ్లుగా ఉండేటటువంటి ప్రెసిడెంట్లు తొలగిపోయే అవకాశం ఉన్నది కాని కొంత ఆ చట్టములో ఉండేటటువంటి అవకాశాలను అమలుపరచడంలేదు, ఎందుకంటె, కొత్తగా చేరవలసినటువంటి సభ్యులు ఆ చట్టము ప్రకారం డబ్బుచెల్లించి application పెట్టుకొనుట ప్రెసిడెంటు ఒప్పుకోనప్పుడు తప్పనిసరిగా Registrar చేర్చుకొనడానికి అవకాశం ఉన్నది, కానిఅది జరగడంలేదు ఉదహారణకు హిందూపురం తాలూకా, వన్నంపల్లి గ్రామంలో 50 మంది డబ్బు కట్టారు, applications పెట్టుకొన్నారు. Joint Registrar వరకు files తిరుగుతూనే ఉన్నాయి. కాని ఇంతవరకు వాళ్లను చేర్చుకోలేదు, ఆ రకంగా ఆ సొసైటీలలో అన్యాయాలు జరగడానికి అవకాశం

కల్పించారు కాబట్టి దానిని తొలగించాలని కోరుతున్నాను ఈ కోఆపరేషన్‌లో ప్రజలకు రెండు అభిప్రాయాలు ఉన్నాయి-ఈ కోఆపరేటివ్ సంఘాలు కొంపలు ముంచేవని ఒకటి, రెండవది ఈ కోఆపరేటివ్ సంఘాలు ప్రజల పాలిట కామధేనువు అని-ఈ రెండు సక్రమమైనవే. నేను ఒక ఉదాహరణ యిస్తాను—ఉద్యోగస్తులు, non-officials సక్రమంగా పనిచేస్తే తప్పనిసరిగా ఇవి ప్రజల పాలిటి కామధేనువుగా తయారు చేయడానికి అవకాశం ఉన్నది. లేకపోతే ప్రజలను దోపిడి చేసేవిగా తయారవుతాయి. హిందూపురం మార్కెటింగ్ సొసైటీ 1955 లో—ఆ సొసైటీలో అంతవరకు ఉన్న పాలకవర్గం మేమే అయినా, ఉద్యోగస్తులు మూటలులో మూడు కేజీల ప్రకారం తీసివేయడం జరిగింది. ఆ ప్రకారం చెరి వారం వారం కొన్ని నూర్ల రూపాయలు పంపకం చేసుకోనడం జరిగింది. దానితో తృప్తిపడక 300 మూటలు గైరుహాజరు చేసి అమ్ముకొన్నారు. మేము రికార్డ్సు పట్టుకొని ఆ కేసు ప్రభుత్వానికి వశం చేశాం, వాటి ఖరీదు 11 వేల రూపాయల వరకు ఉన్నది. అది సొసైటీకి నష్టం వస్తుందని వారిని బుజ్జగించి ఆ డబ్బు సొమ్ము దిగా కట్టించుకొన్నాము. దానిని పూడ్చడానికి వారుకూడ ఒక ప్లాను చెప్పారు. మేము pilfer చేసి అయితే సరే తప్పనిసరిగా పూడుస్తాము అన్నారు. దానికి మేము అంగీకరించలేదు. వారి జేబి నుంచి కట్టించుకొన్నాం. ఈ తరంగా అన్యాయం జరిగిందని కేసు enquiry చేయమని ఆ statements అని ప్రభుత్వానికిచ్చాం అప్పుడు శ్రీ సభ్యులు వేమారెడ్డిగారు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్నారు. వారుకూడా చెప్పారు, ఇది తప్పకుండా జరుగాలి. అది C. I. D. ఉద్యోగికిచ్చారు అయితే యిక్కడ హైదరాబాదులో జరిగిన తతంగాలవల్ల ఆ ఆఫీసరు లొంగిపోయి, co-operative ఉద్యోగికి వ్యతిరేకం కాకుండా వత్తాసు యిస్తూ మాట్లాడి, మేము యిచ్చే సమాధానాలు, [illegible] అతనికి for గా నిర్ణయం జరిగిపోయింది. ఇదే పద్ధతిలో [illegible] కూడ [illegible] ఉంటుంది. అక్కడ ఎరువులు కాలిపోయినవి మంటపెట్టి, [illegible] ఎరువులు కాలిపోయినవనే సాకుతో అది పూడ్చివేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఉంటోంది కాబట్టి సహకార సంఘాలలో న్యాయం కలుగజేసే విధంగా enquiry చేయించాలని కోరుతున్నాను Marketing Society ల ఎన్నికలు యిప్పుడు ఉన్న పద్ధతి ప్రజలకు అన్యాయం జరిగే విధంగా ఉన్నది. హిందూపూర్ మార్కెటింగ్ సొసైటీ, 54 క్రెడిట్ సొసైటీస్ ఉన్నవి. ఇప్పుడు వచ్చే రిప్రెజెంటేటివ్స్ డెలిగేట్స్ మాత్రం ప 23 అయితే ఎన్నుకోదగినవారు 6 మందో 8 మందితో అయితే మూడు వేల మంది సభ్యులు ఎన్నుకునేది ముగ్గురు కాబట్టి ఆ 12, ఒకటైయితే, 8 గురిని పట్టుకొని ఆ Society ని దోపిడిచేసే అవకాశం ఉంది అటువంటి పద్ధతి మార్చి

చేయాలని చెప్పాను నేను లేదు ఇంతముందు సెషన్సు జరిగినప్పుడు New M L A quarters లో అలజడి బయల్దేరింది State Land Mortgage Bank విషయంలో కేంద్రం కేటాయించిన కొంత డబ్బు మహబూబ్ నగర్ కోసం, ఆయిల్ ఇంజన్సు, మోటార్సు కొనడానికి ఆ percentage విషయములో కొంత గందరగోళం వచ్చింది. 40 ఫర్మ్సు ఉన్నవి, వాటి నుండి కొనండి అని Government instructions ఇచ్చినా ఖాతరు చేయకుండా, public గా 15% యిస్తున్నా 5 % less తో కొనటం జరిగిందని తెలుస్తోంది. ఇదిచాలా అన్యాయం. దీనివలన కొంత మంది స్వలాభాపరులు మాత్రమే లాభం పొందడం అవుతుంది. దానిపైన enquiry చేయించి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ డి వెంకటేశం — అధ్యక్షా, గౌ సభ్యులు పద్దుపైన చాలా మంది సభ్యులు సాధక బాధకాలు చెప్పారు. నేను కొన్ని basic defects గురించి చెప్పుతాను. Primary Co-operative Societes సరిగా పనిచేయడం లేదని చెప్పారు. వాటిలో Parties ఉంటాయి ఆ Parties కు area of operation fix చేయకుండా, separate party వారు Societies పెట్టియుంటే దానికి అవకాశం కలుగజేయవలసినదిగా కోరుతున్నాను. ఏదైన ఒక society లో ఒక సభ్యుడు డబ్బు కట్టకపోతే ఆ Society defaulter, 100 లో ఒకరు కట్టక పోయినంతమాత్రాన defauter అవకుండ, డబ్బు కట్టినవారికి మళ్లీ మంజూరు అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. E O. of Co-operation సమితిలో పనిచేస్తారు ఆ Co-operative sector లోనే supervisors కూడ పనిచేస్తారు E O. కు వీరికి సంబంధాలు ఉండవు వీరు Societies start చేసిన loan applications కు అధికారం లేదు కాబట్టి, వీరిద్దరికి combination సరిగా ఉండేట్లు చూడాలని కోరుతున్నాను

Central Bank చిత్తూరులో Special Officer ఆధ్వర్యములో ఉన్నది. ఆయన తన యిష్టంవచ్చిన వ్యక్తులకు long term loans యిస్తున్నారు; సక్రమంగా పంపిణీ కావడంలేదని మనవిచేస్తున్నాను loans గురించి చెప్పాలంటే రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు ఆ Banks లో అప్పులు కావాలంటే ఆ 20 ఏళ్ల భోగం, తాకట్టు ముఖ్తార్ల తతంగం తెలియటం లేదు. ఈ విధంగా రైతాంగాన్ని పెట్టుతున్న ఇబ్బందులు తెలుపడానికి సాధ్యం కాకుండా ఉన్నది ఈ procedure ను simplify చేయాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను దానికోసం introduction of pass books అవసరం At least the introduction

of pass books for farmers in each taluk in every district please implement it immediately and see that it is taken up properly which may facilitate the ryot to have the amenities. మున్న discussions లో Rural man power pending schemes ను గురించి ప్రభుత్వం Land mortgage Banks కు ఎప్పజెప్పేన్నారు కాని వారు నాకు సంబంధం లేదు, pending works కు యివ్వము, కొత్త వాటికి యిస్తున్నాము అంటున్నారు. కాబట్టి వెంటనే pending works కు Rural man power క్రింద యివ్వవలసిన డబ్బు Central Bank గమనించి co-operative sector క్రింద pay చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను నాకు ఈ అవకాశం యిచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు —అధ్యక్షా, సహకార శాఖా మంత్రిగారు ఈ డిమాండును ప్రవేశపెడుతూ Co-operative సంస్థలద్వారా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజానీకానికి, ఎన్నో విధాల సేవ చేస్తున్నామని, ఈ రీత్యా దేశ సంపద బాగా పెరుగుతుందని రిపోర్టులో వివరించారు. కాని సహకారోద్యమము పూర్తిగా ఉపయోగడటం లేదనిమాత్రం నేను చెప్పుటలేదు కాని, హెచ్చుభాగం దీనివల్ల మధ్యతరగతి పేద తరగతి ప్రజానీకానికి ఏ విధమైన ఉపకారం జరగడం లేదు ఈ Societies ద్వారా పేద తరగతి మధ్యతరగతి ప్రజానీకానికి, వారు చేసుకునే వృత్తులకు వ్యవసాయమో, మరో వృత్తికో అప్పు పుట్టనప్పుడు ఉత్పత్తి కుంటుపడటం, దానివల్ల దేశానికి నష్టం రావడం జరుగుతున్నది దీనికి మూల కారణం సహకారరంగంలో గ్రామాల స్థాయిలోను, పట్టణాల స్థాయిలోను ఉన్న పెత్తందారులను ప్రవేశపెడుతున్నారు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపి ఎలెక్టు అయినవారిని పాలకవర్గంలో పెట్టి నడుపుచున్నందువల్లనే ప్రభుత్వం సహకారోద్యమాన్ని ఎక్కువ ప్రోత్సహించి పనిచేస్తూవున్నా ఆ ఆశయం ఫలించడం లేదు. అందుచేత ఎలెక్టెడ్ బాడీ చేతుల్లోనుంచి Co-oprative sector లోని Banks ను తప్పించి కేవలం Officers చేతుల్లో పెట్టి ఉద్యమాన్ని నడిపించినట్లయితే, ప్రభుత్వ ఆశయం పూర్తిగా నెరవేరుతుందని మనవిచేస్తున్నాను ఏ జిల్లాలో చూచినా, ఏ గ్రామాల్లో చూచినా, Co-operative Bank ల ద్వారా గాని Co-operative Societies ద్వారాగాని నష్టాలకు కష్టాలకు గురి అవని ప్రజలు లేరు. అందువల్ల కట్టుదిట్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి నూతన పంథాలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు ప్రవేశ పెట్టితే, అది మిగతా రాష్ట్రాలవారు కూడ మనను చూచి నేర్చుకొని అమలు పెట్టడానికి, సహకారోద్యమంద్వారా ప్రజానీకానికి ఎక్కువ సహాయం జరిగేలా పునాదులు వేసుకొనడానికి వీలుంటుంది.

Mr. Deputy Speaker —The House is adjourned till 4 p.m.

The House then adjourned till Four of the Clock

The House re-assembled at Four of the Clock

*( Mr Deputy Speaker in the chair )*

## FURTHER DISCUSSION ON THE STATEMENT MADE BY THE MINISTER FOR REVENUE AND CIVIL SUPPLIES ON LAND REVENUE POLICE

శ్రీ జె మల్లారెడ్డి —అధ్యక్షా, గౌ రెవిన్యూమంత్రిగారి పాలసీ స్టేటుమెంట్‌లో ముఖ్యంగా తెలంగాణాలో రాయలసీమలో ఉన్నటువంటి నద్దీనలాలకు కాంక్రీషన్ను ఉంటుందని చెప్పారు నద్దీనలాలు అంటే-ఓపెన్ ఒవుత్ ఇరిగేషన్ ఛానెల్స్. దీనిపైన ప్రభుత్వం పెట్టుబడిలేదు ప్రభుత్వ ఖర్చులు లేవు. రైతులు ప్రతిదినము ఆ కాలవలపైన పని చేయవలసి వస్తుంది సంవత్సరాల తరబడి ప్రతి దినము పోవలసివస్తుంది. దానికిగాను, యీ రైతులకు ఉండే కష్టాలను దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వము 1962 కు పూర్వము కూడ కొన్ని కన్సెషన్ రేట్స్ ఏర్పాటు చేశారు నా దగ్గర మన ప్రభుత్వం ఇచ్చిన జి ఒ. ఉంది, ఆ జి.ఒ నెంబరు—ఎ 5-6809-59 డేటెడ్ 20-?-1959. దానియొక్క వివరాలు నేను యిట్లా మనవిచేస్తున్నాను.

"The Government extended the concession in the levy of water cess and wet assessment under river and spring channels granted by the Madras Government in G. O. No. 1135 dated 29-4-59 from Fasli year 1368 to all districts in Andhra Pradesh It was stated in their order G. O. Ms No. 2389 Revenue dated 29-12-58 ·

The levy of irrigation charges on lands irrigated by rivers and spring channels should be as follows as a result of the extension of this concession—

Wet lands—

A. First Crop from all the wet lands irrigated by the river and spring channels—

The assessment should be charged at 3/4 of the existing rates shown in settlement records and 1/4 of the assessment should be remitted.

(Example: Survey No, 204 with an extent of one acre and an assessment of Rs 12/-as entered in Sethwar and is irrigated by river or spring channel. 3/4 of the existing rate i e Rs 9/- only should be charged and 1/4 i e Rs. 3/- should be remitted.

Wet lands irrigated under river and spring channels in Tabi · Second crop–Aswani/Karthi—No charge should be levied '

దీనిని అర్థం చేసు కుంటే రైతులు చాల కష్టపడి పని చేయవలన వస్తుంది కాబట్టి ఆ కష్టం ప్రతి రోజు చేయాలి. తరువాత కాలవలు ఎంత పొడవుగా ఉంటాయి అంటే—కొన్ని సందర్భాలలో 4 మైళ్ళు, 5 మైళ్ళు. రెండు మైళ్ళకు ఏ కాలవ కూడ తక్కువ ఉండదు. ఒక్కొక్క ఎకరానికి రైతుకు 75 నుండి 120 రూపాయలవరకు ఖర్చు అవుతూ ఉంటాయి అటువంటప్పుడు ఈ concession ఎందుకు తీసివేశారంటే ఒక ఆనకట్ట కట్టినాము 14.50 రూపాయలు charge

చేస్తున్నాము రైతు యిస్తాడు కాని రైతు ఎవరైతే తనే కాలవను తోడుకొని ప్రతిదినం కష్టించి labour నంతా పెట్టి 120 రూపాయలవరకు ప్రతి ఎకరానికి ఖర్చు పెట్టి అతడు పూర్తి పన్ను యివ్వాలి అంటే న్యాయం ఏమిటి అని నేను అడుగుతున్నాను ఒక చెరువు క్రింద పన్ను ఉన్నట్లే వీరికి ఉన్నది. కుంట క్రింద పన్ను ఉన్నట్లే వీరికి వున్నది. ఆనకట్ట క్రింద పన్ను ఉన్నట్లే వారికి ఉన్నది concessional rate యివ్వబడ్డవి అని నేను మనవిచేస్తున్నాను. దీని కొరకు చాలసార్లు చెప్పడం జరిగింది ఇప్పుడు ఉన్న రెవెన్యూ మంత్రి కరీంనగర్‌కు వచ్చినప్పుడు ఎన్నోసార్లు representation తీసుకొని వారితో చెప్పబడ్డది. ముఖ్యమంత్రి గారితో చెప్పబడ్డది ఇదివరకు రెవెన్యూ మినిష్టర్‌గా ఉన్న రామచంద్రరెడ్డిగారితో చెప్పబడ్డది వారు conferences కూడ చేశారు ఇప్పుడు ground పైన పత్తె కాలవ ఉంటె వాళ్ళు కష్టం చేసి యివ్వాలి అన్నారు. ఏ R D O కూడ ఆ పత్తె కాలవ definition లో river channels రావు అని అంటే open mouth irrigation channels కేవలం definition లో యిమడడం లేదు అని concession యివ్వడం జరగడం లేదు దీనివల్ల చాల రైతులు చాల బాధ పడుతున్నారు. బాధ పడడమే కాకుండా ప్రభుత్వం యింత అన్యాయంగా ఈ శాసనం ఒకరికి ఒక తీరుగా మరొకరికి మరొక తీరుగా ఎందుకు చేస్తారో అని వారు ప్రతి దినం అనుకుంటున్నారు. వారి కష్టం యివ్వాళనైనా దూరం అవుతుందని యిప్పుడు మనం శాసనం చేయబోతున్నాము. కాబట్టి మంత్రిగారు విషయాలన్ని సమగ్రంగా ఆలోచించాలి కొన్ని చోట్ల పత్తె కాలవలుగా treat చేసి, అదే assessment తీసుకుంటున్నారు. వాటికి concessional rates ఉండాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎకరానికి ఎంత పన్ను పడుతోంది, అని కొన్ని గ్రామాలనుండి figures తెప్పించాను. Andhra figures కూడ తెప్పించాలని ప్రయత్నం చేసినాము గాని అవి అందలేదు. తెలంగాణ వరకు కొన్ని figures తెప్పించబడ్డవి. కామారెడ్డిలో ఒక సర్వే నంబరు 704 ఉన్నది 1962 శాసనానికి పూర్వం ఎకరానికి 16 రూపాయలు ఉండేది. అది బాగా ఎక్కువ ఉన్నదని ఆ నాడు చేసిన ప్రకారంగా 16 రూపాయలు ఉన్న సర్వేనంబరు 14 రూపాయలు అయింది. ఇప్పుడు మంత్రిగారు చేసిన policy మీద వారు గట్టిగా ఉంటే—రైతుకు ఎంత యిబ్బంది కలుగుతుందో చూడండి. 16 రూపాయలు సర్వేనంబరు యిప్పుడు రు. 18-40 పై అవుతుంది, అంటే వారికి relief దొరికే బదులు రు. 4-40 పైసలు ప్రతి ఎకరానికి. ఎక్కువ అవుతుంది మరొక సర్వేనంబరు ఎకరానికి 17 రూపాయల 12 పైసలు ఉన్నది. అప్పుడు relief యిచ్చే కొరకు 14 రూపాయలు చేశాము. ఇప్పుడు అది 23 రూపాయల 12 పైసలు అవుతున్నది. అంటే ఎకరానికి రు. 9-12 పై. ఎక్కువ అవుతుంది. కరీంనగర్ తాలూకాలో శీలాపురంలో కొన్ని సర్వే నంబర్లు ఉన్నాయి. 42 వ సర్వేనంబరు ఎకరానికి 12 రూపాయిలు ఉంటే అప్పుడు 14 రూపాయలు అయింది. ఇప్పుడు రు. 16-20 పై అవుతున్నది. అంటే మనం 1962 లో ఏ relief అయితే యిచ్చినామో దాని పైన రు. 2-20 పై ఎక్కువ అవుతుంది. అదేవిధంగా శీలాపురంలోనే 112 సర్వేనంబరు 15 రూపాయలు ఉంటే అప్పుడు

అది 14 రూపాయలు అయింది ఇదీ పరిస్థితి. పన్ను వేయ వద్దు అనే వారిలో నేను ఒకడిని కాదు పన్ను వేయాలి. ఆన కట్టలు, reservoirs, electricity వగైరా వగైరా. రైతుల కొరకు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో మనం తీసు కొన్నాము. లేదు అనడం కాదు కాని పన్ను వేసేటప్పుడు రైతు భారం మోస్తాడా లేదా అనేది ఆలోచించాలి ఇప్పటికే కామారెడ్డి సిరిసిల్ల, యింకా ఇతర తాలూకాలలో పన్ను చాల ఎక్కువ ఉన్నది చాల అంటే రైతులు మోయలేనటువంటి పన్ను హాబి తాబి కలిపితే యింకా ఎక్కువ ఉండె అప్పుడు వారికి relief యిచ్చే ఆలోచనలు చేసినాము Relief గా వాళ్ళకు కొంత పన్ను తగ్గింది. భారం కొద్దిగా తగ్గింది అనుకున్నాము కాని మళ్ళీ యివ్వాళ మొదటి పన్ను అట్లా ఉండడమేగాకుండా దాని మీద ఎంతో ఎక్కువ అవుతోంది. ఇది శాసనం చేసినప్పుడు మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి తరం భాగానాలు అని కేవలం Supreme Court యిచ్చిన decision దృష్టిలో పెట్టుకొని వేరే విధంగా శాసనం చేయాలనే స్థితిలో ఉన్నామని 25 పైసలు 50 పైసలు పెంచుతాము అంటే న్యాయం అవుతుందా? దానికి వేరే మార్గం ఆలోచించాలి. 25 కోట్ల రూపాయలు రావాలి గదా. అభివృద్ధి కరమైన పనులు మనముందర ఉన్నాయి కదా, శాసన సభ్యులు ఒప్పుకుంటున్నారు గదా అని యిష్టంవచ్చినటు 25 పైసలు ఏ సర్వేనంబరు కైనా హెచ్చు ఉన్నా తచ్చు ఉన్నా ఆలోచన లేకుండా వేస్తే రైతులు ఏమి అనుకుంటారు అనేది ఒక విషయం, రైతులు అనుకోవడమే కాదు రైతులు చెల్లిస్తారా ఈ భారం, ఎంతగొప్పగా ఉంటుంది ఎంత అన్యాయం చేస్తున్నాము అనే విషయం కూడ మనం ఆలోచించుకోవాలి శాసన సభ్యులు చర్చించిన తరువాత, మంత్రిగారు convince కాక ఎలాగో ఏదో ఒకటి చేసేస్తాము, 25 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం రాబడదాము అనే దృష్టితో శాసనం చేస్తే అది సబబు కాదు మర్యాద కాదు అని మనవిచేస్తున్నాను శాసనాలు చేసేటప్పుడు వెనుకటి conception ఏమి ఉండెనో ఆలోచించాలి తరములు భాగానాలు, classifications వల్ల వచ్చినటువంటి విషయంగదా, experts చెప్పినారు గదా, settlement అధికారులు చెప్పినారు గదా అని అది ఉంటే ఉండవచ్చు. May, June, July, నెలలలో నీరుఅందించేదానికి బదులు ఆగస్టు సెంప్టెంబరు నెలలలో నీళ్ళు అదిస్తె ఎంత బేధం ఉంటుదో పన్నులు వేసేటప్పుడు కూడ అంత బేధం కన్పిస్తున్నది. రైతుకు నీరు అందించేదే యివ్వాళ్ళ మన conception తరం భాగానాలు వేరేతీరుగా ఆలోచన చేయలేనటువంటి పరిస్థితిలో ఉండి శాసనాన్ని ఎట్లా వీలు అవుతే అట్లా చేస్తాము అని కాదు. మంత్రిగారికి కూడ అనుభవం ఉన్నది లేదని కాదు. తాలూకాల నుంచి figures తెప్పించండి. హెచ్చు, తచ్చు న్యాయం, అన్యాయం ఏరీతిగా ఆలోచించవలసి ఉంటుదో యింకా ఆలోచన చేసి చేయాలని మనవి చేస్తూ, నేను చెప్పిన విషయాలన్ని, దృష్టితో పెట్టుకోవాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) —అధ్యక్షా, ఈనాడు భారతదేశంలో భారత రాజ్యాంగాన్ని అనుసరించి State list అని, Central list అని రెండు

రకాలైన taxes వున్నవి రాష్ట్రానికి సంబంధించినంతవరకూ భూమిశిస్తు, sales tax వున్నాయనకోండి ఈనాడు ఆంధ్ర దేశంలో నూటికి 90 మంది వ్యవసాయం చేసుకునేవారువున్నారు. వారిలో దాదాపు 70% మంది అయిదెకరాలలోపలవున్నవారున్నారు అయిదు మొదలు పాతిక ఎకరాలలోపల వున్నవారు 20% వరకూ వున్నారు భూస్వాములనండి, లేక పెద్ద రైతుల నుండి వారు నూటికి అయిదు మందే వున్నారు భూమిశిస్తుగా ఆదాయం 12 కోట్ల నుండి 18 కోట్లవరకూ వస్తున్నది. అయితే యీ సందర్భంలో ఒక విషయం జ్ఞాపకం వుంచుకోవాలి. మనకు స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు అయినది. అప్పటినుంచీ కాంగ్రెసు ప్రభుత్వం మనిషికి కావలసిన తిండి, బట్ట, యిల్లు వీటి కొరకు కృషి చేస్తూనే వున్నది. ఇప్పటికి 40% కంటే ఎక్కువ మేరకు అవసరాలు తీర్చలేని పరిస్థితిలో ప్రభుత్వం వున్నది అంటే ప్రభుత్వానికి డబ్బు కావాలి. అందుకు పన్నులు వేయక తప్పదు. ఆ విధంగా పన్నులు వేయడం ప్రజావసరాలు తీర్చడానికే డిఫెన్స్ కొరకు డబ్బు కావాలి; ప్రజల అవసరాలు తీర్చడానికి డబ్బు కావాలి. తద్వారా అభివృద్ధిసాధించాలి. అందువలన ఈపరిస్థితిని వివరించి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత రాజకీయాల పార్టీలపైన M L A'sవున్నది. ప్రతిపక్షాలవారు ప్రజలకు ఎక్కువగా loans యివ్వాలని ఒక ప్రక్కన చెబుతారు, మరో ప్రక్కన వాటిని collect చేయకూడదు అని వుపన్యాసాలు యిస్తూ వుంటారు కోట్లకొలది రూపాయలు యీవిధంగా అప్పులుగా వుండిపోయి వారిని కట్టవద్దు, వారినుండి వసూలు చేయవద్దు అంటే యింక ప్రభుత్వం ఎట్లా నడవాలి? నా అనుభవంలోకూడా నేను చూశాను. మా father [illegible] పాలిటీలో పని చేశాడు. నాలుగు సంవత్సరాలు వరసగా పన్ను కడతామండి కడతామండీ అంటూ వచ్చారు. ఇంక ఏమి చెయ్యాలి? ఈ రకమైన indiscipline దేశంలో develop చెయ్యకూడదు. రాజకీయ పార్టీ వైతేనేమి, MLA's అయితేనేమి ప్రజలలోకి వెళ్ళి యీ విషయమై వారిని educate చేయ్యాలి. ఇది మంచి ధోరణి కాదు. దీనిపై శాసనసభ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. I may not be a big economist I may not be a big theoritician but it is a commonsense point that unless you pay certain money to the Government how can they run the administration? నేను యిక్కడ ఒక మాట, ప్రజలవద్దకు వెళ్లినప్పుడు ఒక మాట చెప్పను. ప్రజలవద్దకూడా నేను అదే చెప్పాను భూమిశిస్తు కట్టవలసిందే. కట్టకపోతే మన రాష్ట్రం [illegible] ప్రజా సౌకర్యాలేవీ చేయడానికి వీలుండదు. భూమిశిస్తు కట్టి తీరాలని [illegible] చెప్పాను. ప్రతిపక్షాలు భూమిశిస్తు కట్టవద్దనే దురభిప్రాయాన్ని ప్రచారం చేస్తున్నాయి. ఇది కామన్ సెన్స్ పాయింటు. శిస్తు కట్టకపోతే ప్రభుత్వం ఎట్లా నడుస్తుంది. రైతేమి భూమిశిస్తు కట్టడానికి వెనుకాడటంలేదు. [illegible] మంది పేదవారు వున్నారు. వారు కట్టడానికి అవస్థపడుతున్న మాట వాస్తవమే. The purchasing power of the consumer has increased. That you cannot dispute. To some extent it has increased. So, in the present circumstances, the ryots are not fearing to pay taxes to the Government. They want proper benefits, proper development of the society

They need that. ప్రజా సౌకర్యాలు చేయవలసిన బాధ్యత, ఎలా మొత్తాలు దుర్వినియోగం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై, అది ఏ ప్రభుత్వమైనా సరే, వారిపై వుంటుందని మనవిజేస్తున్నాను. దురదృష్టవశాత్తూ దీనిని సుప్రీంకోర్టువారు కొట్టేశారు తప్పేమీలేదందులో. సుప్రీంకోర్టువారు తీర్పు యిచ్చిన తరువాత దీనిపై మనం మాట్లాడడానికి వీలులేదు. మెరిట్స్‌లోకి పోవడానికి అధికారంలేదు. ఈ పరిస్థితిలో నూతన పద్ధతిలో భూమిశిస్తు విధానాన్ని తీసుకువచ్చి తద్వారా సమగ్రంగా ఆదాయాన్ని తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. ఈ సందర్భంలో రెవిన్యూ మంత్రిగారు ప్రతిపక్షాల, ప్రజల, యితర రాజకీయ పార్టీల అందరి point of view ను తెలుసుకుని ఒక లెజిస్లేషన్ తీసుకువస్తే దేశానికి, రైతాంగానికి న్యాయం చేసినవారవుతారని అనుకుంటున్నాను పూజ్యులు ప్రకాశంగారు 54లో మనకు 60%, 70% సన్నకారు రైతాంగం వుంది వీరికి సహాయపడే నిమిత్తం 10 రూపాయల శిస్తు లోపల వున్నవారికి మాఫీ చేయ్యాలనే వుద్దేశంతో ఒక నిర్ణయం తీసుకున్నారు. నేను చెప్పేదేమంటే 10 రూపాయలు అని గాకుండా, రెండెకరాలు మాగాణో, మెట్టో దానిక్రింద వుండేవారికి exemption యిస్తే బాగుంటుంది. ప్రకాశం పంతులుగారు యింకొక సూచనకూడా చేశారు. 'We are getting' inspiration from late Sri Prakasam I request the hon Minister for Revenue to take into consideration this also to pay gradation tax Suppose a man has 50 or 100 acres He must pay more. That is the justification of taxation as far as my knowledge is concerned Every citizen has to contribute some thing towards the State and a man who is capable enough to pay should pay more I feel that any taxation measure in the Central Government or the State Government, should be on this basis. I request the hon. Minister to consider this point of view also.

Thank you very much

శ్రీ పి. జంగారెడ్డి :—అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు అసెంబ్లీలో తమ policy statement యిచ్చారు దీనిపై చర్చలు బాగానే జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును [illegible] గోడలి [illegible] ఆంధ్రలో 50% తెలంగాణాలో 35% అనే నిర్ణయం తీసుకున్నారు, 62లో ఇది రెండింతలు పెంచినట్లుగా వినడం జరిగినది ఒకదగ్గర రెండింతలు, ఒక దగ్గర మూడింతలు, ఒకదగ్గర నాలుగింతలు పెంచిన ఉదాహరణలు మనవద్ద లేకపోలేదు. ఈ బిల్లు వచ్చినప్పుడు వివరంగా చెబుతాను కాని రకాలు డబుల్ చేసినప్పుడే [illegible] చూడడానికి 75 పర్సెంటు కనుపిస్తోంది కాని — [illegible] ప్రకారం చూస్తే క్లియర్ గా లెక్కచూస్తే 68, [illegible] కొన్ని [illegible] ఎక్కువ, తక్కువ [illegible] లేకపోలేదు. [illegible] కొన్ని [illegible] వుండవచ్చు కాని జనరల్ గా ఎక్కువగానే వుంది [illegible] కొంతవరకు మాఫీచేయాలని అట్లు [illegible] కొందరు చెప్పారు.. [illegible]

మాత్రమే 10 రు లు రద్దు చేస్తామని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. ఆ రద్దును ఇంకా కొంచెం పైకి పెట్టితే చాలమందికి లాభదాయంగా వుంటుంది. సంఖ్యా శాస్త్రం ప్రకారం మాస్తే 10 రు లు కళ్ళేవారు 5 పర్సంటు — మాక్జిమం 6 లేక 7 పర్సెంటుకంటె ఎక్కువ వుండరు. 1.25 రు లు 75 పైసలు చెల్లించేవారు దానిని ఒక రకంగాకూడ ఫీల్ చేయరు. కట్టేవారి పరిస్థితి మనము ఆలోచించవలసి వుంటుంది 40—50 రు. 10రూ ల లోపు కట్టేవారిని మేము అప్పుడప్పుడు సత్యాగ్రహంవంటిది చేయడానికి రమ్మని చెప్పినప్పుడు మేము కట్టేది రూపాయి పావలయేకదా, అంటున్నారు. వారు చాల తక్కువ మంది వుంటారు ప్రభుత్వం చట్టం చేయబోయేముందు నైజాం కాలములో చేసిన అసైన్‌మెంటు కాకుండా రీ అసైన్‌మెంటుచేసి, తరములు, భాగాపాలు పరిశీలించి, ఎ, బి, సి క్లాసు భూములలోకూడ చాల తేడా వచ్చింది. కొన్ని భూములు పంటకు పనికిరాకుండా పోయాయి, కొన్ని పైకి వచ్చాయి దీనిని దృష్టియందు వుంచుకొని, సీలింగు యాక్టు ప్రకారం కుటుంబకమతాలకు ఎంత భూమి వుందో దానికి పైనవున్నవారికి రకాలు వేస్తేబాగుంటుంది. అంతకు లోపువున్నవారిని పూర్తిగా రద్దుచేస్తే బాగుంటుందని కోరుతున్నాను. కేవలం మనకు ఆదాయం రావాలనేది కాకుండా చేయాలి. టెనెన్సీ ఆక్టు ప్రకారం భూములు అమ్ముకోవడం, కొనుక్కోవడం — వెనుక భూములు బాగా సంపాదించినవారు రకాలు ఎక్కువైతేనే రాజీనామాలు పెట్టారు. జమీందారులు, కరణాలు ఆ రకాలు కట్టి వుంచుకున్నారు. ఈ పాలసీ స్టేటుమెంటు ప్రకారం యాక్టు వస్తే తిరిగి ఆదేపరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి సీలింగు యాక్టు ప్రకారం కుటుంబకమతాలవరకు వున్నవారందరికీ మాఫీ చేయాలని కోరుతున్నాను. మొత్తంమీద ఆదాయం రావాలంటే, ప్రజానీకానికి 75 పర్సంటు పూర్తిగా లాభదాయకంగా వుండాలంటే యీ సూచన తప్పకుండా ఆలోచించాలని రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. భూములకు నీరిచ్చినప్పుడు వసూలు చేయాలి, యీ విషయంలో మల్లారెడ్డిగారు చెప్పినది వాస్తవం. ఇటు ఎలక్ట్రిక్ మోటార్స్‌కు ఎలక్ట్రిసిటీ బిల్స్ పడతాయి అటు తరికి రకం కట్టాలి. తాత్కాలికంగా బావులు త్రవ్వుకొని, గూడలు వేసుకొని పండించేవాటికికూడ రకం కట్టాలంటే ఏమి న్యాయం? అస్మాన్ తరి — వానఃమీద ఆధారపడి పండించే భూములమీదకూడ — అవి వర్షాలు బాగుంటే పండుతాయి, లేకపోతే విత్తనాలుకూడ ఆలోచించాలని కోరుతున్నాను. వర్రె కాలవల విషయంలో — వాన వచ్చినప్పుడు ఆ రైతులకు గండం అన్నమాట. ఆ కాలవలు యిసుకలోనుంచి, వాగులలోనుంచి తీసుకువెడతారు. అందులో మన్ను కూలి పడుతుంది. అక్కడ భూములున్నవారు ఎకరానికి రెండు మూడు మంది కూలీలను పెట్టి ఆ మన్ను తీసుకుంటే, మళ్లా వర్షం వస్తే — అది దినదిన గండంలా వుంటుంది. వర్షం పడ్డప్పుడు మడులలో నీరు వుంటుందనుకుంటారు కాని నీరు వుండకుండాపోయే పరిస్థితికూడ వుంది. ప్రభుత్వం సాగుచేసుకోడానికి నీరిచ్చే భూములపై రకం పెంచడానికి అవకాశం వుంటుంది కాని, రైతులు కేవలం బావుల ఆధారంమీద, వర్రెకాలవల ఆధారంగాను సాగుచేసుకుంటుంటే వాటిమీద తరి రేట్లు వేయడం ఎంతవరకు సమంజసం అనేది ఆలోచించాలి,

ఒక్కొక్క వూరిలో వానవచ్చినప్పుడల్లా నాట్లు వేసే సీజనుకూడ విడిచిపెట్టి 100-200 మంది అక్కడ మెట్లు కట్టుకునే పరిస్థితి వుంది. ఇలాంటి భూముల విషయం ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించాలి రెవిన్యూ మంత్రిగారు యీ సారి పల్లెటూరినుంచి—సిద్దిపేటనుంచి ఎన్నికైనారు. ఈ అక్టు తేబోయే ముందు వారి కాన్‌స్టిట్యూయన్సీ ఒకసారి చూసినట్లయితే రైతుల పరిస్థితి ఎట్లా వుందో, వానలు పడ్డ తెల్లవారి రైతులు ఎంత బాధలు పడతారో తెలుస్తుంది. ఈ చట్టమును 62 నుంచీకాక, ఇప్పటినుంచే అమలులోకి తేవడానికి ప్రయత్నం చేయాలి కుటుంబకమతాలనుబట్టి పన్నులు రద్దు చేయాలని, తరములు, భాగానాలు మళ్లా చేయించాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను

శ్రీ కె అచ్యుతరెడ్డి (కొడంగల్) —అధ్యక్షా, మంత్రిగారు పాలసీ స్టేటుమెంటు యిచ్చారు. లాండుపైన శిస్తు వేయాలా, లేదా అనే విషయంలో మాకు తగాదా లేదు, శిస్తు తప్పక వేయవలసిందే. అయితే 62వ సంవత్సరపు అడిషినల్ అసెస్మెంటు యాక్టు సుప్రీం కోర్టు కొట్టేసిన తరువాత వచ్చిన డిఫికల్ట్ పొజిషనును ఓవర్‌కం చేయడానికి యీ మెజర్ - లాండ్ రెవిన్యూ అక్టు తీసుకు రావలసివచ్చింది ప్రభుత్వం దృష్టిలో రెండు విషయాలు మాత్రం వున్నాయి ఒకటి, 62 అక్టు ప్రకారం వసూలుచేసిన దాదాపు 25 కోట్ల రూపాయలు సుప్రీం కోర్టు డెసిషను ప్రకారం వాపస్ యివ్వవలసి వున్నదానిని ఏ విధంగా ఎవాయిడ్ చేయాలని, లేదా దానిని ఏ విధంగా కప్పిపుచ్చాలని రెండు, సుప్రీం కోర్టులో జరిగిన తీర్పుపై - యీ కొత్త లెజిస్లేషను ఎట్లా చేయాలనేది పాలసీ స్టేటుమెంటులో The proposed legislation should be as far as possible very simple and equitable, అన్నారు అంతే, యీ రెండు శబ్దాలే అన్నారు. ఇంతకుముందు అనంతరామన్ కమిటీ ఒకటి వేశారు వారు సిఫార్సు చేసినది క్లుప్తంగా చదివి వినిపిస్తాను

1 Land Revenue should be fixed as a percentage of the net produce;

2. The productivity of the soil and the capacity of the source based on the duration of the supply and the ability of the ryots to bear the charge are the chief factors which should be considered in determining the water charges

3. In future the assessment of the irrigated land should consist of dry assessment depending upon the quality of the soil and the charges for irrigation based on the quantum of services rendered by the Government Even though the income from the irrigated level is several times that of the dry land, still for the services done, it is suggested that the levy on a uniform rate . ''

ఈ తీరుగా వారు సిఫార్సులు చేశారు ఈ సిఫార్సులను ఏదైనా దృష్టిలో పెట్టుకుని scientific method లో rationalise చేసారా అంటే అందులో ఏమీ లేదు. మేము పది రోజులనుంచి statistics చూస్తున్నాము కాని అదేమీ పనికి వచ్చేటట్లు లేదు. మైసూరుకు సంబంధించిన ఒక కేసులో surcharge leoy చేసిన

దానిని సుప్రీంకోర్టు allow చేసారు కాబట్టి ఈ తీరుగా మనం కూడా వెడితే బహుశః సుప్రీం కోర్టులోను హైకోర్టులోను challenge కాకపోవచ్చును, దానిని push through చేయవచ్చును అని నిపుణులు సలహా ఇచ్చినందున ఈ తీరుగా పెట్టారు సుప్రీం కోర్టువారు ఏమి చెప్పారు—This is as temporary measure. పర్మనెంటుగా scientific rational basis మీద చేయదలచుకున్నారు కనుక interfere అయేది లేదు అన్నారు, ఈ provisions permanent అయేట్లు ఉన్నవి. Tax burden equitable గా ఉండాలనేది ఒకటి, దానికి ఆస్కారం లేదని ఖచ్చితంగా చెబుతాను మనవద్ద ఇదివరకు వేయబడిన tax history traceout చేస్తే different stages లో different పద్ధతులు వాడి different వేసారని తెలుస్తుంది Pitch of the assessment లో dispartity, difference ఉందనే విషయం policy statement లోనే ఉంది, Disparity తీసివేయడానికి 35-50 % వేస్తామని అన్నారు. అట్లా వేయడానికి ఏదైనా scientific investigation జరిగిందా, sample suervey జరిగిందా, ఏదైనా basis ఉన్నదా అంటే ఏమీ లేదు. This is imaginary, గుండుగుత్తగా లెక్క వేసుకున్నారు 1962 తరువాత తెలంగాణానుంచి ఏమి ఆదాయం వచ్చింది, 1962 కు పూర్వం ఏమి ఉన్నది? ఏమి వర్సంటేజి add చేస్తే ఈ figure వస్తుంది, ఆంధ్రనుంచి ఎంత వస్తుంది, ఏ fignre add చేస్తే ఇంతవస్తుంది— ఈ విధంగా వేసుకుని arbitary గా ratio suggest చేసారు, నా అనుమానం ఏమిటంటే— ఇదికూడా discriminatory, arbitrary attitude గా test of law కు నిలుస్తుందా అనే విషయం అట్లా ఉండనివ్వండి, స్పష్టంగా ఏమి చెప్పారంటే-- 1962 నుంచి ఏమి ఇచ్చారో దానిని మరల refund చేసే పరిస్థితిలో లేము కనుక refund చేయకుండా తప్పించడానికి దాని retrospective effect ఇవ్వాలని అన్నారు, అట్లా ఇనే legal గా నిలుస్తుందా లేదా అనేది, challenge అవుతుందా లేదా అనేది— అది కూడా విడిచి పెట్టండి, legal గా మాత్రం retrospective effect ఇవ్వడానికి వీలులేదు తెలంగాణా యాక్టు ప్రకారం ఇది tax కాదు, rent. ఒక సంవత్సరానికి ఒక భూమిని ఉపయోగించుకొందుకు rent fix అయి చెల్లించిన తరువాత land revenue arrears, పాత rents ఇవ్వాలని లేదు, ఇంట్లో అద్దెకు తీసుకుంటే ఏ రీతిగా అవుతుందో అదే రీతిగా గడువు గడచిన తరువాత వేయడానికి లేదు సుప్రీం కోర్టువారు ఎవరికైనా rate పెంచినపుడు శిస్తు పెంచినపుడు నోటీసు ఇవ్వాలని అన్నారు. నోటీసు ఇచ్చిన తరువాత పెంచడానికి నోటీసు వర్తిస్తుంది కాని వెనుకనుంచి పెంచడానికి నోటీసు వర్తించదు. challenge అయితే retrospective effect నిలిచేటట్లు లేదు అవన్నీ ప్రభుత్వం చూచుకుంటారు అనుకున్నా regions లో disparity ఉంది కాబట్టి ఇదివరకు జరిగిన procedure ను దృష్టిలో పెట్టుకుని 35–50 % పెంచితే తెలంగాణాలో కాని- ex-jagir areas లో కాని ఆంధ్రలో కాని మరొక చోటకాని చాలా ఖేదాకరంగా పన్నులు పెరుగుతాయి, ఇందుకు కావలిసినన్ని samples ఇచ్చి రుజువు చేయగలను రు. 22 లు శిస్తుగల భూములున్నాయి, తెలంగాణాలో 11 లక్షల ఎకరాల భూమి 5000 ఎకరాలు లోపుగా సాగుచేసే చెరువులు, కుంటల క్రింద

ఉంది, ఆ 11 లక్షల ఎకరాలకు 1962 యాక్టువల్ల చాలా relief దొరికింది. రు. 14 లు వరకే maximum ఉంచారు. ఇటు రు. 22 లు నుంచి రు. 30 లు అవుతుంది, రు. 30లు పైన నాలుగు అణాల ప్రకారం రు. 5 లు ఎక్కువ అవుతుంది, 1962 తరువాతరు. 14 లు చెల్లించిన వాడు ఈ రోజు రు 30 లు చెల్లించవలసి వస్తుంది, 11 లక్షల ఎకరాలలో రైతులకు ఈ అదనపుశిస్తు భారం పడుతుంది. సెటిల్మెంటు రూల్సు ప్రకారం productivity, fertility చూచి పండే పంటలో భాగంగా శిస్తును తీసుకోవలసి ఉన్నది ఈ సందర్భంలో జరిగిన హెచ్చింపును comparison చేస్తే డెల్టా ఏరియాలోను రు 14 లే; మూడు నెలలు నీరులేని ఆయకట్టుక్రింద రు 30 లకు పెరుగుతుంది అంటే ఎంత భారం అవుతోందో చూడాలి. రాయలసీమలో రెండు అణాల భూమిగా ఏదైతే ఉన్నదో అదే ఇక్కడ జాగీరు area లో classified భూమిగా ఒక రూపాయిపైన ఉన్నది అక్కడ రు. 1 75 లు అవుతుంది అక్కడ 12 పైసలు 21 పైసలు అవుతుంది 21 పైసలకు రు 1 75 లకు ఎంతో తేడా ఉన్నది ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి ఈ financial stringancy ని difficult position ను overcome కావడానికి తాత్కాలికంగా ఏమిచేసినా శాశ్వతంగా ఉండడానికి మాత్రం complete గా survey and settlement చేయించినపుడే వీలు అవుతుంది. దీనికి కోట్లు రూపాయలు అవుతుందని పది సంవత్సరాలు పడుతుందని అంటున్నారు మేము నిపుణులతో మాట్లాడితే ఒక సంవత్సరంలో కొన్ని లక్షలతో అవుతోంది అంటున్నారు. సరియైన పద్ధతులలో దీనిని ఆలోచన జరిపి economic survey జరిపించి సాధ్యమైనంత త్వరలో systematic గా rationalise చేసి పద్ధతిలోనికి తెస్తేనే రైతాంగానికి దేశానికి శ్రేయస్కరంగా ఉంటుంది లేకపోతే ఈ బిల్లుతో heart burning అవుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ సి వి కె రావు:— అధ్యక్షా, తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను మన మంత్రిగారుకూడా land revenue policy statement పై కుణ్ణంగా సభ్యులయొక్క అభిప్రాయాన్ని తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తున్నందుకు కూడా నేను సంతోషిస్తున్నాను దురదృష్టవశాత్తు చెప్పేది ఒకటి, ఉద్దేశం మరొకటి. ఇది land revenue policy మీద statement ఎట్లా అవుతుందని అంటున్నాను ఎవరైనా suggest చేశారా, లేక మన మంత్రిగారికే తట్టిందా ? ఈ స్టేటుమెంటు లోపల చదువుకొన్నారా ? This is a policy flowing out of the judgement of the Supreme Court Now, why try to mislead this House Whatever position one may hold, one should remember that he cannot mislead this House and thereby mislead hundreds and thousands of the tax payers మన ఆంధ్రదేశంలో ముఖ్యంగా రైతాంగంపైన మనం ఆధారపడ్డాము రైతాంగంలో బహుళ జనం 5 యెకరాలలోపు ఉన్నటువంటివారు నూటికి 75 మంది. నూటికి 75 మంది మీద పన్ను వేయడానికి నిర్ణయిస్తున్నాము వాస్తవము. ఆ ఉద్దేశ్యం మీకు ఉంది? అసలు ప్రారంభించినటువంటిది అంతాకూడా సుప్రీంకోర్టు యిచ్చి

నటువంటి డెసిషను, తీర్మానాన్ని తప్పుకొని యే పద్ధతులలో ప్రజానీకంపైన రైతాంగంపైన అదనపు పన్ను వేయాలని వచ్చారు అదా పద్ధతి? అంటే యివ్వాళ పన్నులు వద్దు అని యెవరూ అనరు. మా గవర్నమెంటేకాదు, కాంగ్రేసేతర ప్రభుత్వాలు కూడా పన్నులు వేస్తున్నారన్నారు నిజమే. పన్నులు వేయవద్దని యెవరన్నారు. డబ్బులేకుండా వోట్లతో పరిపాలన చేయడానికి పూనుకోలేము. డబ్బుతో పరిపాలన చేయడానికి పూనుకుంటున్నాము. వాస్తవమైన పరిపాలనకు కోట్లకొలది రూపాయలు కావాలి. ప్రజలుకూడా యివ్వమని అనరు వారి యోగక్షేమాల గురించి పన్నులు వేస్తున్నారు అటువంటి పరిస్థితులలో ఆ ప్రజలపైన అక్రమంగా, అన్యాయంగా భారం వేయడమే కాకుండా తప్పుడు విధానంలో వేయడం అది ధర్మంకాదని నిర్వచిస్తున్నాను. అధ్యక్ష మహాశయా ఈ సందర్భంలో నిజంగా సుప్రీంకోర్టు చేసినటువంటి నిర్ణయాన్ని రద్దుచేయడానికి యే విధముగా మార్గం ఉంది అని ఆలోచించారు. మొన్న మొన్ననే యెన్నిక అయినారు ఈ మంత్రి వర్గం యిటీవలనే యేర్పడినది కనీసం కొంతకాలం రైతాంగం వద్దకు పోయి పరిస్థితులను చూసుకుని చేయవలసినదిగాని పన్నుల విధానం శక్రటేరియటు నుంచి వస్తున్నది శక్రటేరియటులో ఉన్నవారికి సామాన్య రైతాంగం జీవితపరిస్థితులు తెలుసునా అని సవాలు చేస్తున్నాను తెలియదు తెలియకుండా 50 % 35 % అన్నారు నేను రైతును కాకపోవచ్చును కాని ఒకటి సుస్పష్టమైన విషయం. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొనడానికి వారికోసం చెమటోడ్చి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను శక్రటేరియటునుంచి ఒకేసారి యీ విధముగాడబ్బు రైతులదగ్గరనుంచి పన్నులరూపంగా విధించే ప్రయత్నం చేస్తున్నారు దానికిచాలా బాధపడుతున్నాను యెంతోబాధతోనేను యీ విషయాన్ని నొక్కిచెబుతున్నాను. అసలు సుప్రీంకోర్టు యిచ్చినటువంటి డెసిషనును శక్రటేరియటు పండితులు అర్థం చేసుకున్నారాఅని అడుగుతున్నాను. అర్థం చేసుకొనేటట్లయితే యీ విధముగా పన్నులు విధించడానికి పూనుకోరని అంటున్నాను. రైతుల కష్టసుఖాలు యేమీ తెలియని శక్రటేరియటుకు దాసులు కావడానికి ప్రజలు యీ ప్రభుత్వాన్ని యెన్నుకోలేదని హెచ్చరిస్తున్నాను మీ యొక్క ఆదేశం కోరుతూ యీ సందర్భంలో సుప్రీం కోర్టు యేమీ నిర్ణయం చేసినదో ఒకసారి చదువుతాను.

"Both in Andhra as inwell as Telangana areas, under the ryotwari system, the land revenue which was the share of the produce of the land commuted in money value varied according to classification of soil based upon its productivit Remember, it is based upon its productivity "and that the quality and the grade of the soil divided in tarams, etc, etc And so it is based on the productivity Productivity gives the commodity and the commodity gives the livalihood and then the profit On that basis you should go Are you observing that principle? Over and above that thing, you further should have read this thing, Mr. Deputy Speaker, Sir, and it is also said that the 'said basis on which we have levied is unreasonable and has no relation either to the duration of water supply or quality or productivity

of the soil and that an arbitrary method has been introduced displacing, etc etc , Therefore, you have not taken into account the productivity of the soil, you have not taken into account the services that the State is rendering, and therefore that that particular piece of legislation has been struck down Do you remember on what principle the Supreme Court has struck it down? Whan the Supreme Court has struck it down on this salient feature, on this fundamental principle, what moral right have you got? I ask our Government, now to come round Government now proposes keeping in view the above guiding lines, to bring in a legislation a early as possible. What guiding line are you following? What is the guiding line that the Government is following? The guiding line is a guiding line of vested interests, the guiding line is a guiding line of isolation from the ryots That is the guiding line you are following When you bring in a piece of legislation of this type, with all conscience, with all devotion to the people who have returned us to this House, do you permit us to let you go scot-free? Therefore I request in all humility our hon Minister After all he is new. I think he is new to the port-folio Any way he strikes to me as a smiling Minister and that is the tradition hon Sri Brahmananda Reddy, our Chief Minister has built up Well, you smile very well and I appreciate that But, should you not exercise your experience, should you not owe a duty, a responsibility to the ryot, who in fact supplies us food who in fact does services to us, who in fact garlands us, who in fact is groaning under hardships of economic poverty And therefore, what is it that happens? You smile Your 'johukum', your Secretariat do not know 'A', 'B'. 'C' of land revenue system That is the very reason you have percentage basis Shot them out and have proper men. What does Mr M. T Raju and other people know? Hundreds and hundreds of acres of land those gentlemen have got They do not know it I myself do not know..

Sri V. B Raju —Mr Deputy Speaker, Sir Let him attack me and not those people who are not here I can bear any amount of attack

Sri C V K Rao —You defend the hon. gentlemen your men Well you have grater machinery I cannot permit you to waste public money on worthless machinery, the machinery that knows nothing about the living conditions of our ryots 70%of them garland you, they worship you, and they how down to you because of the men in power, and is this the reward that you are going to give them? But I thank you Rs 10 you have given as exemption Go ahead, do not stop at this point. Go ahead Now in this case, you take into account, what is the economic position in our country It is only 5% They can afford. They will pay you Wonderfully, they pay you Now you evolve a system on the basis of productivity, on the basis of service you rendered, on the basis of the use of the administrative system, to such class of people. You do it I am encouraging in one sense. Perhaps, I do not know ఇప్పుడు వారికి ప్రకాశం పంతులుగారు. జ్ఞాపకం వస్తున్నారని నేను సంతోషిస్తున్నాను. చాలా సంవత్సరాలయినది వారు చచ్చిపోయి చాలా సంవత్సరాలయినది వారు పదవి పోగొట్టుకొని ఇప్పుడు జ్ఞాపకం వస్తున్నారు.

వారు పదిరూపాయల శిస్తు మాఫీ విషయం ప్రకటించడంగురించి యింతకుముందు యెందుకు జ్ఞాపకం రాలేదు. మమ్ములను కొంచెం మైమరిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ప్రకాశంగారిని పంపించినవారు మీరే కదా?

శ్రీ సి వి కె రావు — మేము యెవరిని పంపించలేము. మిమ్ములను కూడా పంపించము, జీవిస్తాము మాకు కావలసినది యేమిటి? మాకు కావలసినది ప్రజలు సుఖముగా ఉండాలి. అల్టిమేటు యెరాలిసెసులో ప్రకాశం గారిని మేము పంపించలేదు. అయితే ప్రకాశం పంతులుగారిని పంపించినవారు మీ గురువుగారు సంజీవరెడ్డిగారు మీరు ఆయనను పంపించారు. మిమ్ములను మేము పంపించడంలేదు. మాకు ఆ ఉద్దేశ్యంలేదు. ఉన్న ఉద్దేశ్యం యేమిటంటే ప్రజలను యేడిపించవద్దు అని చెప్పడానికి తెలిసినటువంటి భాషలో కఠినంగా చెబుతూంటాము. బెర్నార్డు షా అన్నట్లు ఘప్పిపన్ను తీయాలంటే లాఫింగు గ్యాసు యివ్వకుండా తీయను అన్న పద్ధతిలో ఉంది. పాతపద్ధతిలో ఉండేవి కొన్ని పోవాలి.

మంత్రిగారు తమ చిరునవ్వును సార్థకము చేయాలని ప్రార్థిస్తున్నాను సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం పోయిన 25 కోట్లు సంపాదించాలనే గారడీ వ్యవహారమన్న మాట The cat is out of the bag. పన్ను వేయవద్దు అనను శాని కల్గిన వారిపైన వేయాలని చెబుతూ విరమిస్తున్నాను.

డాక్టర్ టి వి యస్ చలపతి రావు (విజయవాడ–ఈస్ట్) — అధ్యక్షా. 4వ జనరల్ ఎన్నికలలో మిగతా రాష్ట్రాలన్నింటిలో కాంగ్రెసు పార్టీ పరిస్థితి తారుమారు అయినా అదృష్టవశాత్తు బ్రహ్మానందరెడ్డి గారి నాయకత్వము క్రింద మన రాష్ట్రములో తారుమారు కాకుండా మంచి మెజారిటీతో రావడం జరిగింది. 25 కోట్లు రూపాయలు రైతులకు బాకీ, 36 కోట్లు రిజర్వు బ్యాంకుకు overdaft తీర్చడము. సకాలములో కృష్ణా నదిలోకి నీరు రాక పోవడము ఈ మూడు రకాలైన చిక్కులు వచ్చినవి. రెవిన్యూ మినిష్టరుగా బసవరాజు గారిని నియమించి తరువాత వారు ఎంతో undivided attention దానిపైన కేంద్రీకరించి ఏదో policy statement తీసుకొని వచ్చారు దానికి వారిని అభినందిస్తున్నాను. సుప్రీమ్ కోర్టు తీర్పువల్ల ఆర్థికముగా ఒక అపూర్వమైన చిక్కులలో ఇరుక్కొని వున్నారు. మనము ఇప్పుడు చేసే శాసనము వల్ల మరల ఆలా చిక్కులలో పడకుండా వుండే జాగ్రత్తలు తీసుకోవడము అవసరమని అభిప్రాయ పడుతున్నాను. అటు,ఇటు సమంజసమైన దృష్టితో చూసే వారు అందరు భూమిపైన పన్ను వేయవచ్చునంటున్నారు. దాన్ని గురించి వివాదము ఎక్కువగా లేదు అసలు లేదని చెప్పను. అయితే ఈ పన్ను ఏరకముగా రావాలనేది చూసినపుడు నెహ్రూ గారు వుండగా జాన్ మత్తయ్ అధ్యక్షతన ఒక Taxation enquiry Committee ని వేశారు. భారత దేశము మొత్తము పర్యటించి సిఫారసులు చేశారు. మన రాష్ట్రములో కళా వెంకటరావు గారు రెవిన్యూమంత్రిగా వుండగా

అనంత రామన్ కమిటీని వేశారు వారి terms of reference లో land revenue రూపాన్ని రూపొందించాలని వుంది విశ్వనాధం గారు 1962 లో ఇదే House లో చెప్పినట్లుగా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంత వరకు Board Standing orders ఆధారము చేసుకొని land revenue ని వసూలు చేయడము జరుగుతున్నది శాసన బద్ధమయినది ఏదీ లేదని తెలుస్తున్నది అలాంటి పరిస్థితులలో మరల హైకోర్టు గాని సుప్రీమ్ కోర్టు గాని, ప్రతి పక్షము వారి వలలో చిక్కుకొనని బిల్లును రూపొంది స్తే ఈ చిక్కులలో నుంచి బయట పడడానికి దారి చూపిన వారు అవుతారవి అభిప్రాయ పడుతున్నాను దానికి ఏది మార్గము ? Retrospective effect తో చేయడము legal గా చెల్లుతుందా లేదా అనే దానిలో ఏకాభి ప్రాయం లేదు. కొందరు చెల్లుతుందటున్నారు. కొందరు చెల్లదు అంటున్నారు. వివాదగ్రస్తమైన దానిలో మనము risk తీసుకొని వెళ్ళడము మనకు అంత safe అవుతా కాదా అనేది పరిశీలించాలని కోరుతున్నాను lacuna కన్పిస్తున్నది. తెలంగాణాలో land revenue కి శాసనము pass చేసినట్లు వారు ఏదో చెబు తున్నారు ఆంధ్రలో అటువంటిది వున్నట్లు లేదు వాటన్నింటికి సమగ్రమైన శాసనము తీసుకొని రావడానికి వ్యవధి లేదు. ఉన్న కొలది కాలములో రైతులకు బకాయి ఏదివున్నా 25 కోట్లు ఏదో విధంగా సర్దుబాటు కావలసిన అవసరమువుంది. దానికి ఎక్కువ కాలము తీసుకోకుండా నాకు తోచిన మార్గము మనవి చేస్తాను. అమెరికా వుంది ఇంగ్లండువుంది మన land revenue system ఇంగ్లడు నమూనాగా వుంది. బ్రిటిష్ వారు పరిపాలన చేస్తున్నప్పుడు వారన్ నాపీసు జమీందారీ పర్మనెంటు సెటిల్ మెంటు తెచ్చారు. సర్ థామస్ మన్రో, కర్నల్ రీడ్ గారు రైత్వారీ సిస్టమును తెచ్చారు. శాసనము చేయకుండా B S O మీదనే వసూలు చేసుకొంటూ పోయారు U. S A లో land revenue ఏ రీతిన వుంది. అని చూసినప్పుడు Capital value of the land పైన Tax వసూలు చేస్తున్నట్లు వుంది ప్రభుత్వము వారిచ్చిన పాలసీ స్టేటుమెంటు మీద బిల్లును ఈ సమావేశములోనే తీసుకొని రావాలని అభిప్రాయ పడే దానికంటె Capital value of the land in the entire state తీసుకొని ఆ Capital value మీద ఎంత per centage tax వేస్తె రైతులకు బకాయి పడినది adjust చేసుకోవ డానికి అవకాశం వుంటుందో సెక్రటేరియట్ వారు స్థూలముగా పరిశీలించి నవంబరు సెషనులో pass చేస్తే ప్రెసిడెంటు, గవర్నరు consent రావడము ఆలస్యమవుతుంది. జనవరిలో కిస్తీ వసూలు చేయడానికి వీలువుండదను కొంటే ఈ సెషనుకు, నవంబరు సెషనుకు మధ్య కాలములో ఇంకొక మీటింగును summon చేసి capital value of the land పైన అమెరికాలో వేస్తున్నట్లు, అనంతరామన్ కమిటీ రిపోర్టులో చెప్పినట్లు చేయడము మంచిది అనుకొంటున్నాను

శ్రీ ఎ మాధవ రావు :— అధ్యక్షా, మునిసిపాలిటీస్ ఆక్టులో owner occupied houses పైన capital value ని బట్టి tax వేస్తే దానిని మార్చ డానికి ప్రభుత్వము ఒప్పుకొన్నది. capital value పైన ఎంత పర్సంటేజి వేయాలి అనేది ఎట్లా తీర్మానము చేస్తారు. ఎలా వీలు అవుతుంది చెబితే బాగుంటుంది,

డాక్టర్ టి వి యస్. చలపతిరావు :—మాధవ రావు గారు చాల అనుభవశాలులైన న్యాయవాదులు అని విన్నాను. పురపాలక సంఘపరిపాలనలో వారికి అనుభవము వున్నదో లేదో తెలియదు. ఇంటి capital value నిర్ణయానికి, పండే land value నిర్ణయానికి ఎక్కడా పోలికలేదు. ఎందుకల్లనంటే ఒక మేడ కడితే దానికి ఎంత capital అయినదో ఒక ఇంజనీరు వచ్చి estimate చేయాలి. భూమికి అలా కాదు produce value ని బట్టి land value వుంటుంది. అందరికి తెలిసినదే. క్వింటాలు ధాన్యము రు 50/- అమ్ముతున్నప్పుడు మా జిల్లాలో ఎకరము 6 వేలు, 7 వేలు ధర వున్నది. అన్ని జిల్లాలలో అది లేదు ఏ జిల్లాలో ఏ రేటు వున్నప్పటికి ఇవాళ మన ఎదుట వున్న సమస్య 25 కోట్లు బకాయి ప్రతిపక్షను వారు ఒప్పుకొన్నా ఒప్పుకోక పోయినా దానిని అధిగమించాలి. దానిని అధిగమించిన తరువాత ఇంకొక పని గురించి ఆలోచించ డానికి వీలవుతుంది దానిని అధిగ మించడానికి 50% of the wet in Andhra, 35% of the wet in Telangana అనే రీతిలో బిల్లు తీసుకువచ్చి retrospective effect, 1962 నుంచి & I am not a lawyer Mr Madhavarao I am a Doctor. A Doctor cannot choose to practise law మరల ప్రతి పక్షాలవారు హైకోర్టుకు వెడితే, అక్కడ వివాదగ్రస్తమయి. జుడీషియరీ అటు lean అవుతారో, ఇటు lean అవుతారో తెలియదు Advanced country అయిన U. S A నుంచి మనకు తిండి గింజలు వస్తున్నవి అక్కడ capital value of the land పైన tax వసూలు చేస్తున్నట్లు రిపోర్టులన్నీ చెబుతున్నవి. ఇదివరకే ఆ రిపోర్టులను పరిశీలించి వుంటారు అలా చేసి, retropective effect అనేది లేకుండా 25 కోట్లు బకాయి ఒక ఫసలీ ఇయర్‌లోనే wipe out అయ్యేదానికి ఎంత పర్సంటేజి అవుతుందో work out చేసుకొని, మిగతా సంవత్సరాల నుంచి రైతులకు relief ఇవ్వవచ్చు అట్లా కనుక చేస్తే బాగుంటుందని అభిప్రాయపడి తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కాదు. మేము లీగల్ పండితుల అభిప్రాయము తీసుకొన్నాము. దీనికి ఏమీ ప్రమాదము లేదని వారి అభిప్రాయమయితే ముందుకు వెళ్లవచ్చును. The father of the new born State అని జయప్రకాశ్ నారాయణగారు ప్రకాశం గారిని వర్ణించారు. ప్రకాశంగారిని ఇప్పుడు స్మరించినందులకు నా అభినందనలు. కేవలం స్మరణాలతో చాలదు, మంత్రాలకు చింతకాయలు రాలవు. వారు అప్పుడు 1954 లో కొండా రెడ్డి బురుజు నుంచి చెప్పారు మెట్ట, మాగాణి అని చెప్పలేదు అన్నింటికి రూ. 10 లలోపు శిస్తును మాఫ్ చేస్తున్నాము అన్నారు. మెట్ట, మాగాణి అని లేకుండా రూ 10 లు లోపు శిస్తు మాఫ్ చేస్తేనే ప్రకాశం గారికి నిజమైన స్మారక చిహ్నాన్ని నెలకొల్పిన వారము అవుతాము 1962 తరువాత పెంచిన శిస్తులో మెట్ట భాగము అని మినహాయిస్తే సగము మాత్రమే స్మరణ చేసిన వారమవుతాము అలాంటిది వాంఛనీయం కాదు. అందువల్ల మెట్ట, మాగాణి అనే భేదం లేకుండా రూ 10 ల లోపు శిస్తును మాఫీ చేయాలి. U. S. A. లో వున్న మాదిరి capital value of the land పైన ఎంత పెర్సంటేజి వేస్తే ఒక్క ఫసలీ ఇయర్‌లోనే రైతులకు బకాయి పడి వున్న 25 కోట్లకు పరిష్కారం దొ

పరిశీలించి అలాచేస్తే బాగుంటుంది అని అభిప్రాయపడుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెల్పుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ టి నాగిరెడ్డి — అధ్యక్షా, ఈ స్టేటుమెంటు చాలా తొందరపాటుతో, సమగ్రమైన పరిశీలన చేయకుండా ఇచ్చిన స్టేటుమెంటుగా నేను భావిస్తున్నాను. ఎందుచేతనంటే ప్రభుత్వానికి వచ్చినటువంటి కొన్ని ఇబ్బందుల దృష్ట్యా అవసరమైనంత కాలాన్ని జాగ్రత్తగా వినియోగించకుండా, ముందువెనుకలు జాగ్రత్తగా చూడక, వచ్చిన అనుభవాలను జాగ్రత్తగా తూకం వేసి ఆలోచించటానికి సమయం జాగ్రత్తగా వినియోగించుకోలేక, తొందరగా మంచో చెడో చేసేస్తే అదే మంచిదనే అభిప్రాయంతో ఈ స్టేటుమెంటు ఇచ్చారని నేను అభిప్రాయపడుతున్నాను. స్టేటుమెంటు ఇవ్వటానికి కారణాలలో ఆలోచించి చేస్తున్నామని వారు చెప్పలేదు తొందరపడి చేస్తున్నామని వారేచెప్పుకొన్నారు: సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చింది. 25 కోట్లు రైతులకు ఎట్లా సర్దుబాటు చేయాలో దిక్కు తోచకుండావుందని. దిక్కు తోచనప్పుడే ఎవరైనా తప్పులు చేసేది ఎప్పుడైతే దిక్కుతోచదో అప్పుడే పదిమంది అభిప్రాయాలు తెలుసుకొని, పదిమందిని విచారించి, దానికి తగిన కాలం ఇచ్చి, జాగ్రత్తగా ముందడుగు వేస్తే దిక్కులు తోస్తాయి. దిక్సూచి లేకుండా ఇష్టం వచ్చినట్లు గుడ్డి దర్బారుగా పోతే దిక్కు ఎలా తోస్తుంది ? మీరు ఇచ్చిన మొదటి కారణం మాకుమొత్తం లభించడంలేదు, తెలంగాణాప్రాంతంలో గ్రామాధికారులకు వసూలు అయిన భూమిశిస్తు ప్రాతిపదికపై వేతనం చెల్లించబడుతూవుండేది, తీర్పు ఫలితంగా వారికా మొత్తం లభించడంలేదు కనుక ఇప్పుడు పన్ను వేస్తాం, ఆలోచించకుండా తెస్తాం తక్షణం కావాలి కనుక అని. రెండోది అదనపు శిస్తు చట్టం క్రింద వసూలు చేసిన మొత్తం 25 కోట్ల రూపాయలు ఎట్లా సర్దుబాటు చేయాలనేది సమస్య. మూడవది ఆర్థికంగా మునుపు ఎన్నడూ లేని ఇబ్బందిని ఎదుర్కొంటున్నాము కాబట్టి ఆలోచన చేయదలచుకోలేదు అని. పూర్వాపరాలను మనం ఎన్నో విషయాలను సమగ్రంగా చూడాలి. లేదంటారా ఇప్పుడు చేసే తప్పును మరోసారి దిద్దుకొనే రోజులు ఎక్కువ రోజుల్లో లేవు. పాలు ఒలకపోసి తరువాత ఎత్తుకోవడం ఎందుకు ? బుద్ధిమంతుల లక్షణమా అది ? ఏదో పొరబాటున ఒలికిపోయాయి ఇకముందు ఒలికిపోకుండా చేయువలసిన పనేమిటి అని ఆలోచించ వద్దూ ? కుండ అడుగు జాగ్రత్తగా వున్నదో లేదో చూసుకోవద్దూ? ఎక్కడ పెడితేఅక్కడ మళ్లీ పడకుండా పకడ్బందీగావుంటుందో చూసుకో వద్దూ ? ఇవన్నీ లేకుండా ఆ కుండలోకే ఎత్తి ఆ చోటులోనేపెడితే మళ్లీ దొర్లి పోతుందిగదా. కాని ఇప్పుడు మీరు మళ్లీ చేస్తున్నపని అదే బ్రిటిష్‌వారు వేసిన భూమిశిస్తునే వున్నది వున్నట్లు మార్పు చేయకుండా పర్శంటేజ్ ఎక్కించి వేస్తున్నాము. పరీక్షలో తక్కువ మంది పాస్ అయితే ఎంతమంది పాస్ కావాలో అంతవరకు 10 పర్శంట్ మార్కులు పెంచామంటారు. అట్లా వుంది ఇది. ఇది తప్పు. పాతపద్ధతి నుండిబయట పడటం ఎట్లా అనేది ఆలోచించడానికి సుప్రీంకోర్టు మీకు అవకాశం ఇస్తే మీరు అనాలోచితంగా చేసువద్దండి. మొత్తం భూమిశిస్తు సమస్యను క్షుణ్ణంగా చర్చించి సుదీర్ఘంగా ఆలోచించి తగు నిర్ణయం

తీసుకోటానికి మీరు కొంచెం ఎక్కువ సమయం తీసుకోవడం మంచిది. లేదంటారా ప్రమాదాలు ఎదుర్కొంటారని నేను చెప్పాలి నిన్న ప్రొడక్టివిటి పెంచాలని ఉపన్యాసం ఇచ్చారు. బడ్జెటు ఉపన్యాసం కాకపోయినా, ఎస్టిమేట్స్ మీద ఉపన్యాసం కాకపోయినా మొత్తంగా ఎగ్రికల్చరల్ ఉపన్యాసం ఇచ్చారు, థియరిటికల్ యాస్పెక్ట్ మీద. బాగానే వుంది. మేము ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్ టాక్స్ వేయమంటున్నామంటే అందుకు ప్రధాన కారణం వుంది ఏ రూపంలో తీసుకొన్నా ఈ 20 సంవత్సరాల పరిపాలనలో ప్రభుత్వం ఏమి ఉద్ధరించింది? మీ చుట్టూవున్నవారిని తప్ప ఏ రిపోర్టు అయినా తీసుకొని చదవండి. కోఆపరేషన్‌ను మనం పొగడుతున్నాము కోఆపరేటివ్ మూవ్‌మెంట్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం అయితేనేమి, ఇతర ఇండిపెండెంట్ ఎకనమిస్ట్స్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అయితే నేమి తేలుతున్నది ఏమిటంటే 20 పర్సెంటుకు మించకుండా ఉపయోగపడుతున్నదని. అవునా? Our co-operative movement has certain percentage of people which has been pinpointed by every one of our reports. అట్లాగే మన ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్‌కు మనం తీసుకొనే తదితర చర్యలు ఎవరికి ఉపయోగపడుతున్నాయి? Let us go into the statistical data and find out and study the problem and know who is being benefitted out of it, to which percentage and what percentage. అది స్టడీ చేయాలి. ధరలు పెరిగాయని అంటున్నారు. How many reports of the Government of India or Andhra State or the Madras State which have gone into the problem of rising prices have told us that the rise in prices usually helps only a certain top class of the agriculturists డెబిట్‌కు సంబంధించి మద్రాసులో వుండగా ఆఫ్టర్ ది సెకండ్ వరల్డ్ వార్ ఎంక్వయిరీ చేసి ఒక రిపోర్టు పబ్లిష్ చేసింది. ఆ రిపోర్టు చదవండి. దానిలో ప్లెయిన్‌గా వ్రాస్తూ ప్రైసెస్ రెయిజ్ అయితే దాని ద్వారా అమ్ముకోటానికి వీలువున్న వ్యవసాయదారులకు మాత్రం అలా అమ్ముకోడానికి వీలులేక తాను పండించిన దానిలో ప్రధానంగా తన కన్జమ్షన్‌కు వినియోగించుకొనే వ్యవసాయదారులకు దానివల్ల నష్టం, దానివల్ల అప్పులబాధ పెరగడం తప్పనిసరి అని ఆ రిపోర్టులో వ్రాసివుందా? కాబట్టి ధరలు పెరిగితే ఎవరికి పెంచాలి? ధరలు పెరిగితే లాభం ఎవరికి అనే సంగతి ఆలోచించకుండా, అనాలోచితంగా ధరలు పెరిగాయి కాబట్టి పన్నులు వేస్తాం అన్నారు, కాబట్టి నేను ఒకటి చెప్పదలచుకొన్నాను. రైతాంగంయొక్క అప్పుల సంగతి ఆలోచించక, దానిలో ధరల పెరుగుదల వల్ల ఎవరికి అప్పులు తగ్గాయి, ఎవరికి పెరిగాయి అనే విషయం చర్చించకుండా, నిర్ణయించకుండా ఈనాడు మనం చేస్తున్న సహకార సహాయాలు కోపరేటివ్స్ ద్వారా అయితేనేమి, లేక ట్రాక్టర్స్, ఆయిల్ ఇంజన్స్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్, హైబ్రిడ్ సీడ్స్‌వల్ల ఏ వర్గం రైతాంగానికి ఉపయోగంగా ఉంటున్నది, ఎవరికి లాభదాయకంగా వుంటున్నాయి అని మంత్రి జాగ్రత్తగా ఎస్టిమేట్ చేసి రిపోర్టు సంపాదించి ఎనలైజ్ చేసి దానియొక్క తత్వాన్నిబట్టి, జాగ్రత్తగా,

పరిశీలించకుండా ఏనాడో బ్రిటిష్‌వారు వేసిపోయిన లాండ్ సిస్టమ్ ఏది వున్నదో వున్నది వున్నట్లుగా పర్సంటేజ్ పెంచుకొంటే మన బాధ్యత తీరుతుంది. మన జేబులు నిండుతాయి అంటారా ఆంధ్ర దేశంలో వ్యవసాయాభివృద్ధికి మీరు ఇన్నాళ్లూ ఆటంకపెట్టటమే కాదు, ఈనాడు దానికి రెండింతలుగా ఆటంకం పెట్టబోతున్నారు అని చెప్పదలచుకొన్నాను కనుక ఇది అనాలోచితమైన ప్రకటన. దీనిని జాగ్రత్తగా ఆలోచించవలెనని చెబుతున్నాను కాన్సెన్ట్రేషన్ భారతదేశంలో తీసుకొంటే ఎట్లా వుంది ? మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇచ్చినదానిని బట్టి ఆంధ్ర ఏరియాలో 82 82 పర్సంట్ ఆఫ్ ది టోటల్ హోల్డింగ్స్ బిలో 10 ఏకర్స్‌ంత ఏరియా వుంది వారి చేతుల్లో? 34.7 పర్సంట్ వుంది తెలంగాణా మరీ ఘోరం. The greater the concentration, the greater the popular exploitation So is the case with Telangana 61 2% of the total holdings below 10 acres held 15 3% area only Let me ask the Government మీరు ఈ 20 సంవత్సరాల పరిపాలనలో ఈ పర్సంటేజ్ ఆఫ్ పీపుల్‌కు ఇచ్చిన సహాయం ఏమిటి ? అప్పులద్వారా, హైబ్రీడ్ సీడ్స్‌ద్వారా, ట్రాక్టర్స్ ద్వారా, ఆయిల్ ఇంజన్స్‌ద్వారా, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్‌ద్వారా సహాయం చేశారు ? What help you have given to those who were taxed 82% there and 61% here Nothing Sir, it is nil It is minus ఇచ్చిన లోన్సును వారి దగ్గరకు పోయి బలవంతంగా వారి నెత్తిమీద కూర్చుని గోళ్లూడగొట్టి వసూలు చేస్తిరి మరి పెద్ద రెడ్లదగ్గర వసూలు చేశారా ? నాట్ వన్ సింగిల్ కేస్. ఒక్కరిని బజారుకు లాగిందిలేదు ఒకరి ఇంట్లోకి చొరబడిందిలేదు. ఒకరి తలుపులు పగలకొట్టిందిలేదు అది చేత కాదు No single case They could not do it because this Government is a Government of land-lords and I should say, with a definite purpose, that this Government is a servant of the land-lord and therefore they behaved in interest and therefore they did not bother that 81% of the poor section of the land-holders వారికి చేసిన సహాయం ఏమీలేదు. అట్లాగే 2 25 % of the total holdings with above 40 acres ఎంత? 25 30 % of the acres in Andhra ఆంధ్రదేశంలో ఇంకా జాగ్రత్తగా చూస్తే 7 % of the holdings have 44% of the area తెలంగాణాలో. 7.7 % of the holdings have 45 9 per cent of the area. It is these people that are getting the benefits I would say that is not necessary that you must do something different of what you are trying to do now? అయితే మీరు అనవచ్చు, 10 రూపాయల లోపు శిస్తు తగ్గించలేదా అని. లెక్కలు వేయండి. ఎంతమందికి తగ్గుతుందో తెలుస్తుంది. ఊరికే సంతోష పెట్టడానికి 10 రూపాయలు తగ్గించివేశాము అని చెప్పినంత మాత్రాన చాలదు. కొంతమంది benefit కోసం దేశంలో వున్న మొత్తం రైతాంగం యొక్క గోళ్లు ఊడకొట్టడం, వాళ్ళ నడుములు విరగగొట్టడం మంచిది కాదు, దీనివల్ల మొత్తం అగ్రికల్చరల్ ప్రొడక్షనే దెబ్బ తింటుంది. అందుకనే మేము అనేది. This statement has come up at the most inappropriate time. అసలు మొత్తం అంతటిని పునరాలోచన చేయడానికి మీకు పురిసతు లేదు.

ఇన్నాళ్లు ఏదో చేశారు. అయింది ఆయిపోయింది సుప్రీంకోరు చెప్పినందు వల్లన, కొంత ఆలోచించడానికి time వచ్చింది. ఎందుకు యీ సమయాన్ని సద్వినియోగం చేసుకోరని అడుగుతున్నాను. మాకు కొన్ని facts and figures మీరు యివ్వాలి అప్పుడే మీకు, మాకు, రైతాంగగానికి న్యాయం కలుగుతుంది "12 పైసలు చొప్పున ప్రమాణీకృత శిస్తు చెల్లిస్తున్న తెలంగాణా ప్రాంతంలో నిస్సారమైన మెట్ట భూములకు సహాయం లభిస్తున్నది" 10 రూపాయల లోపు, నిజంగా యిందులో ఎంత వున్నది. అనంతపురం జిల్లాలో రెండుఅణాల తరం ఉన్నంత, చిత్తూరులో గాని, కడపలో గాని, కర్నూలులో గాని లేదు. అనంతపూర్ లో చాల మంది ఉన్నారు. తెలంగాణాలో రెండు అణాలు శిస్తు చెల్లించే తరం, వారు ఎంత మంది వున్నారు? ఆ లెక్కలు ఉన్నాయా? నాకైతే తెలియదు. మిత్రులు తెలంగాణాలో లేరని అంటున్నారు తెలంగాణాలో ఉన్నంత పెద్ద శిస్తు ఆంధ్రలో లేదు. ఆ లెక్కలు మీరు ఎందుకు యివ్వరు ఏ జిల్లాలో ఎంతమందికి benefit వస్తున్నదో వివరాలు ఎందుకు అందివ్వరు? మీరు చేయలేక పోతే ఆ మంత్రి పదవి నాకివ్వండి. వారం రోజులలో ఆ information తెప్పిస్తాను. మీరు యివ్వరు - సమయం వస్తుంది. అప్పుడు ఇవ్వకుండా తీసుకుంటాము. అందులో యిటువంటి మీ కార్యక్రమంవల్ల త్వరలోనే రావడానికి అవకాశం ఏర్పడుతుంది తెలంగాణాలో 35% హెచ్చించి, ఆంధ్రదేశంలో 50% హెచ్చిస్తున్నారు అని. తెలంగాణా మీద ఎంతో ప్రేమను ఒలకపోస్తున్నారు. మీరు చేస్తున్నది, దుర్మార్గం. ఆంధ్రాలో 50% పెంచినందువల్ల, తెలంగాణాలో 35% పెంచినందువల్ల, 1962 లో ఉన్నదానికి, యిప్పటికి తేడా ఎంతో చెప్పగలరా? ఆ లెక్కలు అసెంబ్లీముందు పెట్టాలి. 10 ఎకరాలలోపు ఉన్నటువంటి కుంటలు, 100 ఎకరాల లోపు కుంటలు—దానిని చెరువు లంటే—ప్రభుత్వం దానిని ప్రాజెక్టులని అంటారు. మీద కూడా 35% తెలంగాణాలో పెంచుతున్నారు. ఇంతకంటే వేరేదుర్మార్గం ఉందా? ఆంధ్రదేశంలో ఉన్న చెరువులమీదకూడా 50% పెంచుతున్నారు. దీనికి దానికి తేడా విస్తృతం అవుతోంది. దీనివల్ల మీరు disparity ని పెంచుతున్నారే గాని తగ్గించడం ఆంధ్రదేశంలో వ్యవసాయం ఉండవలసినంత పదునుగా లేదు. Feudal exploitation ఎక్కువగా ఉన్నది, ఎక్కడైతే ఆధునికంగా పెరిగిన capitalist economy యింకా roots లోకి పోకుండా ఉన్న తెలంగాణా ప్రాంతంలో, ఈ చట్టం చేసి, రైతుల సర్వ నాశనం చేసి భూస్వాముల చేతులలో మరింత బానిసలుగా చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది కాబట్టి ఈ statement ను ఏ పంలో అయినాసరే. వ్యతిరేకించి తీరవలసినదే. నేను కాంగ్రెస్ పార్టీ వారిని ఒకటి కోరుతున్నాను. మీరు దేశంలో ఉన్న total picture ను తీసుకోండి Agricultural production ను తీసుకోండి. ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి ఆర్థిక విధానం యొక్క బాగోగులను, వివిధ వర్గాల రైతుల పరిస్థితులను చూచి మాత్రమే దీనిని అంగీకరించండి. అంతేగాని గ్రుడ్డిగా, మూకుమ్మడిగా పార్టీ చెప్పింది

కదా అని దేశం యొక్క నాశనానికి తోడ్పడకండని మాత్రము, నేను కాంగ్రెస్ M L. A లకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి — అధ్యక్షా! భూమిశిస్తు విధానం గురించి శ్రీ C. V. K రావు గారు మాట్లాడుతూ రైతుల పరిస్థితి బాగా తెలుసునని చెప్పారు. ముఖ్యంగా సుప్రీముకోర్టు తీర్పు దృష్ట్యా, ప్రభుత్వానికి 25 కోట్ల రూపాయల ఆదాయం పోయింది అటువంటి పరిస్థితులలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ఎట్లా? ఆ పోయినఆదాయాన్ని ఏ విధంగా పూడ్చుకోవడం? అందుకే ప్రభుత్వం ఆ statement ను చేయవలసి వచ్చింది 10 రూపాయల లోపు శిస్తు కట్టే పట్టాదారులు నూటికి 40, 50 మంది ఉన్నారు పది రూపాయలు, అంతకు లోపు శిస్తు కట్టే వారు చాలా తక్కువగా సంఖ్యలో ఉన్నారని అనడం సరికాదు. ప్రతి పక్షాల ధోరణి-వారే పీడత ప్రజోద్ధరణకు కంకణం కట్టుకొన్నట్లుగా కనబడుతున్నది. నిజంగా ఆలోచిస్తే పదిరూపాయల లోపు శిస్తు కట్టేవారే, మొత్తం పట్టాదారులలో ఎక్కువగా ఉన్నారు వారికి యీ రెమిషన్ యివ్వడం వల్ల, అంతకంటె ఎక్కువగా చెల్లించే వారిపై ంబా భారము పడుతోంది అలాంటప్పుడు రైతును మట్టిలో కలిపివేస్తున్నారని అనడం సమంజసం కాదు. ముఖ్యంగా రైతును సరియయిన ధర యివ్వాలి కావలసిన నీరు యివ్వాలి. విద్యుచ్ఛక్తి అవసరం వారి కొరకు అదనంగా డబ్బు ఖర్చు చేయాలి. ఇంతకు ముందు కొందరు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా gradation పద్ధతిలో taxes వేయాలని కోరుతున్నాను. దీని గురించి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను రైతుల మీప పెద్ద భారం పడుతోందని, వారు అమాయకులని చేసే విమర్శ సరియైనది కాదు సహకార ఉద్యమంవల్ల, ల్యాండ్ మర్టిగేజ్ బ్యాంకులవల్ల కొంతమంది రైతులు లాభం పొందిరి. దాని విస్తృతం చేయాలని కోరుతున్నాను. రైతులకు ప్యాస్ పుస్తకాలు యిచ్చి వారికి యిచ్చే అప్పులు మొదలైనవి అందులో వ్రాసే పద్ధతిని ప్రవేశపెట్టడం మంచిదని, దానివల్ల రైతులకు ఉపయోగం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా! ప్రభుత్వం చనిపోయిన ప్రకాశం గారిని జ్ఞాపకం చేస్తోంది. ఏ సిద్ధాంతాము అమలుజరుపు తారో చెప్పలేదు. చిన్నవర్గము నుండి భూమిశిస్తును రద్దుచేస్తామని చెప్పినందుకు అభినందించుచున్నాను. నాకు భారతం కథ జ్ఞాపకం వస్తోంది. "అశ్వద్ధామా హతః కుంజరహః" అని చెప్పి ద్రోణుని నిస్పృహోయునిగా చేసి చంపటం జరిగింది. ప్రకాశంగారు రూ. 10 ల శిస్తు లోపు వారికి మాఫీ అని చెప్పారు. అది యిప్పటి పది రూపాయలు కాదు రేపు tax వేసినతరువాత పదిరూపాయలు అందువల్ల సరిగా అశ్వద్ధామ చచ్చాడు. అని చెప్పి ద్రోణుని నిరాయుధునిగా చేసినట్లు అయినది. అట్లాగే సామాన్య ప్రజానీకాన్ని నిరాయుధులుగా చేయుటానికి యిది మొట్టమొదటి ఎత్తు. ప్రకాశం గారి మాట నిలుపదలచుకొంటె ఆరోజున వున్నటువంటి పది రూపాయల శిస్తును లెక్క వేసుకొని అది ఎంత

పెరిగినప్పటికిని రద్దు అవుతుందని చెప్పితే అప్పుడు నిజంగా ప్రకాశం గారి మాట నిలబెట్టినవారు అవుతారు. లేకపోతే వారిని ఉపయోగపరచుకొన్న అపఖ్యాతి రావచ్చును అని మనవిచేస్తున్నాను పట్టాదారులు లెక్కవేస్తే 60% ఉంటారు అని అంటున్నాను. 5 Standard acres అంతవరకు తీసివేస్తాము అని అంటే అది బాగా వుంటుంది అది వి. బి రాజు గారు experience వుండి 5 ఎకరాలు standard acres అంటె ఆ లెక్కలు అన్నీ పొరపాటు చేసి కరణాలు అంతా యిబ్బంది చేస్తారు కదా అని ఏ బేసిస్ మీద నిర్ణయం జరిగింది. 5 Standard acres అంటే మంచి మాగాణి భూమి 1 ఎకరం అవుతుంది. ఆ ప్రకారంగా తీసుకోండి. వారు చెప్పుతోంది ఆంధ్రాలో 66% పట్టాదారులు 5 ఎకరాల వారు వున్నారు తెలంగాణాలో 32% అవుతుంది 4 ఎకరాలు అవుతాయి. తెలంగాణా పట్టాదారులు 66% వస్తుంది. 1 ఎకరం లెక్కవేస్తే 18% వస్తుంది. అయితే మీరు exempt చేసేది ఎంత అంటే తెలంగాణాలో 18% మాత్రమే. ఆంధ్రలో 66% వరకు యిచ్చినటువంటి వారవుతారు. అది మీరు చేస్తే చిన్న రైతుకు సహాయము చేశాము అనేది నిజం అవుతుంది. నారాయణస్వామి report కాని ఈ మధ్య వచ్చిన Labour Enquiry Report కాని చదివినట్లు అయితే 5 ఎకరాల లోపు వారు ఎంత ధర తెల్చినప్పటికిని ఫలితం పొందలేదు వాడి అప్పు పెరిగిపోతోంది. అందువల్ల వాడి productivity వాడికి ఉపయోగపడక దేశానికే ఉపయోగపడుతోంది. అది చేయాలని

మొట్టమొదట కోరుచున్నాను. 1956లో 6కోట్లరూపాయల పన్ను ఉంటే 1963–64 సంవత్సరంలో 20 కోట్ల శిస్తు అయినది. తగ్గించాము అనేది మాత్రం నిజంకాదు. Prod.ctivity మీద ఆధారపడతాము. 9 రాష్ట్రాలలో నూతన పరిణామాల ఫలితంగా, కాంగ్రెసు పరిపాలన కూడా లేకపోలేదు, వారు కూడా భూమి శిస్తు రద్దు చేస్తాము అని అంటున్నారు మనము అంటున్నాము. Productivity ఎక్కువ వుందని అనుకోవడానికి అవకాశం లేదు. పంజాబు 4.56 productivity వుంది వారు economic holdings అన్నీ తీసి వేశాము అన్నారు. బీహారు 2.97 వుంది వారు economic holdings తీసివేశాము అని అన్నారు. రద్దు చేశాము అని చెప్పారు రాజస్థాన్ 2 74 వుంది వారు రద్దు చేశాము అని అన్నారు. మనము రద్దు చేయాలి, కాని మన productivity 2.71% మద్రాసు ఆలోచనలో వున్నామని అన్నారు. బెంగాలు రద్దు చేస్తాము అని Statement యిచ్చారు పంజాబు, 5 ఎకరాలలోపు చేసింది ఒరిస్సా వారు రద్దు చేస్తున్నాము అని అన్నారు U P 6.25 ఎకరాల వరకు రద్దు చేస్తాము అని చెప్పారు. హరియానా 5 ఎకరాల వరకు రద్దు చేసాము అన్నారు. ఆపద్ధతిలో అయినా మీరు 5 Standard acres అయినా చేస్తారా అంటే, అదీ లేదు. మీకు కావలసినది డబ్బు ఎట్లావస్తుందా అని ఆలోచిస్తారు. హైకోర్టు, సుప్రీము కోర్టు జడ్జిమెంటును యిచ్చిన. Discuss చేసినా, 205 క్రింద యింతవరకు మన, tax ను legalize చేయలేదు కనుక ఆలోచించాలి. వి. బి. రాజుగారు చెప్పినట్లు దాని మీద findings యివ్వలేదనేది మాత్రం నిజం. భూమి మీద పన్ను నిర్ణయించే అంతవరకు శాసన రీత్యా కొత్తది illegal అవుతుంది అతి

చెప్పితే Adaptation Act క్రింద ఏదీ చేయలేదు, అది వరకు Basic Act ఏమీ లేదు అని మనవి చేస్తున్నాను కాల్డారుగారు శిస్తుల మీద World expert ఇండియాలో కూడా Expert గానే వ్యవహరించారు. ఒక గొప్ప ఆలోచన వచ్చింది భూమి శిస్తును రాష్ట్ర పరిధి నుంచి తొలగించి కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకొంటే ఎక్కువ పన్ను వేయటానికి వీలు అవుతుంది అన్నారు రాష్ట్రానికి వున్న ఈ హక్కు కూడా పోతుంది దీనిని వ్యతిరేకిస్తున్నాను. కాల్డార్ భావములు అంత తేలికగా తీసివేయడానికి వీలు లేదు. Strong గా protest చేయాలి. అసలు భూమి శిస్తు చెల్లదు అని చెప్పటం జరుగుతుంది రద్దు కావాలి భూమి శిస్తు రద్దు అవుతుంది. రద్దు చేయాలి అని ప్రజలు అంటారు ప్రభుత్వం రద్దు చేస్తుంది. వసూలు చేయ కూడదు, అక్కరలేదు అని నేనుచెప్పను భూమి శిస్తు క్రింది భాగము వదిలి పెట్టిన తరువాత పెద్ద భాగం ఏమి చేయాలి అని ఆలోచించేటప్పుడు మేము ఆలోచన చెప్పగలము కాని క్రింది భాగము విషయంలో మేము మీ మాట వినము. పెద్ద భాగం విషయంలో మీరు చెప్పింది ఒప్పుకొంటాము అని అంటే అది pakage scheme అని ఒప్పుకోండి కానీ దానిలో అంతర్భాగము మాత్రం కాదు. అది ఎప్పుడైతే కాదో మనం Basis ఉపయోగించవలసివస్తుంది ఇప్పుడు వున్నటువంటి పన్నును పెంచారు. Betterment tax ను వేశాము. Surcharge taxes వున్నాయి. Commercial crops మీద వేశాము. Property మీద వేయాలి అని చెప్పారు. Capital taxation వేస్తే వచ్చే నష్టం ఏమిటో చెప్పమంటారా. Sub-Registrar Office లో Registers ఏమైతే వున్నాయో వాటి మీద ఆధార పడతాయి. మనము న్యాయము చేయగలమా ? అనేదే ప్రశ్న. పెద్ద వాళ్ళకు నోరు వుంది. వాళ్ల పంట లెక్క చెప్పరు చిన్న వాళ్ల పంట లెక్కకు వస్తుంది. వాళ్ల నెత్తినపడుతుంది. Procurement విధంగానే చేస్తారు. యిప్పుడు వున్నటువంటి acreage ని Basis గా తీసికొన్నప్పటికి పెద్ద వాళ్ల మీద Surcharge వేస్తారా ? అని అడుగుతున్నాము ఇది శ్రీ చంద్రశేఖర రెడ్డిగారు కూడా చెప్పారు. భూమి శిస్తు మీరు వేసినదంతా వసూలు చేస్తున్నారా ? అని మీమీద charge చేస్తున్నాము. మీరు వేసినది 20 కోట్లు కాదు సరియైన పద్ధతులలో వసూలు చేసినట్లు అయితే క్రొత్తగా పన్నులు వేయవలసిన అవసరము లేకుండానే 5 కోట్లు అదనంగా వస్తుంది అని చెప్పుతున్నాను. Accountant General Audit లెక్కలు అన్నీ తప్పులుగా వున్నాయి అని చెప్పారు Land Revenue assessment లో leakage వుందని చెప్పారు దానికి వుదాహరణగా Nizam Sugar Factory acreage కిని, గరబాలు మునసబులు చేసినటువంటి దానికిని actual production కి ఎక్కడా సంబంధము లేదు. Actual production కు సంబంధించిన లెక్కలు factory దగ్గర వుంటాయి. డబ్బుకు సంబంధించిన లెక్కలు Revenue Officer దగ్గర వుంటాయి, రెండింటిని ఎన్నడైనా tally చేశారా అని అడుగుతున్నాను Tally చేస్తే మీకు కనీసం 30 per cent తేడా కనిపిస్తుంది. 20 per cent ఆ area లో

మార్చి వేస్తే మీకు ఎంత ఆదాయం వస్తుందో నేను ఉదాహరణకు మాత్రమే చెబుతున్నాను పెద్ద పెద్ద రైతులు వుంటే వారి పొలాల్లో యే పంట వేసింది ఎవరు వ్రాయరు మీరు commercial crops మీద taxes ఎందుకు తీసివేసారో నాకు తెలుసును, ఎందుకు ఎత్తివేసారంటే పెద్ద రైతుల మీద పడుతుందని, అయితే చిన్న రైతుల మీద కూడా పడే మాట నిజమే కాని పెద్ద రైతు, నోరుగల వారు పొలంలో వేసినది, జొన్నో, సజ్జో వ్రాస్తారు—sugar కేనో లేకపోతే—Sugar cane చెప్పను—చాలా highest income వచ్చే sugar cane గురించి చెప్పను దానిని వదిలివేయండి—tobacco వుంది.—కాని అది వ్రాయరు కాబట్టి excise account కు దీనికి తేడా వస్తున్నది. అదే కొంపమునిగింది. ఎప్పుడైతే వ్యాపార పంటలు వేసారో, ఆవ్యాపార పంటలు వేయంగానే ఏమి వచ్చిందో తెలుసాండి—ఆ మరు సంవత్సరం—3 సంవత్సరాల తరువాత వసూలు చేయమన్నారు అంతకుముందు ఈ కరణాలు, మునసబులు కూర్చుని కాకులు లెక్కలు వేసారు వీటిల్లో ఏమైంది కొందరికి ఎక్కువ పడింది, కొందరికిపోయింది అసలు లెక్కలోకిరాలేదు. అసలు వాడు తప్పించుక పోయాడు, చిన్న వాడికి పడింది వీడు వచ్చి ఆందోళన చేసాడు పెద్ద రైతులు ఏమన్నారు ఏమండోయ్ రేపటి నుంచి మీకు యిబ్బంది వస్తుంది కనుక వదిలేయమన్నారు. అందువల్ల ఎప్పుడైతే regressiveness వాళ్ళకు వస్తుందో వాళ్ళ దగ్గర నుంచి తప్పించుకుపోయినాం అందువల్ల మీరు వేసినటువంటిది—దీంట్లో కాస్త సంతోషించవలసింది ఏమంటే — ధర్మరాజే అవతల జవాబు చెబుతూ వుంటే, మేము ద్రోణుడమైవుంటే మాత్రం—అశ్వత్థామ హతహః అన్నట్లు అయ్యో అనుకున్నాం—కాని కుంజరః అంటే మన వాడు బ్రతికాడురా అనుకున్నాం—మేము చచ్చాం—అందువల్ల మీ అందరికి నేను మనవి చేసేది ఏమంటే ప్రభుత్వం వేసే పన్నులో మీరు నూరు రూపాయల వరకు exemption యిచ్చారు. ఇదివరకు ఒకసారి రూ. 50/-ల కన్నా యిచ్చారు—ఇప్పుడు వున్నటువంటి పన్ను యేదైతే వున్నదో దాని మీద surcharge వేయడం, ఆ surcharge ఎంత వేస్తారంటే, పెరిగిన కొద్ది, highest stage కు పోతే percentage question కాదు, time కూడా లెక్క వేసుకుంటే అభ్యంతరం లేదు, నూరు రూపాయలు పన్ను ఉన్న వాడు రూ. 150 లకు పోతే 50 per cent వేయండి, 200 కు పోతే రెండు రూపాయలు వేయండి, 500 ల రూపాయలకు పోతే 5 రూపాయలు వేయండి, కాని మీలెక్కల్లో ఏమి చేస్తున్నారో తెలుసా, firka area మాత్రం తీసుకుంటున్నారు. అది కూడా పూర్తిగా లేదు—దాంట్లోనే పెద్దలు తప్పుకుపోయే ఉపాయం వుంది, వాడు అన్ని జిల్లాల్లో, అన్ని చోట్లా కొంటాడు. ఆ firkas లో ఎక్కడికక్కడ ఆ limits లోనే పోతున్నది. Agriculture income tax వేయమని చెబితే అంతా పోయిందండి. యిప్పుడు పొలం ఏమి వున్నదని అంటారు లేదండి ఎక్కడికి పోలేదు. వాళ్ళలోనే తిరుగుతున్నది ఈ పొలం. Agriculture income tax గురించి suggest చేస్తే, అమెరికాలో ఎగ్గొట్టారన్నారు నిజమే అమెరికాలో తెలివిగలవారు ఎక్కువ వున్నారు. కనుక ఎగ్గొట్టారు మన

ప్రభుత్వంలో ఎక్కువ తెలివిగలవారు వున్నారు కనుక ఎగ్గొట్టే ఉపాయం ఆలోచిస్తారు కాని రైతాంగానికి మాత్రం accounts వుంటాయనే మాట నిజమే అందువల్ల ఈ భూమి శిస్తు మీదనే ఆధారపడ్డప్పటికినీ—యింకో మాట చెబుతాను—భూమి శిస్తు వేయమని నేను అనడం లేదు— భూమి శిస్తు assess చేయండి, ఆ assessment లో క్రింది భాగాలను exempt చేయండి, వాటి మీద surchrage వేయండి, యివిఅన్నీ వసూలు చేస్తారా సరిపోతుంది, కాని వీటన్నింటికి, యింకో ప్రమాదం వుంది, మీరు retrospective effect చేస్తే అది చాలా అన్యాయం అవుతుంది Supreme Court గాని —అది కూడా వసూలు చేయమన్నారు గాని, ఎప్పుడో 6 సంవత్సరాల నుంచి, restrospective చేసే అధికారం వుందా లేదా అంటే— నేను మీకు constitutional గా అధికారం లేదనను. దేనికి లేదంటే,—దేనికి వున్నదంటె—ఇప్పుడు స్వతంత్ర పార్టీవారు oppose చేసినప్పటికినీ, భూసంస్కరణలు చేయడానికి వచ్చిన సమస్యలో, retrospective అధికారం వున్నదని Supreme Court చెప్పింది అది ఒప్పుకున్నాం మనం. అందువల్ల ఆ point తీసుకుని, మనం పన్ను కూడా 5, 6 సంవత్సరాల నుంచి వసూలు చేస్తామంటే అది న్యాయమైనది కాదు దానికి భూమి అంతకుముందే స్వాధీనంలో వుంది శాసనం చేసివుంటే అది అమలు జరిగివుండేదని వలకవచ్చింది కాని, — అంతకుముందు — ఇప్పుడు వారు demand యివ్వడానికి వీలులేదు మీకు ఇప్పుడు ఒకటి ఒప్పుకున్నారు. అంతవరకు సంతోషం. Supreme Court decision ప్రకారంగా పాత బాకీలు వసూలు చేయడానికి హక్కు లేదు. కనుక return చేయాలన్నారు—ఆ return చేయాలన్నప్పుడు మీరు వాళ్ళకు cash గా యివ్వమనలేము కనుక further taxes లో మాత్రం వసూలు చేయమన్నారు అది మీరు మరచిపోయి, వెనకటి taxes లో వసూలు చేసినట్లయితే అది illegal portion కు మీరు వస్తారు, రైతాంగాన్ని వడిపించిన వారు అవుతారు మీరు క్రింది రైతాంగాన్ని వదిలించామని సంతోషపడుతున్నారేమో, నేను చెబుతున్నాను, క్రింది రైతాంగాన్ని, విదిలించలేదు, కొద్దిపాటే వచ్చింది, దానికి మీరు 10 ఎకరాలు చేస్తే, అంటే standard acres కు చేసినప్పుడు మీ వెంట బలం వుంటుంది. లేకపోతే మీ వెంట బలం వుండి దానికి మేము oppose చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ వై వెంకటరావు (వేమూరు)·— అధ్యక్షా! Land revenue మీద భారతదేశంలోని ఉన్నత న్యాయస్థానం, Supreme Court తీర్పు యిచ్చింది దానిని వమ్ము చేద్దామనే ఉద్దేశంతో, తిరిగి రైతాంగం మీద యేదో విధంగా ఈ పన్ను రుద్దాలనే మన ప్రభుత్వం ఈ పని తలపెట్టిందని మనవిచేస్తున్నాను. కారణమేమంటే మనకు యింతవరకు land revenue impose చేసే Act లేదు. constitution ప్రకారము పన్ను వసూలు చేయాలంటే ఒక Act వుండాలి. ఆ Act లేదు కాబట్టి, ఒక act ను తీసుకురావాలని మన ప్రభుత్వం తలపెట్టింది. 1962 లో immediate గా election అయినా రెండు, మూడు మాసాల్లో Additional Assessment Act తీసుకురావడం జరిగింది. దాని గతి ఏమైందో

అందరికీ తెలుసు. అలాగే యిదికూడా తొందరపడి, elections అయిన తరువాత తలపెట్టారు. దీనికి కూడా అదే గతి పడుతుందని మనవి చేస్తున్నాను చాలా మంది కాంగ్రెసు గౌరవ సభ్యులు రైతాంగం పన్ను చెల్లించడానికి సిద్ధంగా వున్నారని చెబుతున్నారు కాని వీరు, వారి నియోజకవర్గాల్లోని గ్రామాలకు పోయి రైతాంగాన్ని అడిగి తెలుసుకుంటే ఏమి జరుగుతుందో వారే తెలుసుకుంటారు భారతదేశానికి రైతు వెన్నెముక అని అంటూ, ఆ వెన్నెముకను విరగ్గొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు అసలు రైతుకు గౌరవ కల్పించాలి. రైతు భార్యకు, బిడ్డలను పెంచినట్లే భూమిని కూడా ప్రేమిస్తాడు అతనికి భూమిమీద కూడ అవ్యాజమైన ప్రేమవుంది అటువంటప్పుడు రైతును ప్రోత్సహించి యింకా ఎక్కువ పండించేట్లు చేయాలి మనకు స్వతంత్రం వచ్చినప్పుడు 4 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తూవుంటే, యిప్పుడు ప్రభుత్వం యొక్క గౌరవ లేకుండానే, వారి సహకారం లేకుండానే, దాదాపు 10 కోట్ల టన్నులు ఆహార ధాన్యాలను, భారతదేశంలో పండిస్తున్నారు అటువంటి రైతులకు సేవా సహకార సంఘాల ద్వారా, మీరు సహకారాన్ని యివ్వాలిగాని, అదనపు పన్నులు తీసుకువచ్చి నెత్తిన రుద్దడం అన్యాయం, అక్రమం అని మనవి చేస్తున్నాను అంతేకాకుండా రైతులకు యిబ్బంది లేకుండా, ఈ పన్నులు స్వీకరించినట్లు ఈ పన్నులు కూడా స్వీకరించవచ్చు. అంతేగాని పూవు దొరికింది కదా అని నలిపివేస్తే మిగలదు, మకరందాన్ని స్వీకరించలేము ఆ ధోరణిలోనే వున్నది మన ప్రభుత్వ విధానం. పూర్వం 1934 లో కరాచీ కాంగ్రెసులో గాంధీగారు దీన్ని వ్యతిరేకించారు అంతేకాదు ఎన్నో కమిటీలను వేస్తే, ఆ కమిటీలు గ్రామాల్లో survey చేసి rural indebtedness చాలా ఎక్కువగా వున్నదని, 60 %, 70 % దాకా వున్నదని, కాబట్టి ఈ రైతాంగంమీద అదనముగా పన్నులు వేస్తే భారమై, కృంగి కృశించిపోతారని, వారు submit చేసిన reports చాలా వున్నాయి. అదేకాకుండా మన ప్రక్కనవున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు కాంగ్రెసు రాష్ట్రాలై వుండి కూడా, land revenue ను abolish చేయాలనే విషయం చూస్తూవుంటే, మన ప్రభుత్వం Supreme Court తీర్పు యిచ్చిన తరువాత కూడా దానిని ఖాతరు చేయకుండా గౌరవించకుండా, పన్ను వేయాలని తలపెట్టడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. అంతేకాక ఈ land tax చాలా urgent అని మనవి చేస్తున్నాను. ఎలాగంటె, మూడువేలు ఆదాయం వచ్చినవారికి income tax వేస్తున్నారు. కాని ఎకరమో, అర ఎకరమో భూమివుంటే పన్ను వేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. అంతేకాకుండా, వ్యాపారం చేసుకుంటే పన్ను వేస్తున్నారు, కొట్టు close చేస్తే పన్ను వేయడంలేదు కాని భూమి విషయంలో అలాకాదు. Follow గా వుంచినా, పన్ను వేస్తున్నారు. అంతేకాకుండా వ్యాపారస్థులు taxes evade చేస్తున్నారు. ఈ evasion చాలా వున్నది. కాని భూమి వున్నవాడు evade చేయడానికి వీలులేదు. ఎందుచేతనంటె ఆ భూమి అక్కడే కనబడుతూవుంటుంది. కాబట్టి evade చేయడానికి వీలులేదు. అందుచేత ఈ పరిస్థితుల్లో పన్ను వేయతలపెట్టడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను.

బాగా షావుకారైన రైతుమీద కూడా వేస్తామని చెప్పారు How rich a farmer can be with-30 acres of land? దీనికి ఒక సీలింగు పెట్టారు— 30 ఎకరాలు మించి వుండకూడదు, 3 వేల ఆదాయం మించి వుండకూడదని 3 వేల ఆదాయం లేని రైతు ఒకరిద్దరు పిల్లలుంటే వారిని చదివించుకొనడానికే అతనికి చాలదు. అతను save చేసుకునేది ఏమివుంటుంది? అదీకాకుండా నిత్యజీవితావసర వస్తువులధరలు ప్రతిరోజు పెరుగుతున్నాయి. రైతు fertilisers black market లో కొనుక్కుంటున్నాడు అటువంటి పరిస్థితుల్లో రైతాంగానికి ప్రోత్సాహాన్ని కలుగజేసి, పండించినంత పండించి, యితరులకు అందించినందుకు, అతనికి reward గా Land Revenue abolish చేయవలసిందిపోయి, Supreme Court తీసివేసిన తరువాత కూడా పన్ను వేయాలని పూనుకోవడం చాలా అన్యాయం అని మనవి చేస్తున్నాను

దీనిలో కూడా disparity వుంది ఆంధ్రలో 50 %, తెలంగాణాలో 35 % పెంచారు ఈ వ్యత్యాసముండుట తప్పని మనవి చేస్తున్నాను. ఏ పద్ధతి ప్రకారం పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను ఆంధ్రలో జిల్లాలవారీగా చూసుకొన్నప్పటికీ చాలా వ్యత్యాసముంది చాలా peasantry కి, 10% పన్ను వున్నవారిని మినహాయిస్తామన్నారు మెట్టభూమివున్న ప్రతి రైతుకు మాగాణి మెట్ట కలిసివున్నపుడు మినహాయించడమెలా జరుగుతుంది 15 సంవత్సరములకు పూర్వమే కీ శే. ప్రకాశంపంతులుగారు 10 రూ.ల శిస్తు చెల్లించేవారిని మినహాయిస్తామని చెప్పడం జరిగింది కాని 15 సంవత్సరాల తర్వాత కూడా అదేమాట చెబుతూ, మెట్టభూములున్న వారికే మినహాయిస్తామని చెప్పడమనేది అన్యాయం ఇది ఏపార్టీకి సంబంధించిన సమస్యకాదు అన్నిపార్టీలవారు దానిని వ్యతిరేకిస్తున్నారు. మూర్ఖంగా మాత్రం పన్ను విధిస్తే, వసూలు చేయలేకపోవడమే కాకుండా చాలా విపత్కర పరిస్థితులకు దారితీస్తుందని మనవి చేస్తున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి — అధ్యక్షా! రెవిన్యూమంత్రిగారు యిచ్చినటువంటి పాలసీ స్టేట్‌మెంటును వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నాను. నాగిరెడ్డిగారు చాలా detailedగా మాట్లాడినతరువాత యితరులు మాట్లాడవలసిన అవసరంలేదనుకుంటాను. రాజుగారుకూడా బాగా తెలిసిన మధ్యతరగతి కుటుంబానికి చెందినవారయినప్పటికీ యీ విషయాలన్నీ ఆలోచన చేయకుండా తీసుకొని వచ్చినట్లుగా కనపడుతున్నది ఇది కేవల కౌరవ పాండవుల యుద్ధంవలె వుంది రూలింగు పార్టీ కౌరవుల యిక్కట్లున్నా, ప్రతిపక్షంవారు పాండవులన్నట్లు వుంది పాండవులు అడవులలో 12 సం లుండి అనేక కష్టాల పాలవడం జరిగినప్పటికీ, వారి కష్టాలను గుర్తించక మరొక సంవత్సరం అజ్ఞాతవాసం చేయాలని చెప్పారు. అలాగానే యీరోజు ప్రభుత్వానికి కూడా ప్రజల బాధలు తెలియదు. వారిని కూడా మానవులలాగా గుర్తించాలని కోరుతున్నాను. మనకున్నట్లె వారికి కూడా అనేక రకాలైన ఆశలున్నాయని మనం గ్రహించాలి ప్రస్తుత పరిస్థితులలో రైతులకు ధోవతి వుంటే కుర్తావుండదు, వారి పిల్లలు చిరిగిన బట్టలు వేసుకొని తిరగడం అందరికీ తెలిసినదే. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని రైతు ధరిఠతే

బట్టలను చూస్తే వారి స్థితి తెలుస్తుందని చెబుతున్నాను ఒకపూట తింటే, మరొకపూట పస్తుండే పరిస్థితిగా వున్నారు రైతుకు కావలసిన యెరువులు, పనిముట్లు వగైరాలను సక్రమమైన ధరలకు దొరకడంలేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంటులో చెప్పినదానికి వ్యతిరేకంగా రైతులనుండి వసూలుచేసిన 25కోట్ల రూ.లు మళ్ళా ప్రజల నుండి మరొక రూపంలో రాబట్టాలనే విధంగా చూస్తున్నారు. రైతు తన వ్యవసాయానికి కావలసిన డబ్బు లేక అప్పులు తెచ్చుకొంటున్నారు. కాని తన భార్య మెడలోని పుస్తెని వడ్డీక్రింద చెల్లించి, అసలు డబ్బును తిరిగి చెల్లించలేని స్థితిలో వున్నాడు. రైతు — మొన్ననేకదా ఎన్నికలైనది ఇంకా చాల కాలమంది కనుక యీ విషయం గురించి పునరాలోచించాలని కోరుతున్నాను. పన్నులు వేయవద్దని చెప్పడంలేదు పన్నులు లేనిదే ప్రభుత్వము నడిపించలేము పొరపాట్లు మాత్రం చేయవద్దని హెచ్చరికచేస్తున్నాను. 1962లో శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు అధిక పన్నుల చట్టం ప్రవేశపెట్టారు. తరువాత దానిని గురించి కోర్టులకు పోయి లక్షల రూపాయలు ఖర్చుచేశాము. రైతుల నుండి వసూలుచేసి యీ విధంగా పాడుచేస్తున్నాం. రైతుపైనే పన్ను యెందుకు వేయాలి? ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే— మరొక విధంగా పన్నులు వేయండి. Income tax వేయండి. భూములకు సీలింగు విధించగలరని తెలిసిన వెంటనే పుట్టిన, పుట్టబోయేవారికి వ్రాయడం జరిగింది. సీలింగుకు మించిన భూములను రైతులకు పంచాలి. సమితుల నుండి రైతులకు లభించడం లేదు. కనుక రైతును గురించి ఆలోచించాలిగాని కౌరవులుగా మారితే బాగుండదని చెబుతున్నాను ద్వాపరయుగం, రాజభోగియుని కామరాజు నాడార్ గారు మద్రాసులోను, మరితరచోట్ల చెప్పారు. దానిని మీరు మార్చుకొని, ప్రజారాజ్యంలో మనం యే విధంగా నడుచుకోవాలో ఆధంగా నడుచుకొంటే బాగుంటుంది ప్రస్తుతం మనం కురుక్షేత్రయుద్ధరంగంలో వున్నట్లుగానే వున్నాము. అదనంగా రైతులపై భారం మోపవద్దనే విషయం రూలింగు పార్టీ సభ్యుల మనస్సులలో కూడా వుంది వారు చెప్పలేకపోతున్నారు. పార్టీ బాధ్యత మిమ్ములను బాధిస్తున్నది. వారి బాధ యితరులతో చెప్పుకొంటూ వుండగా వినడం జరుగుతున్నది. పార్టీ సిద్ధాంతాలతో మన గొంతులు కోసుకొనడమే కాకుండా ప్రజల గొంతులు కోయడానికి కూడా సిద్ధపడదామా అని అడుగుతున్నాను. ఒక్క ఎకరం సాగుచేసుకోవాలంటే దాదాపు 70 రూ.ల నుండి 150 రూ.ల వరకు కావలసివుంటుంది, వారికి కావలసినదానినే వారు అప్పు తెచ్చుకొనలేని పరిస్థితిలో వున్నారు. వారికేదో పెద్ద సహాయం చేసినట్లుగా రెవిన్యూ మంత్రిగారు అంటున్నారు.

The House then adjourned till Half-Past-Eight of the clock on Saturday, the 22nd July, 1967.